ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM, VISAKHAPATNAM,,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
15-12-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 315, పేజీలు : 16 వెల : 6.50

పోలండ్ ప్రధానిగా డొనాల్డ్ టస్క్ ప్రమాణం

షాహి ఈద్గాలో సర్వే: అలహాబాద్ హైకోర్టు ఆదేశం

5లో

# 'ఉద్దానం'కు శాశ్వత పరిష్కారం



గురువారం వైఎస్సార్ సుజలధార ప్రాజెక్టు నమూనాను పరిశీలిస్తున్న సిఎం జగన్

## 85 కోట్లతో వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ సెంటర్

## 7 వందల కోట్లతో వైఎస్సార్ సుజలధార ప్రాజెక్ట్

### మన రాజధానిని పొలిటికల్ నాన్ లోకల్స్ నిర్ణయిస్తారా ?

### శ్రీకాకుళం జిల్లా పలాస సభలో సిఎం జగన్

**శ్రీకాకుళం, డిసెంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి :** ఇచ్చిన మాట ప్రకారం ఉద్దానం ప్రాంతంలో రెండు వందల పడకల ఆస్పత్రి నిర్మించి శాశ్వత పరిష్కారం చూపించానని సిఎం వైఎస్ జగన్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ సమస్య పరిష్కారం కోసం 785 కోట్లతో నిర్మించిన వైఎస్సార్ కిడ్నీసెంటర్,వైఎస్సార్ సుజలధార ప్రాజెక్ట్‌ను ఆయన గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలాస రైల్వే గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జగన్ మాట్లాడుతూ ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ సమస్య ఉందని తెలిసి కూడా గతంలో ఏ నాయకుడూ పట్టించుకోలేదన్నారు. కానీ వైఎస్సార్సీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ 785 కోట్లతో కిడ్నీ రీసెర్చ్ సెంటర్, సుజలధార ప్రాజెక్ట్ నిర్మించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించామన్నారు. దీనిని బట్టి ఎవరు మంచి చేశారో ఆలోచించుకోవాలని సూచించారు.
ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తులకు జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో కలిసి మెరుగైన వైద్యం అందచేస్తున్నది వైఎస్సార్సీ ప్రభుత్వం మాత్రమే నన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన కిడ్నీ

≫2



## మార్చి 1 నుంచి ఇంటర్, 18 నుంచి టెన్త్

# పరీక్షలు

## షెడ్యూలు ప్రకటించిన మంత్రి బొత్స

**విజయవాడ,డిసెంబరు14,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో టెన్ పరీక్షలు మార్చి 18 నుంచి 31వ తేది వరకు, ఇంటర్ పరీక్షలను మార్చి1 నుంచి 15వ తేది వరకు నిర్వహిస్తారు.ఇప్పటికే ఈ షెడ్యూల్‌కు సంబంధించిన విద్యాశాఖ ప్రాథమిక సమాచారాన్ని వెల్లడించింది.తాజాగా పరీక్షల తేదిలను ఖరారు చేస్తున్నట్లు విద్యామంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. సంబంధిత వివరాలను ఆయన మీడియాకు గురువారం విడుదల చేసారు. రాష్ట్రంలో ఆరులక్షల మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలను రాస్తున్నట్లు తెలిపారు.టెన్త్ పరీక్షల్లో ఏడు ప్రశ్నా పత్రాలుంటాయి.మొత్తం ప్రశ్నా పత్రాల్లో రెండు సైన్స్‌లో ఉంటాయి.మార్చి18న ఫస్ట్ లాంగ్వేజ్ పేపరు-1, మార్చి19సెకండ్ లాంగ్వేజ్, మార్చిన 22న మ్యాథ్స్, మార్చి 23న ఫిజికల్ సైన్స్,మార్చి 26న బయాలజీ,మార్చి 27న సోషల్ స్టడీస్, మార్చి 28న కాంపోజిట్ కోర్సులు మొదటి లాంగ్వేజ్ పేపర్-2, మార్చి30న లాంగ్వేజ్ పేపర్-2 వోకేషనల్ కోర్సు పరీక్షలు జరుగుతాయి. పరీక్షలు ఉదయం 9.30గంటల నుంచి 12.45 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఇప్పటికే పరీక్షల నిర్వహణకు అవసరమై సిబ్బంది.పరీక్షా కేంద్రాలు వంటి వాటిని ఏర్పాటు చేసామన్నారు. ఇక ఇంటర్ పరీక్షల విషయానికి

≫2



గురువారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న ఎంపి విజయసాయి రెడ్డి

# దొంగ ఓట్లు చేర్చుతున్న బాబు

### నాడు సేవామిత్ర, నేడు మై టిడిపి యాప్‌లతో మాల్ ప్రాక్టీస్

### సిఇసికి ఫిద్యాదు చేశాం: ఎంపి విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, డిసెంబరు 14, ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకులు వి విజయసాయిరెడ్డి నాయకత్వంలో పార్టీ ఎంపీల బృందం ఢిల్లీలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమషనర్ (సిఇసి)ని కలిసింది. పీపుల్స్ రిప్రెజెంటేషన్ యాక్ట్‌ను ఉల్లంఘిస్తూ ఎన్నికల సంఘం డేటాను దుర్వినియోగం చేస్తూ తెలుగుదేశం పార్టీ మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడతున్న ఘటనలను వైఎస్సార్సీ ఎంపీలు సిఇసి దృష్టికి తీసుకెళ్లారు. సిఇసి భేటి అనంతరం ఎంపీ విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే .. ఓట్ల జాబితాల సమాచారంతో లబ్ది పొందాలనే తెలుగుదేశం పార్టీ ప్రయత్నాల్ని వైఎస్సార్సీ పసిగట్టింది.
మై పార్టీ డ్యాష్‌బోర్డు డాట్‌కామ్ పేరిట ఆ పార్టీ వెబ్‌సైట్ కుట్రల్ని సెక్షన్ 123(3) పీపుల్స్ రిప్రెజెంటేషన్ యాక్ట్‌ను ఉల్లఘిస్తున్న విషయానికి సంబంధించి ఎన్నికల కమిషన్‌ను గురువారం కలిశామని అన్నారు వైఎస్సార్సీ తరుపున మేము వినతిపత్రం అందించాం చంద్రబాబు హయాంలో జరిగిన దొంగ ఓట్ల మాల్‌ప్రాక్టీస్‌పై అనేక

≫2

## భద్రతా వైఫల్యంపై దద్దరిల్లిన పార్లమెంటు

### 15 మంది సభ్యుల సస్పెన్షన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** సభా కార్యక్రమాలకు విఘాతం కలిగిస్తున్నారన్న అభియోగాలపై లోక్‌సభలో 14 మంది ప్రతిపక్ష ఎంపిలను సస్పెండ్‌చేసారు. భద్రతాలోపాలు తలెత్తిన మరుసటిరోజే విపక్ష ఎంపిలు సస్పెన్షన్‌కు గురికావడం గమనార్హం. 15 మంది ఎంపిల్లో తొమ్మిది మంది కాంగ్రెస్‌నుంచి ఇద్దరు సిపిఎం, ఒకరు సిపిఐ మరోఇద్దరు డిఎంకె పార్టీకి చెందినవారు. కాంగ్రెస్ ఎంపిలు మాణికం ఠాగూర్, ఎండి జావేద్, వికె శ్రీకందన్, బెన్ని మెహనన్, డిఎంకె ఎంపిలు కణిమోజి, ఎస్ఆర్ పార్తీబన్, సిపిఎం ఎంపిలు పిఆర్ నటరాజన్, ఎస్ వెంకటేశన్, సిపిఐ ఎంపి కె సుబ్బరాయన్ వంటి వారు మొత్తంసస్పెండ్ అయినవారిలో ఉన్నారు. అంతకుముందు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి ఐదుగురు కాంగ్రెస్ ఎంపిలను సస్పెండ్ చేయాలన్న తీర్మానాన్ని ప్రతిపాదించారు. వారిలో టిఎన్‌పార్తిపన్, హిబి ఈడెన్, జోతిమణి, రమ్య హరిదాస్, దీన్ కురియకోస్‌లను సమావేశం ముగిసేంతవరకూ సస్పెండ్ చేయాలని ప్రతిపాదించారు. బి మెహతాబ్ చైర్మన్‌స్థానంలో ఉన్నారు. తదనంతరం లోక్‌సభ గురువారం 11గంటలకు వాయిదా వేసారు. ముందురోజు జరిగిన భద్రతా వైఫల్యంపై పార్లమెంటు ఉభయ సభల సమావేశాల్లో వాడివేడి విమర్శలు

≫2

## ఉమ్మడి ప్రకాశం వైఎస్సార్సీలో

# భగ్గుమన్న నిరసన జ్వాలలు

- మంత్రి సురేష్‌కు మద్దతుగా రాజీనామాల పర్వం
- అధిష్టానం పునరాలోచించాలని పార్టీ శ్రేణుల విజ్ఞప్తి
- అద్దంకిలో ఆత్మీయ సమ్మేళనం
- టిక్కెట్ నాదేనంటున్న బాచిన కృష్ణచైతన్య



ఎర్రగొండపాలెంలో రాజీనామా చేసిన వైఎస్సార్సీ నాయకులు


**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ప్రకాశం అధికార వైఎస్సార్సీలో నిరసన జ్వాలలు భగ్గుమన్నాయి. అభ్యర్థుల మార్పు, టిక్కెట్ కేటాయించి ఇవ్వకపోవడం వంటి పరిణామాలతో ఆ నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులు పార్టీ పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను కొండపి అభ్యర్థిత్వం ఖరారు చేస్తూ అధిష్టానం తీసుకున్న నిర్ణయం పట్ల నాయకులు, కార్యకర్తలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఎనలేని కృషి చేస్తూ అన్ని రంగాల్లో వెనుకబడిన యర్రగొండపాలెం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడంలో మంత్రి సురేష్ సఫలీకృతులయ్యారు. 2009 ఎస్సీ నియోజకవర్గంగా ఏర్పడిన యర్రగొండపాలెం నుంచి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తొలిసారిగా పోటీ చేస్తే విజయం సాధించడం జరిగింది. ఆ తరువాత 2014లో జరిగిన ఎన్నికల్లో అధిష్టానం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి సంతనూతలపాడులో పోటీ చేసి విజయం సాధించారు. అతి తక్కువ సమయంలోనే అక్కడికి వెళ్లిన మంత్రి సురేష్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని విజయం సాధించడంలో సఫలీకృతులయ్యారు.
అయితే 2014లో వై.పాలెంనుంచి పోటీచేసి విజయంసాధించిన డేవిడ్‌రాజు టిడిపిలో చేరడంతో తిరిగి నియోజకవర్గ సమన్వయకర్తగా సురేష్‌ను నియమించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకొచ్చిన సురేష్ 2019 ఎన్నికల్లో మూడో సారి యర్రగొండపాలెం నియోజకవర్గం నుంచి పోటీ చేసి హ్యాట్రిక్ సాధించారు. వైకాపా అధికారంలోకి రావడంతో జగన్‌క్యాబినెట్‌లో మంత్రి సురేష్ స్థానం పొందారు. అన్ని రంగాల్లో వెనుకబడిన యర్రగొండపాలెం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషించారు. అయితే నాయకులు, కార్యకర్తలు మంత్రి పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్న ఒక వైపు ప్రచారం, మరో వైపు ఐప్యాక్ నివేదికలు ఆధారంగా చూపి మంత్రి సురేష్‌ను కొండపి నియోజకవర్గ అభ్యర్థిత్వాన్ని ఖరారుచేస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే నియోజ

≫2

## టిక్కెట్లలో కొత్త విధానం

# ప్రజల అభిప్రాయం మేరకే కేటాయింపు

### 150 మంది అభ్యర్థులను మార్చినా వైఎస్సార్సీ గెలవదు: చంద్రబాబు



**అమరావతి, డిసెంబరు14, ప్రభాత వార్త ప్రతినిధి:** 2024లో జరిగే ఎన్నికలు 5కోట్ల మంది ప్రజలకు నియంత జగన్‌రెడ్డికి మధ్యజరుగుతున్న యుద్ధంఅని.. వీటిపైనే రాష్ట్ర భవిష్యత్ ఆధారపడి ఉందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీలు, వ్యక్తులుకాదు... రాష్ట్రం గెలవా లనిఅన్నారు. జగన్‌కు ఓటమిభయం పట్టు కుందని, అందుకే అభ్యర్థుల మార్పు చేస్తున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. గురువారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లా డారు. వైఎస్సార్సీ 150 మంది అభ్యర్థులను మార్చినా గెలవదు అని అన్నారు. జగనన్‌ను ఇంటికి పంపించేందుకు ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఇంత విఫలం అయిన సిఎం ఎవరూ లేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**రైతులను నిలువునా ముంచిన ప్రభుత్వం:**
మిచౌంగ్ తుఫాన్ రాష్ట్రాన్ని రైతాంగాన్ని కనీవినీ ఎరుగని విధంగా నష్టపరిచిందన్నారు. 15జిలాల్లో దాదాపు 22 లక్షల ఎకరాల్లో పంటనష్ట జరిగిందనితెలిపారు. తుఫాన్ వస్తుందని తెలిసీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారించిందన్నారు. ముందే స్పందించి తగిన శ్రద్ధ తీసుకుని ఉంటే చాలా వరకు నష్టాన్ని నివారించే అవకాశముండేదని, తుఫాన్లు, ఇతర ప్రకృతి విపత్తుల్ని నిలువరించలేంగానీ, నష్టాన్ని నివారించానికి ముందు జాగ్రత్తలు తీసుకోవచ్చు న్నారు. కానీ ఈప్రభుత్వం ఆవిధంగా పనిచేయటంలో

≫2





గురువారం వైఎస్సార్ సుజల ధార మంచినీటి పథకాన్ని స్విచ్ ఆన్‌చేసి ప్రారంభిస్తున్న సిఎం జగన్

# దొంగ ఓట్లు చేర్చుతున్న బాబు

అంబాల్లి కమిషన్‌తో సరిగ్గా చర్చించారు. వన్ సిటిజన్ వన్ ఓట్ అనే మా పార్టీ సిద్ధాంతాన్ని తెలియపరిచాం ప్రధానంగా ఓటర్ల కులాల వివరాలు సేకరణ, పొలిటికల్ పార్టీ ప్రయోగాలపై టిడిపి చేస్తున్న డేటా సేకరణను ఆధారాలతో సహా సిఇసికి చెప్పాం వాటన్నింటిపై కమిషన్ అధికారులు సానుకూలంగా స్పందించారు. మైపార్టీ డ్యాష్‌బోర్డు డాట్‌కామ్‌తో మాల్ ప్రాక్టీస్ ఎన్నికల కమిషన్ డ్యాష్‌బోర్డులో ఉన్న డేటాను ఆధారంగా చేసుకుని తెలుగుదేశం పార్టీ రూపొందించిన మై పార్టీ డ్యాష్‌బోర్డు డాట్‌కామ్‌లో ఓటరు పేరు, ఊరు చిరునామా జెండర్ వయసు, కులంతోపాటు అతను సపోర్టు చేసే పొలిటికల్ పార్టీ, మెబైల్ నెంబర్ వంటి వివరాలున్నాయి. అంటే, రాజకీయ పార్టీల వారీగా ఓటర్లను వేరు చేయడమనేది చట్టవిరుద్ధ చర్యగా మేము ఎన్నికల కమిషన్ దృష్టికి తెచ్చాం. టిడిపి సేకరించిన ఈ ఓటర్ డేటా మొత్తాన్ని అమెరికాలోని న్యూయార్క్‌లో ఒక సర్వర్ పాయింట్ వద్ద స్టోర్ చేస్తున్నారు. ఇప్పుడు మైపార్టీ డ్యాష్‌బోర్డ్ డాట్ కామ్ ద్వారా టిడిపి చేపట్టిన చట్ట విరుద్ధమైన కార్యక్రమంపై చర్యలు తీసుకోవాలని ప్రధాన ఎన్నికల సంఘాన్ని కోరుతున్నాము. టీడీపీ మ్యానిఫెస్టో డాట్‌కామ్‌తో మరో కుట్ర ఓటరు అంగీకారంతో సంబంధంలేకుండా ఓట్లను ఉంచాలా తొలగించాలా అనే సమాచారం కోసం టిడిపి వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసుకుంది. మైపార్టీ డ్యాష్‌బోర్డు డాట్‌కామ్ ద్వారా సేకరించిన డేటా మొత్తం న్యూయార్క్ సర్వర్‌లో దాస్తుంటే టిడిపి మ్యానిఫెస్టో డాట్‌కామ్ వెబ్‌సైట్ డేటా మొత్తాన్ని లండన్‌లోని మరో సర్వర్‌లో స్టోర్ చేస్తూ ఉన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేయోభిలాషుల్లో ఒకర్ని నుంచి చట్టవిరుద్ధంగా సమాచారాన్ని సేకరించడం ఆ పార్టీ మాల్‌ప్రాక్టీస్‌లో ఒక భాగమైతే 2024నుంచి రాబోయే ఇదిల్లలో తెలుగుదేశం పార్టీ పథకాల ద్వారా ఓటరు ఎంత మేలు పొందుతాడనేది లెక్కలేసి బాబు ష్యూరిటీ... భవిష్యత్తుకు గ్యారెంటీ అనే ప్రమాణపత్రంతో కూడిన కార్డుల్ని పంపిణీ చేస్తున్నారు.

**తెలంగాణలో ఓటరు నమోదుకు ప్రత్యేక శిబిరాలు**

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు పూర్తయినందున ...అక్కడున్న ఏపీ సెటిలర్స్ రేపటి ఆంధ్రా ఎన్నికల్లో పాల్గొనేందుకు టిడిపి వ్యూహాన్నిచ్చింది. అందులోభాగంగా ప్రత్యేకంగా తెలంగాణలో ఓటరు నమోదు శిబిరాలను ఏర్పాటు చేసి ఆన్‌లైన్‌లో ఓటర్ల చేర్పులు జరుగుతున్నాయి తెలుగుదేశం పార్టీ అనుకూల సామాజిక వర్గ ఓటర్లను తెలంగాణ జాబితాలో తొలగించకుండానే ఏపీవారికి ఓటు హక్కు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. చట్టవ్యతిరేక చర్యలను పాల్పడే వ్యక్తుల్ని ప్రోత్సహించారు. తెలుగుదేశం పార్టీ ఎలక్షన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ అయిన కోనేరు సురేష్ అనే వ్యక్తి డూప్లికేషన్ డబుల్ ఎంట్రీస్ నాన్ లోకల్ కింద ఏపీలో మొత్తం 10లక్షల ఓట్లు ఉన్నట్లు వాటిపై ఎంక్వైరీ చేయాలని గతంలో సిఇసికి ఫిర్యాదు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషన్ కమిషనర్ నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు అక్కడి నుంచి జిల్లా కలెక్టర్‌కు ఆ ఫిర్యాదుపై ఎంక్వైరీలు చేయాలని ఆదేశాలిచ్చాయి. అయితే సదరు ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్‌లు చాలా సమయాన్ని వెచ్చించి పరిశీలిస్తే ఫిర్యాదులో నిజం లేదనితేలింది దీనినిబట్టి కోనేరు సురేష్ అనే వ్యక్తి ఎన్నికల సంఘం సమయాన్ని ఎంతగా వృధా చేశాడో అర్థం చేసుకోవాలి దీనిపై వైఎస్సార్సీ తరపున మా తరుపున మా ఓట్లు ఒరిజినల్ బోగస్‌వా వెరిఫై చేయడని కోరగలరా? అని అడుగుతున్నాము.

# 'ఉద్దానం'కు శాశ్వత పరిష్కారం

సెంటర్‌లో వచ్చే ఫిబ్రవరి నాటికి కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ కూడా జరిగి దేశానికే తలమానికంగా నిలవాలని జగన్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. రీసెర్చ్ సెంటర్‌లో అన్ని విభాగాలతో పాటు డయాలసిస్ సెంటర్లు, ఆపరేషన్ థియేటర్లు మెరుగైన ప్రమాణాలతో ఏర్పాటు చేశామని, ఇక ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. ఈ ఆసుపత్రిలో375 మంది ప్రత్యేక వైద్య నిపుణులు, ఇతర సిబ్బంది కిడ్నీ వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలందిస్తారన్నారు. కిడ్నీ సంబంధిత వ్యాధులను గుర్తించేందుకు ఏడు మండలాల్లో స్క్రీనింగ్ చేయిస్తామని, 37 రకాల మందులను స్థానికంగా ఉన్న అన్ని పీహెచ్‌సీలతో పాటు రీసెర్చ్ సెంటర్‌లో కూడా అందుబాటులో ఉంచుతామన్నారు. కిడ్నీ పేషెంట్లు పెన్షన్ కోసం చంద్రబాబు హయాంలో 74 లక్షలు కేటాయిస్తే వైఎస్సార్సీ హయాంలో 12.54 కోట్లు ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. ఉద్దానం ప్రాంతంలో అసలీ సమస్య ఎందుకొచ్చింది అనే దానిపై వైఎస్సార్సీ ప్రభుత్వం కేంద్ర సంస్థ ఎన్‌జీఆర్‌ఐతో అధ్యయనం కూడా చేయించిందని తెలిపారు. ఏడు మండలాల్లోని 807 గ్రామాలకు సురక్షిత నీరు అందించే దిశగా వైఎస్సార్ సుజలధార ప్రారంభించామని పేర్కొన్నారు. టిడిపి హయాంలో ఈ సమస్యలను గుర్తించి ఎందుకు పరిష్కరించలేదో ఆలోచించాలని జగన్ ఈ సందర్భంగా సూచించారు. చంద్రబాబుకి పేదల ప్రాణాలంటే లెక్కలేదని విమర్శించారు. తన స్వంత నియోజకవర్గం కుప్పానికి కూడా నీళ్లివ్వలేదని ఎద్దేవా చేశారు. సొంతూరినే పట్టించుకోని చంద్రబాబుకి ఉత్తరాంధ్ర మీద ఎందుకు ప్రేమ ఉంటుందని, ఉద్దానం మీద మమకారం ఎందుకుంటుందని ప్రశ్నించారు. పొత్తులు, ఎత్తులు, చిత్తులు, కుయుక్తులు ఇక్కడే ఉంటాయని, అబద్ధపు వాగ్దానాలు చేస్తున్నారని విమర్శించారు. సిఎం ఏం చెయ్యాలి, రాజధాని ఎక్కడుండాలి అనేదాన్ని పక్క రాష్ట్రం నాన్ లోకల్స్ నిర్ణయిస్తారా అని ప్రశ్నించారు. ఈ ఏడుపులన్నింటినీ మరో మూడు నెలలు భరించాలని, ఎన్నికలే ఆయుధంగా ఈ క్యాన్సర్ గడ్డను శాశ్వతంగా తొలగించాలని జగన్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పెత్తందార్లను మారి రాష్ట్రాన్ని దోపిడీ చేయాలని చూస్తున్న నాన్ లోకల్ పొలిటీషియన్లను ఎన్నికల తర్వాత శాశ్వతంగా తరిమికొట్టాలని సూచించారు. తెలంగాణలో చెల్లని బ్రెజిలక్కలు వచ్చిన ఓట్లు కూడా ప్యాకేజీ స్టార్ రాలేదని జగన్ ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ ఒక ప్యాకేజీ స్టార్ గాను, మ్యారేజ్ స్టార్ గాను అభివర్ణించారు. కార్యక్రమంలో స్పీకర్ తమ్మినేని సీతారామ్, మంత్రులు విడదల రజని, బూడి ముత్యాల నాయుడు, జెడ్పీ ఛైర్మన్ పిరియా విజయ, ఎమ్మెల్సీలు నర్తు రామారావు, వరుదు కళ్యాణి, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి, కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దద్దరిల్లిన పార్లమెంటు

తెలెత్తాయి. సందర్శకుల గ్యాలరీనుంచి ఇద్దరు ఆగంతకులు సభలోకి దూకి గ్యాస్ క్యానన్‌లను విసిరి గందరగోళం సృష్టించారు. ఆసమయంలో ప్రధాని పార్లమెంటులోలేరు. బిజెపి రెండురాష్ట్రాల ముఖ్య మంత్రుల ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్నారు. ఈసంఘటనపై విపక్షాలు ఆగ్రహం వ్యక్తంచేసాయి. బిజెపి ఎంపి ప్రతాప్‌సింహా చైర్మెన్‌పై దర్యాప్తు జరపించాలని, సందర్శకుల పాసులు ఆయన కార్యాలయంనుంచే జారీ చేశారని ఆరోపించారు. పాతపార్లమెంటు భవనంపై ఉగ్రదాడి జరిగిన 22 ఏళ్ల సమయంలో ఇదే తరహా ఘటన జరగడం ఆందోళన కలిగిస్తోందని విపక్షాలు అభిప్రాయపడ్డాయి. ఈ ఘటనపై ప్రధాని సభలో ప్రకటన చేయాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. సభ్యులు అందోళనకు దిగారు. వారిలో ఎనిమిది మంది సెక్యూరిటీ సిబ్బంది ఉన్నారు. మళ్లీ తిరిగి ఆదేశాలు లోక్‌సభలోకి ఆగంతకులు ప్రవేశించడంపై పలు అనుమానాలకు తావిచ్చింది.

**రాజ్యసభ టీఎంసీ ఎంపి డెరెక్ సస్పెన్షన్**

రాజ్యసభలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపి డెరెక్ ఒబ్రెయిన్‌ను శీతాకాల సమావేశాలుముగిసేంతవరకూ సస్పెండ్‌చేస్తున్నట్లు సభాపతి జగదీప్‌ధన్‌కడ్ ప్రకటించారు. సభాకార్యక్రమాలకు విఘాతం కలిగించారని, సభా సాంప్రదాయాలు ఉల్లంఘించినందుకుగాను ఆయన్ను సస్పెండ్‌చేస్తున్నట్లు ప్రకటించారు. ఛైర్మన్ మార్గదర్శకాలు కూడా పాటించడంలేదని సభా నాయకుడు పియూష్‌గోయల్ ఆయన్ను సస్పెండ్‌చేయాలని ప్రతిపాదనను తెచ్చారు. మూజువాణి ఓటుతో ఆమోదించిన ఛైరనమన్ ఒబ్రెయిన్‌ను శీతకాలసమావేశాలు ముగిసేంతవరకూ ససెనపండ్‌చేస్తున్నట్లుప్రకటించారు. దీనితో పార్లమెంటు ఆవరణలో ఒబ్రెయిన్ ప్లకార్డు చేతబట్టి మౌన ప్రదర్శన చేసారు.



సంజయ్‌గాంధీ జయంతి సందర్భంగా గురువారం న్యూఢిల్లీలోని ఆయన స్మారకం వద్ద నివాళులర్పిస్తున్న మేనకాగాంధీ, వరుణ్ గాంధీ

# అభిప్రాయం మేరకే కేటాయింపు

విఫలమైందన్నారు. గోదావరిలో వరద ముందే ప్రారంభమై, పోలవరం ప్రాజెక్టుకు ముందుగానే నీళ్లు వస్తాయని, పైన ఉండే ప్రాజెక్టు లన్నీ నిండాక, కృష్ణాడెల్టా చివరగా నీళ్లు వస్తాయన్నారు. నవంబర్, డిసెంబర్ నెలల్లో రాష్ట్రంపై తుఫాన్లప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. ఇవన్నీ గమనించే పట్టిసీమను పూర్తిచేశామన్నారు. అలాంటి పట్టిసీమను ఈ సిఎం నాలుగేళ్లపాటు నిరుపయోగంగా మార్చారన్నారు. నేను పూర్తిచేసిన ఉద్దేశ్యంతోనే నాలుగేళ్లు దాన్ని ఆపరేట్ చేయలేదన్నారు. విధివిధానాలు తెలియక ఈ తరంతా ప్రజలు తెలిపారు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయిందన్నారు. ఈ ప్రభుత్వం జరిగినపైన శీతకన్ను వేసిందన్నారు. తుఫాన్ కారణంగా 15 జిల్లాల్లో దాదాపు 22 లక్షల ఎకరాల్లో పంటలు మునిగిపోయాయన్నారు. మొత్తం రూ.3,711 కోట్ల నష్టం జరిగిందని నివేదికలు ఇచ్చున్నారని, దాంట్లో రూ2,641 కోట్ల ఆర్‌అండ్‌బి రోడ్లకు, రూ.703 కోట్ల పంటనష్ట జరిగిందని చెబుతున్నారని పేర్కొన్నారు. ఈ సిఎంకు కరువు, తుఫాను వస్తే ఏం చేయాలో తెలియదని అన్నారు. రైతులకు పంటల బీమా అనేది చాలా ముఖ్యమని,కానీ ఈ ప్రభుత్వం నాలుగేళ్లుగా పంటలబీమా సొమ్ముకట్ట లేదన్నారు. ఏపిలోజరిగిన నష్టాన్ని గుర్తించి జాతీయవిపత్తుగా పరిగణించి ఆదుకోవాలని పార్ల మెంట్‌లో మా పార్టీ ఎంపిలు కోరారని, 22 మంది వైఎస్సార్సీ ఎంపిలు ఏం పైరవీలు చేసుకుంటు న్నారో వాళ్లకే తెలియదన్నారు. రైతులు వీటన్నింటినీ గుర్తించాలన్నారు. ఈ సిఎంకు ఓటమి భయంపట్టుకుందని, మొన్నటివరకు 175కు 175 స్థానాలు గెలుస్తామన్నారని, ఇప్పుడు ఏకంగా ఒకేసారి 11మందిని మార్చారన్నారు. రాజకీయ నాయకుల్ని ట్రాన్స్‌ఫర్ చేయటం ఇక్కడే చూస్తున్నామ న్నారు. నాలుగున్నరేళ్లుగా వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు అంబోతుల్లా వ్యవహరించారని, ఏం అనుకుంటే అది చేశారన్నారు. ఇప్పుడు ప్రజలు తిరగబడతారని వారిని ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారన్నారు.. బిసిలు, దళితుల్ని ఎక్కువగా ట్రాన్స్‌ఫర్ చేశారన్నారు. 11 మందిలో 5గురు దళితులు, ముగ్గురు బిసిలే అన్నారు. అందులోనూ దళితుల్లో ముగ్గురు మంత్రులే అని అన్నారు. 150 మందిని మార్చినా ఆయనగెలవడని అన్నారు. ప్రజలను అన్నీ గమనించాలని కోరుతున్నానని అన్నారు.

**అందరి అభిప్రాయాలు తీసుకునే అభ్యర్థుల ఎంపిక:**

రానున్న ఎన్నికలకు సంబంధించి ప్రజలందరి అభిప్రాయాలు తీసుకుంటామని, సరైన అభ్యర్థుల్ని ఎంపిక చేస్తామని చంద్రబాబు తెలిపారు.ఆకుకూరకే కుప్పంలో కూడా ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నామన్నారు. అయితే అధికారపార్టీలాగ ఎంపిక అంతా తాడేపల్లి ప్యాలెస్‌లోనే జరుగుతుందన్నారు. మా ఎంపిక అంతా ప్రజా మోదంతో జరుగు తుందని అన్నారు.

నూతన విధానంతో నాకు తప్పు, ఎవరికీ తెలియ కుండా అభ్యర్థుల చరిత్రను తెలుసుకుని ఎంపిక చేస్తున్నారు. ఈసారి వేరే ప్రభుత్వం రాకపోతే తాము రాష్ట్రాన్ని వదిలేస్తాని చాలామంది బహిరం గంగానే చెబుతున్నారని అన్నారు. ప్రజాబలాన్ని సమకూర్చాలిసిన బాధ్యత ఈరాష్ట్రంలో పుట్టిన ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాష్ట్రాన్ని కాపాడు కోవటంకోసం ప్రజలుకూడా తమతో కలిసి రావాలని పిలుపునిచ్చారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:14/12/23

DAY - SINGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 127243
2nd Prize Rs.7000/- 06056
3rd Prize Rs.3500/-
10019 42792 64191 64626 65173
71661 82624 87419 89709 99723
4th Prize Rs.200/-
0238 0639 0689 2744 3124 4068 7573
7726 8659 9502
5th Prize Rs.100/-
2427 2500 3554 4746 4899 7807 8471
8510 8749 9773
6th Prize Rs.50/-
0060 1523 3659 4689 5958 7666 9360
0102 1726 3757 4714 5968 7832 9453
0223 2078 3867 4822 6049 7942 9488
0330 2105 3926 4852 6278 7979 9614
0428 2196 4082 4859 6467 8038 9759
0569 2337 4100 4891 6497 8419 9844
0790 2477 4194 4897 6574 8525 9852
0945 2669 4289 5104 6592 8567 9867
0998 2711 4334 5294 6987 8661 9923
1251 3023 4345 5476 7020 8903 9927
1281 3249 4346 5480 7112 9017
1283 3282 4363 5709 7499 9027
1290 3301 4379 5736 7535 9034
1338 3326 4486 5823 7542 9035
1366 3578 4629 5941 7652 9139

DAY - KUIL SERIES Dr No:217
1st Prize Rs.100000/- 331826
2nd Prize Rs.7000/- 91752
3rd Prize Rs.3500/-
03151 12149 28309 30119 61114
65380 77429 80952 83183 87267
4th Prize Rs.200/-
2744 3574 4120 6042 6989 7395 8056
8100 8581 8780
5th Prize Rs.100/-
0716 1818 3253 3643 3676 4522 4808
7705 8318 9446
6th Prize Rs.50/-
0162 1486 2965 3991 4974 6159 8062
0205 1498 3083 4104 5189 6405 8334
0279 1507 3186 4206 5206 6451 8475
0377 1647 3281 4210 5230 6509 8770
0451 1796 3401 4322 5344 6663 8917
0548 1821 3454 4373 5440 6689 8929
0647 1917 3478 4419 5601 6752 9217
0678 1958 3484 4455 5669 6806 9395
0729 1960 3635 4502 5774 6924 9518
0922 2093 3660 4584 5824 7565 9569
1054 2255 3670 4620 5852 7569
1232 2472 3681 4732 5894 7719
1316 2776 3691 4760 6065 7799
1336 2792 3710 4805 6118 8010
1445 2933 3869 4964 6153 8041

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:14/12/23

DAY - ROSA SERIES Dr No:217
1st Prize Rs.100000/- 984699
2nd Prize Rs.7000/- 24362
3rd Prize Rs.3500/-
05637 09589 26563 27670 29193
35052 52910 87636 94043 94580
4th Prize Rs.200/-
0857 2108 2222 4912 5695 6341 6746
8270 9108 9812
5th Prize Rs.100/-
1383 3202 5507 6753 6866 7235 8425
8695 9090 9438
6th Prize Rs.50/-
0074 1200 3193 4607 6057 7635 9234
0087 1791 3308 4665 6155 7755 9325
0160 2118 3403 4746 6226 7838 9386
0232 2148 3429 4793 6435 8101 9444
0281 2197 3634 4830 6452 8323 9468
0349 2247 3699 4902 6509 8357 9590
0398 2282 3715 4993 6636 8464 9593
0446 2412 3724 5344 6776 8556 9848
0470 2643 3838 5423 6794 8918 9852
0480 2653 3842 5468 6795 8956 9865
0573 2725 3936 5596 6816 8960
0632 2749 3950 5611 6871 9060
0726 2831 3973 5734 6963 9077
0807 2986 4204 5800 7096 9115
0956 3056 4463 5803 7455 9206

DAY - DEAR SERIES Dr No:217
1st Prize Rs.100000/- 265994
2nd Prize Rs.7000/- 76307
3rd Prize Rs.3500/-
07318 11025 18456 48877 51193
52357 57277 59614 80091 89283
4th Prize Rs.200/-
1078 1439 1737 4279 4918 7198 8138
8731 9297 9534
5th Prize Rs.100/-
0390 0888 1496 2355 3457 5475 5529
6762 7288 9386
6th Prize Rs.50/-
0053 1977 2907 4380 6330 7193 8737
0068 2027 2967 4456 6385 7307 8933
0188 2159 3000 4771 6449 7696 8993
0272 2309 3108 5196 6484 7740 9142
0411 2406 3260 5326 6509 7742 9150
0461 2439 3270 5344 6523 7915 9235
0515 2456 3367 5381 6525 7982 9441
0776 2457 3417 5445 6530 8038 9606
0872 2538 3456 5669 6606 8074 9624
1269 2582 3466 5784 6647 8298 9931
1449 2586 3894 5801 6674 8388
1481 2689 3895 5805 6864 8443
1550 2773 3980 5887 6881 8497
1564 2858 4097 6210 6933 8554
1644 2886 4300 6266 7106 8639

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:14/12/23

DAY - THANGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 457153
2nd Prize Rs.7000/- 70614
3rd Prize Rs.3500/-
03296 08347 12556 15374 24229
49357 59648 72012 72565 87560
4th Prize Rs.200/-
0174 1502 2002 6731 7484 7547 8127
8167 8376 8436
5th Prize Rs.100/-
1006 1521 2479 3506 3827 5080 6866
7241 8905 9436
6th Prize Rs.50/-
0065 1471 3349 4731 6061 6996 8205
0472 1725 3361 4849 6178 7154 8248
0514 1867 3461 5141 6260 7215 8396
0516 1868 3645 5280 6388 7229 8697
0538 1903 3695 5311 6403 7288 8931
0720 2016 3748 5385 6457 7493 9220
0730 2216 3857 5413 6497 7518 9540
0737 2297 3885 5418 6567 7556 9686
0794 2428 4048 5448 6772 7604 9872
1056 2516 4283 5516 6841 7610 9896
1061 2520 4284 5767 6863 7704
1093 2711 4428 5869 6900 7865
1209 2835 4461 5877 6906 7891
1384 3099 4515 5949 6977 8122
1455 3178 4617 6050 6987 8136

DAY - VAIRAM SERIES Dr No:76
1st Prize Rs.50000/- 742159
2nd Prize Rs.7000/- 24339
3rd Prize Rs.3500/-
07718 18993 30550 36480 65121
69750 73555 81503 81946 83323
4th Prize Rs.200/-
0136 0196 0336 3031 3976 4710 5166
6653 7406 9577
5th Prize Rs.100/-
1220 1487 1726 3883 4366 5306 5730
8342 8345 9643
6th Prize Rs.50/-
0132 1214 2079 3734 5458 6700 7861
0195 1306 2094 3933 5556 6738 7890
0450 1314 2368 3954 5691 6814 8721
0496 1357 2665 4075 5708 6821 9040
0521 1362 2737 4440 5813 6907 9068
0737 1394 2798 4492 5859 7017 9106
0803 1545 3265 4579 5940 7141 9167
0871 1573 3283 4756 6083 7186 9751
0910 1737 3298 4935 6119 7211 9888
1001 1744 3386 4940 6244 7401 9990
1019 1803 3458 5032 6361 7574
1036 1843 3522 5138 6455 7583
1118 1917 3721 5197 6510 7592
1173 1980 3729 5259 6599 7722
1177 2060 3733 5419 6609 7788

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:14/12/23

DAY - NALLANERAM SERIES Dr No:217
1st Prize Rs.50000/- 598225
2nd Prize Rs.7000/- 15646
3rd Prize Rs.3500/-
42850 58124 64568 71901 72855
77237 86475 94669 95153 97137
4th Prize Rs.200/-
1024 1118 1217 2006 2780 3325 4816
8932 9146 9440
5th Prize Rs.100/-
1207 1505 2831 4445 6005 6829 7175
8876 9064 9358
6th Prize Rs.50/-
0068 1447 3783 4486 6494 8056 8809
0091 1611 3870 4626 6516 8154 8867
0232 1976 3906 4766 6522 8197 8905
0317 2044 4018 5189 6689 8210 9025
0499 2252 4107 5204 6714 8277 9057
0567 2294 4185 5299 7034 8297 9560
0595 2306 4199 5316 7166 8345 9661
0634 2433 4202 5577 7363 8366 9664
0636 2551 4204 5780 7425 8380 9695
0752 2673 4256 5806 7511 8415 9777
0788 2786 4260 5807 7656 8428
0953 2832 4284 6015 7674 8479
0981 2973 4293 6049 7857 8513
1021 3006 4369 6339 7950 8567
1360 3489 4475 6351 8014 8600

DAY - MANI SERIES Dr No:76
1st Prize Rs.50000/- 697249
2nd Prize Rs.7000/- 78933
3rd Prize Rs.3500/-
05145 15663 24591 31324 35374
41596 45495 57500 67435 70866
4th Prize Rs.200/-
0074 0311 2966 3559 5815 6055 7031
9063 9307 9546
5th Prize Rs.100/-
0055 0681 2462 2508 4411 4592 6434
6883 7531 9599
6th Prize Rs.50/-
0047 2034 3399 5549 6495 7684 9031
0177 2229 3627 5689 6553 7718 9112
0253 2251 3749 5834 6608 7750 9118
0440 2356 3917 5862 6681 7973 9211
0446 2397 4347 5893 6702 8036 9268
0549 2464 4511 5902 6759 8056 9373
0619 2605 4532 5965 6806 8115 9382
0668 2819 4677 5995 6916 8139 9486
0744 2938 4682 6025 7180 8361 9758
0782 2973 4736 6029 7324 8507 9848
0895 3058 4753 6073 7399 8526
1021 3177 4897 6229 7408 8670
1516 3185 4981 6257 7409 8703
1771 3325 5005 6259 7535 8720
1810 3389 5167 6261 7538 8789

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:14/12/23

DAY - KUMARAN SERIES Dr No:217
1st Prize Rs.50000/- 877865
2nd Prize Rs.7000/- 74204
3rd Prize Rs.3500/-
12573 16194 16293 22499 33648
41083 49500 76287 79169 85300
4th Prize Rs.200/-
0031 1118 2560 4415 4637 6037 6229
8418 9227 9535
5th Prize Rs.100/-
0629 1296 1710 2052 3001 3393 6418
7923 8345 9705
6th Prize Rs.50/-
0149 1201 3241 4708 6144 7971 9101
0203 1275 3281 4741 6250 8000 9153
0232 1315 3395 4844 6347 8216 9283
0273 1527 3437 4860 6365 8248 9446
0571 1671 3456 4938 6429 8377 9738
0621 1780 3630 5171 6568 8408 9741
0645 1921 3928 5254 6600 8415 9759
0683 2070 4028 5257 6818 8416 9800
0737 2158 4106 5350 6994 8434 9908
0746 2521 4107 5545 7047 8469 9942
0769 2608 4217 5568 7059 8596
0811 2675 4337 5615 7188 8841
0817 2688 4376 5678 7257 8856
0925 2791 4581 5681 7760 8885
1062 2940 4674 5875 7900 9085

DAY - VISHNU SERIES Dr No:217
1st Prize Rs.50000/- 168987
2nd Prize Rs.7000/- 53953
3rd Prize Rs.3500/-
04228 15157 15181 39484 42062
55565 62293 78568 82284 83883
4th Prize Rs.200/-
1568 2808 4615 4851 5152 5596 6605
7759 9637 9839
5th Prize Rs.100/-
0209 1609 2014 2822 2897 3965 4411
4662 9231 9802
6th Prize Rs.50/-
0269 1306 2433 4853 5842 7403 9146
0310 1335 2626 4855 6206 7544 9311
0448 1407 2640 4879 6225 7570 9321
0527 1427 2641 4886 6237 7589 9403
0533 1449 2645 4935 6238 7855 9523
0644 1629 2874 4946 6276 7858 9636
0673 1828 3209 5135 6277 8177 9831
0692 1833 3324 5246 6284 8243 9845
0702 1872 3465 5459 6485 8500 9889
0795 1934 3565 5481 6628 8509 9902
0833 1936 4011 5486 6640 8589
0912 2023 4209 5617 6847 8771
1071 2041 4500 5690 6931 8839
1153 2135 4704 5818 6933 8952
1180 2187 4720 5827 7357 8960

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:14/12/23

SWARNALAXMI SERIES Dr No:217
1st Prize Rs.50000/- 843146
2nd Prize Rs.7000/- 65491
3rd Prize Rs.3500/-
19489 21533 32207 32832 43979
54810 76231 76634 87109 98492
4th Prize Rs.200/-
1398 2402 2904 5209 6101 6144 6845
7797 8432 9316
5th Prize Rs.100/-
0364 0955 1219 1222 1441 3344 3739
4407 4532 9262
6th Prize Rs.50/-
0054 1664 3296 4421 6216 7432 8876
0305 1699 3330 4551 6358 7462 8972
0625 1821 3480 5109 6476 7657 9023
0719 1870 3490 5156 6532 7699 9034
1088 1894 3540 5241 6576 7789 9261
1142 2016 3541 5354 6635 7968 9280
1148 2203 3555 5413 6660 8251 9556
1199 2209 3673 5439 6707 8252 9618
1293 2291 3680 5476 6715 8309 9715
1302 2371 3706 5485 6852 8610 9985
1445 2507 3727 5680 6932 8632
1527 2642 3865 6045 7325 8694
1554 3096 4128 6048 7334 8747
1585 3104 4198 6139 7338 8754
1614 3285 4368 6171 7423 8799

DAY - LION SERIES Dr No:76
1st Prize Rs.50000/- 929932
2nd Prize Rs.7000/- 75609
3rd Prize Rs.3500/-
18433 29393 31529 42477 53233
64722 75921 86303 86757 97621
4th Prize Rs.200/-
2092 2559 2819 3052 4625 4975 6276
6752 8931 9546
5th Prize Rs.100/-
0435 0790 1213 1749 2577 3975 4996
7361 7493 8350
6th Prize Rs.50/-
0292 1589 3418 5243 6799 7997 9164
0586 1824 3478 5345 6933 8040 9176
0761 2058 3678 5482 7023 8079 9303
0786 2164 3703 5772 7210 8170 9569
0906 2415 3788 5784 7391 8212 9618
0967 2535 3987 5850 7420 8332 9640
1114 2643 4005 5858 7438 8376 9783
1162 2699 4009 6108 7618 8387 9868
1176 2848 4177 6251 7728 8389 9908
1214 2862 4197 6330 7746 8452 9926
1409 2900 4237 6332 7747 8588
1507 2947 4252 6501 7790 8602
1539 3054 4608 6601 7794 8932
1546 3105 5049 6685 7804 8982
1569 3412 5171 6784 7979 9040

## ఐఆర్ఆర్ కేసు
## చంద్రబాబు బెయిలు పిటిషన్
# విచారణ 18కి వాయిదా

**విజయవాడ, డిసెంబరు14, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఇన్నర్ రింగ్‌కేసులో విపక్షనేత చంద్ర బాబు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సిఐడి పక్షాన అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ వాదనలు ఈరోజు పూర్తయ్యాయి చంద్రబాబు తరపున సీని యర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు విన్పిం చారు. వాదనలు ఇంకా పూర్తికాకపోవడంతో ఆర్గుమెంట్స్ కొనసాగింపుకు విచారణను సోమవా రాని హైకోర్టు వాయిదావేసింది మాజీ సిఎం చంద్ర బాబు, ఆయన మంత్రి వర్గంలో పురపాలక శాఖా మంత్రిగా పనిచేసిన పి,నారాయణ వ్యక్తిగత ప్రయో జనాల కోసం అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవ హారంలో అక్రమాలకు పాల్పడ్డారని ఏపీ సిఐడి ఆరోపిస్తుంది.ఈ కేసులో చంద్రబాబు వ్యాపారవేత్త లింగమనేని రమేష్‌కు ప్రయోజనం కలిగించారని ఆరోపణ.

మాజీ మంత్రి నారాయణ తన బంధువుల పేరిట ఆస్తులు పొందారన్నది సీఐడీ అబియోగం.ఈ కేసులో చంద్రబాబు ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసారు.దీనిపై నిన్న హైకోర్టు విచారణ జరిపింది. సీఐడీ తరపు న్యాయవాది ఈ కేసులో వాదనలు విన్పించేందుకు కొంత వ్యవధిని కోరారు.దాంతో న్యాయమూర్తి కేసు విచారణను నేటికి వాయిదా వేసారు. నేడు సిఐడి వాదనలను విన్పించింది.ఇంకా వాదనలు కొనసాగే అవకాశం ఉండటంతో హైకోర్టు విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది.

# 18 నుంచి టెన్త్ పరీక్షలు

వస్తే మార్చి 1 నుంచి 15 వరకు వీటిని నిర్వహిస్తారు.ఇంటర్ ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 5 నుంచి 25 వరకు జరుగుతాయన్నారు. థియరీ పరీక్షలు వచ్చేసి మార్చి 1 నుంచి 15 వరకు జరుగుతా యన్నారు.ఈ ఏడాది 16 లక్షల మంది టెన్త్, ఇంటరీకకు పరీక్షలు రాస్తుంటే అందులో 10లక్షల మంది ఇంటర్ విద్యార్థులన్నారు.ఇంటర్ పరీక్షలు మొదటి ఏడాది,రెండవ ఏడాది పరీక్షలు అల్టర్‌నేట్ డేస్‌లో జరుగుతాయని తెలిపారు.ఫస్ట్ ఈయర్ ఇంటర్ పరీక్షలు గమనిస్తే సెకెండ్ ల్యాంగేజీ మార్చి1న. ఇంగ్లీష్-1పేపర్ 4వ తేది, 6వ తేదిన గణితం -10పేపరు-1ఏ,బోటాని-1,సివిక్స్-1 పేపరు,9వతేదిన గణితం-1బి.జూవాలాజీ పేపర్-1. చరిత్ర పేపరు-1 పరీక్షలు జరుగుతాయి. 12వ తేదిన ఫిజిక్స్ పేపరు-1, ఎకనామిక్ పేపరు-1 పరీక్షలు నిర్వహించారు.14వ తేదిన కెమిస్ట్రీ పేపరు-1, కామర్స్‌పేపరు-1, సోషియా లాజీ పేపరు-1,ఫైనార్ట్స్,మ్యూజిక్ పేపరు-1 పరీక్షలు జరుగుతాయి. 16వ తేదిన పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్-1,లాజిక్ పేపరు-1.బ్రిడ్జి కోర్సు గణితంం పేపరు-1 పరీక్షలు,19వ తేదిన మెడరన్ ల్యాంగేజీ.జియోగ్రఫీ పేపరు-1 జరుగుంది.ఇంటర్ సెకండియర్‌లో మార్చి2న పార్ట్-11 సెకండ్ ల్యాంగేజీ పేపరు-2 పరీక్ష జరుగుతుంది.

మార్చి5న ఇంగ్లీష్ పేపర్-11 పరీక్ష 7వ తేది మార్చిన గణితం 11ఏ,బోటనీ పేపరు-11, సివిక్స్ పేపరు-11,మార్చి11న మ్యాథ్స్-11బి. జూవాలజీ-11,చరిత్ర పేపర్-11,మార్చి13వ తేదిన ఫిజిక్స్-11,ఎకానమిక్స్ పేపరు-11, మార్చి15వ తేదిన కెమిస్ట్రీ పేపరు-11, కామర్స్ పేపరు-11, సోషియాలాజీ-11,ఫైనార్ట్స్ 18వ తేదిన పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపరు-11, బ్రిడ్జి కోర్సు మ్యాథ్స్ పేపర్లు మార్చి 20వ తేదిన మోడరన్ లాంగ్వేజీ పేపరు-2,జియోగ్రఫీ-11 పరీక్షలు జరుగుతాయి.

# భగ్గుమన్న నిరసన జ్వాలలు

కవర్గ కార్యకర్తలు, నాయకులు అభిప్రాయం తీసుకోకుండా మంత్రి సురేష్‌ను మార్పు చేయడం పట్ల జీర్ణించుకోలేని నాయకులు, కార్యకర్తలు పార్టీకి రాజీనామ చేశారు. నియోజకవర్గంలోని మండల పార్టీ కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ విభాగాల నాయకులు తమ రాజీనామాల పర్వాన్ని కొనసాగిస్తున్నారు. అధిష్టానం తీసుకున్న ఏకపక్ష నిర్ణయాన్ని పునరాలోచించాల్సిందేనని పార్టీ శ్రేణులు అల్టిమేటం జారీ చేస్తున్నారు.

పార్టీ విధేయుడిగా, నమ్మకస్తుడిగా గుర్తింపు పొందిన సురేష్‌కు అన్యాయం చేస్తే చూస్తు ఊరుకో మని కార్యకర్తలు, నాయకులు ఆక్రోశం వ్యక్తం చేస్తున్నారు. తప్పుడు నివేదికలు ఆధారంగా సురేష్ పట్ల తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించి యర్రగొండపాలెంలోనే పోటీ చేయిస్తే భారీ మెజార్టీతో గెలిపిస్తామని గురువారం జరిగిన విలే కర్ల సమావేశంలో రాజీనామాలు చేసిన పలువురు నాయకులు, కార్యకర్తలు స్పష్టం చేశారు. కాగా అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త బాచిన కృష్ణచైతన్య గురువారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. అద్దంకి అభ్యర్థిత్వం డాక్టర్ అనిమిరెడ్డికి ఖరారు చేస్తూ వైఎస్సార్సీ అధిష్టానం నిర్ణయం తీసుకోవడం జరిగింది. కృష్ణచైతన్యతో పార్టీ అధిష్టానం చర్చించిన తరువాతనే అనిమిరెడ్డి నియామకం జరిగిందని, తీరా పార్టీ ప్రకటించిన తరువాత ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి టిక్కెట్ నాదేనంటూ కృష్ణచైతన్య స్పష్టం చేశారు. కుట్రలో భాగంగానే తనకు అన్యాయం జరిగిం దంటూ కృష్ణచైతన్య చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

ఏదీ ఏమైనా ఉమ్మడి ప్రకాశం వైకాపాలో భగ్గుమన్న నిరసనలను అధిష్టానం చల్లార్చే ప్రయత్నం చేయక పోతే పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు. అటు యర్రగొండపాలెం, ఇటు అద్దంకిలో నెలకొన్న ఈ పరిణామాల పట్ల వైకాపా అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉంది.

## వారం - వర్జ్యం

తేది : 15-12-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
తదియ రా.10.30, పూర్వాషాఢ ఉ.8.10,
వ.మ.3.35-5.04, దు.ఉ.8.42-9.26,
2) మ.12.24-1.09
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** రాజకీయ పలుకుబడి ప్రజాసంబంధాలు లాభిస్తాయి. దేవాలయ సందర్శనం చేసుకుంటారు.

**వృషభం:** నూతన పెట్టుబడులకు నేడు మీకు తగిన సహాయం అందుతుంది. కీళ్ళ నొప్పులుబాధిస్తాయి.

**మిథునం:** వృత్తి పరంగా మీరు అనుసరించే రహస్య వ్యూహం విజయవంతమవు తుంది.

**కర్కాటకం:** విదేశీ వస్తువులు అమితంగా ఆకర్షిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు అనుకూలం.

**సింహం:** పారిశ్రామిక పెట్టుబడులపై దృష్టిని సారిస్తారు. గోప్యంగా వ్యవహరిస్తారు.

**కన్య:** సంతానాన్ని క్రమశిక్షణలో ఉంచడానికి తగు ప్రయత్నాలను సాగిస్తారు. అధికంగా శ్రమిస్తారు.

**తుల:** వృత్తి, ఉద్యోగ వ్యాపారాలలో అధిక శ్రమ వత్తిడి కలిగి ఉంటారు. సంతాన పురోభివృద్ధి బాగుంటుంది.

**వృశ్చికం:** వ్యాపార విస్తరణ కార్యక్రమాలపై దృష్టిని సారిస్తారు. వాహన యోగ సూచన.

**ధనుస్సు:** జీవిత భాగస్వామితో సంప్రదింపులు జరిపేటప్పుడు సంయమనం పాటించండి.

**మకరం:** స్థిరాస్తికి సంబంధించిన వివాదాలలో స్పష్టత ఏర్పడుతుంది. అహంభావ ధోరణిని కనబరుస్తారు.

**కుంభం:** వివాదాలలోకి మిమ్మల్ని లాగే ప్రయత్నాలు మీ శత్రువర్గం చేయడం జరుగుతుంది.

**మీనం:** తొందరపాటు తనం వల్ల ఒక సందర్భంలో తాత్కాలికంగా ఇబ్బందిపడతారు. వస్తులాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పార్లమెంట్‌కు రక్షణ కల్పించకలేకపోతే దేశ సరిహద్దుకు భద్రత ప్రశ్నార్థకమే?!



## భద్రతా వైఫల్యంతోనే పొగబాంబులతో చొరబాటు
## అంగన్‌వాడీల జీవితాలతో ఆటలాడొద్దు
## తిరుపతిలో పిసిసి మీడియాఛైర్మన్ తులసిరెడ్డి

**తిరుపతి,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** దేశ రాజధానిలో ఉన్న పార్లమెంట్ భవనానికి ఐదంచల రక్షణ కల్పించాల్సిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడం దేనికి నిదర్శమని, సమావేశాలు జరుగుతున్న సమయంలోనే పార్లమెంట్‌కు రక్షణ కల్పించలేని వాళ్ళు దేశ సరిహద్దు భద్రత ఏ మేరకు పర్యవేక్షణ ఉందనేది ప్రశ్నార్థకమని కాంగ్రెస్ పార్టీ పిసిసి మీడియా కమిటీ ఛైర్మన్ ఎన్.తులసీరెడ్డి విమర్శించారు. ముందుగానే ఉగ్రవాదులు హెచ్చరికలు చేసినా డిసెంబర్ 13న బిజెపి ప్రభుత్వం నామమాత్రంగా భద్రత వ్యవస్థను ఏర్పాటుచేయడం దారుణమన్నారు. పార్లమెంట్‌పై దాడి తీవ్ర భద్రత వైఫల్యమేనని ఆయన పేర్కొన్నారు. గురువారం ఉదయం తిరుపతికి వచ్చిన మాజీ రాజ్యసభ సభ్యుడు, పిసిసి మీడియా ఇన్‌ఛార్జి తులసీరెడ్డి మీడియాప్రతినిధులతో మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంట్ అత్యంత కీలకమని, ఆ భవనానికి రక్షణకల్పించలేని దౌర్భగ్యంలో బిజెపి ప్రభుత్వం ఉందని విరుచుకుపడ్డారు. తీవ్రవాదులు పొగబాంబులకు బదులు నిజమైన బాంబులు తీసుకువచ్చి ఉంటే గుర్తించలేని పరిస్థితి ఉండటం ఆందోళనకరమన్నారు. గతంలో 2001లో డిసెంబర్ 13న ఇలాంటి ఘటనే జరిగిందని, లక్సరే తొయిబా జైసే ఉగ్రవాదులు అప్పట్లో 9మంది చనిపోయారన్నారు. 301మంది భద్రత సిబ్బంది ఉండాలని, అయితే 176మందితోనే భద్రత విధులు నిర్వహించడంలో ఆంతర్యమేమిటన్నారు. డిసెంబర్ 13వతేదీ లేదా ఆ లోపే పార్లమెంట్‌పై దాడిచేస్తామని ఉగ్రవాది గురు బటవంత్‌సింగ్ వీడియో విడుదల చేసినా భద్రతలో వైఫ్యలమెందుకన్నారు. బిజెపి ఎంపి జారీచేసిన పాసుతోనే భద్రత వ్యవస్థను దాటుకుని లోపలకు ఎలా వచ్చారని,పొగబాంబులు ఎలా ఉపయోగించారనేది కూలంకుషంగా దర్యాప్తు చేపట్టాలన్నారు. ఉగ్రవాదులను గుర్తించిన కేంద్రప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వెల్లడించాలని తులసీరెడ్డి డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో నాలుగున్నరేళ్ళ వైసిపి ప్రభుత్వం అంగన్‌వాడీలపట్ల నిరంకుశ ధోరణితో వ్యవహరి స్తోందని, వారి జీవితాలతో ఆడుకుంటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతిలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆయాలు చేస్తున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ నేత తులసీరెడ్డి పాల్గొని మద్దతు తెలిపారు. కాంగ్రెస్‌నాయకులు నవీన్ కుమార్‌రెడ్డి, ప్రమీలమ్మ, సోమశేఖర్‌రెడ్డి, వెంకట నరసింహులు, దూది రమేష్, రామచంద్రారెడ్డి, అనిల్ తదితరులు పాల్గొని అంగన్‌వాడీల సమస్య లపై ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని అన్నారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయులు,ఆయాలు పడుతున్న శ్రమకు వేతనాలు చెల్లించకుండా వాళ్ళకంట కన్నీరు పెట్టించడం రాష్ట్రప్రభుత్వానికి మంచిదికాదని హెచ్చరించారు. సిఎం జగన్ వ్యవహారం వినాశకాలే విపరీతబుద్ధి అనే రీతిలో మారిందని, తెలంగాణా రాష్ట్రంలో అహంకార పూరిత పాలనకు ప్రజలు ఏవిధంగా చరమగీతం పాడారో ఆంధ్రప్రదేశ్‌లోనూ అన్ని వర్గాల ప్రజలు మూడు నెలల్లో వైసిపిని సాగనంపుతారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.



ఇంధన పొదుపులో జాతీయ అవార్డు-2023ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా స్వీకరిస్తున్న ఎపి ప్రభుత్వ ప్రత్యేక ప్రధానకార్యదర్శి విజయానంద్

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఇంధన పొదుపులో జాతీయ అవార్డు-2023

**విజయవాడ,డిసెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి జాతీయ ఇంధన పొదుపు అవార్డు-2023ను పొందింది. విద్యుత్తును పొదుపు చేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సేట్ ఎనర్జీ ఎఫ్షియేన్సీ ఇండెక్స్(ఎస్ ఇఇ1) 2023ను అనుసరించి 8.25 పాయింట్స్‌ను సాధించింది.ఏపీ ప్రభుత్వం గత ఏడాదితో పోల్చితే గత ఏడాది 77.5శాతం పాం యింట్లు కన్నా 7శాతం పాయింట్లు సాధిం చింది.ఈ అద్భుతాన్ని సాధించిన ఏపీ స్టేట్ ఎనర్జీ కన్వరే ్వషన్ మిషన్(ఏపీఎస్ఇసీఎం) తరపున రాష్ట్ర ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ గురువారం భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము చేతుల మీదుగా అవా ర్డును అందుకున్నారు.న్యూఢిల్లీలో విజ్ఞాన్ భవన్‌లో ఈ కార్యక్రమం జరిగింది.విద్యుత్తు వినిమయం,పొదుపు విషయంలో ఏపీ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా అద్భుతాలు సాధించడం పట్ల రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఇంధనశాఖాధికారులకు అభినందనలు తెలిపారు.ఏపి ఇంధనశాఖ ముఖ్య కార్యనిర్వాహణాధికారి బిఏవీపీ కుమారరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అవార్డు స్వీకరణ అనంతరం విజయానంద్‌రెడ్డి మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి, ఏనర్జీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

# స్కిల్ స్కాంపై సిబిఐ దర్యాప్తునకు అభ్యంతరం లేదు హైకోర్టుకు స్పష్టం చేసిన ప్రభుత్వం

### - హోంశాఖ ముఖ్యకార్యదర్శి హరీశ్‌కుమార్ గుప్తా హైకోర్టులో కౌంటర్ దాఖలు

**విజయవాడ,డిసెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** నైపుణ్యాభివృద్ధి సంస్థ నిధుల మళ్ళింపు కుంభకోణం కేసును సీబీఐకి అప ్పగిస్తామంటే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని హైకోర్టులో ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది.ఈ కేసులో సీఐడీ లోతయిన దర్యాప్తు చేస్తోందని,నిందితులపై ఆరోపణలకు సంబంధించి కచ్చితమైన ఆధారాలున్నాయని వివరించింది.స్కిల్ సా ్కమ్ కేసును సీబీఐతో పాటు మరే దర్యాప్తు సంస్థకు అప్పగించినా అభ్యంతరం లేదని హోంశాఖ ముఖ్యకార్యదర్శి హరీశ్‌కుమార్ గుప్తా హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసారు.స్కిల్ స్కామ్‌లో చంద్రబాబుపై సీఐడీ నమోదు చేసిన కేసు సమగ్ర దర్యాప్తు కోసం సీబీఐకి అప్పగించాలని పార్లమెంటు మాజీ సభ్యుడు ఉండవల్లి అరుణ్‌కుమార్ ఏపీ హైకోర్టులో పిల్ దాఖలు చేసారు.దీనిపై విచారణ సందర్భంలో పిటిషనర్ తరపు న్యాయవాది కేజీ కృష్ణమూర్తి వాది వాదిస్తూ ఇంకా ప్రతివాదులందరికి నోటీసులు అందలేదన్నారు.స్కిల్ స్కామ్ కేసులో తాము కౌంటర్ దాఖలు చేయాల్సిన అవసరం లేదని సొలిసిటర్ జనరల్ నరసింహాశర్మ హైకోర్టుకు వివరించారు.ఈ క్రమంలో ఈ కేసులో విచారణ జరిపిన జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు, జస్టిస్ ఎం.కిరణ్మయితో ధర్మాసనం ప్రతివాదులందరికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించింది.ప్రభుత్వం తరపున అడ్వోకేట్ జనరల్ శ్రీరామ్ కేసును సీబిఐకి అప్పగించడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదని తెల్చిచెప్పారు.
సీఐడీ తరపున వాదించిన ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డిఈ కేసుకు సంబంధించిన పూర్తి నివేదికను సమర్పించడానికి అనుమతినివ్వాలని ధర్మాసనాన్ని అభ్యర్థించారు.ఈ క్రమంలో కేసు తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం ఈ నెల 27కి వాయిదా వేసింది.

## 'గెలుపు మనదే' న్యూఇయర్ డైరీని ఆవిష్కరించిన చంద్రబాబు



**అమరావతి, డిసెంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి యువ నేత వల్లూరు కిరణ్ రూపొందించిన'గెలుపు మనదే-2024' నూతన సంవత్సరం డైరీని టిడిపి అధినేత చంద్రబాబు ఆవిష్కరించారు. గురువారం ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, పార్టీ కార్యక్రమాల్లో వల్లూరు కిరణ్ చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతకోసం కృషిచేస్తున్నారని అభినందించారు. రచయిత కిరణ్ మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయమని, అందుకుగానూ తాను రూపొందించిన డైరీకి 'గెలుపు మనదే' అని పేరుపెట్టినట్టు తెలిపారు. పొలిట్‌బ్యూరో సభ్యులు టిడి జనార్ధన్, వర్ల రామయ్య, దారపనేని నరేంద్ర, పాతర్ల రమేష్ పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సిబ్బందిని పట్టించుకోని సిఎం నాణ్యమైన ఆహారం అందించలేని స్థితిలో సర్కారు

### - ప్రభుత్వాన్ని గద్దెదింపటానికి మహాశక్తుల్లా మారబోతున్న రాష్ట్ర మహిళలు
### టిడిపి అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత

**అమరావతి, డిసెంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అంగన్‌వాడీల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారని, కానీ ఏనాడూ జగన్‌రెడ్డి వారి ఆవేదనను పట్టించుకోలేదని టిడిపి అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత విమర్శించారు. అంగన్‌వాడీ సిబ్బంది నిరవధిక సమ్మెకు టిడిపి అంగన్‌వాడీ, ట్రెడ్‌యూనియన్ విభాగాలు సంపూర్ణ మద్దతు ప్రకటించినట్టు ఆమె గుర్తుచేశారు. గురువారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. అంగన్‌వాడీ సిబ్బంది ఆవేదన గ్రహించి, వారికిచ్చిన హామీలు నెరవేర్చకుంటే జగన్‌రెడ్డి మహిళాగ్రహాన్ని తప్పక చవిచూస్తారన్నారు. అధికారంలోకి రాగానే తెలంగాణలో కంటే మిన్నగా అంగన్‌వాడీ సిబ్బంది జీతాలు పెంచుతానని, రిటైర్‌మెంట్ ప్రయోజనాలతో పాటు ఇతర బెనిఫిట్స్ అన్నీ అందిస్తానని జగన్‌రెడ్డి బూటకపు హామీలిచ్చారన్నారు. కానీ , ఈనాలుగున్నరేళ్లలో జగన్‌రెడ్డిగానీ, సంబంధితశాఖ మంత్రిగానీ



ఒక్కరోజు కూడ అంగన్‌వాడీ సిబ్బందితో మాట్లాడింది లేదన్నారు. ఈ ప్రభుత్వం, సిఎం తీవ్ర అన్యాయం చేశారంటూ ఆగ్రహంతో అంగన్‌వాడీ సిబ్బంది నేడు రోడ్డెక్కారన్నారు. ప్రజల సొమ్ము తింటూ అంగన్‌వాడీ సిబ్బందిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైకాపా ఎమ్మెల్యే అప్పలనాయుడు తక్షణమే బహిరంగ క్షమాణపలు చెప్పాలన్నారు. లేకుంటే ఆయన ఇంటిని ముట్టడించి తగిన విధంగా బుద్ధిచెబుతామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షా 20వేలమంది అంగన్‌వాడీ సిబ్బంది 12వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపడితే, ఈ ప్రభుత్వం మంత్రులు, వైకాపా ఎమెనమల్యేలు పిచ్చికూతలు కూస్తున్నారన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది ఆవేదన గ్రహించకుండా వారి సమస్యలపై దృష్టిసారించకుండా రోడ్లెక్కారని నోరు పారేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బొబ్బిలి వైకాపా ఎమ్మెల్యే చినఅప్పలనాయుడు అంగన్‌వాడీ సిబ్బందిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు సభ్యసమాజానికి మాయని మచ్చ అన్నారు. ఆయన లాంటి వైకాపా ప్రజాప్రతినిధులు, మంత్రులందరికీ అంగన్‌వాడీ సిబ్బంది తగిన బుద్ధి చెప్పితీరుతారన్నారు. అప్పలనాయుడు తక్షణమే అంగన్‌వాడీ సిబ్బందికి క్షమాపణ చెప్పకుంటే ఆయన ఇంటిని ముట్టడించి ఆయనకు అంగన్‌వాడీ విభాగం సత్తా ఏంటో చూపిస్తామన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్ల జీతాలను చంద్రబాబు రూ.4,200 నుంచి రూ.10వేలక , రూ.2,950 నుంచి రూ.6వేలకు పెంచితే, తానేదో వారిని ఉద్ధరించినట్టు సిఎం సొంత మీడియాలో జగన్‌రెడ్డి ప్రచారం చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. సిఎం తాడేపల్లి నుంచి బయటకు వచ్చి, అంగన్‌వాడీ సిబ్బంది ఆవేదన ఎంతో తెలుసుకుంటే వారి కష్టాలు తెలుస్తాయన్నారు.



## ఉద్దానం కిడ్నీ బాధితుల్ని ఆదుకుంది టిడిపినే

### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, డిసెంబర్ 14,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్దానం కిడ్నీ బాధితులను అన్నివిధాలా ఆదుకుంది తెలుగుదేశం పార్టీనే అని, ఏడాదిలో పూర్తికావాల్సిన ఉద్ధానం కిడ్నీ రీసెర్చ్ సెంటర్ 4సంవత్సరాల 7 నెలలైనా, పనులన్నీ పూర్తికాకుండానే ఎన్నికల కోసమే జగన్‌రెడ్డి ఇపుడు ప్రారంభోత్సవ నాటకం ఆడారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఆరోపించారు..రూ.1,900 కోట్ల వ్యయంతో ఉద్ధానంలో సురక్షిత మంచినీటి పనులకు శ్రీకారం చుట్టింది చంద్రబాబు ప్రభుత్వమే అని పేర్కొన్నారు.ఉద్ధానంలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు చంద్రబాబు ప్రభుత్వం భూమి కేటాయించటంతోపాటు అన్ని అనుమతులతో 2019 ఫిబ్రవరి 12న జివో నెం111ను జారీ చేసి పనుల కూడ మొదలు పెట్టిందన్నారు. ఏడాదిలో పూర్తికావాల్సిన ప్రాజెక్టు 4సంవత్సరాల 7 నెలలు దాటినా అన్ని పనులు పూర్తికాకుండానే ఎన్నికల స్టంట్ కోసం ప్రారంభోత్సవం చేశారని దుయ్యబట్టారు.. అంతా తానే పూర్తిచేసినట్టు అసత్యాలు చెబుతున్నారన్నారు. ఇచ్ఛాపురం, కవిటి, పలాస, టెకనకలి, పాలకొండ, శ్రీకాకుళంలో టిడిపి హయాంలో ఆరు డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తే వాటిని నిర్వీర్యం చేసిన చరిత్ర జగన్‌రెడ్డిది అన్నారు. సురక్షితమైన మంచినీరు ఇచ్చేందుకు టిడిపి హయాంలో 175 ప్లాంట్లను ఏర్పాటు చేస్తే, వాటిని నిర్వీర్యం చేశారన్నారు.

# మాలధారణం.. నియమాల తోరణం!

### - పెరుగుతున్న అయ్యప్ప భక్తుల సంఖ్య

**తొట్టంబేడు, డిసెంబర్ 14 ప్రభాతవార్త** కలియుగ ప్రత్యక్షదైవంగా హరిహరపుత్రుడు అయ్యప్ప వెలుగొందుతున్నాడు. ఏకభుక్తం, భూశయనం, కామక్రోధాలను వదిలి కఠిన బ్రహ్మచర్యతో 41రోజుల మండలదీక్ష చేస్తే ఆమణికంఠుని అనుగ్రహం కలుగుతుందని భక్తులనమ్మకం. ప్రతి ఏడాది కార్తీక మాసం ఆరంభంలో భక్తులు మాలధరించి కఠిన నియమాల మండలద ఈక్ష చేపట్టడం ఆనవాయితీగా వస్తోంది. 41రోజులు పాటు దీక్ష చేపట్టి ఇరుముడి కట్టుకుని శబరిగిరిపై వెలసిన అయ్యప్పస్వామి దర్శనానికి శరణుఘోష చేస్తూ వెళ్లే భక్తుల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతూనే ఉంది. పవిత్ర శైవక్షేత్రంగా విరాజిల్లుతోన్న శ్రీకాళహస్తిలో కూడా శరణుఘోషలు మిన్నంటుతున్నాయి. శ్రీకాళహస్తి పట్టణం అయ్యప్ప భక్తులతో నిండిపోయింది. ప్రతి ఏటా అయ్యప్ప మాలవేసే భక్తుల సంఖ్య పెరిగిపోతోంది. ప్రతి ఏటా పట్టణంలోని ప్రధానదేవాలయంగా ఉన్న వరదరాజస్వామి ఆలయ ప్రాంగణంలో అయ్యప్పస్వామి మాలధరించిన భక్తులు ఇక్కడ నుంచే భక్తి శ్రద్దలతో ఇరుముడిని కట్టుకుని స్వామివారి దర్శనానికి బయలుదేరుతారు. అయితే ఈఏడాది ఆలయంలో వరదరాజస్వామి ఆలయ పునఃనిర్మాణం దృష్ట్యా గణపతి ఆలయాలు, శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో వెలసిన గణపతి ఆలయాల వద్ద భక్తి శ్రద్దలతో ఇరుముడికి కట్టుకుని బయలుదేరుతున్నారు. అంతేకాకుండా శ్రీకాళహస్తి ఆలయంలో 17మెట్లతో అయ్యప్పస్వామి విగ్రహాన్ని ఏర్పాటుచేసి ప్రతిష్టించారు. ఇక ప్రతిరోజు శివయ్యదర్శనానికి వందలాదిమంది



అయ్యప్పభక్తులు


శివయ్యను ముందుగా దర్శించుకుని శబరియాత్రకు బయలు దేరడం ఆనవాయితీ. ఈఏడాది ఎటులేదన్నా సుమారు 15వేల మందికి పైగా అయ్యప్ప మాలధారణ చేసినట్లు అంచనా. అయ్యప్ప భక్తులకు ఉదయసంధ్యవేళ స్నానాలను ఆచరిం చడానికి జయరామారావువీధిలో ఉన్న వైష్ణవ కోనేరుకు వెళ్తుంటారు. సాయంత్రం సంధ్య సమ యంలో కోనేరు భక్తులతో కిక్కిరిసి ఉంటుంది. కేరళ రాష్ట్రంలోని శబరిగిరిపై వెలసిన అయ్యప్పస్వామి ఆలయాన్ని తెరుస్తారు. ఆమేరకు తెరచి పడికట్ల(మెట్ల) పూజను అత్యంత వేడుకగా నిర్వహిస్తారు. హరిహర పుత్రుడు అయ్యప్పకు ప్రియమైన నెయ్యాభిషేకంతో పాటు భక్తాదులకు దర్శనభాగ్యం కల్పిస్తారు. పడికట్ల పూజతో ప్రారంభమైన మండల పూజ డిసెంబర్ 27వతేదీ వరకు జరుగుతుంది. ఇదే రోజు రాత్రి ఆలయాని ్న మూసివేస్తారు. మళ్లీ 31వ తేదీన ఆలయాన్ని తెరుస్తారు. జనవరి 15వతేదీన సాయంత్రం మకరజ్యోతి దర్శనం అనంతరం 20వతేదీన వరకు ఆలయాన్ని తెరిచే ఉంటారు. ఆతర్వాత మళ్లీ ఆలయాన్ని మూసివేస్తారు. గతంలో కార్తీక మాసంలో ప్రతి ఏడాది నవంబర్ 16వతేదీ మాత్రమే ఆలయాన్ని తెరచేవారు. కానీ ఇటీవల కాలం నుంచి భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని ప్రతి నెలలో ఐదు రోజులు పాటు ఆలయాన్ని తెరుస్తున్నారు.

**పెద్దపాదం మార్గంలో జ్యోతి దర్శనానికిః-**

మకరజ్యోతి దర్శనానికి వెళ్లే భక్తులు పెద్దపాదం మార్గం ద్వారా శబరిగిరికి చేరుకుంటారు. ఏరుమేలి నుంచి కారడవిలో 45కిలోమీటరు దూరం నడిచాక శబరిగిరి చేరుకుంటారు. గతంలో ప్రతి ఒక్కరు ఈమార్గం ద్వారా పంపానదికి చేరుకుని సన్నిధానికి వెళ్లేవారు. పంపానది వరకు రోడ్డు మార్గం వేయడంతో వాహనాల్లోనేరుగా పంబ,

# తిరుమల సమాచారం

## 2024 ఫిబ్రవరిలో సహస్రపురుషవేదస్వస్తి చతుర్వేద పారాయణం



**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో ధర్మప్రచారంలో భాగంగా నాలుగువేదా సారాన్ని ప్రజలకు అందించేందుకు 2024 ఫిబ్రవరిలో సహస్రపురుష వేదస్వస్తి చతుర్వేద పారాయణం నిర్వహిస్తున్నట్లు టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లుచేయాలని ఆమె అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో ఎస్వీవేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, రిజిస్ట్రార్ రాధేశ్యామ్, సిఎఒ శేషశైలేంద్ర, ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్, హెచ్‌డిపిపి కార్యదర్శి సోమయాజులు,టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి చతుర్వేద పారాయణం నిర్వహణపై సమీక్షించారు. లోకక్షేమం కోసం ప్రజలందరికీ శాంతిసౌభాగ్యాలు, ఆరోగ్యం, అభ్యుదయం కలగాలని ఆకాంక్షిస్తూ ఈ పారాయణ కార్యక్రమం నిర్వహిస్తామని, టిటిడి పరిపాలన భవనం మైదానంలో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పండితులను ఆహ్వానించాలని సూచించారు. మూడురోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

## శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా 3,615 ఆలయాల నిర్మాణం:టిటిడి ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌వ్యాప్తంగా ఎస్‌సి,ఎస్‌టి కాలనీలు కొండప్రాంతాలతోబాటు వెనుకబడిన ప్రాంతాల భక్తుల్లో భక్తిభావం పెంపొందించేలా శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలు నిర్మాణం చేపట్టామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఇప్పటికే శ్రీవేంకటేశ్వర ఆలయ నిర్మాణట్రస్ట్(శ్రీవాణి)ద్వారా 3,615 ఆలయాలు నిర్మాణం, పలు ఆలయాల జీర్ణోద్ధారణ చేపట్టామని వెల్లడించారు. ప్రస్తుతం 1,500 ఆలయాలు నిర్మాణం పూర్తయిందని ,మిగిలిన ఆలయాల నిర్మాణాన్ని వచ్చే ఏడాది మార్చికి పూర్తిచేయాలని అధికారులను కోరారు. గురువారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో ఆలయాల నిర్మాణంపై జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఎఫ్ఎసిఎఓ బాలాజీ, సమరసత సేవాఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీవిష్ణు, రాష్ట్ర కార్యదర్శి త్రినాథ్‌తో కలసి ఇఒ ధర్మారెడ్డి సమావేశమయ్యారు. 2024 మార్చికి నిర్మాణమవుతున్న ఆలయాలన్నీ పూర్తి అవుతాయన్నారు. రాష్ట్రదేవాదాయశాఖ 1,973 ఆలయాలు నిర్మించిందని, సమరసత సేవా ఫౌండేషన్ 320 ఆలయాలు నిర్మాణం చేపట్టి, 307 ఆలయాలను పూర్తిచేసిందని వెల్లడించారను. గ్రామాల్లో ప్రజలు కమిటీలుగా ఏర్పడి,దరఖాస్తు చేసుకుంటే ఆలయాల నిర్మాణానికి ఆర్థికసాయం అందిస్తున్నామని చెప్పారు. వీటితోబాటు పలు నగరాల్లో టిటిడి ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామి ఆలయాలు నిర్మించామన్నారు. సమరసత సేవా ఫౌండేషన్‌కు మరికొన్ని ఆలయాల నిర్మాణ బాధ్యతలు అప్పగించేందుకు యోచిస్తున్నామన్నారు. సేవా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విష్ణు మాట్లాడుతూ గ్రామాల్లో విబేధాలను పక్కనపెట్టి ,ప్రజలు కలసిమెలసి ఉంటున్నారన్నారని సామాజిక తనిఖీల్లో వెల్లడైందన్నారు. ఇది ఎంతో సంతోష కరమని, ఆయా ప్రాంతాల్లో అదే వర్గానికి చెందిన వారిని అర్చకులుగా నియమించారని వెల్లడించారు. ఆలయాల్లో ధూపదీపనైవేద్యాలకు ప్రతినెలా 5వేల రూపాయలు ఆర్థికసాయం అందిస్తున్నట్లు చెప్పారు.

## అందరూ సంతోషంగా ఉండాలి

### - అనంతపురం డిఐజి అమ్మిరెడ్డి

**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు అనంతపురం రేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన తిరుమలకు చేరుకుని సాంప్రదాయ దుస్తులు ధరించి వెంకన్న ఆశీస్సులందుకున్నారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## టిటిడి ఉద్యోగులకు ఇళ్లస్థలాల కేటాయింపు పనులు వేగవంతం

**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇళ్ళస్థలాలు మంజూరుచేసి, వాటికి సంబంధించిన పనులు వేగ వంతం అయ్యాయి. ఇప్పటికే తిరుపతి జిల్లా వడమాలపేట మండలం అరణ్యకండ్రిగ గ్రామం వద్ద 300 ఎకరాల స్థలంలో 3,518మందికి ఆన్‌లైన్ డిప్‌ద్వారా ప్లాట్ నంబర్లను కేటాయించారు. వీరికి ప్రొసీడింగ్స్ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నారు. అంతేగాక కొందరు ఉద్యోగులతోబాటు విశ్రాంత ఉద్యోగులకు, విధుల్లో ఉండి మరణించిన వారి కుటుంబసభ్యులకుమూడునెలల్లో ఇంటిస్థలాలు మంజూరుకు టిటిడి యాజమాన్యం కృషి చేస్తోం దని, ఆ మేరకు స్థలం గుర్తించి ప్లాట్‌లు వేయడానికి చొరవతీసుకుందని టిటిడి ఉద్యోగుల సంఘం నాయకులు చీర్లకిరణ్, రంగనాయక్, హేమలత, సునీల్‌కుమార్, శ్రీహరి, కొప్పర్తి శివ, వంకీపురం పవన్, మణికంఠ, గంట భరత్, ధరణికుమార్, పూలహరికృష్ణ, తులసమ్మ, గంగోజమ్మ, రవి కుమార్, తేజేశ్వర్‌రెడ్డి, రవి కుమార్‌రెడ్డి అరణ్యం కండ్రిగ వద్ద ఉద్యోగులు స్థలాలను పరిశీలించారు. 1979 వసంవత్సరం నుండి 2004 జూన్ వరకు విధుల్లో చేరిన 3,518మందికి ప్రొసీడింగ్స్‌తోబాటు 2004 ఆగస్టు తరువాత విధుల్లో చేరిన దాదాపు 1,300మందికి పైగా ఉద్యోగులకు ప్రస్తుతం కేటా యించిన 300 ఎకరాల స్థలం పక్కన 132 ఎకరాల భూమిలో ఇంటి స్థలాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంకా కొందరు ఉద్యోగులకోసం మరో 50 ఎకరాలు సేకరిం చడానికి టిటిడి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.

## వెంకన్న దర్శనంలో రేవంత్‌రెడ్డి యువసైన్యం

**తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాప్రజలు ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పాటైందని, తెలంగాణారాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు రేవంత్‌రెడ్డి యువసైన్యం తెలిపారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు, ప్రభుత్వం ఏర్పాటుకు రేయింబవళ్ళు అహర్నిశలు పనిచేసి, ప్రజల్లో కాంగ్రెస్ ఆదరణ పెరిగేలా కృషి చేశామని రేవంతన్న యువసైన్యం రాష్ట్ర అధ్యక్షుడు బాలకృష్ణ, సభ్యులు రాంబాబునాయుడు, ఉపేంద్రవర్మ, మల్లేశ్ తదితరులు తెలిపారు. తెలంగాణారాష్ట్రంలో అన్ని వర్గాలకు సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించి దేశంలోనే నంబర్ వన్ ముఖ్యమంత్రిగా పేరుప్రఖ్యాతులు గడించాలని వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు తెలిపారు. సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరుగ్యారంటీలను రాష్ట్రం మొత్తం పర్యటించి ,ప్రజల కు అర్థమయ్యేలా ప్రచారం నిర్వహించామన్నారు. అఖండమెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన తెలంగా ణా ప్రజలకు సంక్షేమం అందించేందుకు ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన శుభ సందర్భంగా గురువారం ఉదయం తిరుమలకు వచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నామని బాలకృష్ణ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీ శాఖ
సంఖ్య: 396/2023-ఎ7, **స్వల్పకాలిక వేలం నోటీసు** తేది: 12.12.2023
2023 సం॥లో అనకాపల్లి అటవీ డివిజన్ పరిధిలో గల అనకాపల్లి & నర్సీపట్నం రేంజిల నందు అమ్ముడుకాని జీడి తోటలలో శాఖాపరముగా సేకరించిన జీడి పిక్కలను (మొత్తం 3324 కేజీలు) తేది: 16.12.2023న జిల్లా అటవీశాఖాధికారి వారి కార్యాలయము, అనకాపల్లి నందు బహిరంగ వేలము వేయబడును. ఇతర వివరాలను ఈ కార్యాలయములో పొందవచ్చును. ఫోన్: 7396892466.
సం/- జిల్లా అటవీశాఖాధికారి, అనకాపల్లి
DIPR.No.12040/CL/Advt/1/1/2022-23, తేది: 14.12.2023

వార్త

ఒక్క శత్రువు కూడా లేనివాడికి
ఒక్క మిత్రుడు కూడా ఉండడు.

-ఆల్ఫ్రెడ్ టెనిసన్

# తిరోగమిస్తున్న సహకారవ్యవస్థ!

రైతులు,కార్మికులు తదితర వర్గాలను వడ్డీ వ్యాపారుల దళారుల కబంధహస్తాల నుండి కాపాడి అవసరం మేరకు ఆర్థికసహాయం అందించి ఆదుకునే పవిత్ర ఆశయంతో ఏనాడో ప్రారంభించిన సహకార వ్యవస్థ రానురాను పతానవస్థకు చేరుకుంటుండడం ఆందోళన కలిగించే అంశం.ఒకనాడు రైతులకు కార్మికులకు, ఇతర వర్గాలకు కల్పతరువుగా ఉన్న సహకార రంగం మితిమీరిన రాజకీయ జోక్యంతో క్షీణదశ ప్రారంభమైందని చెప్పొచ్చు. ఎప్పటికప్పుడు సహకార రంగాన్ని మరింత పటిష్టం చేసి అన్ని వర్గాలకు ఆ సేవ విస్తరింప చేస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నారో అంతకు రెట్టింపుస్థాయిలో ఆ వ్యవస్థ దిగజారిపోతున్నది. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక సహకార సంఘాలు నష్టాల ఊబిలో మునిగితేలుతున్నాయి. కొన్ని మూతపడ్డాయి. ఇదే పరిస్థితి కొనసాగితే అసలు సహకార వ్యవస్థ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని అనేక మంది సహకార ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఒకపక్క ప్రైవేట్ వడ్డీని కట్టడిచేసి మరొకపక్క సహకార వ్యవస్థ నుంచి రుణాలు పొందే అవకాశం రైతులకు దక్కకపోవడంతో వారి బాధలు వర్ణనాతీతంగా మారిపోతున్నాయి. ఇక కౌలు రైతుల గూర్చి పాలకులు ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా ఆచరణకు వచ్చేసరికి ఏమాత్రం ప్రయోజనకరంగా లేకుండాపోతున్నది. ఆత్మాహత్యలు చేసుకుంటున్న రైతుల్లో అధికశాతం కౌలు రైతులు అనే విషయం పాలకులకు స్పష్టంగా తెలిసినా ఆ కోణంలో అడుగులు వేసి వారిని ఆ కష్టాల ఊబి నుండి బయట పడేసేందుకు ఎలాంటి ప్రయత్నాలు జరగడం లేదని చెప్పొచ్చు. మొన్న తెలంగాణ రాష్ట్రానికి జరిగిన ఎన్నికల్లో కౌలు రైతులకు కూడా రైతుబంధులాంటి సహాయం అందించి ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించింది. దీంతో లక్షలాది మంది కౌలు రైతుల్లో ఆశలు రేకెత్తుతున్నాయి. వీటన్నింటికంటే మించి సహకార రంగాన్ని ప్రతిష్టం చేయాల్సిన అవసరం ఉంది. వాస్తవంగా పూర్వీకుల నుంచి గ్రామీణ రంగంలో రైతులను ఆదుకునేందుకు అప్పులు అందించే వ్యవస్థ ఏదో ఒక రూపంలో కొనసాగుతుండేది. ఆ గ్రామంలో అవసరాలను బట్టి రైతులకు రుణసహాయం అందించేవారు. దిగజారిపో తున్న మానవ విలువలతోపాటు ఆ వ్యవస్థ కూడా లాభా పేక్ష ధ్యేయంగా మారి అధికవడ్డీలు, అపరాధ వడ్డీలంటూ అమాయకులను దోపిడీ చేయడం ఆరంభించింది. రైతుల అవసరాలను ఆసరాగా తీసుకొని 'నాగు'లంటూ పంట కాలానికి బస్తాకు బస్తాకు రెట్టింపు వసూలు చేసే విధానం కూడా చోటుచేసుకున్నది. ఈ నాగులు, అపరాధ వడ్డీలు చెల్లించలేక ఎన్నో కుటుంబాలు వీధినపడ్డాయి. దీని నుంచే వెట్టిచాకిరి కూడా ఆవిర్భవించింది. అప్పులతో సతమతమవుతున్న గ్రామీణ పరిస్థితులను అర్థం చేసు కున్న భారత్‌లోని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం 1904లో సహకార వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. 1911 మార్చి17వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో జిల్లాస్థాయి సహ కార సంఘం ఆవిర్భవించింది. ఆ తర్వాత అయ్యదేవర కాళేశ్వరరావు, భోగరాజు పట్టాభిసీతారామయ్య వంటి పెద్దలు కలిసి విజయవాడలో కో ఆపరేటివ్ బ్యాంకును స్థాపించారు. అందులో నుంచి విడిపోయిన పట్టాభి సీతా రామయ్య ఇతర భూములను తనఖా పెట్టుకొని దీర్ఘకాల రుణాలు ఇచ్చే భూ తనఖా బ్యాంకులను భారతదేశంలో మొట్టమొదటి సారిగా కృష్ణాజిల్లా గుడ్లవెల్లూరులో 1925 అక్టోబరు 31వ తేదీన శ్రీకారం చుట్టడంతో గ్రామీణ రంగంలో రుణవసతులు కల్పించడంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1964లో సహకార చట్టం అమలులోకి వచ్చింది. రైతుల కష్టాన్ని వడ్డీ, చక్రవడ్డీ రూపంలో దోచుకుంటున్న కొందరు వ్యాపారులకు, పెత్తందారులకు అది ఇబ్బంది కలిగించినా రైతులకు మాత్రం వరప్రసాదంగా పరిణమించింది. మొత్తం మీద గ్రామీణ రంగంలో సహకార పరపతి వ్యవస్థ ప్రవేశించడంతో అప్పులు, వడ్డీలు, అపరాధ వడ్డీల బాధలు తగ్గిపోయాయని రైతులు ఆనందించారు. రాష్ట్రంలో సహకార వ్యవస్థ అంచలంచెలుగా ఎదిగి వేలాది కోట్ల రూపాయలు అప్పులు ఇచ్చే స్థాయికి చేరుకున్నది. తెలంగాణ రాష్ట్రంలోని ముల్కనూరు, అంకాపూర్ తదితర సొసైటీలు రాష్ట్రంలోనేకాక దేశంలోనే గుర్తింపు పొందాయి. మనదేశంలోనేకాక ఇతర దేశాల నుంచి కూడా ముల్కనూరు సొసైటీకి అధ్యయనం కోసం ఎంతోమంది విదేశీప్రతినిధులు వచ్చివెళ్లేవారు. అవేకాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇటు తెలంగాణలోనూ ఎన్నో సొసైటీలు రైతులకు సేవలు అందించి ఆదర్శంగా నిలిచాయి. కానీ గత రెండుమూడు దశాబ్దాలుగా సహకార వ్యవస్థ తిరోగమనంవైపు పయనిస్తున్నదేమోననిపిస్తున్నది. రాజకీయ జోక్యం పెరగడం, అవినీతి, దళారుల చేతివాటంతో అనేక సంఘాలు, సహకార రంగంలో నడుస్తున్న బ్యాంకులు నష్టాల ఊబిలో చిక్కుకుపోయాయి. ఆదాయవ్యయాలతో సంబంధం లేకుండా ఇష్టానుసారంగా ఉద్యోగులను నియమించడం, అక్రమాలను అదుపు చేయలేకపోవడంతో పరిస్థితి చేయిదాటిపోయిందనే చెప్పొచ్చు. రైతుల పేరుతోనే వారికి తెలియకుండా వారి భూములపై అప్పులు తీసుకొని భోంచేసిన పెద్దలు కూడా లేకపోలేదు. చివరకు సహకార వ్యవస్థ నష్టాల కడలిలో మునిగితేలుతుందనే చెప్పొచ్చు. ఎంతోపవిత్ర ఆశయంతో ప్రారంభించిన ఈ వ్యవస్థకు తూట్లు పొడవకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ప్రతి ఒక్కడూ ఇది చెడు అని చెప్పగలడు. అయితే అందులోంచి బయటపడే మార్గం చెప్పగలిగినవాడే నిజమైన ఆప్తుడు.



స్వామి వివేకానంద

స్నేహితుడైనప్పటికీ అవినీతి పరుడైతే సలహాదారునిగా వినియోగించుకోరాదు.



చాణక్యుడు

## ప్రజావాక్కు



### ఆర్థిక అసమానతలు తొలిగేదెలా?

గ్రామ స్వరాజ్యమని,సర్వమానవ సమానత్వమని సంవత్సరాలుగా వింటూనే ఉన్నాం. పేదరికం అడుక్కునే స్థాయినుండి ఆందోళనలు చేసేస్థాయికి చేరుకున్నా సమాజంలో సమతుల్యమనేది కరవై ప్రపంచం నలుమూలల విస్తరించిపోయింది.ఒక నిరక్షరాస్యుడైన నిరుపేద, అక్షరాస్యుడైన నిరుద్యోగి,ఆరుగాలం శ్రమించే అన్నదాత, తక్కువ జీతంతో బతికే సామాన్యుడు వీరంతా సమాజంలో గౌరవంగా బతకాలంటే పాలకులు మాత్రమే ఈ పరిస్థితిని చక్కదిద్దగలరు. తుఫానులాంటి విపత్తులు ఏర్పడినప్పుడు ఈనాటికి పునరావాసాల్లో ఆహారం కోసం అర్రులు చాస్తున్నస్థితి ఆర్థిక అసమానతలను మన కళ్లకు కడుతోంది. ఎందరో ధనవంతులుగాను, మరెందరో కనీసం తిండికిలేని వారుగాను ఉండడం వాతావరణ సమతుల్యానికి మించిన విపత్తు అక్టోబరు 12, 2023, నాన్ గవర్నమెంట్ యూరోపియన్ ఆర్గనైజేషన్ 'గ్లోబల్ హంగర్ ఇండెక్స్'2023 ప్రకారంఆకలి ప్రమాదకరస్థాయిలో ఉన్న 40 దేశాల సరసన భారతదేశం కూడా చేరడం అభివృద్ధి గణాంకాలకు అంతుచిక్కని విషయం.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### గెలుపోటములు

**పాలకులు** ఎంత మంచివారయినా ప్రజలకు ఉపయోగపడే పనులు ఎన్ని చేసినా ఓడటం అనేది సహజం. ఓడిన వారు మరోసారి గెలవటమూ సహజమే. కొన్ని రాష్ట్రాల్లో ప్రతి ఐదు సంవత్సరాలకి ఇలాజరుగుతూ ఉంది.అధికార మార్పిడి అనివార్యమవుతుంది. 2018లో ఐదురాష్ట్రాలలో జరిగిన ఎన్నికల్లో కనీసం ఒక్క రాష్ట్రంలోనైనా గెలవలేకపోయిన బిజెపి 2023లో అవే ఐదు రాష్ట్రాల్లో మూడింట్లో గెలిచి అధికారంలోకి రాగలిగింది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### జాగ్రత్తలు తీసుకోవాలి

**బ్లూమ్‌బర్గ్** సంస్థ ప్రతి నలుగురు వయోజనుల్లో ఒకరు అధిక బరువు లేదా స్థూలకాయంతో బాధపడుతున్నారని వెల్లడించడం చాలా ఆందోళన కలిగించే విషయం. ఇకనైనా భారత్ సత్వరమే మేల్కొని పీచు, మాంసకృత్తులతో సమతుల్యమైన ఆహారం తీసుకుంటూ శారీరకశ్రమకి ప్రాధాన్యం ఇస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### పెరిగిన భారత ఖ్యాతి

**నిజంగానే** భారత ఖ్యాతి ఇనుమడిస్తుంది. మొన్నటికి మొన్న జి20లో ఇంటర్నేషనల్ జీవ ఇంధన కూటమితోపాటు ఇంటర్నేషనల్‌సోలార్ అలయెన్స్‌తోపాటు ఇప్పుడు నవంబర్ 30నుండి డిసెంబరు 12వరకు జరిగిన కాప్28లో భారత్‌సహా తొమ్మిది దేశాలు సమూహంగా ఇంటర్నేషనల్ రివర్ సిటీస్ అల యన్స్ ఫామ్ కావడం గొప్ప విషయం. దానికి ఇన్స్టిట్యూట్ ఫర్ అర్బన్ సిటీస్ సెక్రటరీగా పని చేయడం కూడా గొప్ప విషయం. ఇందులో ఆస్ట్రేలియా, డెన్మార్క్, నెదర్లాండ్, భూటాన్,జపాన్ లాంటి దేశాలు ఉండడం గొప్పపరిమాణం.ఈఅలయెన్స్ ఫార్మేషన్‌కి ఇన్స్పిరేషన్‌గా 'క్లీన్‌గంగ మిషన్' మిషన్ నిలవడం గమనించదగ్గ విషయం. ప్రపంచమంతా అట్లాంటిక్ వదిలి పసిఫిక్ మీదపడిన నేపథ్యంలో ప్రపంచ రాజకీయాలే ఇండో పసిఫిక్‌గా మారిననేపథ్యంలోభారత్‌మరింత ముందుకుఅడుగు వేస్తున్నది.

-భారత అవినాష్, జనగామ

### ఇదో వైకుంఠపాళి ఆట

**ఎన్నికలలో** గెలిచిన వారు పొంగిపోరాదు. ఓడిన వారు కుంగిపోరాదు.గెలిచేవరకు పోరాడుతూనే ఉండాలి. వైకుంఠపాళి ఆటలో నిచ్చెన ఎక్కి పైకి వెళ్లిన వారు పామునోట్లో పడి కిందికి జారిపోతుంటారు. మళ్లీ నిచ్చెన ఎక్కి పైకి వెళుతుంటారు. ఎన్నికలలో గెలుపు ఓటములు కూడా అంతే. రాజకీయ నాయకులు వీటిని లైట్‌గా తీసుకోవాలి. గెలుచుట, ఓడుట కొరకే, ఓడుట గెలుచుట కొరకే అని తెలుసుకోవాలి.

-మిథునం, హైదరాబాద్

### ట్రాఫిక్ స్నిగల్ ఏర్పాటు చేయాలి

**హన్మకొండ** జిల్లా గోపాల్‌పూర్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జంక్షన్‌లో నాలుగు బాటల మధ్య ట్రాఫిక్ స్నిగల్ లేకపోవడం చేత నిత్యం అనేక ప్రమాదాలు జరిగి అనేక మంది ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ రోడ్డుగుండా వేలాది స్కూల్ బస్సులు నడుస్తాయి.ఎవరు ఎలా వస్తారో తెలియదు. ఎటుపోతారో తెలియదు.విపరీతమైన వేగంతో రావడం అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి అనేక మంది క్షతగాత్రులు అవుతూ ఉన్నారు. పోలీసు ట్రాఫిక్ శాఖ స్పందించి తక్షణమే ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలి. కనుక అధికారులు వెంటనే స్పదించి ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలుకాపాడాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, హన్మకొండ జిల్లా

**ఎడిట్ పేజీకి..**
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# నవజాత శిశువుపై అక్కసు వెలిబుచ్చడమా!

***పదేళ్ల క్రితం భౌగోళిక తెలం గాణగా ఆవిర్భవించిన మన తెలంగాణ నిరుద్యోగుల, రైతుల ఆత్మహత్యలకు తావులేని తెలంగాణగా, ఈ రాష్ట్ర ప్రజలం దరికీ ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత విద్య, వైద్యంతోపాటు స్థాపనా సదుపాయాలను సమకూర్చే ప్రజాస్వామిక తెలంగాణగా, మహిళల హక్కులు, మానవహక్కులకు స్వర్గధామంగా మారాలని ప్రజలు కలలు గంటున్న మాట వచ్చి నిజం. అయితే కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఏర్పడిన ఈ ప్రభుత్వం నిజమైన ప్రజా ప్రభుత్వంగా నాలుగుకోట్ల తెలంగాణ ప్రజల కలలను ఏ మేరకు నెరవేరుస్తుందో రాబోయే ఐదేళ్ల కాలమే తేల్చిచెప్పాల్సి ఉంది.***



డాక్టర్ నీలం సంపత్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ముచ్చటగామూడోసారి ఎంతో ఉద్విగ్న భరితమైన వాతావరణంలో జరిగిన ఎన్నికల్లో అందరూ ఊహించిన విధంగానేపదేళ్ల కిందట ఆ రాష్ట్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కానుకగా అందించిన కాంగ్రెస్ పార్టీకే తెలంగాణ ప్రజలు పాలనా పగ్గాలను అందించి ఆశీర్వదించారు. ఎవరో ఇవ్వడమేమిటి మేమే చావు నోట్లోకి వెళ్లి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని పోరాడి సాధించుకున్నామని పదే పదే చెప్పే ఉద్యమ పార్టీని గతంలో రెండుసార్లు గెలిపించినా ఈసారి ఆ మంత్రం పారలేదు. తెలంగాణ ప్రజలు చాలా స్పష్టమైన తీర్పుతో ఉద్యమ పార్టీకి మూడోసారి రాష్ట్రపాలనా పగ్గాలు ఇవ్వడానికి నిరాకరించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలిచ్చిన తీర్పుని బారాస శిరోధార్యంగా భావించక తప్పదు. 119 శాసన సభ స్థానాలు కలిగిన తెలంగాణ రాష్ట్ర శాసనసభలో రాజ్యాంగ నియమాలననుసరించి అధికారం కైవసం చేసుకోవడానికి ఏ రాజకీయ పార్టీకైనాగెలవడానికి అవసరమైన స్థానాలు 60కాగా ఆ మ్యాజిక్ ఫిగర్‌ను దాటి కాంగ్రెస్ పార్టీ 64స్థానాల్లో గెలవడంతోపాటు తన మిత్రపక్షమైన సిపిఐతో కలిపి 65మంది శాసన సభ్యులను కలిగివున్న నేపథ్యంలో ఆపార్టీ లెజిస్లేచర్ పార్టీ నాయకుడైన రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం కొలువుతీరి ఓ రోజైనా గడవకముందే చైతన్యవంతులైన తెలంగాణ రాష్ట్ర ప్రజల తీర్పుని అవహేళన చేస్తూ నిన్నటి వరకు తొమ్మిదేళ్లపాటు అధికారంలో తులతూగి మళ్లీ ఈ దఫా కూడా గెలిచిన శాసన సభ్యుడొకరు తాను గతంలో శాసన సభ్యుడిగా,మంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా పనిచేసిన వైనాన్ని సైతం మర్చిపోయి నిన్నటికి నిన్న తెలంగాణ ప్రజలెన్నుకున్న ఈ ప్రజాప్రభుత్వం ఆరునెలలు సైతం కొనసాగదని అక్కసు వెళ్లగక్కడాన్ని పరోక్షంగా ఈ ప్రజా ప్రభుత్వాన్ని ఫిరాయింపుల ద్వారా కూలదోస్తామనే సంకేతాలనిస్తున్నట్లుగానే ప్రజలు భావిస్తున్నారు. ఈచర్య అనైతికమే కాదు రాజ్యాంగ విలువలను సమాధి చేసే దుశ్చర్యగా అభివర్ణించక తప్పదు. మరోవైపు జాతీయ పార్టీకి చెందిన మరో శాసన సభ్యుడు సైతం మరో అడుగు ముందుకేసి 65 మంది శాసన సభ్యులతో కొనసాగుతున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది తిరగకుండానే ఫిరాయింపులతో కూల్చివేయబడి దాని స్థానంలో కేవలం 8మంది శాసనసభ్యులతో కూడిన తమ పార్టీ తప్పక అధికారంలోకి వస్తుందని ఢంకా బజాయించడం. దానికి కేంద్ర మంత్రిగా పనిచేసిన మరో నాయకుడు వంత పాడడం ఈనాడు దేశరాజకీయాల్లో వివిధ రాష్ట్రాలలో అలాంటి తంతుకు తెరదీస్తూ వస్తున్న సదరు రాజకీయపార్టీ స్వభావాన్ని తెలంగాణ ప్రజలు సులభంగానే అర్థం చేసుకుంటారని చెప్పక తప్పదు. అధికారం శాశ్వతం కాదు. అధికారాన్ని కోల్పోయినవారు అసహనానికిగురై రాజ్యాంగ విలువలను అగౌరవపరచరాదు.నిజానికి బలమైన ప్రతిపక్షమే ప్రజాస్వామ్య వ్యవస్థను పరిపుష్టి చేస్తోంది. ఈ నేపథ్యంలో 54మంది శాసన సభ్యులతో కూడిన ఈవిపక్షపార్టీల సమూహం పూర్తి నిబద్ధతతో ప్రజలపక్షాన నిలిచి నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఐదేళ్లకాలం పాటు తమ బాధ్యతను విజయవంతంగా నెరవేర్చేక్రమంలో ప్రభుత్వంతో రాజ్యాంగ బద్ధంగా పోరాడుతూ ప్రజల మనస్సులను గెలవాలి. అంతేకాని కోట్ల రూపాయల పెట్టుబడితో హార్స్ ట్రేడింగ్ ద్వారా ఫిరాయింపులతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసినపాలక పార్టీని నిట్ట నిలువున చీల్చడం ద్వారా ప్రభుత్వాన్ని కూలదోస్తామనే సంకేతాలివ్వడం అంత్యంత దురదృష్టకరం. ఈ అవినీతికర పరిణామాలు ప్రజాతీర్పుని అవహేళన చేసేవే.కాబట్టిప్రజలు ఈ తరహా అప్రజాస్వామిక చర్యలను తప్పక తిప్పి కొడతారనే సత్యాన్ని గుర్తుంచుకోవాలి. మరోవైపు శాసనసభచే రూపొందించబడే అనేక అభివృద్ధి పథకాలను అమలు పరిచే క్రమంలో కార్యనిర్వాహకవ్యవస్థకు వెన్నముకలాంటి బ్యూరోక్రసీలో ముఖ్య విభాగాలైన జిల్లా పాలన రెవెన్యూ, పోలీసు శాఖలు ఆయా శాఖలకు చెందిన ప్రామాణిక మార్గదర్శకాలను త్రికరణశుద్ధిగా అమలు చేయడం ద్వారా పాలనను కొనసాగించాలే తప్ప అధికారంలో వున్న వారి అడుగులకు మడుగులొత్తరాదనేది ప్రజాభీష్టంగా గుర్తుంచుకోవాల్సిందే. రాబోయేకాలంలో ఐదారు లక్షల కోట్ల రూపాయలపైచిలుకు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమంకోసం. అభివృద్ధి కోసం అవసరమైన ప్రణాళికలను రచించబోయే క్రమంలో తెలంగాణ భౌగోళిక పరిస్థితులపై, సామాజిక, ఆర్థిక సమస్యలపై లోతైన అవగాహన కలిగిన తెలంగాణ విద్యావంతుల, బుద్ధిజీవుల,ఉద్యమకారుల, విషయ నిపుణుల సలహాలను,సూచనలను స్వీకరించాలి. మధ్యతరగతి, నిరుపేద వర్గాల ప్రజలపై పెనుభారం పడనివ్వని పన్నుల విధానాన్ని రూపొందించాలి. వనరుల సేకరణలో ప్రజారోగ్యాన్ని విషవలయంలోకి తోస్తున్న అబ్కారీశాఖపై ఆధారపడకుండా ఇతర అనేక మార్గాల ద్వారా అధిమొత్తంలో రాబడులను సేకరించుకోవాలి. వీటితోపాటు ప్రభుత్వం తన ఆదాయ, వ్యయాలకు సంబంధించి పూర్తి పారదర్శకతను పాటించాలి. ఉచితాల పెనుభారంతో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో చిక్కుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.పత్రికలూ, ప్రసార సాధనాలు రాజకీయ విశ్లేషకులు,వ్యాసకర్తలు సైతం వారికిష్టమైన రాజకీయపార్టీల,నాయకుల ప్రయోజనాల కోసం కాకుండా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధే కేంద్ర బిందువుగా తమ వృత్తి వ్యాసాంగాన్ని కొనసాగించాలి. ఎన్నికల సమరంలో గెలిచి అధికారాన్ని హస్తగతం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ప్రకటించిన ఆరు గ్యారంటీలతో పాటు ఇతర ఎన్నికల హామీలను పూర్తిచేయడానికి వందశాతం చిత్తశుద్ధితో కృషి చేయాల్సిందే. ఉద్యోగాల కల్పన ద్వారా నిరుద్యోగ యువతను ఉత్పాదక శక్తిగా మార్చాలి. సమగ్ర వ్యవసాయ విధానాన్ని రూపొందించడం ద్వారా వ్యవసాయాన్ని ఓ అత్యంత లాభదాయకమైన ఉత్పత్తి రంగంగా మార్చి రైతులు, రైతు కూలీల సంక్షేమానికి పెద్ద పీటవేయాలి. మరీ ముఖ్యంగా ప్రభుత్వ పాలనా విధానాలను అవసరమైన ప్రతీసారీ ప్రశ్నించే ప్రజాస్వామ్య గొంతుకులకు స్వేచ్ఛను కల్పించాల్సిన బాధ్యత నిస్సందేహంగా ప్రభుత్వానిదే.తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం విద్వేషాగ్నిని రగిలించడం ద్వారా ఆ నెగళ్ళలో చలికాచుకోవాలని ప్రయత్నిస్తున్న మతతత్వ రాజకీయ పార్టీపట్ల అప్రమత్తంగా వుండాలి. ఈ నేపథ్యంలో ఆరు దశాబ్దాల తెలంగాణ బిడ్డల నెరవేరని కలగా మిగిలిన నీళ్ళ,నిధులు, నియమకాల సాధన కోసం మొక్కవోని దీక్షతో ముందుకు సాగిలి.పదేళ్ల క్రితం భౌగోళిక తెలంగాణగా ఆవిర్భవించిన మన తెలంగాణ నిరుద్యోగుల,రైతుల ఆత్మహత్యలకు తావులేని తెలంగాణగా, ఈ రాష్ట్ర ప్రజలందరికీ ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత విద్య, వైద్యంతోపాటు స్థాపనా సదుపాయాలను సమకూర్చే ప్రజాస్వామిక తెలంగాణగా, మహిళల హక్కులు, మానవహక్కులకు స్వర్గధామంగా మారాలని ప్రజలు కలలు గంటున్న మాట వచ్చి నిజం. అయితే కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఏర్పడిన ఈ ప్రభుత్వం నిజమైన ప్రజా ప్రభుత్వంగా నాలుగుకోట్ల తెలంగాణ ప్రజల కలలను ఏ మేరకు నెరవేరుస్తుందో రాబోయే ఐదేళ్ల కాలమే తేల్చిచెప్పాల్సి ఉంది. •



# పోషకాహార లోపాన్ని అధిగమించలేమా?

దుంగ జయరాం

ఒక దేశం అభివృద్ధి ఆ దేశంలో ఉండే మానవ వనరులపై ఆధారపడి ఉంటుంది. అక్కడ ఉండే ప్రజలు ఆరోగ్యస్థాయి ఆ దేశం అభివృద్ధిని నిర్ణయించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. మంచి పోషకాహారం తీసుకున్న ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు.అయితే అందరూ సరైన పోషకాహారాన్ని అన్ని సమయాలలో తీసుకోలేరు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. పోషకాహారం ప్రాముఖ్యత గురించి పౌరులకు అవగాహన కల్పించడానికి ఆరోగ్యకరమైన, స్థిరమైన జీవనశైలిని అనుసరించేలా వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన శారీరక ఆరోగ్యానికి పిండి పదార్థాలు, మాంసకృతులు,కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు మొదలైనవి అత్యంత అవశ్యకం. ఇవి మానవుని శరీరంలో అవసరమైనంత స్థాయిలో లేకపోవడాన్ని పోషకాహార లోపం అనిచెప్పొచ్చు. పోషకాహార లోపం అనేది శరీరంలో అవసరమైన పోషకాల లోపాన్ని సూచిస్తుంది. అయితే అధిక పోషకాహారం అధిక పోషకాలను సూచిస్తుంది. పోషకాహార లోపంప లేదా అధిక పోషణ అనేది పెద్దలతో పోల్చితే పిల్లల్లోనే అధికంగా ఉంటుంది. పిల్లల్లో వయస్సుకు తగిన ఎత్తు లేకపోవడం,ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం, వయస్సుకు తగ్గ బరువు లేకపోవడం అనేవి పోషకాహార లోపాన్ని తెలియచేస్తాయి.ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 720 మిలియన్ల నుండి 811మిలియన్ల మంది ప్రజలు ఆకలితో బాధపడుతున్నారు.2019లో కంటే వీరు దాదాపు 161 మిలియన్లు ఎక్కువ.అలాగే 2020లో 2.4 బిలియన్ల మంది ప్రజలు అంటే ప్రపంచ జనాభాలో 30శాతం కంటే ఎక్కువ మంది, మధ్యస్థంగా లేదా తీవ్రంగా ఆహార, అసురక్షితంగా ఉన్నారు. తగిన ఆహారాన్ని సక్రమంగా పొందడంలేదు. ప్రపంచవ్యాప్తంగా ప్రయత్నాలు ఉన్నప్పటికీ 2022లో ఐదు సంవత్సరాల తక్కువ వయసు ఉన్న 45 మిలియన్ల మంది పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు లేరని అంచనా వేయబడింది. 148 మిలియన్ల మంది వయస్సుకు తగ్గ ఎత్తులేరు.37మిలియన్ల మంది అధిక బరువు కలిగి ఉన్నారు.2030 నాటికి ఆకలి లేని ప్రపంచాన్ని సృష్టించడం అనే లక్ష్యాన్ని సాధనలో ఇవన్నీ అడ్డంకిగా నిలుస్తున్నాయి. ఇక మనదేశం పరిస్థితి చూస్తే ప్రపంచవ్యాప్తంగా పోషకాహార లోపం ఉన్న పిల్లల్లో మూడింట ఒకవంతు మంది భారతీయులే ఉండటంతో, ప్రపంచంలోనే పిల్లల పోషకాహార లోపం ఉన్నవారిలో భారతదేశం ఒకటి. భారత ప్రభుత్వ జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే5 ప్రకారం ఐదేళ్లలోపు పిల్లల్లో ముప్పైఆరుశాతం మంది వయస్సుకు తగ్గ ఎత్తు, 19శాతం మంది ఎత్తుకు తగ్గ బరువు, 32 శాతం మంది వయస్సుకు తగ్గబరువు లేరని తెలిపింది. మూడుశాతం మంది అధిక బరువు కలిగి ఉన్నారు.చదువులేని తల్లులకు పుట్టిన పిల్లలు, అత్యల్ప సంపదలో ఉన్నపిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. ఐదు సంవత్సరాల పిల్లల్లో రక్తహీనత గలవారు 67శాతం మంది ఉన్నారు. ఈ సంఖ్య ఎన్.ఎఫ్.హెచ్.యస్ నాలుగులో 59శాతం ఉంది. 50సంవత్సరాల కంటే తక్కువ ఉన్న పురుషులలో25శాతం మంది, స్త్రీలలో 57శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. 50యేళ్లలోపు స్త్రీలలో 19 శాతం, పురుషులలో 16శాతం మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు.అయితే 24 శాతం స్త్రీలు, 23శాతం పురుషులు ఉబకాయానికి గురువుతున్నారు.అలాగే 1.38 బిలియన్ల జనాభాలో దాదాపు 40శాతం మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. మహారాష్ట్ర తర్వాత బీహార్, గుజరాత్‌లలో దేశంలోని పిల్లల్లో పోషకాహార లోపం అత్యంత దారుణంగా ఉంది. మిజోరం,సిక్కిం, మణిపూర్ వంటి అత్యల్ప పోషకాహారలోపం ఉన్న రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెందిన దేశాల కంటే పోషకాహార లోపం రేట్లు చాలా ఎక్కువగా ఉన్నాయి. కారణాలలో అత్యంత ప్రధానమైనది పేదరికం.వీరిలో కొనుగోలు శక్తి తక్కువగా ఉండటం వలన సంతులిత ఆహారాన్ని తీసుకోలేకపోతున్నారు.ఒకరి సంపాదనపైనే ఎక్కువ మంది ఆధారపడి జీవిస్తారు. ఇక కొంతమందిలో పోషకాహారం మీద తగిన చైతన్యం లేదు. అలాగే మలేరియా, అతిసారం వంటి అంటువ్యాధులు పోషకాహార లోపానికి కారణమవుతున్నాయి. గర్భంతో ఉన్నవారికి ఎక్కువ మోతాదులో పోషకాలు అవసరం.కాని వారికి సరైన అవగాహన లేక పోషకాహార లోపానికి గురవుతున్నారు. కొన్ని కుటుంబాలలో బాలురులతో పోల్చితే బాలికలు తక్కువ ఆహారాన్నితీసుకోవడం కూడా ఒక కారణం. ఇంకా అనాథ పిల్లలు, ఎవరూ లేని వృద్ధులు మొదలైనవారు ఎక్కువ శాతంలో పోషకాహారలోపానికి గురువుతున్నారు.ఇంకా గిరిజనులు, సామాజికంగా వెనుకబడినవారు. మురికివాడల్లో నివాసం ఉన్నవారు. సంచార జాతుల వారు మొదలైన వారికి తగినంత ఆర్థికపరిపుష్టి లేక సమతుల్య ఆహారాన్ని పొందలేకపోతున్నారు.ఇంకో కోణంలోచూస్తే ఎగువ మధ్యతరగతి,ఎగువ తరగతి ప్రజలలో కూడా పోషకాహార లోపం ఉంటుంది. తగినంత సంపాదన ఉన్నాకూడా వారి ఆహారపు అలవాట్లు వలన అంటే పాలిష్ చేసిన బియ్యం వాడడం, పిజ్జాలు, బర్గర్లు తినడం, పనిఒత్తిడి వలన తగిన సమయంలో ఆహారాన్ని తీసుకోలేకపోవడం మొదలైనవి కారణాలుగా చెప్పొచ్చు. దేశంలో ఈ లోపాన్ని తరిమికొట్టడానికి కేంద్ర ప్రభుత్వం చాలా పథకాలు అమలు చేస్తుంది. పోషకాహారలోపం, రక్తహీనతను తగ్గించడానికి కేంద్రం పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలను అమలు చేస్తుంది. •

# దా'రుణ'యాప్‌లతో జీవితాలు బలి!

మోటె చిరంజీవి

రోజురోజుకు రుణయాప్‌ల అరాచకాలు పెరిగిపోతున్నాయి. తద్వారా ఎంతో మంది బాధితులు ఈ రుణ యాప్‌ల మోసాలకు బలవుతున్నారు. అధిక వడ్డీలను వసూలు చేస్తున్న ఈ అక్రమ యాప్‌ల బారినపడి అనేక మంది తమ ప్రాణాలను తీసుకోవడమే కాకుండా తీవ్రఅప్పుల పాలవుతున్నారు. గడచిన ఐదేళ్లలో రుణ(లోన్)యాప్‌ల వ్యాపారం రెట్టింపు కావడంతో వాటి నిర్వాహకుల వేధింపులు కూడా పెరిగాయి. అప్పు తీసుకున్న వారి ఫోన్ నెంబర్లు, వారి ఛాయాచిత్రాలు, వారు ఎక్కడున్నారన్న సమాచారం, వారికి సంబంధించిన వీడియోలతోపాటు, తదితర వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి,వారి నెంబర్లకు పంపించి, బాధితులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. చట్టవిరుద్ధ రుణ యాప్‌లు, అధికవడ్డీ రేట్లు వసూలు చేయడం, డబ్బు రికవరీ చేయడానికి బెదిరింపులకు పాల్పడడం వంటి అంశాలపై నిత్యం వివిధ మాధ్యమాల్లో చూస్తున్నాం. ఈ రుణ యాప్‌లు చాలా ప్రమాదకరం. రుణయాప్ ద్వారా లోన్ ఇచ్చేముందు మనకు సంబంధించిన అన్ని వివరాలు తీసుకుంటారు. వీటికి ఎలాంటి అనుమతులు ఉండవు. ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకొని, క్షణాల్లో రుణాలు అందిస్తూనే అధిక వడ్డీలు వసూలు చేస్తున్నాయి. రుణాలు చెల్లించడంలో విఫలమైన వారిపై బెదిరింపులకు పాల్పడుతూ వారి ప్రాణాలను సైతం బలి తీసుకుంటున్నాయి.ఇలా వ్యక్తిగత సమాచారం సేకరించడం, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమే కాక భద్రతకు ప్రమాదకరమని కేంద్రం హెచ్చరిస్తున్నప్పటికీ రుణయాప్‌ల దందాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు ఇచ్చింది. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఇచ్చిన నివేదిక ప్రకారం 600కుపైగా ఫేక్ రుణయాప్‌లు అందుబాటులో ఉన్నాయని, రుణాల కోసం ఏదైనా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే ముందు యాప్ పేరు, దాని రేటింగ్, యాప్‌స్టోర్‌లో సమీక్షలు, ఇతర వివరాలను పరిశీలించాలి. భారతీయ రిజర్వుబ్యాంకు నుంచి అనుమతి పొందిన బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్ బిఎఫ్‌సి)లతో ఒప్పందం కుదుర్చుకున్న యాప్‌లు రుణాలు ఇవ్వాలి. కానీ ఇక్కడ మూతపడిన ఎన్బిఎఫ్సీలతో పొత్తు పెట్టుకుని ఆన్‌లైన్ రుణాల పేరిట అడ్డగోలుగా దందాలు చేస్తున్నాయి. బీద,మధ్యతరగతి



కుటుంబాలు.చిరు వ్యాపా రులు, యువతకు ఎలాంటి హామీ లేకుండా తక్కువ అప్పు లు ఇచ్చి,అధిక వడ్డీని వసూలు చేస్తున్నాయి.వడ్డీలు కట్టలేని పరిస్థితి ఉన్నప్పుడు వారు వారి అమూల్యమైనటువంటి ప్రాణాలను తీసుకుంటున్నారు. కానరాని లోకాలకు వెళ్త న్నారు. రుణయాపుల నిర్వాహకుల వేధింపులతో 2021లో దేశవ్యాప్తంగా 68 మంది ఆత్మహత్య చేసుకుంటే తెలంగాణలో ఈ రుణ యాపుల వేధింపులతో ఐదుగురు ఆత్మహత్య చేసుకున్నారు. ఒక్క యేడాదిలోనే 2500 ఫిర్యాదులు పోలీసు స్టేషన్‌లో నమోదు కాగా ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు విచారణ చేపట్టి వీటి వెనుక కీలకపాత్ర పోషిస్తున్న చైనా జాతీయులను కూడా అరెస్టు చేసినట్లు ప్రకటించారు. పెట్టుబడుల పేరిట మోసాలకు పాల్పడుతూ రూ.903 కోట్లు కొట్టేసి అడ్డదారిలో చైనాకు పంపిన ఇద్దరిని పట్టుకున్న ఉదాంతం హైదరాబాద్‌లో వెలుగుచూసింది. ప్రపంచవ్యాప్తంగా ఆన్‌లైన్‌లో రుణయాప్‌ల కార్యకలాపాలు పది శాతం ఉండగా, భారత్‌లో 45శాతం,చైనాలో 28శాతం,ఫిలిప్పీన్స్, మలేషియా, థాయిలాండ్‌లో పదిశాతం ఉన్నాయి. యూట్యూబ్ వీడియోల లింకుల ద్వారా ప్లేస్టోర్‌ల ద్వారా, ఈయాప్‌లు పంపించి కొన్ని కోట్లు కొల్లగొట్టిన వారు ఉన్నారు. వారిలో అధికశాతం చైనా దేశానికి చెందినవారు. ఆన్‌లైన్ మోసాలు రుణయాప్‌ల ద్వారా సంపాదించిన డబ్బులను దొంగ పత్రాలతో ఏర్పాటుచేసిన కంపెనీల ద్వారా విదేశాలకు తరలించి, అక్కడి నుంచి చైనాకు తరలిస్తున్నారు.రుణయాపుల ద్వారా అప్పుల తీసుకున్న వారు మీ ఇంట్లో కుటుంబ సభ్యులు గాని,తల్లిదండ్రులకు గాని,భార్యబిడ్డలకు గాని తెలియచేయాలి. ఒత్తిళ్లకు తలొగ్గి అఘాయిత్యాలు చోటుచేసుకోకుండా, రుణయాప్‌ల వారు ఒత్తిడి తెస్తే పోలీసు వారిని, సైబర్ క్రైమ్ వారిని, సంప్రదించి ఫిర్యాదు చేయాలి. రుణయాప్‌ల ద్వారా అప్పులు తీసుకోవడం మాని, ఆర్బిఐ నిబంధనల ప్రకారం పనిచేసే సంస్థలవద్ద మాత్రమే అప్పు తీసుకోవాలి. ఇంత సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఈ కాలంలో జాతీయ సైబర్ నేరాల ఫోరెన్సిక్ సేవలు, సైబర్ క్రైమ్ పోలీసులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ఆన్‌లైన్ మోసాలను నియంత్రించడంలో పాత్రవహిస్తున్నారు.ప్రాణం ఉంటే అప్పుఈరోజు కాకపోతే రేపు కూడా తీర్చవచ్చు. కానీ ఆత్మస్థైర్యాన్ని కోల్పోయి, అఘాయిత్యాలు చేసుకోకుండా, మనోస్థిరంతో ఉండి మీ కుటుంబానికి బాసటగా నిలవండి. •

15-12Pg5:Layout 1 1/1/02 5:49 AM Page 1



# పోలండ్ ప్రధానిగా డొనాల్డ్ టస్క్ ప్రమాణం



**వార్సా, డిసెంబరు 14:** ఎనిమిదేళ్ల కన్సర్వేటివ్‌ల పాలన తర్వాత తొలిసారిగా పోలండ్‌లో కొత్తప్రధాన మంత్రి డొనాల్డ్ టస్క్ ఆయన కేబినెట్ బుధవారం బాధ్యతలు స్వీకరించింది. అధ్యక్షుడు వీరందరిచేత ప్రమాణస్వీకారం చేయించారు. యూరోపియన్ యూనియన్ సానుకూల ప్రభుత్వంగా వచ్చిన డొనాల్డ్ టస్క్ ప్రభుత్వం ఇకపై పోలండ్ ఆర్థిక వృద్ధికి బాటలు వేస్తుందని పేరొనకంటున్నారు. తొమ్మిదేళ్లపాటు ప్రతిపక్షంలో కొనసాగిన టస్క్ ఇపుడు అధికార పగ్గాలుచేపట్టారు. ఈ సందర్భంగా అమెరికా విదేశాంగమంత్రి ఆంటోని బ్లింకెన్, జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్ వంటి యూరోపియన్ నేతలందరూ టస్క్‌ను అభినందించారు.

యూరోపియన్ యూనియన్‌లో మరోసారి పోలండ్ కీలక కేంద్రం కాగలదని పోలండ్ ఇకపై యూరోపియన్ యూనియన్‌తోపాటు పోలండ్ జర్మన్ సంబంధాలను కూడా మరింత మెరుగుపరుస్తుందని షోల్జ్ ఆశాభావం వ్యక్తంచేసారు. గత అక్టోబరు 15వ తేదీ జరిగిన ఎన్నికల్లో కొన్ని చిన్న పార్టీలు ఒకగ్రూపుగా ఏర్పడి వేరువేరు టికెట్లపై పోటీచేసి గెలిచినా టస్క్ నాయకత్వానికి మద్దతు పలికారు. దేశంలో అడుగంటిపోయిన న్యాయం, చట్టాలను మళ్లీ పునరుద్ధరించి ప్రజాస్వామ్య వ్యవస్థను కట్టుదిట్టంచేస్తామని వీరంతా పేర్కొన్నారు. ముందు రోజే టస్క్ ప్రభుత్వం విశ్వాస తీర్మానం ఆమోదం పొందింది. ఉక్రెయిన్‌కు మద్దతు ఉంటుందని, ఇతర మిత్రదేశాలతో మన సంబంధాలు మరింత ధృఢం అవుతాయని టస్క్ ఈసందర్భంగా పేర్కొన్నారు. కన్సర్వేటివ్‌ప్రభుత్వ సన్నిహితుడే అయిన దేశ అధ్యక్షుడు ఆండ్రెజ్ దుడా కేబినెట్ మొత్తంచేత ప్రమాణం చేయించారు. ఇప్పటికే ప్రభుత్వ ఏర్పాటు ఆలశ్యమయిందని చెప్పారు. యూరోపియన్ దేశాలతోసత్సంబంధాలుకొనసాగిస్తామని, అలాగేదేశంలో ప్రస్తుతం సమస్యాత్మకంగా మారిన వలసల ప్రవాహాన్ని అరికడతామని చెప్పారు. మధ్య ప్రాచ్యదేశాల నుంచి యూరోపియన్ యూనియన్‌లోకి బెలారస్, పోలండ్ తూర్పువైపు సరిహద్దునుంచి అక్రమంగా చొరబడుతున్న సంగతి తెలిసిందే. యూరోపియన్ మిత్రులు జర్మనీ, ఉక్రెయిన్‌లతోపాటు ఇతర అన్ని దేశాలతోను సత్సంబంధాలుంటాయని అన్నారు. టస్క్ కేబినెట్‌లో మాజీ విదేశాంగ మంత్రి రెడెక్ సికోర్‌స్కీ మళ్లీ అదే మంత్రిపదవికి వస్తున్నారు. న్యాయ శాఖకు అదమ్ బోద్నార్‌ఖు ఎంపికచేసారు. రక్షణమంత్రిగా వ్లావిస్లా కోసినియాక్ కామిస్జను నియమించారు.

నాటోలో పోలండ్ సభ్యత్వంక ఒనసాగిపుతోపాటు యూరోపియన్ యూనియన్‌తో సత్సంబంధాలను నెలకొల్పడంలో కోసినియాక్ విశేశ కృషిచేసారు. సాంస్కృతిక మంత్రిగా బార్లోమిజ్ సీంకీవిక్జ నియమితులయ్యారు. మాజీ అంతర్గత వ్యవహారాల మంత్రిగా కూడా పనిచేసారు. నోబెల్ సాహిత్య బహుమతి గ్రహీత క్వొవో వాదిస్ రచయి హెన్రీ సీంకివిక్జ్‌మనుమడే ప్రస్తుత సాంస్కృతిక మంత్రి. రాజకీయ నియంత్రణనుంచి మీడియాకు స్వేచ్ఛను కల్పించడమే తన మొదటి బాధ్యతగా పనిచేస్తానని ఆయన వెల్లడించాడు.



## లోక్‌సభ కేసు నిందితులకు
# ఏడురోజుల పోలీస్ కస్టడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** లోక్‌సభలోకి ప్రవేశించడం, పార్లమెంటు బయట నిరసన ప్రదర్శనలు నిర్వహించిన మొత్తం నలుగురు నిందితులను ఏడురోజులపాటు పోలీస్ కస్టడీకి అనుమతించారు. భద్రతా లోపాలను ఎత్తిచూపించిన ఈఘటనతో మొత్తం పోలీస్ విభాగం అప్రమత్తం అయింది. నిందితులందరినీ ఏడురోజులపాటు పోలీస్ కస్టడీకి కోరుతూ పోలీసులు దాఖలుచేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి అనుమతించారు. సాగర్‌శరనమ, డి.మనోరంజన్‌లను లోక్‌సభలో అదుపులోకి తీసుకోగా, నీలమ్ దేవి,అమోల్ షిండేలను పార్లమెంటు బయట అరెస్టుచేసారు. వీరిని మరింత సమగ్రంగా విచారణచేసేందుకు ఏడురోజులపాటు కస్టడీకి ఇవ్వాలని కోరారు. నలుగురినీ చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టంతోపాటు ఐపిసిలోని వివిధ సెక్షన్ల కింద అరెస్టుచేసారు. ప్రత్యేక న్యాయమూర్తి హర్‌దీప్‌కౌర్ ఎదుట నిందితులను హాజరుపరిచారు. పోలీసులు 15రోజులు కస్టడీ కోరగా న్యాయమూర్తి కేవలం వారం రోజులపాటు మాత్రమే కస్టడీకి ఆదేశించారు. నిందితులు పొగ గొట్టాలను వారి షూలలో నిక్షిప్తంచేసుకుని వచ్చారని, రెండుజతల షూలను లక్నోలో కొనుగోలు చేసి ఇక్కడకు తెచ్చారని పోలీసులు కోర్టులో నివేదిక ఇచ్చారు. పొగ గొట్టాలను ముంబయిలో కొనుగోలు చేసారని, నిందితులు కొన్ని కరపత్రాలనుకూడా తమ వెంట తెచ్చారని పోలీసులు న్యాయమూర్తికి నివేదించారు. కోర్టులో పోలీసులు తమ వాదనను వినిపిస్తూ వీరంతా కలిసి ఒక భారీ సంఘటనకు పాల్పడాలన్న ఉద్దేశ్యంతోనే లోక్‌సభలోకిప్రవేశించారని, సందర్శకుల పాస్‌లు ఇద్దరికే ఉన్నందున వారుమాత్రమే లోపలికి వచ్చారని, మిగిలిన ఇద్దరు బయటనే నిరసన తెలిపారని, వీరి అసలు ఉద్దేశ్యం గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే వీరికి ఏదైనా ఉగ్రసంస్థతో లింకులు ఉన్నాయా అన్న కోణం నుంచి కూడా దర్యాప్తుచేయాల్సి ఉందని వివరించారు. పార్లమెంటుకు వచ్చేముందు వారి సన్నిహితుడు విశాల్ ఇంట్లోనే బసచేసారని, ఆతడిని కూడా గురుగ్రామ్‌లో అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ సంఘటనకు మాస్టరమైండ్ లలిత్‌ఝా ప్రస్తుతం పరారీలో ఉన్నారన్నారు.



## షాహీ ఈద్గాలో సర్వేకు
# అలహాబాద్ హైకోర్టు ఆదేశాలు

**అలహాబాద్,డిసెంబరు 14:** శ్రీకృష్ణ జన్మభూమి కేసులో అత్యంత కీలకమైన పరిణామం చోటు చేసుకుంది.మధురలోని షాషీ ఈద్గా కాంప్లెక్స్‌లో సర్వే నిర్వహించేందుకు అలహాబాద్ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. హిందూ పక్షం 'శ్రీ కృష్ణ విరాజ్‌మాన్' తరఫున దాఖలైన పిటిషన్ పరిశీలించి కమిషన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈ మేరకు గురువారం కీలకమైన ఆదేశాలను జారీ చేసింది. ముగ్గురు న్యాయవాదాలను కమిషనర్లుగా నియమిస్తూ కోర్టునిర్ణయించింది. వివాదస్పద మసీద్ కాంప్లెక్స్‌లో సర్వే చేపట్టాలంటూ అలహాబాద్ హైకోర్టు సింగిల్ బెంచ్ జస్టిస్ మయాంక్ కుమార్ జెన్ ఆదేశాలు జారీ చేశారు. 'శ్రీకృష్ణ విరాజ్ మాన్' తరఫున దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపి ఈ ఆదేశాలు ఇచ్చారు. ఈ కేసుకు సంబంధించి మధుర డిస్ట్రిక్ కోర్టు నుంచి బదిలీ అయిన మొత్తం 18 పిటిషన్లను హైకోర్టు పరిశీలించింది. మధుర డిస్ట్రిక్ట్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న పిటిషన్లు అన్నింటినీ అందించాలని హైకోర్టు కోరింది.షాహీ ఈద్గా మజీద్ కాంప్లెక్స్‌లో అడ్వకేట్ కమిషనర్‌తో సర్వే చేయించాలంటూ తాము దాఖలు చేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు అనుమతించినందని హిందూ పక్షం తరఫున వాదనలు వినిపించిన విష్ణు శంకర్ జైన్ చెప్పారు. సర్వేలో అనుసరించాల్సిన పద్ధతులను ఈ నె 18న ఖరారు చేయనున్నట్లు వెల్లడించారు. ఇదిలా వుండగా.. తీర్పు రానుండడం చాలామంచి విషయమని, సర్వే చాలా కీలకమవుతుందని అయోధ్యలోని శ్రీరామ్ జన్మభూమి ఆలయ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ గురువారం ఉదయం వ్యాఖ్యానించారు. సర్వేలో వాస్తవాలు బయటపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# లోక్‌సభ ఘటనలో ఎనిమిది మంది సస్పెన్షన్



**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** భద్రతా వైఫల్యం వల్లనే ముందురోజు లోక్‌సభలోకి ఇద్దరు ఆగంతకులు ప్రవేశించి పొగ గొట్టాలను వదిలారన్న అభియోగాలపై లోక్‌సభ సచివాలయం ఎనిమిది మంది సిబ్బందిని సస్పెండ్‌చేసింది. 2001లో జరిగిన ఉగ్రదాడి సరిగ్గా 22 ఏళ్ల తర్వాత అదేరోజున లోక్‌సభలో ఈసంఘటన జరగడం తీవ్ర ఆందోళనకు దారితీసిన సంగతి తెలిసిందే. సస్పెండ్ అయిన వారిలో రాంపాల్, అరవింద్, వీర్‌దాస్, గణేశ్, అనిల్, పరదీప్, విమిత్ నరేందేలు ఉన్నారు. ఢిల్లీ పోలీసులు మొత్తంగా ఆరుగురు నిందితులపై కేసునమోదుచేసింది. వీరిలో ఐదుగురిని ఇప్పటికే అదుపులోకి తీసుకుంది.

నలుగురిని కోర్టుకు హాజరుపరచగా వారిని ఏడురోజుల పోలీస్ కస్టడీకి అనుమతించారు. నిందితులందరిపైనా చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద, ఐపిసి వివిధ సెక్షన్లకింద కేసులునమోదుచేసారు. లోక్‌సభలోకి ఆగంతకుల చొరబాటు సంఘటనతో గురువారం నుంచి కఠినమైన చర్యలుచేపట్టారు. పార్లమెంటు భవనం వద్ద సమగ్ర తనిఖీలుచేస్తారు. పోలీసులు, స్టాఫ్, పార్లమెంటు సెక్యూరిటీ సమగ్ర తనిఖీల తర్వాతనే అనుమతిస్తారు.

అలాగే ఎంపిలు పాస్‌లు జారీచేయడంపైనా స్పీకర్ ఓంబిర్లా నిలిపివేత ఉత్త ర్వులు జారీచేసారు. పార్లమెంటు కాంప్లెక్స్‌కు కొన్ని మీటర్ల దూరంలో ఉన్న రవాణాభవన్‌వద్దకూడా సెక్యూరిటీని ముమ్మరంచేసారు. అకనకడినుంచే బారికేడ్లు, చెకింగ్‌పాయింట్లు మొదలయ్యాయి. కృషిభవన్, ఇతర ప్రభుత్వశాఖలవద్ద కూడా ఈ బందోబస్తు ఏర్పాట్లు జరిగాయి.మంత్రిత్వశాఖల అధికారులు, మంత్రుల పిఎలు ఇతర సిబ్బందిని కూడా పార్లమెంటు ఆవరణలోని అనుమతించలేదు. ఎంపిలు మాత్రమే వచ్చే మకర్‌ద్వార్‌నుంచి వీరికి అనుమతులు నిషేధించారు. శార్దూల్‌ద్వార్‌గుండా లోపలికి రావాలని వారిని ఆదేశించారు.

# ఓబ్రియెన్‌పై సస్పెన్షన్ వేటు

**న్యూఢిల్లీ,డిసెంబరు14:** నిన్న లోక్‌సభలో జరిగిన ఘటనపై చర్చ జరగాలని విపక్షాలు పట్టుబట్టడంతో రాజ్యసభ కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. దీనిలో భాగంగా తృణమూల్ ఎంపీపై ఈ సెషన్ మొత్తానికి వేటు పడింది.తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఓబ్రియెన్ పై రాజ్యసభలో సస్పెన్షన్ వేటు పడింది. గురువారం నుంచి ఈ శీతాలకాలం సేషన్ ముగిసేవరకు ఆయన్ను సస్పెండ్ చేస్తున్నట్లు ఎగువ సభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ప్రకటించారు.

రాజ్యసభ నిబంధనలు ఉల్లంఘించడం, వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేయడం, క్రమశిక్షణా రాహిత నయంగా వ్యవహరించడం, ఛైర్మన్‌తో వాదనకు దిగడం వంటి ప్రవర్తనే వేటుకు కారణమని జగదీప్ ధన్‌ఖడ్ పేర్కొన్నారు.నిన్న మధ్యాహ్నం ఇద్దరు వ్యక్తులు విజిటర్స్ గ్యాలరీ నుంచి లోక్‌సభలోకి దూకడంతో సభలో తీవ్ర అలజడి చెలరేగింది. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీనిపై చర్చ జరగాలి గువారం సభలో ఓబ్రియెన్ డిమాండ్ చేశారు. ఇది సభలో గందరగోళానికి దారితీసింది. దీనిపై ధన్‌ఖడ్ ఆగ్రహానికి గురయ్యారు. 'డెరెక్ వెంటనే సభ నుంచి బయటకు వెళ్లిపోవాలి. సభ నిబంధనలను గౌరవించనని ఆయన చెప్పారు. ఇది తీవ్రమైన ఉల్లంఘన, ఇది సిగ్గుచేట్లు అని ఎంపీపై సస్పెన్షన్ వేటు వేస్తూ ఛైర్మన్ ప్రకటించారు.

# నిష్పాక్షిక దర్యాప్తు జరపాలి
## - సాగర్ శర్మ తల్లి ఆవేదన




**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** పార్లమెంట్ భద్రతా వైఫల్యం ఘటనపై నిందితుడు సాగర్ శర్మ తల్లి స్పందించారు. ఈ ఘటనపై నిష్పక్షపాత దర్యాప్తు జరగాలని ప్రధాని నరేంద్రమోడీని కోరారు. తన కుమారుడు అమాయకుడని, తప్పుదోవ పట్టించి, కుట్రలో ఇరికించారని ఆరోపించారు. సాగర్ దేశ భక్తి గల వ్యక్తిఅని చెప్పారు. 'స్నేహితున్ని కలవడానికి ఢిల్లీకి వెళుతున్నట్లు చెప్పాడు. రెండ్రోజుల్లో వస్తానని అన్నాడు. నా కొడుకుని ఎవరో కుట్రలో ఇరికించారు. ఆటో నడిపేవాడు. నాకున్నది ఒక్కగా నొక్క కొడుకు. వాడే నా ఆధారం. ప్రతి రోజు దాదాపు రూ.500 వరకు సంపాదించేవాడు. చాలా అమాయకుడు. మంచి వ్యక్తిత్వం గలవాడు. దేశం పట్ల ఎప్పుడు భక్తిభావంతో ఉండేవాడు. ఇలాంటి పనులు ఎప్పుడు చేయడు. ఎవరో అతనికి ఇవన్నీ నూరిపోశారు. కుట్రలో ఇరికించారు' అని సాగర్ తల్లి రాణిశర్మ అన్నారు. కేసులో నిష్పక్షపాత దర్యాప్తు జరగాలని సాగర్ సోదరి మహిశర్మ కోరారు. తన సోదరున్ని ఈ కేసులో ఇరికించిన వారిని కఠినంగా శిక్షించాలి అని ప్రధాని మోడీకి విన్నవించారు. నాసోదరుడు ఇంటర్ వరకు చదువుకున్నాడు. మంచి దేశ భక్తుడు. దేశ అభివృద్ధి గురించి మాట్లాడేవాడు. ఆగస్టు 15కు ఆటోపై మూడు రంగుల జెండా పెట్టుకునేవాడు అని సాగర్ సోదరి మహి శర్మ తెలిపింది. అయితే నిందితులందరూ సోషల్ మీడియా పేజీ 'భగత్ సింగ్ ఫ్యాన్ క్లబ్'తో సంబంధం కలిగి ఉన్నారని పోలీసులు తెలిపారు.

## కీలక 'కుట్రదారుడు'
# లలిత్ ఎక్కడ?

**న్యూఢిల్లీ,డిసెంబరు 14:** పార్లమెంట్‌లో అలజడి దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈఘటనపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. విచారణలో భాగంగా కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.18 నెలలుగా ఈ ఘటనకు ప్లాన్ చేసినట్లుసమాచారం. మొత్తంవ్యవహారంలో కోల్‌కతాకు చెందిన లలిత్ ఝాను కీలక కుట్రదారుగా అనుమానిస్తున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఘటనకు 'డిసెంబరు13 'డేట్ ఫిక్స్'చేసింది కూడా ఇతడేనని తెలుస్తోంది. వృత్తిరీత్యా ఉపాధ్యాయుడైన లలిత్ పరారీలోనే ఉన్నాడని, అతని కోసం విస్తృతంగా గాలిస్తున్నట్లు వెల్లడించాయి. రాజస్థాన్ -హరియాణా సరిహద్దులోని న్రిమానాలో లలిత్ చివరి లోకేషన్ గుర్తించినట్లు తెలిపాయి. నిందితులకు ఉగ్ర సంస్థలతో సంబంధం ఉన్నట్లు ఇప్పటి వరకు తేలలేదని చెప్పాయి.'విప్లవ భావజాలం కలిగిన నిందితులు దేశం దృష్టిని తమవైపు ఆకర్షించేందుకు గానూ ఈ దుస్సాహసానికి పాల్పడ్డారు. తొలుత సోషల్ మీడియాలో పరిచయమైన వీరంతా .. అనంతరం ఫేస్‌బుక్‌లో ఓ ఫ్యాన్ పేజీలో చేరారు. లలిత్ సాగర్ శర్మ, మనోరంజన్‌లు గతేడాది మైసూర్‌లో కలుసుకున్నారు. అక్కడే వారు పార్లమెంటులోకి చొరబడేందుకు ప్రణాళిక రూపొందించారు. అనంతరం నీలం, అమోల్‌లను ఇందులో చేర్చుకున్నారు. లలిత్ ఝా ఈ బృందానికి నాయకత్వం వహించారు. 'జులైలో మనోరంజన్ ఢిల్లీకి వచ్చి, ఓ ఎంపీ పేరిట జారీ చేసిన విజిటల్ పాస్‌పై పార్లమెంట్ లోపలికి వెళ్లాడు అక్కడ బూట్లను తనిఖీ చేయడంలేదని గుర్తించాడు. అనంతరం డిసెంబర్ 10న ఐదుగురిని కలుసుకుని గురుగ్రామ్ లోని విశాల్ శర్మ ఇంట్లో బసచేశారు. లలిత్, మిగతా నలుగురు కలిసి పార్లమెంటుకు వచ్చాడు. వారిలో ఇద్దరికే పాస్ లభించడంతో .. సాగర్, మనోరంజన్‌లు లోపలికి ప్రవేశించారు. నీలం, అమోల్‌లు గేటువద్ద ఉన్నారు. అంతకు ముందే నలుగురి ఫోన్‌లను లలిత్ తీసుకున్నారు. మరోవైపు ఘటనాస్థలంలో స్ప్రే చేసి రంగు డబ్బాలను అమోల్.. మహారాష్ట్రలోని కల్యాణ్ నుంచి తీసుకొచ్చాడ్ను అని చెప్పాయి. ఘటనకు సంబంధించిన వీడియోను లలిత్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## లోక్‌సభలో అలజడి ఘటన..
# మాస్టర్‌మైండ్ అతడే!

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** ప్రజాస్వామ్య దేవాలయంగా పిలిచే పార్లమెంట్‌లో బుధవారం దుండగులు సృష్టించిన అలజడి యావత్ దేశాన్ని ఉలిక్కిపాటుకు గురిచేసింది. ఈ ఘటనపై ఢిల్లీ పోలీసులు ముమ్మర దర్యాప్తు కొనసాగిస్తున్నారు. విచారణలో నిందితుల గురించి కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. లోక్‌సభలో పట్టుబడిన మనోరంజన్ అనే వ్యక్తే ఈ ఘటన మొత్తానికి మాస్టర్ మైండ్ అని పోలీసు వర్గాలు గురువారం వెల్లడించాయి. మనోరంజన్, సాగర్ శర్మ, నీలమ్, అమోల్ శిందె, విశాల్, లలిత్‌అనే ఆరుగురు దుండగులు ఈ ఘటనకు పాల్పడిన విషయం విదితమే. ఇందులో మనోరంజన్, సాగర్‌శర్మ లోక్‌సభలోకి చొరబడగా, నీలమ్, అమోల్ శిందే పార్లమెంట్ భవనం వెలుపల గందరగోళం సృష్టించారు. ఈ నలుగురితో పాటు వీరికి సహకరించిన విశాల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోగా లలిత్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. ఈ ఘటన మొత్తానికి మాస్టర్ మైండ్ మనోరంజనే అని పోలీసు వర్గాలు తాజాగా వెల్లడించాయి. కర్ణాటకలోని మైసూరుకు చెందిన మనోరంజన్, ఒక ఎంపి నుంచి పార్లమెంట్‌లో ప్రవేశానికి పాస్ తీసుకున్నాడు. సాగర్ శర్మను తన స్నేహితుడిగా పేర్కొంటూ అతడికీ పాస్ ఇప్పించాడు. అతడి పిలుపుతోనే మిగతా వారు కూడా ఈ ఆందోళనలో పాల్గొన్నారని పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. ఈ యేడాది జరిగిన బడ్జెట్ సమావేశాల సమయంలో మనోరంజన్ పార్లమెంట్ వద్ద రెక్కీ నిర్వహించినట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. మనోరంజన్ తీరు నక్సల్స్ భావజాలంతో పోలి ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

ఈ ఘటన సమయంలో లలిత్ కూడా పార్లమెంట్ ప్రాంగణంలోనే ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పార్లమెంట్ సమీపంలో నీలమ్ అమోల్ ఆందోళన చేస్తుండగా ఆ విడియోను లలిత్ ఫోన్లో రికార్డు చేసినట్లు తెలిసింది. భద్రతా సిబ్బంది వారిన పట్టుకోగానే నిందితులందరి ఫోన్లతో లలిత్ అక్కడి నుంచి పరారైనట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. అనంతరం ఆవిడియోను పశ్చిమబెంగాల్‌కు చెందిన ఓ ఎన్జీవో సభ్యురాలికి పంపినట్లు సమాచారం. సదరు ఎన్జీవో సభ్యురాలు ఓ మీడియాతో మాట్లాడుతూ, గతంలో లలిత్ మా ఎన్జీవోతో కలిసి పనిచేశాడు. పార్లమెంట్ వద్ద ఆందోళనలకు సంబంధించి నాకు వాట్సాప్‌లో ఓ విడియో షేర్ చేశాడు. దాన్ని వైరల్ చేయమని మెసేజ్ చేశాడు అని వెల్లడించారు.

# 'ఆర్టికల్ 370 రద్దు' తీర్పుపై చైనా అక్కసు

**బీజింగ్, డిసెంబరు 14:** జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన 'ఆర్టికల్ 370' రద్దు రాజ్యాంగబద్ధమేనని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు వెలువరించిన విషయం విదితమే. దీనిపై చైనా తన అక్కసు వెళ్లగక్కింది. అంతేకాకుండా లఢఖ్ ఏర్పాటును తాము గుర్తించట్లేదంటూ నోరు పారేసుకుంది. చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావో నింగ్ తాజాగా మీడియా వద్ద 'ఆర్టికల్ 370' అంశాన్ని ప్రస్తావించారు. 'లఢఖ్‌ను భారత్ ఏకపక్షంగా కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటు చేసింది. దీని మేం గుర్తించట్లేదు. ఆ తీర్పు చైనా-భారత్ సరిహద్దు పశ్చిమ భాగ వాస్తవ స్థితిని మార్చలేదు.

ఆ ప్రాంతం ఎప్పటికీ మా భూభాగమే' అంటూ ఆమె వ్యాఖ్యానించారు. అంతకుముందు కూడా చైనా ఈ విషయంపై స్పందిస్తూ పాక్ వాదనకు వంతపాడిన విషయం విదితమే. 'ఆగస్టు 5, 2019లో భారత్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయాలను అంతర్జాతీయ చట్టం గుర్తించలేదు. దీనికి సమర్థిస్తూ భారత సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పునకు అంతర్జాతీయంగా చట్టపరమైన విలువ లేదు' అంటూ పాక్ కారుకూతలు కూసింది. వీటిని సమర్థిస్తూ చైనా వ్యాఖ్యలు చేసింది.

'భారత్-పాక్‌ల మధ్య ఎంతో కాలంగా ఈ వివాదం కొనసాగుతోంది. ఇరు దేశాలు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలు, ద్వైపాక్షిక ఒప్పందాల ప్రకారం శాంతియుత మార్గంలో చర్చల ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకోవాలి. కశ్మీర్ విషయంలో చైనా వైఖరి స్పష్టంగా ఉంది' అంటూ చైనా తన వక్రబుద్ధిని బయటపెట్టింది.



## రూ. 7033 కోట్ల తుఫాన్
# సాయం అందించండి
### కేంద్రాన్ని కోరిన తమిళ సిఎం స్టాలిన్

**చెన్నై, డిసెంబరు 14:** మిచౌంగ్ తపానుకారణంగా రాష్ట్రానికి అపారనష్టం కలిగిందని, తాత్కాలిక సాయం కింద 7033 కోట్లరూపాయలు అందించాలని, శాశ్వతప్రాతిపదికన కేంద్ర ప్రభుత్వం 12,659 కోట్లు మంజూరుచేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కేంద్రానికి ప్రతిపాదనలు పంపించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సాయం కింద 5060 కోట్లు అందించాలని ఇప్పటికే కోరింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ రాష్ట్రంలో గతవారంలో పర్యటించి తుపానుకు దెబ్బతిన్న ప్రాంతా లను పర్యటించారు. ఆసమయంలోనే ముఖ్యమంత్రి స్టాలిన్ రాష్ట్రప్రభుత్వం మరొక సమగ్ర నివేదికనురూపొందించి పంపిస్తుందని ప్రకటించారు. పూర్తిస్థాయిలో అధ్యయనం జరిగాక సమగ్ర నివేదికలు రూపొందించి కేంద్రానికి పంపించామని, అందువల్లనే శాశ్వతసాయం కింద 12,659 కోట్లు, తాత్కాలిక తక్షణ సాయం కింద 7033 కోట్లరూపాయలు ఇవ్వాలని స్టాలిన్ విజ్ఞప్తిచేసారు. మిచౌంగ్ తుపానుతో తమిళనాడులోని సుమారు తొమ్మిదికోస్తాజిల్లాలో అతలాకుతలం అయిన సంగతి తెలిసిందే. చెన్నై మహానగరం మొత్తం వర్షపునీటమునిగిపోయింది. మోకాలిలోతు నీటిలో వాహనాలు వెళుతున్న విడియోలు సోషల్ మీడియాలో వెల్లువలా వచ్చాయి. వేలాదిమంది నిరాశ్రయులు కాగా, మొత్తం 19 మందికిపైగా చనిపోయారు. అర్హులైన వారందరికీ పరిహారాన్ని రెట్టింపుచేసిన స్టాలిన్ కేంద్రసాయం కూడా ఇతోధికంగా అందచేయాలని రాష్ట్రపర్యటనకు వచ్చిన రక్షణ మంత్రిరాజ్‌నాథ్‌సింగ్ ద్వారా కేంద్రానికి విజ్ఞప్తిచేసారు.

# వెనిజులాలో హైవేపై ఘోర ప్రమాదం
## 17 వాహనాలు ఢీకొన్న ఘటనలో 16 మంది మృతి

**కారకాస్, డిసెంబర్ 14:** వెనిజులాలో హైవేపై చోటుచేసుకున్న ఘోర రోడ్డుప్రమాదం 16 మందిని బలి తీసుకుంది. జాతీయ రహదారిపై వెళుతున్న ఓ ట్రక్కు భీభత్సానికి అక్కడ హృదయవిదారక దృశ్యాలు కనిపించాయి. ఈ ఘటనలో మరికొంత మంది గాయపడగా వారిలో కొందరు తీవ్ర విషమ పరిస్థితిలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఒక ట్రక్కు కారణంగా 17వాహనాలు ఒకదానిని ఒకటి ఢీకొనడంతో భారీ ప్రమాదం జరిగింది. వాహనాలు ఒకదాన్ని ఒకటి ఢీకొట్టుకోవడంతో భారీగా మంటలు చెలరేగాయి. వెనిజులాలోని స్థానిక మీడియా తెలిపిన వివరాల ప్రకారం స్థానికంగా ఉన్న ఓ హైవేపై ఈ ప్రమాదం సంభవించింది. మొదట ఓ ట్రక్కు అతివేగంగా వెళుతూ ముందు ఉన్న బస్సును, కార్లను ఢీకొట్టింది. దీంతో ఆ హైవేపై ఒక్కసారిగా ఏం జరుగుతుందో వాహనాల్లో ఉన్న వారికి అర్థం కాలేదు. ఈ ప్రమాదంలో ఒక బస్సు, పలుకార్లు సహా మొత్తం 17 వాహనాలకు మంటలు అంటుకున్నాయి. చూస్తుండగానే వాహనాలన్నీ కాలి బూడిద అయ్యాయి. దీంతో ఆ వాహనాల్లో ఉన్న ప్రయాణికులు మృత్యువాత పడ్డారు. బయటికి రాలేక లోపల మంటల్లో చిక్కుకుని చనిపోయారు. అయితే ఇప్పటివరకు ఈ ప్రమాదంలో 16 మంది మృతిచెందారని స్థానిక అధికారులు తెలిపారు. పదుల సంఖ్యలో ప్రజలు గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. అందులో మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది, వైద్య సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని అంబులెన్స్‌లలో సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించారు. అవసరమైన వారికి మెరుగైన చికిత్స కోసం ఇతర ఆసుపత్రులకు పంపించారు. ఇక చనిపోయిన మృతదేహాలను బయటికి తీసి మార్చురీలకు తరలించారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



# స్పీకర్ ఓంబిర్లాను కలిసివివరణ ఇచ్చిన ఎంపి

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** లోక్‌సభలో చొరబడిన ఆగంతకులకు పాస్‌ల మంజూరుకు సిఫారసుచేసిన బిజెపి ఎంపి ప్రతాప్‌సింహా తన వివరణ ఇచ్చేందుకు బుధవారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసారు. మైసూరు ఎంపి అయిన ప్రతాప్ నిందితుల్లో ఒకరి తండ్రి తనను పార్లమెంటు చూసేందుకు విజిటర్ పాస్ ఇప్పించాలని సంప్రదించారని వెల్లడించారు. తనకుమారుడు కొత్త పార్లమెంటు భవనం చూడాలని పదేపదే కోరుతున్నాడని, అందువల్ల పాస్ ఇప్పించాలని కోరినట్లు తెలిపాడు. కుమారుడు సాగర్‌శర్మ ఎంపి పిఎతో టచ్‌లోనే ఉంటూ తరచూ పాస్‌లకోసం కోరుతూ వచ్చాడని ఎంపి స్పీకర్‌కు వివరించారు. అప్పుడే లోక్‌సభ ఎంపిగా తాను సందర్శకుల పాస్‌లు మంజూరుచేయాలని సిఫారసులేఖ ఇచ్చానన్నారు. అంతకుమించిన వివరాలు ఏమీ తనకు తెలియదని పూర్తి వాస్తవాలను వెల్లడి స్తున్నట్లు ఎంపి ప్రతాప్‌సింహా తెలిపారు. నింది తుల్లో ఇద్దరు సాగర్‌శర్మ, మనోరంజన్ లోక్‌సభ విజిటర్స్ పాస్‌లసాయంతో గ్యాలరీలో కూర్చుని ఒక్కసారిగా సభలోకి దూకి పసుపురంగు పొగవచ్చే ఏరోసాల్ కేన్‌లను వదిలారు. ఆ తర్వాత పార్లమెంటు సభ్యులు వారిని చుట్టుముట్టి భద్రతా సిబ్బందికి అప్పగించిన సంగతి తెలిసిందే.

15-12Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:56 AM Page 1



# విద్యుత్‌ను ఆదాచేద్దాం

## విద్యుత్ పొదుపుపై విస్తృత అవగాహన

## - ఎస్‌పిడిసిఎల్ సిఎండి సంతోషరావు



**తిరుపతి,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** భావితరాల కోసం విద్యుత్‌ను ఆదాచేయాలని,స్టార్ రేటెడ్ గృహోపకరణాల వినియోగానికి ప్రాధాన్యత నివ్వాలని రాష్ట్ర ఎస్‌పిడిసిఎల్ సిఎండి కె.సంతోష రావు పేర్కొన్నారు. జాతీయ ఇంధనపొదుపు వారోత్స వాల సందర్భంగా ఇంధన పొదుపు ర్యాలీని గురువారం ఉదయం తిరుపతిలోని ఎస్‌పిడిసిఎల్ సర్కిల్ కార్యాలయం వద్ద నుండి ప్రారంభించారు. ఈ ర్యాలీనుద్దేశించి సంతోషరావు మాట్లాడుతూ అత్యంత విలువైన విద్యుత్‌ను వృధా కాకుండా కాపాడాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యుత్‌ను ఆదా చేయడం ద్వారానే విద్యుత్ బిల్లు మొత్తం కూడా తగ్గుతుందనే అంశాన్ని వినియోగదారులు గ్రహించాలన్నారు. సాంప్రదాయ బల్బుల స్థానంలో ఎల్ఇడి బల్బులను వినియోగించడం ద్వారా సుమారు 60శాతం విద్యుత్ ఆదా అవుతుందన్నారు. అంతేగాక 3కంటే ఎక్కువ స్టార్‌రేటెడ్ గృహోపకరణాలను వినియోగించడం ద్వారా సుమారు 30శాతం విద్యుత్‌ను ఆదా చేయవచ్చని వివరించారు. గీజర్ల స్థానంలో సోలార్ వాటర్ హీటర్‌లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్‌ను ఆదా చేయవచ్చని సూచించారు. స్వచ్ఛమైన గాలి,వెలుతురుకు ప్రాధాన్యతనివ్వాలని, అవసరం లేని సమయాల్లో ఏసిని ఆప్‌చేసి ఉంచాలన్నారు. గృహాల్లో విద్యుత్‌ను ఆదాచేసే అంశాలపై పాఠశాలల విద్యార్థులకు తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సిఎండి తెలిపారు. విద్యుత్ సమస్యలపై వినియోగదారులు 1912, 1800425155333 నంబర్లకు కాల్‌చేసి తెలియజేయవచ్చన్నారు. వాట్సాప్ ద్వారా 9133331912నంబర్‌కు చాట్‌చేసి అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సరిష్కరించు కోవచ్చని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్‌పిడిసిఎల్ సిజిఎం పి.అయూబ్ ఖాన్, జిఎం రామచంద్రరావు, తిరుపతి సర్కిల్ ఎస్ఇ ఎం.కృష్ణారెడ్డి, ఇఇలు వాసుదేవరెడ్డి, వాసురెడ్డి, అమర్‌బాబు, సోమశేఖర్, సురేష్, దామోదర్, డిఇఇలు ,ఎఇఇలు పాల్గొన్నారు.

# నారాయణ గురుకుల పాఠశాలకు భూమి పూజ

**ఏర్పేడు(శ్రీకాళహస్తిరూరల్) డిసెంబర్ 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం విద్యా వ్యవస్థగా రూపుదిద్దుకుంటుంది. ఈ నేపధ్యంలో గురువారం మండలంలోని వికృతమాల వద్ద స్వామి నారాయణ ఇంటర్నేషనల్ గురుకుల పాఠశాలకు భూమి పూజ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి చేతుల మీదుగా భూమి పూజల్ని నిర్వహింపజేసారు. ఈ కార్యక్రమాలను గురుకుల్ ట్రస్టు ఇంటర్నేషనల్ ప్రధాన స్వామిజి మహంతు సాధు సారథ్యంలో కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన సభికులనుద్దేశించి మాజీ మంత్రి జలగం ప్రసాద్‌రావు మాట్లాడుతూ నారాయణ ఇంటర్నేషనల్ గురుకులాలను పుణ్యక్షేత్రాల జిల్లాగా ప్రసిద్ధి చెందిన తిరుపతి నుంచి ప్రారంభిస్తున్నట్లు వివరించారు. తమకు కావాల్సి న స్థలాలను కేటాయింపజేయటంలో శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవ అభినందనీయం అన్నారు. ఏ ప్రాంతంలో అయినా తాము గురుకులాలను ఏర్పాటు చేయాలంటే స్థానిక నాయకుల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో తిరుపతికి సమీపంలోని వికృతమాల నుంచి శ్రీకారం చుట్టామన్నారు. ఇలాంటి గురుకులాలు విశాఖపట్టణం, పులివెందులలో ఏర్పాటు చేయనున్నట్లు జలగం ప్రసాద్‌రావు వివరించారు. రాష్ట్రంలో గురుకులాలను ఏర్పాటు చేయటానికి తాము ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలిసినపుడు ఆయన ఎంతో సాదరంగా ఆహ్వానించి వెంటనే రెవెన్యూశాఖకు స్థలాలు కేటాయించటానికి ఆదేశించారని వివరించారు. శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలంలో ఇప్పటికే ఐఐటి, ఐసర్



కేంద్ర విద్యాసంస్థలున్నాయన్నారు. ఇక్కడ జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న నారాయణ ఇంటర్నేషనల్ గురుకులం ఏర్పాటు చేయటం తన నియోజకవర్గంలోని పిల్లలకు ఓ వరం అన్నారు. ఈ పాఠశాలలో కేజి నుంచి 12వ తరగతి వరకు బోధన ఉంటుందన్నారు. ఇక్కడ విద్యార్థులకు చదువుతో పాటు వసతి గృహాలు,ఇండోర, అవుట్‌డోర్ క్రీడా మైదానాలు,డిజిటల్ లైబ్రరి, డైనింగ్‌హాల్ కంప్యూటర్ ల్యాబ్, మ్యాథ్స్ లాబ్, యాక్టివిటి గది, ఓపెన్ థియేటర్‌లను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. వచ్చే విద్యాసంవత్సరం ఇక్కడ భవన నిర్మాణాలు పూర్తి చేసుకొని క్లాసులు ప్రారంభించటానికి నిర్వాహకులు ప్రయత్నించాలని శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమాల్లో నారాయణస్వామి ట్రస్టు ప్రధాన స్వామిజి మహంత్ సాధు, దేవప్రసాద్‌దాస్,సాధు శుక్లా,వల్లభ్ దాస్, సాధునిత్యాస్వరూపా దాస్, మండల వైకాపా ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి, కూనాటి రమణయ్య, లక్కమనేని కృష్ణ,బత్తిశెట్టి,దాము,మునిరత్నం నాయుడు, శేఖర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు

# దక్షిణామూర్తికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 14 ప్రభాతవార్త** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. కాగా పట్టణంలోని కర్నాల వీధి, మద్రాసు వీధిలోని సాయిబాబా ఆలయాలుభక్తులతో కిట కిట లాడాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన దక్షిణామూర్తికి విశేషాభిషేకాలు నిర్వహించగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,సభ్యులు పాల్గొన్నారు. ప్రస్తుతం అయ్యప్ప సీజన్ కావటంతో అయ్యప్ప భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో నిర్వహించిన కార్యక్రమాలకు స్వామికి అభిషేకాలను నిరంజన్ గురుకుల్ నిర్వహించారు. పట్టణంలోని చెన్నై రోడ్డులో వెలసిన సాయిబాబా,కర్నాలవీధిలో బాబాగుడిలో భక్తులు బాబా విగ్రహానికి విశేష సేవలు, పాలాభిషేకాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు,అభిషేకాలకు అలరారుతున్నారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో పూజలు,అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు,పెరుగు, పంచామృతం, చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ



జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు. లక్ష్మీపతి, సూపరింటెండెంట్ విజయసారధి,స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు. పూజలు,అభిషేకాలను ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# అంతరాష్ట్ర దొంగను అరెస్టు చేసిన రైల్వే పోలీసులు

## - రూ.15 లక్షల విలువగల బంగారు ఆభరణాల స్వాధీనం

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 14 ప్రభాతవార్త** కవలం బడాబాబులు ప్రయాణించే రైళ్లలో ఎసి బోగీల్లో నిత్యం తిరుగుతూ ప్రయాణికుల సీట్ల, బెర్తుల కింద ప్రయాణికులకు సంబంధించిన సూట్ కేసులను ప్రయాణికుల కళ్లు గప్పి ఎవరికి ఏ మాత్రం అనుమానం రాకుండా వాటిని తెరచి అందులోని విలువైన బంగారు ఆభరణాలను, నగదులను దొంగిలించే అంతర్‌రాష్ట్ర దొంగను గుంతకల్లు రైల్వే పోలీసులు అరెస్టు చేసినట్లు రైల్వే డిఎస్ఆర్‌పి షేక్ అబ్దుల్ అజీజ్ ఐఆర్‌పి బి.వి.నాగేష్‌బాబులు తెలిపారు. రైల్వే డిఎస్‌పి కార్యక్రమంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గుంతకల్లు రైల్వే ఎస్పీ కె.చౌడేశ్వరి ఆదేశాల మేరకు నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ మేరకు నింధజతుడికి సంబంధించిన పక్కా సమాచారంతో గుంతకల్లు రైల్వే స్టేషన్‌లోని 07వ నెంబర్ ప్లాట్‌ఫాంలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా అతని కదలికలపై అనుమానంతో అదుపులో తీసుకొని విచారించగా నింధితుడు తాను పాల్పడిన చోరీలకు



సంబంధించిన వివరాలను విచారణలో వెల్లడించాడని తెలిపారు. జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీ పట్టణం చేపల మార్కెట్ ప్రాంతానికి చెందిన అమర్‌నాథ్ జైస్వాల్/నరేష్ జైస్వాల్/పంకజ్ జైస్వాల్ పేర్లుగల నింధితుడు ప్రస్తుతం పశ్చిమ బెంగాల్‌లోని సిలిగురిలో నివసిస్తున్నాడు. చెడు అలవాట్లకు బానిసై రైల్లలో తిరుగుతూ ప్రయాణికుల కళ్లు గప్పి చోరీలకు పాల్పడేవాడు. ఇతనిపై ఈ ఏడాది ఏప్రిల్, అక్టోబర్‌లలో నమోదు అయిన రెండు కేసులకు సంబంధించి నెక్‌లెస్‌లు, బంగారు గాజులు, బ్రాస్‌లెట్లు, ఉంగరాలను కలిపి మొత్తం 270 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ నేటి మార్కెట్ రేటు ప్రకారం రూ.15 లక్షలు ఉంటుందన్నారు.

మీడియా సమావేశంలో జిఆర్‌పి ఎస్ఐ గోపాల్, ఆర్‌పిఎఫ్ ఎస్ఐ ఆనందప్ప, సిబ్బంది సాయి సర్వేశ్వరరావు, నాగరాజు, హుస్సేన్, గాదిలింగ, ప్రకాష్, అలీ, నబి, పండరీ, రవికుమార్‌లు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం

## - అధికారులకు సిఎం జగన్ కీలకాదేశాలు

## - చిన్నారుల్లో వినికిడి సమస్య పరిష్కారానికి ఉచితంగా కాక్లియర్ ఇంప్లాంట్లు, ఆపరేషన్లు

**విజయవాడ.డిసెంబరు14, ప్రభాతవార్తప్రతినిధి:** చిన్నారుల ఆరోగ్యవిషయంలో అత్యంత శ్రద్దతో -దృష్టిపెట్టి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఏపీ సీఎం వైఎస్ జగన్ వెల్లడించారు.ముఖ్యంగా చిన్నతనం నుంచే వినికిడి,మాట్లాడే అంశంలో వైకల్యత ఉన్న వారిని గుర్తించి.వారికి ఆధునీక శస్త్రచికిత్సలు అందిస్తోంది.చెవుడు,మూగతనం గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా కన్పిస్తోందని,ముందుగా గుర్తించి వారి తగిన శస్త్ర చికిత్సను అందిస్తే వారు సాధారణ జీవన స్రవంతిలో ఇతర పిల్లలు మాదిరిగా కలిసిపోతారన్నారు.ఈ సమస్యలను గుర్తించకపోతే పిల్లల మానసిక ఆరోగ్యస్దితి దెబ్బతింటుందన్నారు.ఆ సమస్యలు విస్తృతం కాకూడదన్నారు. వినికిడి సమస్యలున్న వారి కోసం కాక్లియర్ ఇంప్లాంటు ఆపరేషన్లు చేయాలని అధికారులకు సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు.బాధితుల్లో లోపాలను ముందుగా గుర్తించి వారికి వీలైనంత త్వరగా ఆపరేషన్లు చేయాలన్నారు..కాక్లియర్ ఇంప్లాంట్, డెఫ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టుపై ప్రగతిని.ఇతర వైద్యఆరోగ్య అంశాలపై అధికారులనుంచి సీఎం జగన్ నిత్యసమాచార నివేదికల్లో భాగంగా కార్యచరణ ప్రగతి గురించి తెలుసుకున్నారు.పలు మార్గదర్శకాలు చేసారు. రాష్ట్రాన్ని చెవిటి,మూగ వైకల్య రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దాలని అధికారులకు ఇప్పటికే సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.కంటి వెలుగు తరహాలో చెవిటి,మూగ వైకల్యం నివారించడానికి చర్యలు చేపట్టారు.అమెరికా,బ్రిటన్, ఆస్ట్రేలియా దేశాల్లో అమలు చేస్తున్న విధానాలపై అధికారులతో చర్చించారు.ఆయా సందరా ్భల్లో పాఠశాలల విద్యార్థులకు శబ్దగ్రహణం పరీక్షలపై సీఎం జగన్ అధికారులకు పలు మార్గదర్శకాలు చేసారు.కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లు తొలిసారి ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్‌కు దక్కుతుందన్నారు.ప్రస్తుతం నిర్వహిస్తున్న కాక్లియర్ ఇంపా ్లంట్ సర్జరీలను మరింత ఆధునీకంగా నిర్వహించడంపై సమావేశంలో చరిరు.ఎంఆర్ఐ కంపాటబిలిటీతో ఆధునిక పరిజ్ఞానం సహాయంతో ఆపరేషన్లు చేయండంపైన ,.స్క్రీనింగ్‌లో గుర్తించిన వారికి పూర్తి స్ధాయి వైద్యం,ఆపరేషన్లు చేయడంపై సమగ్ర కార్యచరణ ఉండాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.అప్పుడే పుట్టిన శిశువులతో పాటు,చిన్నారులకు,స్కూలు విద్యార్దులకు స్క్రీనింగ్ నిర్వహించాలన్నారు.వీటికి అవసరమైన పరికరాలు,వాటి నిర్వహణా విధానం, వినికిడి,మూగలాంటి లోపాలు గుర్తించిన వారికి కంటి వెలుగు తరహాలోనే సర్జరీలు చేయించాలని ఆదేశాలు జారీ చేసారు.సర్జరీలు చేయాల్సి న అవసరంలేని వారికి అందించాల్సి న పరికరాలపైనా ఆలోచన చేసి,వీటన్నింటిపై సమగ్ర కార్యచరణను తయారు చేయాలని ఆదేశించారు.ఆస్పత్రుల్లో అప్పుడే పుట్టిన శిశువులకు.,విలేజ్‌క్లినిక్కుల్లో చినా ్నరులకు కంటి వెలుగు తరహాల్లో, పాఠశాలల్లో చిన్నారులకు,వినికిడి సమస్య ఉందా ?.లేదా? అన్న దిశలో పరీక్షలు నిర్వహించడంలో చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా శిశువులకు ఒకటవ నెల,మూడవ నెల,ఆరవ నెల్లో పరీక్షలు చేయించాల్సి ఉంటుందని అధికారులు సమావేశంలో సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. పరీక్షలు చేసిన తరువాత లోపాలు లేకపోతే ఆ పిల్లలను సర్టిపై చేయాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.చెవిటి,మూగ లోపాలను ముందుగానే గుర్తించడానికి నిర్వహించే పరీక్షలపై సమగ్ర ప్రణాళిక తయారుచేయాలని ఆదేశించారు.కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ చేసే పరిస్ది ్దతి ప్రభుత్వాస్పత్రుల్లో ఉండాలన్నారు.ప్రతి బోధనాసుపత్రిలో అలాంటి సర్జరీలు చేసే సదుపాయాలు ఉండాలని



సూచించారు.అవ్వాతాతలు కుడా వినికిడి సమస్యతో బాధపడుతున్నరని,వారికి కుడా పరికరాలు అందించే విధంగా ఒక ప్రణాళికను చేపట్టాలన్నారు.ప్రజలకు విద్యా,వైద్య అందిస్తే వారి ప్రాథమిక అవసరాల్లో ఎదురవుతున్న అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని ముఖ్యమంత్రి జగన్ అధికారులతో వ్యాఖ్యానించారు.గ్రామీణ ప్రాంతాల్లో సుఖ:ప్రసవాలు జరిగేందుకు వీలుగా గర్భిణీ స్త్రీలు ప్రసవిస్తే ఆరోగ ్య ఆసరా పరిధిలో ఇప్పటికే ప్రభుత్వం తల్లికి రూ.అయిదువేలు,సిజేరియన్ అయితే రూ.మూడువేలు ఇవ్వాలని నిర్ణయించింది.చిన్న పిల్లల్లో గ్రహణమొర్రి వంటి సమస్యలను గుర్తించినప్పుడు వారికి ఏ పరిధిలో శస్త్రచికిత్సలను చేపట్టవచ్చునో గుర్తించి ఆ దిశలో చర్యలు తీసుకోవాలనా ్నరు.పిల్లల్లో నులిపురుగుల సమస్యను పరిష్కరించేందుకు వారికి సాముహికంగా పాఠశాలల్లో అందించే నివారణ మందులు నిర్దేశిత కార్యచరణ ప్రణాళికపరంగా జరగాలన్నారు.చిన్న పిల్లల్లో తలసేమియా,క్యాన్సర్ వంటి సమస్యలను గుర్తించినప్పుడు ఆ దిశలో మనం అందిస్తున్న వైద్యసహకారాన్ని వారి తల్లిదండ్రులకు వివరించాలన్నారు.వారికి వైద్యం అందించే దిశలో చర్యలుండాలన్నారు.పరిపూర్ణ పోషకాహారాన్ని మనం పిల్లలకు అంగన్‌వాడీల ద్వారా పోషణ్ కార్యక్రమంలో అందిస్తున్నామన్నారు.గోరుముద్ద కార్యక్రమంలో నాణ్యమైన ఆహారంతో పాటు,రాగిమాల్ట్,గుడ్లు అందిస్తున్న విషయం అందరికి అవగతం కావాలన్నారు.ప్రతి పాఠశాలల్లోను విధిగా ఆరోగ్య కార్యకర్తలు విద్యార్దులకు ఒక నిర్దేశిత కాల వ్యవధి ప్రణాళికను అనుసరించి వైద్య పరీక్షలను నిర్వహిస్తే

# చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన పలువురు నేతలు



**అమరావతి, డిసెంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు సమక్షంలో కదిరి, ఏలూరు నియోజకవర్గాలకు చెందిన వైకాపా నేతలు గురువారం టిడిపిలో చేరారు.. సత్యసాయి జిల్లా కదిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సుమారు 200 కుటుంబాలకు చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలు టిడిపిలో చేరారు. అదేవిధంగా ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి మరడాని రంగారావు పార్టీలో చేరారు. ఆయన గతంలో టిడిపి నుంచి ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేశారు. ఆయనతోపాటు ఏలూరు నియోజకవర్గానికి చెందిన ఆటో యూనియన్ లీడర్ నగరబోయిన లీలాకృష్ణ పార్టీలో చేరారు. వీరి అనుచరులు, మద్దతు దారులు 100మందికి పైగా టిడిపిలో చేరారు. ఈసందర్భంగా వైకాపా ప్రభుత్వ విధానాలతో తాము ఎలా నష్టపోయామో రెండు నియోజకవర్గాల నేతలు వివరించారు. కదిరిలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని, తమ పక్క నియోజకవర్గం పులివెందులో కూడ తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందని పార్టీలో చేరిన కార్యకర్తలు తెలిపార. స్వేచ్ఛగా ఓటింగ్ జరిగితే పులివెందులలో కూడ జగనకు ఇబ్బంది తప్పదని కదిరి నుంచి వచ్చిన కార్యకర్తలు తెలిపారు.. పార్టీలో చేరిన ఆటో యూనియన్ నేతలు మాట్లాడుతూ, పోలీసు ఫైన్‌లు, పన్నులు, పెట్రో ధరల బాదుడుతో తాము ఎంతో నష్టపోయామన్నారు. టిడిపి నేతలు కందికుంట వెంకట ప్రసాద్, బడేటి రాధాకృష్ణ, చింతమనేని ప్రభాకర్, గన్ని వీరాంజనేయులు, వలవల బాబ్జీ, రవి మందలపు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం మార్గదర్శకాలు

## - నేటి నుంచి రెగ్యులైజేషన్ నమోదు ప్రక్రియ ప్రారంభం

**విజయవాడ,డిసెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రక్రియను ఈ నెల15నుంచి ప్రభుత్వం ప్రారంభించనున్నది. ఇందులో భాగంగా ముందుగా కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం రూపొందించిన సాఫ్ట్‌వేర్‌లో ఉద్యోగుల నమోదు ప్రక్రియ మొదలవుతుంది. సంక్రాంతి లోపుగా అర్హత కలిగిన కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని క్రమబద్ధీకరించే విదంగా రా ష్ట్ర ఆర్ధికశాఖ చర్యలు తీసుకుంది. ఇచ్చిన మాట ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధికరణ చేపట్టినందుకు ముఖ్యమంత్రి జగన్‌కు ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య చైర్మన్ వెంకటరామిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం వివిధ శాఖలో దాదాపు సుదీర్ఘకాలం నుంచి పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమ బద్ధీకరిస్తామని వెల్ల ్లడించింది. ఈ దిశలో కార్చచరణ చేపడుతున్నట్లు వెల్లడించింది. ఆ క్రమంలో సంబంధిత ఉద్యోగుల క్రమబద్ధీకరణ నమోదును అన్‌లైన్ పరిధిలో చేపట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక సాఫ్ట్‌వేర్‌ను ప్రకటించింది. ఇచ్చిన మాట ప్రకారం 10వేల మందిని ప్రభుత్వం క్రమబద్దీరించనున్నది.

# గోశాల భూమికి 22ఏ నుండి విముక్తి

**విజయవాడ(గన్నవరం), డిసెంబర్ 14, ప్రభాతవార్త :** విజయవాడలోని గోశాల భూమికి 22ఏ నుండి జిల్లాకలెక్టర్ చొరవతో విముక్తి కలిగింది. విజయవాడ శివారు గొల్లపూడిలో గోశాలకు కేటాయించిన భూమిలో రోడ్డు నిర్మాణం చేయటంతో కొంతభూమి గొల్లపూడి పంచాయితీ పరిధిలోనూ, మరికొంత భూమి జక్కంపూడి గ్రామపరిధిలోనూ చేరింది. గొల్లపూడి గ్రామపంచాయితీ పరధిలోని భూమిని ప్రభుత్వం 22ఏ కింద నమోదు చేయటంతో గోశాలకు స్థలం లేకుండా పోయింది. ఈభూమిని 22ఏ నుండి విముక్తి కల్పించాలని శ్రీవిజయా గోసంరక్షణ సంఘం కార్యదర్శి గోవిందకుమార్ సాభూ, కార్యవర్గసభ్యులు అడుసుమిల్లి కృష్ణప్రసాద్‌లు జిల్లాకలెక్టర్ డిల్లీరావుకు స్పందనలో విజ్ఞప్తి చేసారు. వెంటనే స్పందించిన ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి సదరు భూమిని 22ఏ నుండి తొలగించాలని అధికారులను ఆదేశించారు. గోశాల భూ సమస్యను పరిష్కరించిన కలెక్టర్‌ను గోసంర క్షణ సంఘం అధ్యక్షులు గోపిశెట్టి మల్లయ్య, అడుసుమిల్లి కృష్ణప్రసాద్ తదితరులు గురువారం సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.



కలెక్టర్ డిల్లీరావును సత్కరిస్తున్న గోసంరక్షణ సమితి సభ్యులు

# ఉద్యోగాల నోటిఫికేషన్ వయోపరిమితి పెంచాలి

## -సిఎం జగన్‌కు లోకేష్ లేఖ

**అమరావతి, డిసెంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రూప్-1,గ్రూప్-2 ఉద్యోగాలకు సంబంధించి నోటిఫికేషన్ వయోపరిమితి పెంచాలని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. ఈమేరకు ఆయన సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి గురువారం లేఖ రాశారు. వార్షిక జాబ్ క్యాలెండర్ జారీ చేయటంలో ప్రభుత్వం విఫలమైనందున తాజా నోటిఫికేషన్ గరిష్ట వయోపరిమితిని 44 ఏళ్లకు పొడిగించాలని లోకేష్ డిమాండ్‌చేశారు.. తెలంగాణలో అమలైన విధానాన్ని ఎపిలోనూ అమలు చేయాలని కోరారు. 2019 నుంచి వార్షిక ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేయటంలో ప్రభుత్వం విఫలమవుతూ రావటం దురదృష్టకరమని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు తప్పుడు వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించారని పేర్కొన్నారు. గుడ్డిగా అసత్య వాగ్దానాలు నమ్మి విశ్వసించిన యువత ఆశలపై అధికారంలోకి రాగానే కోలుకోలేని దెబ్బకొట్టారని లేఖలో పేర్కొనాననరు. గత నాలుగున్నరేళ్లుగా వార్షిక ఉద్యోగ క్యాలెండర్ లేక మోసపోయిన యువత ఎన్నో బాధలు అనుభవించిందన్నారు. ఎన్నికలు దగ్గర పడుతు న్నందున అకస్మాత్తుగా నిద్ర మేల్కొని గ్రూప్ నోటిఫికేషన్ల పేరుతో మరో వంచనకు సిద్ధమయ్యారన్నారు. ఎన్నికల కోసం జారీ చేసిన తాజా గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాల నోటిఫికేషన్ కూడ ఎంతోమంది నిరుద్యగ యువత ఆశలపై నీళ్లుచల్లుతోందన్నారు.

# కనీస వేతనం కోసం విజయవాడలో ఆశావర్కర్ల ఆందోళన

**విజయవాడ.డిసెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్యకార్యకర్తలతో పాటు సమాంతరంగా పనిచేస్తున్న తమకు అందుకు తగినట్లుగా సమాంతర వేతనం ఇవ్వాలని కోరుతూ విజయవాడ నగరంలో ఆశావర్కర్లు ఆందోళన దిగారు.ఆశా వర్కర్లు సంఘం(సిఐటియి) ఆధ్వర్యంలో వారంతా తమ డిమాండ్‌ల పరిష్కారం కోసం 36గంటల పాటు నిరవధిక ధర్నాను గురువారం చేపట్టారు.విజయవాడ అలంకార్ సెంటర్(ధర్నాచౌక్) సమీపంలో వీరంతా ఆందోళనను చేపట్టారు.కరోనా సమయంలోగాని,ఇతర తరుణ వ్యాధులు ప్రబలిన సమయంలోను.జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమ ప్రచారం.ఆరోగ్యశిబిరాల నిర్వహణలో తామే కీలకంగా వ్యవహరిస్తున్నామని ఆశావర్కర్లు వెల్లడించారు.అయినప్పటికి తమ శ్రమకు తగిన ప్రతిఫలం అందటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేసారుజ.తమకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కింద రూ.5లక్షలు, నెలకు రూ.10వేల ఫెన్షన్,రూ 10లక్షల గ్రూఫ్ ఇన్యూరెన్స్ సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ,మెడికల్, మెటర్నిటీ సెలవులు ఇవ్వాలని ఆశావర్కర్లు డిమాండ్ చేసారు.తమకు ప్రతి నెల వేతనం చెల్లింపు జరపాలని కోరారు.ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటున్న తమకు వాగ్దానాలు చేసినట్లుగా అన్ని సదుపాయాలు కల్పించాలని కోరారు.ఈ ధర్నాలో వివిధ ప్రాంతాల నుంచి భారీగా ఆశావర్కర్లు తరలివచ్చారు.తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని,లేని పక్షంలో భవిష్యత్తులో భారీ కార్యచరణ చేపడతామని ఆశా వర్కర్ల సంఘం నాయకులు స్పష్టం చేసారు.



# సిఎస్‌ల సమావేశంలో చర్చించాల్సిన అంశాలపై నివేదికలు పంపండి : కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ

**విజయవాడ(గన్నవరం), డిసెంబర్ 14, ప్రభాతవార్త:** ఈనెల 27వతేదీ నుండి 29వతేదీ వరకు మూడురోజులపాటు జరుగనున్న జాతీయసా ్థయి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల సమావేశంలో చర్చించాల్సి న అంశాలపై వెంటనే నివేదికలు పంపించాలని కాబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శులను కోరారు. గురువారం డిల్లీ నుండి వివిధరాష్ట్రాల సిఎస్‌లు, కేంద్రపాలిత ప్రాంతాల అడ్మినిస్ట్రేటర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి, ఆయా రాష్ట్రాలు చేపట్టిన వినూత్న పథకాలను, కార్యక్రమాలను ఈసమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేరుగా సిఎస్‌లతో మాట్లాడతారని తెలిపారు. ఈమూడురోజుల సదస్సులో అజెండా అంశాలతోపాటు, సైబర్ సెక్యూరిటీ, యాస్పిరేషనల్ జిల్లాలు, వికసిత భారత్ వంటి సబ్‌థీమాటిక్ అంశాలపైనా చర్చిస్తామన్నారు. విజయవాడలోని సిఎస్ క్యాంపు



కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి పాల్గొన్న ఈసమావేశంలో సెర్ప్ సిఈఓ ఇంతియాజ్ అహ్మద్, రాష్ట్రపాఠశాల విద్యాకమీషనర్ సురేష్‌కుమార్, ఇంధన, ప్లానింగ్ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## ఏపీ నెం.1 లో నిలుపుతాను
# అంటే ఏంటో అనుకున్నాము...!



**నిరుద్యోగంలో అని గ్రహించలేక పోయాము జగనన్న..!**
**-ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి గంటా ఫైర్..**

విశాఖపట్నం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌ను నెం.1 స్థానంలో నిలుపుతాను అంటే ఏంటో అనుకున్నాము, నిరుద్యోగంలో అని గ్రహించలేక పోయాము జగనన్న చరిత్రలో బీహార్ సైతలం వెనక్కి నెట్టేసి మరీ మిగతా 11లో

## బాక్సింగ్ పోటీలు విజేతలకు ఇచ్చే
# ట్రోఫీని ఆవిష్కరించిన వైవి సుబ్బారెడ్డి


11లో

## దేశంలో పెరుగుతున్న
# కొత్త తరం సీఎంల సంఖ్య



**1960ల్లో పుట్టిన సీఎంలు ఇప్పుడు అధికారంలో 11 మంది : ఎంపీ విజయసాయి రెడ్డి**

విశాఖపట్నం, డిసెంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి

భారత రాజ్యంగం అమలులోకి వచ్చి 74 ఏళ్ల నిండుతున్న నేపథ్యంలో దేశంలో 28 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల సీఎంల వయస్సుపై దృష్టి సారిస్తే...ఆసక్తికర విషయాలు కనిపిస్తాయి. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు జరిగిన అయిదు రాష్ట్రాల కొత్త సీఎంల్లో నలుగురు మిగతా 11లో

## యలమంచిలి పట్టణంలో
# హోరెత్తిన యువగళం!!




11లో

**దారిపొడవునా బారులు తీరిన జనం!! -అధికారంలోకి వచ్చాక సమస్యలు తీరుస్తామని లోకేష్ హామీ!!**

# విశాఖలో ఇండస్ ఆసుపత్రిలో అగ్నిప్రమాదం

**ఆపరేషన్ థియేటర్లో నైట్రస్ ఆక్సైడ్ కారణంగా సిలిండర్ పేలి ఘటన -రంగంలోకి దిగిన డిజాస్టర్ మేనేజ్‌మెంట్, అగ్నిప్రమాద బృందాలు -మంటలను అదుపుచేసిన 12 ఫైర్ ఇంజన్లు -పొగలు దట్టంగా వ్యాపించడంతో గందరగోళం - తప్పి ప్రాణ నష్టం -ఐదుగురు సభ్యులతో విచారణ కమిటీ**

10లో



## విశాఖ విమానాశ్రయంలో సీఎం జగన్మోహన్‌రెడ్డికి
# ఘనస్వాగతం పలికిన ఎంపీ ఎంవివి



విశాఖపట్నం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా ఒక రోజు పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గురువారం ఉదయం 9.18గంటలకు ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయం చేరుకున్నారు. రాష్ట్ర మంత్రులు అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం మిగతా 11లో



జీవీఎంసీ 39వ వార్డు కార్పొరేటర్ మహమ్మద్ సాదిక్ గురువారం ఉదయం పవన్‌కళ్యాణ్ సమక్షంలో జనసేనలో చేరారు. -విశాఖపట్నం ప్రభాతవార్త

# ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే పాదయాత్ర ...



**-ప్రతి వార్డులో నాలుగు రోజుల పర్యటన**
**-నియోజకవర్గంలలో దాదాపు 60రోజుల కొనసాగునున్న పాదయాత్ర: ఎంపీ ఎంవివి సత్యనారాయణ**

విశాఖపట్నం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

ప్రజలు సమస్యలు తెలుసుకునందుకే ఈ నెల 15నుంచి తూర్పు నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఎంపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ తెలిపారు. ఈమేరకు గురువారం విశాక పెదవాల్తేరు లాసన్స్ బే కాలనీ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ క్యాంపు సమావేశంలో పూర్తి వివరాలను మీడియా సమావేశంలో సత్యనారాయణ తెలిపారు. ఈనెల 15న 13వ వార్డు ఆరిలోవ ప్రాంతం పైనాపిల్ కాలనీ జనరమ్ నుంచి మిగతా 11లో

# కోట్లలో నిలిచిపోయిన "జివిఎంసి" ఆదాయం

**రిజిస్ట్రేషన్ ప్రతినిధులను కేటాయించని వైనం**
**-నెల రోజుల నుంచి ఇదే తంతు**


11లో

# ఆడుదాం ఆంధ్రా-ఇది అందరి ఆట అంటూ పిలుపు



## జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ముత్తంశెట్టి

విశాఖపట్నం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీల పాల్గొబోయే క్రీడాకారులు కు ఇచ్చే క్రీడా కిట్టులను మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పరిశీలించి పోస్టర్ ను ఆవిష్కరించి జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించడానికి ఆడుదాం ఆంధ్రా అనే ఒక కొత్త కార్యక్రమం నిర్వహణ కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టడం యువతలో క్రీడా స్ఫూర్తిని నింపడం వంటిదని ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏపీలో తొలిసారిగా గ్రామ వార్డు, సచివాలయం స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ ఆడుదాం ఆంధ్రా పేరిట క్రీడా పోటీలు 2023డిసెంబర్ 15నుంచి 2024 ఫిబ్రవరి 3వరకుఆ 50రోజుల పాటు క్రికెట్ కబడ్డీ వాలీబాల్ ఖోఖో బాడ్మింటన్ ఇలా 5రకాలైన క్రీడల పోటీలు నియోజకవర్గం స్థాయిలో నిర్వహించడం జరుగుతుంది అని ఈ క్రీడల్లో 15సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరు అర్హులు అని, ఈ ఈవెంట్స్ నాకౌట్ పద్ధతిలో పురుషులు, మహిళలకు వేర్వేరుగా నిర్వహించబడతాయని పోటీలలో క్రికెట్ వాలీబాల్, కబడ్డీ ఖోఖోలలో నియోజకవర్గం స్థాయిలో మిగతా 11లో

# జగన్‌తోనే సంక్షేమం అభివృద్ధి

## -ఏపీకి జగన్ అవసరం, జగనే ఎందుకు కావాలి కార్యక్రమం



విశాఖపట్నం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కీ జగనే ఎందుకు కావాలి కార్యక్రమం గురువారం 86వ వార్డు ఎస్‌సి కోలనీ1 ఫకీరు తకియా) సచివాలయం పరిధిలో వార్డు ఇంచార్జు దామా సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి పాల్గొని పార్టీ జెండాని ఆవిష్కరించారు. గత నాలుగున్నరేళ్లపై వైఎస్ఆర్‌సీపీ పాలనలో ఎస్‌సి కోలనీ ఫకీరు తకియా సచవాలయం పరిధిలో జరిగిన సంక్షేమం అభివృద్ధి ని సూచించే డిజిటల్ డిస్ ప్లే బోర్డు ను అవిష్కరించారు. సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తేన్నారని అందుకే ప్రజలందరూ మళ్ళీ ఆంధ్రప్రదేశ్ కీ జగనేముఖ్యమంత్రి గా రావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గోవింద్, చేగొండి శ్రీనివాసరావు, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ పట్నాయక్, వార్డు మహిళా అధ్యక్షురాలు నిర్మల , సచివాలయం కన్వీనర్లు నజీరుద్దీన్ ఖాసీం యోహాను అల్లావుద్దీన్ మాటూరి శ్రీనివాసరావు, పట్నాల రాజు నరే ంద్ర గణేష్ వాలంటర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మైనార్టీ సెల్
# వైస్ ప్రెసిడెంట్‌గా ఐహెచ్ ఫారూఖీ

విశాఖపట్నం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

రాష్ట్ర మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్‌గా పాడేరు నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర మైనార్టీ నాయకులు బిహెచ్ ఫారుఖీ నియమితులయ్యారు. ఈ సందర్భంగా తనను మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్‌గా నియమించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి సహకరించిన రీజనల్ కో ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డికి పార్టీ అనుబంధ సంఘాల ఇన్‌చార్జ్ విజయసాయిరెడ్డికి మైనార్టీ వాఖ మంత్రి వర్యులు ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాషాకు మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాదర్ భాషాకు విశాఖ జిల్లా అధ్యక్షులు కోలా గురువులకు ఎమ్మెల్యేలకు, ఇన్‌చార్జ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఐహెచ్ ఫారూఖీ తెలిపారు.



## కెజిహెచ్‌లో పిల్లల వార్డును సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు



పీఎం పాలెం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, కింగ్ జార్జ్ హాస్పిటల్‌లో గల ప్రత్యేక పిల్లల వార్డు ఎస్ఎన్‌సియు, ఎన్ఐసియులను సందర్శించి అక్కడ ఉద్యోగులు, పరికరాల ఆవశ్యకత గురించి అక్కడ గల హెచ్ఓడి డా.రాజు, చిన్న పిల్లల నోడల్ అధికారి వారితో చర్చించి అవసరమైన సామాగ్రి సమకూర్చే ఏర్పాట్లు చేసుకోవాలని, సిబ్బంది ఓపి స్టాటిస్టిక్స్, ఎఫ్ఆర్ఎస్, స్టాఫ్ పొజిషన్ గురించి పలు సూచనలు చేశారు. 4డిఎస్ రిఫరల్స్, ఫాలోఅప్ సేవలు అందిచాలని తెలిపారు. తదుపరి (184) పైందరిపేట వార్డ్ 1 సచివాలయంలో ఐఎంఐ సెషన్ మానిటరింగ్ చేశారు. 12 వారాల లోపు గర్భిణుల నమోదు చేయాలని, హైరిస్క్ గర్భిణీలను గుర్తించి డాక్టర్ సలహాలు తీసుకోవాలని, ఎనిమియా మానిటరింగ్ టెస్ట్ చేయాలని, అన్ని ఆరోగ్య ఉప కేంద్రములలో ఉన్న గర్భిణీల నమోదు 100 శాతం అయ్యేటట్లు చూడాలని ఆదేశించారు. పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులకు, ఎఎన్ఎంఎస్, స్టాఫ్ నర్స్ లకు, ఆశాలకు డ్రెస్ కోడ్ పాటించాలని ఆదేశించారు. గర్భిణులను గుర్తించి టి.టి.అందచేయాలని, హైరిస్క్ గర్భిణులను గుర్తించి డాక్టర్స్ సలహా నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు, పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలి. చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ప్రణాళిక వేసుకుని సమయానుకూలంగా శత శాతం అయ్యేటట్లు చూడాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయి సిబ్బంది సందర్శనకి వెళ్ళినప్పుడు మూవ్‌మెంట్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేసి వెళ్ళవలెనని ఆదేశించారు. ఈ సందర్భనలో డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది, నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## స్కూలు విద్యార్థులను తీసుకువెళ్ళుతున్న ఆటోలపై ప్రత్యేక తనిఖీలు 19 కేసులు నమోదు

### స్కూలు బస్సు కేసు నమోదు - 4 ఆటోలో సీజు -నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



మాధవధార, డిసెంబర్ 14, ప్రభాతవార్త

స్కూలు విద్యార్థులను తీసుకువెళ్ళుతున్న ఆటోలు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని డి.టి.సి రాజ రత్నం తెలిపారు. నేడు జిల్లాలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మధురవాడ, బి.ఆర్.టి.ఎస్ ప్రాంతాలలో స్కూలు ఆటోలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టి, నిబంధనలను పాటించని 19 ఆటోలపై కేసులను నమోదు చేయడం జరిగిందని ఈ నెల 11 నుండి నేటి వరకు ప్రత్యేక తనిఖీలు చేపట్టి నిబంధనలను పాటించకుండా, పరిమితికి మించి స్కూలు విద్యార్థులను తీసుకువెళ్ళుతున్న 55 ఆటోలపై కేసులు నమోదు చేయడం జరిగిందని అలాగే ఎవరైనా ఆటోలలో అధిక ప్యాసింజర్లను ఎక్కించిన, పరిమితికి మించి స్కూలు విద్యార్థులను తీసుకువెళ్ళిన, ప్రమాదకరమైన రీతిలో ప్రయాణీకులను ఎక్కించిన, నడిపిన వారి వాహనాలను సీజు చేస్తామని తెలిపారు. కనుక అందరూ ఇది గమనించి నిబంధనలను పాటించాలని తెలిపారు. మోటారు. వాహన తనిఖీ అధికార్లు, ప్రవీణ్ కుమార్, మన్మోహన్, సుమన్ కుమార్ పాల్గొన్నారు. స్కూలు ఆటోల, బస్సులపై తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

## సత్య కళాశాలలో ఇంధన సంరక్షణపై అవగాహన సదస్సు

మాధవధార, డిసెంబర్ 14, ప్రభాతవార్త



స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఇంధన సంరక్షణ దినోత్సవం సందర్భంగా ఇంధన సంరక్షణపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా సీతం ఇంజనీరింగ్ కళాశాల రీసెర్చ్ అండ్ డెవల్మెంట్ డీన్ అయిన డాక్టర్ వై.నరేంద్ర కుమార్, హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంటు సంతోష్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఇంధన సంరక్షణ చట్టం 2001 ప్రకారం విద్యార్థులకు శక్తి వనరులు సద్వినియోగం, పొదుపుపై అవగాహన కల్పించడం జరిగింది. భారత ప్రభుత్వం 1-3-2002 లో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిసియన్సీ యాక్ట్ ఏర్పాటు చేసిందని చెప్పారు. విద్యుత్ శక్తి వినియోగం, ఇంధన వనరుల పొదుపు, మొబైల్ ఫోన్ వినియోగం, ఎయిర్ కండిషన్ ఫ్రిడ్జ్‌ల వినియోగం మొదలగు ఇంధన వనరుల అనవసర వినియోగం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇప్పుడు మనం ఇంధన వనరుల అనవసర వినియోగం తగ్గిస్తే మన దేశంలోనే ఇంధన వనరుల కొరతను నివారించవచ్చు. వనరులు భవిష్యత్తులో ఉపయోగించుకోవడానికి మిగల్చవచ్చని చెప్పారు. తరువాత విద్యార్థులకు క్విజ్‌ను నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం.శశి భూషణ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎంవి సాయి దేవ మణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడవ రోజుకు చేరిన అంగన్వాడీ అండ్ హెల్పర్స్ నిరసన



పెదబయలు, డిసెంబర్ 14, ప్రభాతవార్త

పెదబయలు అంగన్వాడీ, హెల్పర్స్ మోకాళ్ళతో నిరసన, డా.అంబేద్కర్ కూడలి జంక్షన్ వద్ద మూడవ రోజుకు చేరిన అంగన్వాడీ అండ్ హెల్పర్స్ మోకాళ్ళతో నిరసన గురువారంతో మూడవ రోజుకు చేరింది మండు టెండలో ఉదయం నుండి సాయంత్రం దాకా రాష్ట్ర ప్రభుత్వ చర్యలకు వ్యతిరేఖంగా నినాదాలు చేశారు అంగన్వాడీ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు టి.రాజమ్మ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో రాజమ్మ మాట్లాడుతూ సమానపనికి సమాన వేతనం చెల్లించాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నెలకు రూ.26 వేలు చెల్లించాలని అంగన్వాడీలపై పని భారం అధికారుల ఒత్తిడి తగ్గించాలని ప్రభుత్వం విద్య వైద్య ఖర్చులు భరించాలని రిటర్మెంట్ బెనిఫిట్స్ గ్రాడ్యూటీ కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మేనిఫేస్టోలో పొందుపరచిన హామీ ఇచ్చిన అంగన్వాడీ వాటిని తక్షణమే అమలు పరచాలని అంగన్వాడీల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించకపోవడంతోనే గత్యంతరం లేని పరిస్థితుల్లో రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందని ప్రభుత్వం భయపడితే భయపడమని ప్రాణాలకు తెగించి డిమాండ్స్ సాధించే వరకు పోరాటం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లొట్టి మంగ పద్మ సుశీల కూడా కొండమ్మ అంగన్వాడీ, హెల్పర్స్ పాల్గొన్నారు.

## వైసీపీ దౌర్జన్యాలు చేస్తే సహించేది లేదు

### అంగన్వాడీలకు అండగా నాగవరం ఎంపీటీసీ శ్రీనివాసరావు



మునగపాక, డిసెంబర్ 14, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ డిసెంబర్ 8 నుండి సమ్మెబాట పట్టారు. ఆయా క్రమంలో అనకాపల్లి జిల్లా మునగపాక మండలం నాగవరం సచివాలయంకు సమ్మందించిన అంగన్వాడీలు ఈసమ్మెలో భాగస్వాములు కాగా గురువారం నాగవరం సచివాలయం పంచాయితీ సెక్రటరీతో కూడిన కొంతమంది బృందం నాగవరం అంగన్వాడీ కేంద్రాన్ని తలుపులు బద్దలు కొట్టి అంగన్వాడీ గదిని తెరిచే ప్రయత్నం చేయగా స్థానిక ఎంపీటీసీ పాలిపిని శ్రీనివాస రావు ఈ దుర్మార్గపు చర్యను అడ్డుకోవడం జరిగింది. మీ దగ్గర ప్రభుత్వ జీవో ఏమైన వుందా అని ఆయన ప్రశ్నించగా పంచాయతీ సెక్రటరీ అక్కడనుండి వెనుతిరిగి వెళ్లిపోయారు. అలాగే ఈ ప్రభుత్వంలో అంగన్వాడీలపై జరిపే దాడులను ఈ నిరంకుశ పాలనకు త్వరలో స్వస్తి పలికే రోజు దగ్గరలో వుందని మీరు వైసిపి ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరించుకోవడం మనుకోవాలని పంచా యతీ సెక్రటరీని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## జీకేవీధిలో ఘనంగా జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు

### కళాజాతర బృందంచే అవగాహన సదస్సు -ఇంధన పొదుపుపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం : ఏఈఈ ప్రభాకర్ రావు



గూడెంకొత్తవీధి డిసెంబర్ 14 ప్రభాతవార్త

ఇంధన పొదుపుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చింతపల్లి పరిధి ఏఈఈ ప్రభాకర్‌రావు అన్నారు. గురువారం గూడెంకొత్తవీధి కేంద్రంగా జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహించారు. కళాజాతర బృందంచే ప్రజలకు అర్థమయ్యే విధంగా ఇంధన పొదుపుపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఏఈఈ ప్రభాకరరావు మాట్లాడుతూ విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, ఫ్రిజ్, గీజర్, ఏసీలు వంటి విద్యుత్ పరికరాలు వినియోగించే చిట్కాలను అందరూ పాటించాలన్నారు. పెరుగుతున్న జనాభా పరిశ్రమలతో పాటు దేశంలో విద్యుత్ వాడకం పెరుగుతూ వస్తుందని విద్యుత్‌ని ఆదా చేస్తూ భావితరాల వారికి ఇంధనం అందించి మార్గదర్శకంగా నిలవాలన్నారు. విద్యుత్ పొదుపు ఆవశ్యకత పూర్తి అవగాహన నైపుణ్యాలను కలిగి ఉండాలని కోరారు. ఈఈ సూర్య ప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధి హామీ పనులను పరిశీలించిన మండల అధికారులు

### నిబంధనల కనుగుణంగా పనులు చేపట్టకపోతే చర్యలు తప్పవు : ఏపీవో చల్లంగి రాంప్రసాద్



గూడెంకొత్తవీధి, డిసెంబర్14, ప్రభాతవార్త

మండలంలో నిబంధనలకనుగుణంగా జాతీయ ఉపాధి హామీ పనులు జరపకపోతే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని జీకేవీధి మండల ఏపీఓ చల్లంగి రాంప్రసాద్ అన్నారు. బుధవారం జర్రెల గ్రామ పంచాయితీ పరిధిలో గురుకురాయి, అసంపల్లి, బొడ్డలగొంది, కన్నీరు శిల్ప, తిరిగల మామిడి, గడి మామడి గ్రామాలలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఎంబుక్ కొలతల ప్రకారం పనులు ఉన్నాయా లేదా రోజువారి వేతనం లబ్ధిదారులకు సక్రమంగా అందుతుందో లేదో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిబంధనలకు విలుగా జరుగుతున్నాయా లేదా క్షేత్రస్థాయి సిబ్బంది ప్రజలకు ఎంతవరకు అవగాహన కల్పిస్తున్నారనే అంశాలపై ఆరా తీశారు.జర్రెల గ్రామంలో వీరమల్లు సత్యనారాయణ భూమిలో తొమ్మిది లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సిసిటీ ట్రెంచ్లు పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ జానుబాబు, లక్ష్మయ్య, బివిఫ్టిలు రామ్మూర్తి,చిన్నబ్బాయి, ఫీల్డ్ అసిస్టెంట్లు, రాజేశ్వరి పాల్గొన్నారు.

## మహిళలు స్వశక్తితో ఎదగాలి



గాజువాక, డిసెంబర్ 14,ప్రభాతవార్త

జనాభాలో 50శాతం ఉన్న మహిళలు అన్ని రంగాలలో స్వశక్తితో ఎదగాలని స్త్రీ వన్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి స్టెల్లా మేరీ మైఖేల్ అన్నారు. అంబేద్కర్ కాలనీలో జరిగిన మహిళా సాధికారత కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రతి మహిళ విద్యావంతురాలై, చైతన్యవంతురాలై తన హక్కుల కోసం ఉద్యమించాలని అన్నారు. ఈ సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళా ఉద్యమాలు బలోపేతం కావాలనీ, ప్రతి రాజకీయ పార్టీ మహిళలకు తమ పార్టీలలో ప్రాతినిధ్యం పెంచాలని అన్నారు. సమావేశానికి ఆత్మీయ అతిథిగా విచ్చేసిన జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయా దేవి మాట్లాడుతూ - ఆర్థిక స్వతంత్రత వున్నప్పుడే మహిళలు సాధికారతను పొందగలుగుతారని అన్నారు. సమావేశానికి ముస్తారి బేగం అధ్యక్షత వహించారు. స్టెల్లా మేరీ మైఖేల్‌ను భాగ్యలక్ష్మి మెమెంటోతో సత్కరించారు.

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే సంక్షేమం....అభివృద్ధి



గాజువాక, డిసెంబర్ 14,ప్రభాతవార్త

జీవీఎంసీ 86వ వార్డ్ ఎస్సీ కాలనీ ఫకీరు తకియా సచివాలయం పరిధిలో, వార్డు వైకాపా ఇంచార్జ్ దామా సుబ్బారావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కీ జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి పాల్గొని పార్టీ జెండాని ఆవిష్కరించారు. గత నాలుగున్నరేళ్ల వై.ఎస్.ఆర్.సీ.పీ పాలనలో, ఎస్సీ కాలనీ -01( ఫకీరు తకియా ) సచివాలయం పరిధిలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని సూచించే డిజిటల్ డిస్-ప్లే బోర్డును ఆవిష్కరించారు. దామా సుబ్బారావు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని, అందుకే ప్రజలందరూ మళ్ళీ ఆంధ్రప్రదేశ్‌కీ జగనే ముఖ్యమంత్రిగా రావాలని కోరుకొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు వెలుగుల పరశురాముడు, మండల అధ్యక్షులు గోవింద్, చేగొండి శ్రీనివాసరావు, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ పట్నాయక్, వార్డు మహిళా అధ్యక్షురాలు నిర్మల, సచివాలయ కన్వీనర్లు నజీరుద్దీన్, ఖాసీం, యోహాను, అల్లావుద్దీన్, మాటూరి శ్రీనివాసరావు, పట్నాల రాజు, నరేంద్ర, గణేష్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను నట్టేట ముంచుతున్న గుర్తింపు యూనియన్ యాజమాన్యం



గాజువాక, డిసెంబర్ 14,ప్రభాతవార్త

ఉక్కు కార్మిక వర్గాన్ని గుర్తింపు యూనియన్, యాజమాన్యం నట్టేట ముంచుతున్నాయని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. యూనియన్ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటక్ గుర్తింపులో ఉన్నప్పుడు సాధించిన కార్మిక ఆర్థిక ప్రయోజనాలకు నేడు మంగళం పాడుతున్నారని ఆరోపించారు. ఓ పక్క ప్లాంట్ పరిరక్షణకు, మరో పక్క కార్మిక సంక్షేమం కోసం ఇంటక్ ఎనలేని కృషి చేస్తుందన్నారు. యాజమాన్యం చేసే తప్పిదాలను గతంలో గుర్తింపులో ఉన్న సీఐటీయూ, నేడు గర్తింపులో ఉన్న ఏఐటీయూసీలు ప్రశ్నించకుండా కార్మిక వర్గానికి అన్యాయం చేస్తున్నారన్నారు. ప్లాంట్ను ముందుకు తీసుకెళ్లెందుకు యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందని వి మర్శించారు. యాజమాన్యం కార్మికుల ఆర్థిక ప్రయోజనాల విషయంలో దుర్మార్గంగా ఆలో చించకుండా కార్మికుల ప్రయోజనాలు, ప్లాంట్ ప్రగతి కోసం కృషి చేయాలన్నారు. కార్యక్ర మంలో అధ్యక్షుడు నీరుకొండ రామ చంద్రరావు, నాయకులు కారు రమణ, బీఎంకె.నాయక్, బీఎన్.రాజు, జీవీ. సుబ్బయ్య, ఎస్ఏ.నాయుడు, వేణుబాబు, గొందేశి ప్రభాకర్రెడ్డి, డి.సాహూ, జెర్రిపోతుల మోహన్,గంగవరం గోపి పాల్గొన్నారు.

## స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ గాజువాక బాలబాలికలకు బంగారు పతకాలు

గాజువాక, డిసెంబర్ 14,ప్రభాతవార్త



రంగోత్సవ్ సెలబ్రేషన్స్ ముంబాయి వారు నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖనం 2023, హేండ్ రైటింగ్ పోటీలలో టాప్ 2 జాతీయ స్థాయి రెండు అవార్డులను మౌసమి సహా 6 తరగతి విద్యర్థిని గెలుపొందింది. చిత్రలేఖన విద్యార్థులు ఇరువై మూడు బంగారు పతకాలు, ఐదు బ్రాంజ్ మెడల్స్, మూడు కంషలేషన్ ప్రైజులు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మల్లా రామనాయుడు, ప్రిన్సిపల్ మల్లా వాణిశ్రీ చిత్రకళా విధ్యార్థులను అభినందించారు. చిత్రకళోపాధ్యాయుడు డి.శ్రీనివాస్ మనోహర్‌కు అభినందనలు తెలిపారు. తోటి ఉపాధ్యాయులు షిరిషా, సంతోషి, సూర్యకళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గాజువాకలో రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు



గాజువాక, డిసెంబర్ 14,ప్రభాతవార్త

గాజువాక పాతకర్నవానిపాలెంలో బీజేపి కన్వీనర్,కిక్ బాక్సింగ్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కరణంరెడ్డి నరసింగరావు కార్యాలయంలో గురువారం క్రీడాకారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ డిశంబరు పదిహేడో తేదీన గాజువాక జగ్గు జంక్షన్ దరి అమరావతి పార్కులో రాష్ట్ర స్థాయి కిక్ భాక్సింగ్ పోటీలు న్యూ కిక్ బాక్సింగ్ సంఘం ఆధ్వర్యంలో జరగనున్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరు వందల మంది క్రీడాకారులు పాల్గొంటారని అన్నారు. తనవంతు సాయంగా ఐదు వేల రూపాయల నగదు సాయం చేసి ప్రోత్సహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బాటా శ్రీను,కోచ్ కరణం సన్నీ, వెంకట్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి కబడ్డీ విజేత గంగవరం లయన్స్ స్టార్ టీం

గాజువాక, డిసెంబర్ 14,ప్రభాతవార్త



గాజువాక పాతకర్ణంవానిపాలెం బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు కార్యాలయంలో గురువారం జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విజేతల అభినందన సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా గాజువాక బీజేపీ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ డిసెంబర్ 8 నుండి 10 వరకు ఉక్కునగరం తృష్ణ గ్రౌండ్‌లో ఉక్కునగరం కబడ్డీ క్లబ్ నిర్వాహకులు కే.లక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా ఇరవై ఎనిమిది టీంలు పాల్గొన్నాయని అన్నారు. మొదటి స్థానంలో గంగవరం లయన్స్ స్టార్స్ టీం,రెండు, మూడు, నాలుగు స్థానాల్లో పెదగంట్యాడ, భీమిలి, ఉక్కునగరం టీంలు గెలుపొందాయని అన్నారు. మొదటి స్థానం సాధించిన క్రీడాకారులకు ఇరవై వేల రూపాయల నగదు బహుమతి ట్రోఫీ,రెండవ స్థానంలో గెలుపొందిన వారికి పదిహేను వేల నగదు బహుమతి ట్రోఫీ,మూడో స్థానంలో గెలుపొందిన టీంకి పది వేల నగదు బహుమతి, ట్రోఫీ నాలుగో స్థానంలో గెలుపొందిన వారికి ఎనిమిది వేల రూపాయల నగదు ట్రోఫీలను అందజేసి అభినందించారు. యువత కబడ్డీ పోటీల్లో పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసంతో పాటు శరీర దృఢత్వం పెంపొందించుకోవచ్చని అన్నారు. క్రీడా కోటాలో ఉన్నత చదువుల్లో, ఉద్యోగాల్లో అవకాశాలు వస్తాయని అన్నారు. జాతీయ గోల్డ్ మెడలిస్ట్ కబ్బడి కోచ్ కే.లక్ష్మణరావు, గంగవరం టీం కెప్టెన్ యశ్వంత్, పెదగంట్యాడ టీం కెప్టెన్ రవి, భీమిలి టీం కెప్టెన్ వెంకటేష్, ఉక్కునగరం టీం కెప్టెన్ శ్రీకాంత్, క్రీడాకారులు దుర్గా, రవి, మహేష్, గణేష్ పాల్గొన్నారు.

## అడవి రాజులు బాబు గుడి ప్రారంభించిన ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



గొలుగొండ, డిసెంబర్ 14, ప్రభాతవార్త

పాకలపాడు గ్రామంలో నల్లబెల్లి కుటుంబీకులు నూతనంగా నిర్మించిన అడవి రాజులు బాబు గుడిని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ గురువారం ఉదయం ప్రారంభించారు. గ్రామానికి ఆనుకొని నూతనంగా నిర్మించిన రాజుల బాబు ఆలయం అదే గ్రామానికి చెందిన నల్లబెల్లి కుటుంబీకులు సంయుక్తంగా నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే గణేష్‌తో పాటు జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, సర్పంచ్ రాజాన పద్మ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. వైసిపి నాయకులు యాళ్ల నాయుడు, మండల యూత్ అధ్యక్షుడు రామకృష్ణ నాయుడు, చీడిగుమ్ముల ఎంపీటీసీ లెక్కల అప్పలనాయుడుతోపాటు గుడినిర్మాణం చేపట్టిన నల్లబెల్లి కుటుంబీకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లు తెరిచేందుకు యత్నించిన సిడిపిఓ..అడ్డుకున్న అంగన్వాడీలు



గొలుగొండ, డిసెంబర్ 14,ప్రభాతవార్త

గత మూడు రోజులుగా నిరసన దీక్ష చేపట్టి తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ అంగన్వాడీలు పోరాడుతుంటే మరోపక్క వారి ప్రమేయం లేకుండానే అంగన్వాడీలను తెరిచి నిర్వహించాలని ప్రభుత్వం యత్నించింది. తక్షణం సెంటర్లు తెరవాలని ఆదేశాలు ఇవ్వడంతో సెంట్రల్‌లను తెరిచేందుకు గురువారం సిడిపిఓ శ్రీ గౌరీ యత్నించారు.అంగన్వాడీలందరూ సెంట్రల్ తెరవకుండా అడ్డుపడడంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసనా చేసేదిలేక సిడిపిఓ వెనుతిరిగారు. అంతకు ముందు ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద మూడో రోజు దీక్ష అంగన్వాడీలు మోకాళ్లపై నుంచొని తమ డిమాండ్లను వినిపించారు. పాదయాత్రలో హామీలు ఇచ్చి ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చి తమను గాలికి వదిలేసారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. ఇదే నా తీరు అంటూ తన డిమాండ్లను వినిపించారు. తెలంగాణ కంటే ఎక్కువ జీతం, పిఎఫ్ గ్రాడ్యువిటి, గ్యాస్ బండలు నేరుగా కార్యాలయాలకు, జీతాల పెంపు తదితర అంశాలపై నినాదాలు చేశారు. జనసేన నాయకులు రాజాను సూర్యచంద్ర అంగన్వాడీలకు మద్దతుగా శబరిమల పాల్గొని అంగన్వాడీల న్యాయమైన కోర్కెలను తక్షణమే తీర్చాలని డిమాండ్ చేశారు. జనసేన మండల పార్టీ అధ్యక్షుడు దొరబాబుతో పాటు నాయకులు పాల్గొన్నారు.

## ఇంధన పొదుపుపై అవగాహనతో ఉండాలి : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

ప్రజలందరూ ఇంధన పొదుపుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. గురువారం కలెక్టర్ కార్యాలయం వద్ద ఇంధన పొదుపు వారోత్సవాలు సందర్భంగా విద్యుత్ శాఖ వారు ఏర్పాటు చేసిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, ఫ్రిడ్జ్, గీజర్, ఏసీ వాడకంలో ఇంధన పరిరక్షణ చిట్కాలను అందరూ తప్పక అనుసరించాలన్నారు. పెరుగుతున్న జనాభా, పరిశ్రమలతో పాటు దేశంలో విద్యుత్ వాడకం పెరుగుతూ వస్తుందన్నారు. మనం ఆదా చేసి భావితరాల వారికి ఇంధనం అందించడంతో పాటు మార్గదర్శకంగా నిలవాలన్నారు. ముందుగా అందరిచేత ఇంధన పొదుపు ప్రతిజ్ఞ చేయించారు. ఏపిఈపిడిసిఎల్ జిల్లా పర్యవేక్షక ఇంజనీరు ఎల్.మహేంద్రనాథ్ మాట్లాడుతూ పొదుపు వారోత్సవాలలో భాగంగా 15వ తేదీన స్వయం సహాయక మహిళా బృందాలకు ఇంధన సంరక్షణ పద్ధతులు, స్టార్ రేటింగ్, గృహోపకరణాల ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తామని,16న జిల్లావ్యాప్తంగా విద్యుత్ పొదుపుపై పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.17న విద్యుత్ పొదుపు ఆవశ్యకత నూతన సాంకేతిక విజ్ఞానం అనే అంశంపై నిష్ణాతులచే ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్‌షాపులు నిర్వహిస్తున్నట్లు, 18న కార్యాలయాల్లో అవగాహన 19న గ్రామీణ ప్రాంతాలలో జానపద కళాకారులు, జన విజ్ఞాన వేదిక కార్యకర్తలతో ఇంధన పొదుపుపై ప్రదర్శనలు జరుగుతాయని, విద్యుత్ పొదుపు ఆవశ్యకతపై నిర్వహించిన పోటీలలో విజేతలకు ఈనెల 20న బహుమతుల ప్రదానం చేపడుతుందని తెలిపారు. అనంతరం ర్యాలీ అనకాపల్లి రింగురోడ్డు వరకు కొనసాగింది. అనకాపల్లి డిఈఈ కే.రాజశేఖర్, కసింకోట డిఈఈ ఎస్.రామకృష్ణ జిల్లాలోని విద్యుత్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రానున్న కాలంలో క్రీడాకారులకు నిలయం కానున్న నక్కపల్లి

### అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు...



నక్కపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

నక్కపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర స్థాయి అండర్ 19 బాల బాలికల హాకీ పోటీలను రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. నక్కపల్లి హెట్టిరో హాకీ క్రీడా ప్రాంగణంలో అట్టహాసంగా ఈ పోటీలను వేదికపై నుంచి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఏనాటికైనా నక్కపల్లి క్రీడాకారులకు నిలయం కానున్నదని ఇప్పటికే నక్కపల్లి పేరు జాతీయస్థాయిలో హాకీ ద్వారా పరిచయమైనందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఎంత విశాలమైన క్రీడా ప్రాంగణంలో రాష్ట్ర స్థాయి పోటీలు జరగడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని అన్నారు. నక్కపల్లి ఎంపిపి ఏనుగుపల్లి రత్నం, సర్పంచ్ జయరత్నకుమారిలు మాట్లాడారు. ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి రాంబాబు, బియస్ హాకీ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొల్నాటి తాతాజీలు హాకీ అండర్ 19 బాల బాలికల రాష్ట్రస్థాయి పోటీలు వివరాలను రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన జట్లను పరిచయం చేశారు. ఈ క్రీడ ప్రాంగణంలో ఆడే ఆటలకు సంబంధించి పూర్తిస్థాయి వివరాలను తెలిపారు. ఈ హాకీ టోర్నమెంట్ కు 13 జిల్లాల నుంచి 600 మంది క్రీడాకారులు హాజరయ్యారు. క్రీడాకారులతో కొంతసేపు ముచ్చటించిన వీసం రామకృష్ణ వారితో మాట్లాడారు. నక్కపల్లి అంటే హాకీ హాకీ అంటే నక్కపల్లి అన్న విధంగా ఈ ప్రాంతంలో క్రీడాకారులు మంచిగా రాణిస్తూ భవిష్యత్తులో ఉజ్వల భవిష్యత్తు సాధించాలని, దీనికోసం ప్రభుత్వం క్రీడాకారులకు ఎన్నో ప్రోత్సాహకాలు అందించడానికి ఆడుదాం ఆంధ్ర పేరు నా కార్యక్రమం చేపట్టబోతుంది అని గుర్తు చేశారు. అనకాపల్లి జిల్లా డిఐఈఓ సుజాత స్టేట్ హాకీ టోర్నమెంట్ అడ్వజర్ సుదీర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శైలజ కొల్నాటి నానాజీ పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన బొందు చిట్టిబాబు..



నక్కపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

బిజెపి జిల్లా కార్యదర్శి రాంబిల్లికి చెందిన మత్స్యకార నాయకుడు బొందు చిట్టిబాబు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు పాయకరావుపేట మాజీ శాసనసభ్యులు, టిడిపి మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత చిట్టిబాబును పరిచయం చేయగా టిడిపిపై ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు చెప్పడంతో కండువా వేసి ఆహ్వానించారు. ఆయనతోపాటు పెద్ద తీనార్ల ఎంపిటిసి మెరుగు నాగేశ్వరరావు ఉన్నారు.

## లోకేష్‌ను కలిసిన కల్లేపల్లి బాబ్జి రాజు..



నక్కపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

మండల పరిషత్ ఉపాధ్యక్షులు, టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కల్లేపల్లి చిన్న అప్పలరాజు (బాబ్జి రాజు) యువగళం పాదయాత్ర సందర్భంగా నక్కపల్లి వచ్చిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిశారు. రానున్న కాలంలో మన పార్టీ అధికారంలోకి రాబోతుందని అందరూ కలిసికట్టుగా పనిచేయాలని బాబ్జి రాజుకు లోకేష్ సూచించారు. బాబ్జి రాజును అనితమ్మ లోకేష్‌కు పరిచయం చేశారు.

## పాదయాత్ర కాదు... కామెడీ యాత్ర



నక్కపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

గత రెండురోజులుగా పాయకరావుపేట నియోజకవర్గంలో జరిగిన లోకేష్ యువగళం పాదయాత్రను చూస్తుంటే కామెడీ యాత్రను తలపిస్తుందని జిల్లా వైకాపా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ తెలిపారు. గురువారంనాడు స్థానిక ఎమ్మెల్యే గొల్లబాబురావు కొరుప్రోలు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014 నుండి 2019 వరకు అధికారంలో ఉన్న అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం డ్వాక్రా, రైతు రుణమాఫీలు అంటూ ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి పబ్బం గడిపిన వ్యక్తి చంద్రబాబు అని, అధికారంలో ఉన్న కాలంలో పాయకరావుపేట నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏంటో మాజీ ఎమ్మెల్యే అనిత, ఇతర తెదేపా నాయకులు తెలపాలని ఆయన అన్నారు. పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు మాట్లాడుతూ టిడిపి అధికారంలో ఉండగా నియోజకవర్గానికి డిగ్రీ కాలేజ్ తెస్తామని, నక్కపల్లి ఆసుపత్రిని అభివృద్ధి చేస్తామని పలు హామీలు ఇచ్చి మరిచిన ఘనత టిడిపిదని, అధికార తాపత్రయం తప్ప రాష్ట్రాభివృద్ధి కోసం ఆలోచన లేని నీచ సంస్కృతి చంద్రబాబుదని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, బడుగు, బలహీన, వర్గాలకు, అనేక సంక్షేమ పథకాలను అందించారని, రాష్ట్రాభివృద్దే ధ్యేయంగా, ప్రజారంజక పాలన అందిస్తున్న ఘనత ఒక్క వైకాపా ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. నారా లోకేష్ మరో మూడు నెలల్లో అధికారంలోకి వస్తామని కలలు కంటున్నారని, అధికారం కోసం అర్రులు చాస్తూ భ్రమలో బ్రతుకుతున్నారని, టిడిపి పార్టీకి చంద్రబాబుకే భవిష్యత్తు లేదని అటువంటి మీరు రాష్ట్రానికి రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తుకు గ్యారంటీ అనడం హాస్యాస్పదంగా ఉన్నదని ఎద్దేవా చేశారు. మీకు ఎటువంటి అవకాశాలు లేకే జనసేన పార్టీని అరువు తెచ్చుకుని మనుగడ సాగిస్తున్నారని, చంద్రబాబు, లోకేష్ బాబులు ఎన్ని పాదయాత్రలు చేసినా పొర్లు దండాలు పెట్టినా రాష్ట్ర ప్రజలు నమ్మరని, మరలా ప్రజా ప్రభుత్వం, జగనన్న ప్రభుత్వమే వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణ రాజు, చిక్కాల రామారావు, మాతా గురునాధరావు, పోలిశెట్టి పెద ఈశ్వరరావు, అద్దేపల్లి నూకునాయుడు, దుబాసి సాయి, లొడగల చంద్రరావు, శ్రీపతి రాజు, జనపరెడ్డి శేషారత్నం, మణిరాజు, నీలేంద్రరావు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న విలువైన బ్యాగును ఛేదించిన పోలీసులు

### -ప్రశంసించిన పోలీస్ కమిషనర్ రవిశంకర్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ఓ మహిళ విలువైన బ్యాగును పోగొట్టుకోగా పోలీసులు గంటల వ్యవధిలో ఛేధించి ఆమెకు బ్యాగును అందజేశారు. వివరాల్లోకి వెళ్తే బుధవారం సాయింత్రం సుమారు 4.30 గంటల సమయంలో కే.భారతి అనే మహిళ భీమిలి నగరంపాలెం నుంచి ఎం.వీ.పీ సర్కిల్ వరకు ఒక పాసింజర్ ఆటో ఎక్కింది. సర్కిల్ వద్ద ఆటో దిగే సమయంలో తనతో పాటు తెచ్చిన బ్యాగును తీసుకోవడం మర్చిపోయి, కొంత సమయం తరువాత ఆమె బ్యాగును మర్చిపోయినట్లు గుర్తించింది. దీంతో చుట్టుప్రక్కల ఆటో కోసం వెతుకగా కనపడకపోవడంతో ఎం.వి.పి క్రైమ్ పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఆ బ్యాగులో 5 తులాల బంగారు ఆభరణాలు, 50 గ్రాముల వెండి వస్తువులు, రూ.18,000లు ఉన్నాయని తెలిపారు. దీంతో పోలీసులు బాధితురాలు తెలిపిన వివరాలు ఆధారంగా డీ కోట్ కానిస్టేబుల్ పి.హరి అప్పుఘర్ ఆటో స్టాండ్‌లో ఉండే దూడ సత్యనారాయణ అనే ఒక ఆటో డ్రైవర్ సహాయంతో సదరు ఆటోను కనిపెట్టారు. సదరు ఆటో డ్రైవర్ ఆర్.కొండలరావు అలియాస్ రాజు కూడా స్వచ్ఛందంగా బ్యాగ్ ను అప్పగించడానికి వస్తున్నట్లు తెలిపాడు. దేంతో గురువారం పోలీస్ కమిషనర్ ఏ.రవి శంకర్ తన చేతుల మీదుగా బాధితురాలికు బ్యాగును అందజేశారు. బ్యాగ్ కనిపెట్టడంలో ప్రతిభ కనబర్చిన పోలీసులకు మెరిట్ సర్టిఫికెట్ ఇచ్చి, అభినందించారు. అదేవిధంగా బ్యాగును కనిపెట్టడంలో సహాయం చేసిన సత్యనారాయణని, స్వచ్ఛందంగా బ్యాగును అప్పగించిన రాజుని ప్రత్యేకంగా అభినందించి, క్యాష్ రివార్డ్‌లు అందజేశారు.



యువగళం పాదయాత్రలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో కలసి అనితమ్మ నాయకత్వంలో పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆయనతోపాటు నడిచిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు ఎంపిటిసి ఆకేటి గోవిందరావులు పాల్గొన్న దృశ్యం -నక్కపల్లి, ప్రభాతవార్త



## అలరించిన డోజో మోజో నాటిక

జగదాంబ,డిసెంబర్ 14,ప్రభాతవార్త

లోకో పోకో మోకోల కథ ఇది.లోకో ఇక అసఫల మాత్రికుడు. అతడు తన కళాప్రదర్శనలో ఓటమిచూసిన వ్యక్తి. అతడికి ఆత్మావిశ్వాసం ఉన్నా మూర్ఖంగా ప్రవర్తించడం వల్ల విజయం అతనికి దక్కాల్సినంతగా దక్కలేదు.కోకిక ఒక అనాథ వీధి బాలిక. ఒబామా అధ్యక్షుడి ద్వారా పరోక్ష ప్రేరణ పొంది, అమెరికా అధ్యక్షుడుగా అతడికి అసాధ్యం అంటూ ఏది లేదన్న ఎవరో అన్న మాటలు పట్టుకుని తనను అమెరికా అధ్యక్షునిగా భావించుకుని ఊహాల్లో తేలిపోతూ ఉంటుంది. ఆంగ్లంలో మాట్లాడటానికి ఇష్టపడే పోకో వచ్చిరాని ఆ భాషలో తనేమైనా సాధించగలనని భావిస్తూ ఉంటుంది. అనుభవ శూన్యురాలైన ఆ అమాయకురాలి ముగ్ధ సౌందర్యం అందరిని ఆకర్షిస్తూ ఉంటుంది. మోకో ఒక సందేశ వాహకుడైన మేనేజర్. చాలా దురుసుగా అమంభావిగా ఉంటూ తనదైన విధానలతో మురికిని అసహ్యించుకుంటూ, మురికివాడల్లోని వ్యక్తులను దూరం పెడుతూ ఉంటాడు. పైగా అతడొక మతిమరుపు మనిషి ఇలా ముగ్గురు మూడురకాలైన విభిన్న మనస్తత్వాలుకల వాళ్లు..వాళ్ళను కలిపి ఉంచిన ఒకే ఒకకారణం ఆకలి. ఇక ఈ కథలో వీళ్ళు ముగ్గురు డోజోమోజో కొసం ఎదురుచూస్తు ఉంటారు. అతడిఆకతో తమ తమ కలలు నెరవేరుతాయి అని ఆశిస్తూ. అయితే చివరాఖరికి వాళ్లు తమ కలల్ని నిజం చేసుకుంటారు. కేవలం పరస్పరం సహకరించుకోవడం ద్వారా మాత్రమే, అప్పుడు వాళ్ళకు కలిగిన జ్ఞానోదయం ఏమిటంటే.. ఎవరికి వారు తమ కలల్నినిజం చేసుకోవడానికి ఇతరుల ప్రమేయం అవసం లేదని వాళ్ళకు తెలియకుండానే పోరక్షంగా డోజోమోజో, ఒక్కొకొకళ్ల దగ్గరయ్యేందుకు, తమ తమ కలల్ని ఎదుటివారి సహకారంతో సాకారంచేసుకునేందుకు ఉపయోగపడతాడు. ఇక మనం డోజోమోజో ఏం చేశాడో..ఎలా చేశాడో..అది చూసేందుకు అతడికోసం ఎదురు చూద్దామా; ఏమంటారు.ఈ నాటికకు అనువాదం మల్లేశ్వరరావు ఆకుల.

## ప్రజలను ఆదుకోవడంలో జగన్ పూర్తిగా విఫలమైయ్యారు

### టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మహమ్మద్ నజీర్



విశాఖసిటీ డిసెంబర్ 14, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలైన సొమ్మునే సంక్షేమ పథకాల పేరుతో పుప్పుబెల్లాల పేరుతో పంచిపెడుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మహమ్మద్ నజీర్ విమర్శించారు. శుక్రవారం విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుఫాను పై అప్రమత్తం చేయడంలో సహాయక చర్యలు చేపట్టడంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని విమర్శించారు. తుఫాన్ బాధిత ప్రజలకు తక్షణ అవసరమైన ఆహారం , నీళ్లు , పునరావాసం కల్పించడంతో ప్రభుత్వం పూర్తిగాఆ విఫలమైందని ,తుఫానుతో చేతికొచ్చిన పంట నీటి పాలైరైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. తుఫాను వస్తుందని పది రోజుల కిందటే వాతావరణ శాఖ ప్రకటించినా జగన్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యధోరణితో వ్యవహరించిందని , ప్రజలు తుఫాను తో తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నా జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలస్ వదలటంలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైల్వే జోన్ కు స్థలం కేటాయించలేదని పార్లమెంట్‌లో ఎంపీ రామ్మోహన్‌నాయుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా రైల్వే మంత్రి సమాధానం చెప్పారన్నారు. పోలవరం ప్రాజెక్టు, రైల్వే జోన్ తదితర విషయాల్లో ప్రజలను మోసగిస్తున్నారని విమర్శించారు. రుషికొండలో దాదాపు నాలుగువందల ఏభై కోట్ల ప్రజాధనంతో విలాసవంతమైన భవంతి నిర్మించుకోవడంపై ఉన్న శ్రద్ధ రైల్వే జోన్‌కు స్థలం కేటాయించినట్లైతే ఉత్తరా ంధ్ర ప్రజల కల నెరవేరేదని వేలాది మంది ఉత్తరా ంధ్ర నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించేవన్నారు. ఉత్తరాంధ్రను సర్వనాశనం చేసి ఉత్తరాంధ్ర ప్రజలకు మాయమాటలతో మోసగిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని అరేబియా సముద్రంలో కలపవలసిన సమయం ఆసన్నమైయిందని రాష్ట్ర ప్రజలు వాస్తవాలు గమనించి రాబోయే ఎన్నికల్లో వైసీపీ కి బుద్ది చెప్పాలని నజీర్ కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ టీడీపీ మైనారిటీ అధ్యక్ష, కార్యదర్శులు రహంతుల్లా, గౌస్ పాల్గొన్నారు

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జీలకర్ర నాగేంద్ర

విశాఖసిటీ డిసెంబర్ 14, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి ,పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జీలకర్ర నాగేంద్రను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. జీలకర్ర నాగేంద్ర పార్టీ ఆవిర్భావం నుండి విద్యార్థి విభాగం విశాఖపట్నం జిల్లా అధ్యక్షునిగా రాష్ట్ర కార్యదర్శిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. పార్టీ అభివృద్ధికి జీలకర్ర నాగేంద్ర చేస్తున్న కృషిని గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోమారు ఆయనను విద్యార్థి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా జీలకర్ర నాగేంద్ర మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవిని ఇచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డికి ,గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డికి పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ. జిల్లా అధ్యక్షులు కోలగురువులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విపత్తు సహాయక చర్యలకు రూ.50 లక్షల విరాళం

జగదాంబ, డిసెంబర్ 14, ప్రభాతవార్త

భారతదేశంలోని మూడవ అతిపెద్ద ద్విచక్ర వాహన సంస్థ టీవీఎస్ మోటార్‌కంపెనీ ఆంధ్రప్రదేశ్‌లో విపత్తు సహాయక చర్యలకు రూ.50 లక్షల విరాళాన్నిఅందించినట్టు కంపెనీ మేనేజింగ్‌డైరెక్టర్ సుదర్శన్‌వేణు తెలిపారు. ఈ చురుకైన చర్య కార్పొరేట్ సామాజిక బాధ్యత పట్ల కంపెనీయొక్క అచంచలమైన అంకితభావాన్ని, సంక్షోభసమయంలో కమ్యూనిటీలకు మద్దతు ఇవ్వడానికి దాని నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల సంభవించిన విపత్తుల ప్రతికూలంగా ప్రభావితమైన వారికి తక్షణ సహాయం, పునరావాసం అందించడానికి ఈ నిధులు వినియోగించబడతాయన్నారు. టీవీఎస్ మోటార్‌కంపెనీ పరిస్థితి యొక్క ఆవశ్యకతను గుర్తించింది. భాధిత జనాభా ఎదుర్కొంటున్న కష్టాలను తగ్గించడంలో తమ వంతు పాత్ర పోషించాలని నిశ్చయించుకుంది.



## 10వ వార్డులో 'వై ఏపీ నీడ్స్ జగన్'

ఆరిలోవ, డిసెంబర్ 14, ప్రభాతవార్త

మాజీ కార్పొరేటర్, వార్డు ఇంచార్జ్ జగ్గుపిల్ల అప్పలరాజు ఆధ్వర్యంలో సుందర్‌నగర్ లేఅవుట్ పార్క్ వద్ద 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ హాజరయ్యారు. అనంతరం పార్టీ జెండా మరియు బెనిఫిట్ బోర్డును ఆవిష్కరించి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంవీవీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎందుకు కావాలి అని వివరించారు. 2019 ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టోను ప్రవేశపెట్టి వాటిలో 99శాతం అమలు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి కుల, మతం, పార్టీ చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ఆయన చూశారు. మీ ఇంట్లో మంచి జరిగితేనే నాకు ఓటెయ్యండి అని అడిగిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు, రామన్న పాత్రుడు, జగ్గుపిల్ల సతీష్ , భీజపు పైడిరాజు తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ముందుగా గుర్తిస్తేనే ఊపిరితిత్తుల క్యాన్సర్ చికిత్సకు అవకాశం

### -ప్రముఖ అంకోలజిస్టు డాక్టర్ శ్రీకాంత్‌దిక్క

జగదాంబ, డిసెంబర్ 14, ప్రభాతవార్త

భారతదేశంలో ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసుల సంఖ్య పెరుగుతోంది, ఇది ప్రజారోగ్యానికి సంబంధించిన ఆందోళకరమైన ధోరణిని ప్రతిబింబిస్తుందని హెచ్‌సిజి క్యాన్సర్ సెంటర్ కన్సల్టెంట్ మెడికల్ అంకాలజిస్టు డాక్టర్ శ్రీకాంత్‌దిక్క అన్నారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పొగాకు నమలటం, ధూమపానం యొక్క అధిక ప్రాబల్యం, ఇండోర్ వాయుకాలుష్య ప్రభావానికి గురకావడం పర్యావరణ కాలుష్యకారకలతోసహా అనేక అంశాలు పెరుగుతున్న కేసులకు దోహదం చేస్తున్నాయ న్నారు. ఈ క్లిష్టమైన సమస్యను పరిష్కరించడానికి అవగాహన, నివారణ ముందస్తుగా గుర్తించడం వంటి సమగ్ర విధానం అవసరం అన్నారు. చికిత్సలో ఇటీవల పురోగతులు ఈ వినాశకరమైన వ్యాధితో భాధపడుతున్న రోగలకుకొత్త ఆశను అందించాయని, టార్గెటెడ్ చికిత్ల నుండి ఇమ్యునోథెరపీ వరకు ఊపిరితిత్తుల క్యాన్సర్ చికిత్స యొక్క తీరు వేగంగా మారుతోందన్నారు. ఊపిరితిత్తుల క్యాన్సర్‌చికితసలో సంచలనాత్మక పరిణామాలలోఒకటి టార్గెటెడ్ థెరపీలు పెరుగుతుండడంలో కనిపిస్తుంది.క్యాన్సర్‌కణాల పెరుగుదల , ఉరోగతికి సంబంధించిన నిర్థిష్ట అణువులను నాశనంచేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయని అన్నారు.



## పుస్తక పఠనంతోనే సృజనాత్మకత

విశాఖసిటీ డిసెంబర్ 14, ప్రభాతవార్త

పుస్తక పఠనంతో పిల్లల్లో విజ్ఞానం,సృజనాత్మకత పెంపొందుతుందని దేవాదాయ ధర్మాదాయశాఖ ఎగ్జిక్యూటివ్ అధికారి లక్ష్మిప్రసన్న అన్నారు. టర్నర్స్ చౌల్ట్రిలో జరుగుతున్న విశాలాంధ్ర బుక్‌హౌస్ పుస్తక మహోత్సవం లో భాగంగా గురువారం వివిధ పాఠశాలల విద్యార్థులకు వీడెంటల్ ఆసుపత్రి సౌజన్యంతో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఈ ఓ ప్రసన్న లక్ష్మి పాల్గొని ప్రసంగించారు. క్విజ్ పోటీలలో విజేతలకు ఆమె బహుమతులు ఆందజేశారు. కార్యక్రమంలో వీడెంటల్ హాస్పటల్ డైరెక్టర్ కె.ఎం.కె.రమేష్ విశాలాంధ్రబుక్ హౌస్ మేనేజర్ పి.ఎ.రాజు పాల్గొని ప్రసంగించారు. క్విజ్ మాస్టర్స్ గా ప్రసన్న కుమార్, నవ్యసిరికి, కె.వృద్వీరాజ్ వ్యవహరించారు. విజేతలకు బహుమతులతో పాటు సర్టిఫికేట్, వీడెంటల్ హాస్పటల్ ఫ్యామిలీ హెల్త్ కార్డు, డెంటల్ కిట్‌లను ఆందజేశారు. వివిధ పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి విశాఖలో ఘనస్వాగతం



విశాఖసిటీ డిసెంబర్ 14, ప్రభాతవార్త

ఒక రోజు శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ఉదయం 9.18 గంటలకు ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయం చేరుకున్నారు. రాష్ట్ర మంత్రులు, అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందిజేసి ఘన స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ వద్ద ఉపముఖ్యమంత్రి గ్రామీణఅభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు , ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర,పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ , నగర పోలీసు కమిషనర్ ఎ.రవిశంకర్, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్, ఆంధ్రవిశ్వవిద్యాలయం వైఎస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.సమత, డిసిసిబి చైర్మన్ కోలా గురువులు , శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, టీడీపీ మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, డీసీపీ ఆనంద్‌రెడ్డి తదితరులు తదితరులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు.

## ఘనంగా లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు జన్మదిన వేడుకలు



విశాఖపట్నం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

ప్రముఖ వ్యాపారవేత్త, శ్రీపవన్ ఆక్వా అధినేత, లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు జన్మదినోత్సవ వేడుకలు ఉత్తరాంధ్ర హాజరీస్ చైర్మన్ దాసరి శ్రీనివాసరావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ మస్తాన్ వైఎస్సార్సీపీ నాయకలు రామారావు, రాజేష్, వాసు, నాయడుబాబు, అభిమానులు సమక్షంలో ఘనంగా జరిగాయి. దొరబాబు జన్మదినోత్సవం పురస్కరించుకొని ప్రముఖ నేతలంతా శుభాకాంక్షలు తెలిపారు. పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు సర్పంచ్ దొరబాబు మాట్లాడుతూ తనపై వీరంతా చూపిస్తున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని అన్నారు.



## అలరించిన సినీ సంగీత విభావరి

జగదాంబ,డిసెంబర్ 14, ప్రభాతవార్త

నగరంలోనిద్వారకనగర్ పౌరగ్రంథాలయంలో జామీస్ గీత్ మాలిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు, హిందీ సినీ గీతాల సంగీత విభావరి ఆద్యంతం అలరించింద. సంస్థ అధినేత లక్ష్మణ్ సారథ్యం వహించారు. ఈ కార్యక్రమాన్ని కొణతాలరాజు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, సిహెచ్‌వి.సత్యనారాయణ,సన్‌మూర్తి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. విజయనగరం పి.అశోక్, వధవ్, సురేష్‌ఖన్నా, లక్ష్మసాత్విక, మనుప్లాప్రసాద్,లిఖిత, భయ్యాశ్రీనివాస్ తదితరులు తెలుగు, హిందీ సినీ గీతాలను మధురంగా ఆలపించారు.ఈ సందర్భంగా సంస్థ అధినేతను ఘనంగా సత్కరించారు.

## మిచౌంగ్ తుఫాన్ కరువు బాధితులను ఆదుకోవాలి : వామపక్ష నేతలు డిమాండ్

విశాఖసిటీ డిసెంబర్ 14, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ లోవర్షాభావ పరిస్థితి కారణంగా తీవ్రమైన కరువునెలకొన్న నేపథ్యంలో ఇంతలో గోరు చుట్టపై రొకటి పోటులా విరుచుకుపడిన మిచౌంగ్ తుఫాన్ ఉన్న కొద్ది పాటి వ్యవసాయాన్ని పూర్తిగా తుడిచిపెట్టుకు పోయిందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు పేర్కొన్నారు. తుఫాన్ బాధితరైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎదుట నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 18 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ,విశాఖపట్నం జిల్లాలోని పద్మనాభం , భీమిలీ, ఆనందపురం తదితర రూరల్ ప్రాంతాల్లో కూడా తీవ్రంగా పంట నష్టం జరిగిందని అన్నారు. ఈ నేపథ్యంలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తుఫాను, కరువు నష్టాన్ని జాతీయ విపత్తుగా గుర్తించి కేంద్ర తక్షణ సాయంగా రూ 1000 కోట్లు పూర్తి సాయంగా రూ. 10 వేల కోట్లు ప్రకటించాలన్నారు. నష్టపోయిన పంటలను గుర్తించి అక్రమాలు జరుగకుండా ఎన్యూమరేషన్ చేయాలని కౌలు రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతి గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు లతో పాటు రైతు సంఘాల బాధ్యులను ఎన్యూమరేషన్ చేయాలని కౌలురైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు రైతు సంఘాల బాధ్యులను ఎన్యూమరేషన్ కమిటీలో వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో తక్కువ వర్షపాతం నమోదైన 470 మండలాలలను కరువు మండలాలుగా ప్రకటించాలన్నారు. నష్టపోయిన ఆహార పంటలకు ఎకరాకు రూ.40 వేలు, వాణిజ్య పంటలకు రూ.75 వేలు ,ఉద్యాన పంటలకు రూ.1 లక్ష నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. సిపిఎం జిల్లా నాయకుడు ఎం.కృష్ణారావు .సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకుడు వై.కొండయ్య,ఎం.సిపిఐ నాయకుడు కె.శంకరరావు పాల్గొన్నారు.

## మార్కెట్‌లోకి కొత్త కియా సోనెట్ వరల్డ్ ప్రీమియర్

ఆరిలోవ, డిసెంబర్ 14, ప్రభాతవార్త

ప్రముఖ మాస్ ప్రీమియం కార్ల తయారీ సంస్థ కియా, మొట్ట మొదటిగా అత్యధికంగా అమ్ముడవుతున్న రెండవ ఆవిష్కరణ ది న్యూ సోనెట్ యొక్క కొత్త అవతార్ను పరిచయం చేసినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇది 10 స్వయంప్రతిపత్త లక్షణాలతో ఏడీఎస్‌ఈ ని ప్యాక్ చేస్తుందనీ, వీటిలో ఫ్రంట్ కొలిజన్ అవాయిడెన్స్ అసిస్ట్ లీడింగ్ వెహికల్ డిపార్చర్ అలర్ట్ లేన్ ఫాలోయింగ్ అసిస్ట్ ఉన్నాయన్నారు. బల మైన 15 హై - సేఫ్టీ ఫీచర్లతో కలిపి, సోనెట్ ఇప్పుడు 25 కంటే ఎక్కువ భద్రతా లక్షణాలను కలిగి వివారించారు. కొత్త సోనెట్ దాని విభాగంలో 15 ప్రామాణిక భద్రతా లక్షణాలను అందించే ఏకైక కాంపాక్ట్ ఎస్ యూ వి అవుతుందనీ వ్యక్తం చేశారు. కీయ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మరి యు సిఈఓ తే-జిన్ పార్క్ మాట్లాడుతూ సెల్టోస్ను అనుసరించి విజయవంతమైన భారతదేశ ప్రయాణంలో సోనెట్ స్థానాన్ని కలిగి ఉందన్నారు.

## 60వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఆడారి

విశాఖపట్నం, డిసెంబర్ 14, ప్రభాతవార్త



60వ వార్డు కార్పొరేటర్ పివీ సురేష్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ చేశారు. ఇందిరాకాలనీలో ఓపెన్ ప్లేస్ డెవలప్మెంట్ నిమిత్తం 19.80 లక్షలతో జరుగు అభివృద్ధి కార్యక్రమాలు, ఉడా కాలనీలో సీసీ డ్రైన్స్ బిటి రోడ్ల నిర్మాణం నిమిత్తం 37.40లక్షలు నిర్మించు అభివృద్ధి పనులకు జవహర్ నగర్‌లో బీటీ రోడ్డు నిర్మాణం నిమిత్తం 19.60లక్షలతో నిర్మించు పలు అభివృద్ధి కార్యక్రమాలకు మొత్తం కలిపి 76.80లక్షలతో వైఎస్సార్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈవార్డు పరిధిలో రూ. కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని మిగిలిన సమస్యలు కూడా పరిష్కరించడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాద్ ,మండల పార్టీ అధ్యక్షులు అంగరాంప్రసాద్, ఆడారి సురేష్, ఆకుల కనకరాజు, వైసీపీ నాయుకులు కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## దేశ భద్రతపై నీలినీడలు



గోపాలపట్నం, డిసెంబరు 14, ప్రభాతవార్త

పార్లమెంట్‌లో జరిగిన దుస్సంఘటన భారతదేశ భద్రతపై ప్రశ్నలు రేకెత్తిస్తోందని, బిజెపి ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టం చేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి సోడదాసి సుధాకర్ విమర్శించారు. గురువారం ఆయన ఒక ప్రకటన ద్వారా ప్రధానమంత్రి మోదీ ప్రత్యేక శ్రద్ధతో నిర్మించారంటూ గొప్పలు చెప్పుకుంటున్న పార్లమెంట్ భవనంలో అగంతులకు ప్రవేశించడం బిజెపి ప్రభుత్వానికి సిగ్గు చేటన్నారు. ఈ సంఘటన పార్లమెంటుపై జరిగిన దాడి కాదని దేశ భద్రతైపైనె దాడి జరిగినట్టుగా భావించాల్సివుందన్నారు. సదరు అగంతకులకు పాస్‌లు మంజూరు చేయించిన బిజెపి ఎంపిగాని, కేంద్ర హోంమంత్రిగాని తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. ఇదే అగంతకులు ఏదైనా ప్రతిపక్ష పార్టీకి చెందిన సభ్యుని ద్వారా పార్లమెంట్‌లోకి ప్రవేశించి వుంటే బిజెపి శ్రేణులు తమ మతతత్వ శక్తుల ద్వారా దేశాన్ని అల్లల్లాడించేవని విమర్శించారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం సిగ్గు తెచ్చుకుని ప్రచార ఆర్భాటాలను పక్కన పెట్టి దేశ భద్రతపై దృష్టి సారించాలని హితవు పలికారు.

## బాధితులను పరామర్శించిన గణబాబు



గోపాలపట్నం, డిసెంబరు 14, ప్రభాతవార్త

స్థానిక ఇందిరా ప్రియదర్శిని కాలనీ, ఎఫ్‌బ్లాకులలో నివాసముంటూ అస్వస్థతతో చికిత్స పొందుతున్న మహేశ్వరరావు, కె.గౌరీనాయుడులను పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు గురువారం పరామర్శించారు. కెజిహెచ్ బావనగర్ వార్డులో బాదితులకు చికిత్స చేస్తున్న వైద్యులతో సంప్రదించి మెరుగైన సేవలందించాలని సూచించారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆడారి

### -40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో

విశాఖపట్నం, డిసెంబర్ 14, ప్రభాతవార్త



అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ చేశారు. గురువారం ఉదయం 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏకేసి కాలనీలో ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణానికి 16.50లక్షలతో , ఏకేసీ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.19.65లక్షలతోనూ, మిగిలి ఉన్న పనులు నిమిత్తం 19.80 లక్షలతో , ఏకేసీ కాలనీలో మిగిలి ఉన్న నిర్మాణ పను నిమిత్తం 18.50లక్షలుతో , ప్రధాన డ్రైనేజీ నిర్మాణానికి సంబంధించి 42.80లక్షలతో శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి కి మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగుతుందన్నారు. సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు. ఒక అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా నన్ను గలిపిస్తే అభివృద్ధి ఏ విధంగా ఉంటుందో చూపిస్తానని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్ 40వ వార్డు అధ్యక్షులు సోమాధుల సురేష్, పశ్చిమ నియోజకవర్గం యూత్ లీడర్ అనుదీప్ , యూత్ లీడర్ అశోక్, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు గృహసారధులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కార్యకర్తలపై బెదిరింపులు ఆపాలి

### డిమాండ్‌లు వెంటనే పరిష్కారించాలి



విశాఖసిటీ డిసెంబర్ 14, ప్రభాతవార్త

అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె నేటికి 3వ రోజుకి చేరుకుంది. విశాఖ అర్బన్ ప్రోజెక్టు ఉద్యోగులు గురువారం జీవిఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద మోకాళ్ళపై నిలబడి వినూత్నంగా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు యూనియన్ జిల్లా అధ్యక్షులు వై.తులసి నాయకత్వం వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి మట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అంగన్‌వాడీలపై నిర్బంధం ప్రయోగించడం ద్వారా ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తే దాని తగిన మూల్యం చెల్లించుకోవలసి వుంటుందని హెచ్చరించారు. కొందరు ఎమ్మెల్యేలు నోటికి ఇష్టం వచ్చినట్లు అంగన్‌వాడీలు తెగబలసి రోడ్లు ఎక్కారని మాట్లాడటం చూస్తే ంటే మహిళల పట్ల ఏమాత్రం గౌరవం ఉందో అర్థమౌతుందన్నారు. తక్షణమే జగన్ ప్రభుత్వం అంగన్‌వాడీలకు కనీస వేతనం 26వేల రూపాయలు చెల్లించాలని సుప్రింకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీని మన రాష్ట్రంలో అమలు చేయాలని రిటైర్‌మెంట్ బెనిఫిట్‌ను 5లక్షలరూపాలకు పెంచాలని వేతనంలో 50 శాతం పెన్షన్‌గా చెల్లించాలని హెల్పర్స్ ప్రమోషన్‌లో రాజకీయ జోక్యం అరికట్టాలని, చనిపోయిన అంగన్‌వాడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని పెండింగ్‌లో వున్న అద్దెలు, టీఎ,డిఎలు చెల్లించాలని ,అసవసరమైన యాప్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ఈ ధర్నాకు సిఐటియు ,ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, పిఒడబ్ల్యు తదితర సంఘాల నాయకులు మాట్లాడుతూ 5 సంత్సరాలు అంగన్‌వాడీలు వివిధ రూపాల్లో అధికారులకు ప్రజా ప్రతినిధులకు తమ సమస్యలను పరిష్కారించాలని మెరపెట్టుకున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో తప్పనిసరి పరిస్థితిలో నిరవధిక సమ్మెకు వెళ్ళారన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ సెంటర్లలను సచివాలయసిబ్బంది తో తాళాలు పగలగొట్టి బలవంతంగా సెంటర్లులను నడపాలని సమ్మెను విచ్ఛన్నం చేయడానికి పూనుకుంటుందన్నారు. సమ్మెలో పాల్గొన్న వారికి విధులు నుండి తొలగిస్తారని హెచ్చరికలు జారీ చేస్తుందన్నారు. ప్రభుత్వం కనుక అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిచకపోవతే ప్రభుత్వానే దించడానికి కార్మికులు సిద్ధంగా వున్నారని హెచ్చరించారు. అంగన్‌వాడీల సమస్యలపట్ల గత టీడీపీ ప్రభుత్వ నిర్బందం ప్రయోగిస్తే ఆ ప్రభుత్వాన్ని ఇంటికి పంపారని ఇప్పుడు అదే పరిస్థితి జగన్‌మోహన్‌రెడ్డి తెచ్చుకోవద్దుయని తెలిపారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కారించాలని లేకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తరువాత జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆర్‌కెఎస్‌వి కుమార్ ,జి.అప్పలరాజు, పి.వెంకటరావు, చంద్రమౌళి, ఎఐటియుసి నాయకులు చంద్రశేఖర్, ఐఎఫ్‌ఐయు నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, లక్ష్మి. మల్లన్నలతో పాటు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు సంఘీబావం తెల్పుతూ మాట్లాడారు. ధర్నాలో యూనియన్ గౌరవ అధ్యక్షులు పి.మణి, అధ్యక్షులు వై.తులసి, వెంకటలక్ష్మి, నాగేశ్వరి, నూకరత్నం, కృప, శ్యామల, నర్సయమ్మ, దేవికుమారి, ఇందిర ,ఈశ్వరమ్మ తదితరులతో పాటు పెద్దఎత్తున అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## గోపాలపట్నం సర్కారీ దవాఖానాను ప్రజల కోసమే వినియోగించాలి

### డిసిహెచ్‌ఎస్ ఏర్పాటు యోచనపై సర్వత్రా నిరసనలు



గోపాలపట్నం, డిసెంబరు 14, ప్రభాతవార్త

ఇక్కడి రైతుబజారు దరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (30 పడకల ప్రభుత్వాసుపత్రి)లో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ కార్యాలయ ఏర్పాటు ఆలోచనపై సర్వత్రా నిసనలు వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రి భవనాలను ప్రజల వైద్య అవసరాల నిమిత్తం వినియోగించాలే తప్ప కార్యాలయాల ఏర్పాటుకు కేటాయించరాదని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. పెందుర్తిలో ప్రస్తుతం కొనసాగుతున్న డిసిహెచ్‌ఎస్ కార్యాలయం గోపాలపట్నంకు తరలించాలని చూడడం సరికాదని, కొందరు సదరు శాఖ ఉద్యోగులు తమ రాకపోకల సౌలభ్యం కోసం ఈ తరహా ప్రయత్నాలు మొదలుపెట్టారని, దీనిని వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు అడ్డుకోవాలన్న డిమాండ్లు వినవస్తున్నాయి. వివరాలిలా వున్నాయి. గత కొన్నేళ్ళుగా గోపాలపట్నం రైతుబజారు దరి 30 పడకల ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని కొనసాగిస్తున్న విషయం విదితమే. సుమారు రెండెకరాల సువిశాల విస్తీర్ణంలో వున్న ఆసుపత్రిని ఇటీవలే 5.5 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేసారు. మరో 30 పడకల ఏర్పాటుకు వీలుగా జి+1 ప్రాతిపదికన భవనాన్ని నిరి ్మంచి సకల సదుపాయాలను కల్పించారు. ఇంత వరకు అరకొర సేవలనందిస్తు వస్తున్న ఆసుపత్రిలో అన్ని విభాగాలకు చెందిన వైద్య సదుపాయాలను అందించే విధంగా గదులను కేటాయించి సౌకర్యాలను కూడా ఏర్పాటు చేసారు. నూతన భవనాన్ని ప్రారంభించి కేవలం నెల రోజులు కూడా గడవక ముందే ఇప్పుడు సదరు భవనంలో డిసిహెచ్‌ఎస్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు మొదలయ్యాయి. ప్రస్తుతం పెందుర్తి ఆసుపత్రిలో కొనసాగుతున్న డిసిహెచ్‌ఎస్ కార్యాలయాన్ని ఎలాగైనా గోపాలపట్నం తరలించాలని కొందరు ఉద్యోగులు పావులు కదపడం మొదలుపెట్టినట్టు సమాచారం.

### అవస్థలు పునరావృతం!

ఇదే అమలుకు నోచుకుంటే గతంలో గోపాలపట్నం ఆసుపత్రిలో కొనసాగిన అవస్థలు పునరావృతం కానున్నాయి. అత్యధికంగా ఔట్‌పేషెంట్ రోగులతో పాటు ఇన్‌పేషెంట్ రోగుల తాకిడి కూడా ఎక్కువగా వుండే గోపాలపట్నం ఆసుపత్రిలో అవసరం మేరకు గదులు లేక ప్రజలతో పాటు వైద్యులు సిబ్బంది కూడా ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఒకే గదిలో వివిద విభాగాల వైద్యులు ఔట్ పేషెంట్లను తనిఖీ చేసేవారు. గర్భిణీలను తనిఖీ చేసేందుకు తీవ్ర అసౌకర్యం కలిగేది. తాజాగా నూతన భవనాన్ని ప్రారంభించాక ఈ ఇబ్బందులు తొలగిపోయాయి. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేయడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం పట్ల కృతజ్ఞతాభావాన్ని చూపించారు. అయితే ఇప్పుడు డిసిహెచ్‌ఎస్ కార్యాలయం గోపాలపట్నం ఆసుపత్రికి తరలిస్తారన్న వార్తలు వినవస్తున్న నేపథ్యంలో వారు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. వున్న గదులలో కొన్ని డిసిహెచ్‌ఎస్ కార్యాలయ ఏర్పాటుకు కేటాయిస్తే గతంలో ఇబ్బందులే పునరావృతమవుతాయన్న ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు.

### కొందరు సిబ్బంది సౌలభ్యం కోసమే!

కొందరు సిబ్బంది తమ సౌలభ్యం కోసమే ఈ ప్రతిపాదనలు తీసుకు వచ్చినట్టు తెలుస్తుంది. గోపాలపట్నంలో కార్యాలయం వుంటే తమ రాకపోకలకు సులువుగా వుంటుందన్న భావనతో కార్యాలయ మార్పుకు ప్రయత్నిస్తున్నట్టు వినికిడి. పెందుర్తిలో సజావుగా సాగుతున్న కార్యాలయాన్ని తిరిగి గోపాలపట్నం ఆసుపత్రికి తరలించడం వెనుక వీరి స్వార్థం దాగివుందన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టరు దృష్టి సారించి గోపాలపట్నం ఆసుపత్రిని రోగుల సేవలకోసమే వినియోగించేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

### డిసిహెచ్‌ఎస్ వివరణ..

దీనిపై డిసిహెచ్‌ఎస్ రమేష్‌ను వివరణ కోరగా ప్రతిపాదనలు వున్న మాట వాస్తవమేనన్నారు. ప్రస్తుతం పెందుర్తిలో వున్న కార్యాలయ గది చిన్నదని, గోపాలపట్నంకు మార్చమని కలెక్టరు ఆదేశాలు వున్నాయన్నారు. నూతనంగా గోపాలపట్నంలో నిర్మించిన ఆసుపత్రి భవనం అన్ని విధాలుగా ప్రజలతో పాటు సంబంధిత విభాగాల కార్యాలయ ఏర్పాట్లకు సరిపోతుందని చెప్పారు. కార్యాలయ మార్పు వల్ల ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగదని, పైగా తమ ప్రత్యక్ష పర్యవేక్షణ వల్ల మరింత మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందుతాయని తెలిపారు.

## జగనన్నకు చెబుదాం స్పందనకు 36 వినతులు



పాడేరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో గురువారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందనకు 36 వినతులు అందాయి. జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, డిఆర్ఓ పి.అంబేద్కర్ సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. రహదారుల నిర్మాణాలు, భూముల రీ సర్వే, సామాజిక పింఛన్లు, పెళ్లి కానుక మంజూరు, భూ సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయి. అనంతగిరి మండలం కివర్ల పంచాయతీ జాకాద గ్రామానికి చెందిన ఆర్.లక్ష్మణరావు ఈ ఏడాది మేనెలలో వివాహం చేసుకున్నానని పెళ్లి కానుక ప్రోత్సాహకం అందించాలని వినతిపత్రం సమర్పించారు. ముంచంగిపుట్టు మండలం మాకవరం గ్రామస్తులు పి.జగతి, పాంగి బొల్లి తమ భూములు రీ సర్వే చేయాలని అర్జీ పత్రం అందజేశారు. పెదబయలు మండలం పెదకోడాపల్లి గ్రామ పంచాయతీ చెక్కురాయి గ్రామస్తుడు రేగం చంటిబాబు తన కుమారుడు విష్ణు మానసిక ఎదుగుదల లోపంతో బాధపడుతున్నాడని పింఛను మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. జి.మాడుగుల మండలం కె.కోడాపల్లి పంచాయతీ జె.గొందిబీధి గ్రామస్తులు కె.సింహాచలం, కె.సత్యారావు రోడ్డు మంజూరు చేయాలని కోరారు. ముంచంగిపుట్టు మండలం బంగారు మెట్ట సర్పంచ్ వంతాల రత్నం మాల గుమ్మ సెంటర్ నుండి బాదిపుట్టు గ్రామం వరకు మూడు కిలో మీటర్ల రోడ్డు నిర్మించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్డిసి.వి.వి.ఎస్.శర్మ, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ బి డివిఆర్ ఎం రాజు, కె.వేణుగోపాల్, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందర బాబు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ లీలాకృష్ణ, ఎల్డీ ఎం.రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## 36 గంటలు నిరవధిక నిరాహారదీక్ష జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు

పాడేరు, డిసెంబర్14, ప్రభాతవార్త



పాడేరు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఎదురుగా 36 గంటలు నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్న గ్రామ సిహెచ్డబ్ల్యు ఆశ వర్కర్లకు జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని ఆ పార్టీ పాడేరు ఇన్చార్జ్ వంపురు గంగులయ్య తెలిపారు. సిహెచ్డబ్ల్యు ఆశావర్కర్లు చేపడుతున్న36 గంటల నిరాహార దీక్షకు జనసేనపార్టీ సంపూర్ణంగా మద్దతు ఇస్తుందన్నారు. సిహెచ్డబ్ల్యులుగా పనిచేసే మహిళలకు కేవలం 4 వేల మాత్రమే జీతభత్యాలు పొందుతున్నారని ఆశ వర్కర్లకు 10,000 జీతభత్యాలు పొందుతున్నారని అయితే కార్మిక పని విషయంలో చూస్తే సిహెచ్డబ్ల్యులు, ఆశావర్కర్లుకి ఒకేరకమైన పని ఉన్నది. ప్రస్తుతానికి సిహెచ్డబ్ల్యుల ప్రధాన డిమాండ్ ఏమిటనగా మమ్మల్ని ఆశ వర్కర్లుగా ప్రమోషన్ చెయ్యాలని డిమాండ్ చేస్తున్నారు. ఆశ వర్కర్లు మాకు శ్రమ ఘడియలు ఎక్కువగా ఉన్నందున మాకు 26వేలు జీతం ప్రకటించాలని గంగులయ్య డిమాండ్ చేశారు.

## ఈవిఎంల వినియోగంపై అవగాహన



పాడేరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగంపై అధికారులు అవగాహన పెంపొందించుకోవాలని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ అన్నారు. గురువారం ఐటిడిఏ సమావేశ మందిరంలో కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వి.వి.ప్యాట్ వినియోగంపై వివరించారు. జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు ఓటు హక్కు నమోదు, ఓట్ల లెక్కింపు లెక్కింపుపై వివరించారు. అరకు వ్యాలీ, పాడేరు, రంపచోడవరం నియోజక వర్గాలలో ఓటు నమోదు, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. శిక్షణ మరియు అవగాహన నిమిత్తం జిల్లాలోని మూడు నియోజక వర్గాలకు 6 ఈవిఎం యంత్రాలను కేటాయించామని గ్రామాలలో చైతన్యం చేయడం జరుగుతోందన్నారు. శిక్షణకు కేటాయించిన యంత్ర పరికరాలకు తగిన భద్రత కల్పించాలని సూచించారు. డిఆర్ఓ పి.అంబేద్కర్, ఎస్డిసి వి.వి.ఎస్.శర్మ, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డి.వి.ఆర్. ఎం.రాజు, గురుకులం ప్రిన్సిపాల్ మూర్తి, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతుకు అన్యాయం జరగకూడదు

### పంట కోత ప్రయోగాలు త్వరగా పూర్తి చేయండి - వ్యవసాయాధికారులకు కలెక్టర్ ఆదేశాలు

పాడేరు,డిసెంబర్14, ప్రభాతవార్త



ఇటీవల సంభవించిన మిచాంగ్ తుఫాన్ వల్ల పంట నష్టపోయిన ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా పంట నష్టాన్నిక్రమంగా గణన చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వ్యవసాయాధికారులను ఆదేశించారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారులు, వ్యవసాయాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు తప్పని సరిగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి నష్టాన్ని రూపొందించాలని, మండల వ్యవసాయ, ఉద్యాన అధికారులు ప్రతి రోజు గ్రామ సహాయకులతో సమావేశమై నివేదికలు రూపొందించాలని ఆదేశించారు. అదేవిధంగా పంట కోత ప్రయోగాలు 40 శాతం మాత్రమే జరిగినందున మిగిలిన 60 శాతం కూడా త్వరగా పూర్తి చేసి నివేదించాలని ఆదేశించారు. ఈక్రాప్ రైతుకు క్రాప్ ఇన్సూరెన్స్, ఇన్ పుట్ సబ్సిడీ వస్తుందన్నారు. నిర్దేశించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు అన్నీ ప్రారంభం కావాలని, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, మిల్లర్లు, లారీ యజమానులతో చర్చించి ఎప్పటికప్పుడు ధాన్యం మిల్లర్లకు పంపించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా రాగి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఆదేశించారు. ఇప్పటివరకు రాగి కొనుగోలు ప్రారంభం కాలేదని, వెంటనే కొనుగోలు ప్రారంభించాలని ఆదేశించారు. రంగు మారిన ధాన్యం గుర్తించాలని, వారిని రైతు నష్ట పోని విధంగా మిల్లర్లతో ప్రత్యేకంగా చర్చించి కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారులను ఆదేశించారు. పోలవరం భూములలో కూడా పంట నష్టాన్ని గణన చేసి నివేదించాలని కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయి అధికారులు గ్రామాలలో పర్యటించి రైతులలో ధైర్యాన్ని, నమ్మకాన్ని కలిగించాలని సూచించారు. రానున్న వారం రోజులు వ్యవసాయ, ఉద్యాన అధికారులు బాధ్యతతో విధులు నిర్వహించి రైతు నష్ట పోకుండా ఎన్యూమరేషన్ చేయాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేసారు. ఈ నెల 18 వరకు ఎన్యూమరేషన్, 21 వరకు సోషల్ ఆడిట్, 26న పంట నష్టం తుది జాబితా అందించాలని ఆదేశించారు.

## టిడిపి గెలుపు తథ్యం... భారీ మెజారిటీ సాధన కోసమే పని చేద్దాం


### పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు



అరకులోయ, డిసెంబర్ 14, ప్రభాతవార్త

రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎన్నికలలో అరకు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపు తథ్యమని, సివేరి దొన్నుదొరకి అత్యధిక మెజారిటీ సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు కోరారు. గురువారం ఆయన కార్యాలయంలో క్లస్టర్, బూత్ లెవెల్ లీడర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొన్నుదొర తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని తెలియజేస్తూ, ఇన్చార్జిగా నియమించినప్పుడే గెలుపు ఖరారు అయిందని, ఇక మనం మెజారిటీ కోసమే కృషి చేయాల్సి ఉందని చెప్పారు. శాంతస్వభావులు, నిస్వార్థపరులు గిరిజనుల సేవే పరమావధిగా సాగు తున్న దొన్నుదొరను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలని ఇన్చార్జులు పార్టీ శ్రేణులంతా కోరుకున్నారని, అది ఈరోజు నారా చంద్రబాబు నాయుడు, అచ్చెన్న, లోకేష్ ఆధ్వర్యంలో ఇన్చార్జిగా నియమించారని, ఇక బరిలో నిలవాల్సి ఉందని అన్నారు. గ్రామీణ స్థాయిలో ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ వల్ల జరిగే ఉపయోగాలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి దుర్మార్గాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పంచాయితీ నిధులు ఇష్టానుసారం, సిపిఎస్ రద్దు చేయకపోవడం బోయ, వెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో కలుపుతూ అసెంబ్లీలో తీర్మానం చేసినటువంటి అంశాలు అన్నిటిని ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం కల్పించాల్సిన అవసరం శ్రేణులపై ఉందన్నారు. టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డీఎస్పీగా తాతరావు బాధ్యతల స్వీకరణ



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖపట్నం, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ నూతన డీఎస్పీగా ఎస్. తాతరావు గురువారం బాధ్యతలు స్వీకరించినారు. 96 బ్యాచ్ ఎస్సైగా భర్తీ అయ్యా సీఐగా పదోన్నతి పొంది విశాఖపట్నం సిటీ, రూరల్, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో పనిచేసి కే.కోటపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తూ పదోన్నతిపై డిఎస్పీగా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ నందు బాధ్యతలు చేపట్టారు.

## అంగన్వాడీల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తాం

### ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయభాస్కర్, ఎమ్మెల్యే ధనలక్ష్మి



రాజవొమ్మంగి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

అంగన్వాడీ న్యాయమైన సమస్యలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి ఎమ్మెల్యే ధనలక్ష్మి తను తీసుకొని వెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామని ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, రాజవొమ్మంగి మండలంలో గురువారం వైకాపా వాహన యాత్ర కార్యక్రమం జరిగింది. రాజవొమ్మంగి ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ వద్ద అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె వద్దకు ఎమ్మెల్సీ అనంతసత్య ఉదయ్ భాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వెళ్లి అంగన్వాడీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్తామని అనంత సత్య ఉదయ్ భాస్కర్ అన్నారు. న్యాయమైన సమస్యలు అని అన్నారు. ఇంటి అద్దెలు అంగన్వాడీలు చెల్లిస్తున్నారని ఎమ్మెల్సీ తెలిపారు. కనీసం చనిపోయిన వర్కర్లు, హెల్పర్లకి మట్టి ఖర్చులు కానీ, కనీస వేతనం లేదని యూనియన్ లీడర్లు వెంకటలక్ష్మి, చిన్ని కుమారి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేకు తెలిపారు. సమస్యల అర్జీని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేకు ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల వై ఎస్ ఆర్ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, దాట్ల వెంకటేష్ రాజు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణాపై టాస్క్ ఫోర్స్ ఉక్కుపాదం

### -26 కేజీల గంజాయి స్వాధీనం .. ముగ్గురు అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో గంజాయి రవాణాపై దృష్టి సారించిన పోలీసులు నిఘా కట్టుదిట్టం చేసి గంజాయి రవాణా జరుపుతున్న నిందితులపై ఉక్కుపాదం మోపారు. పోలీస్ కమిషనర్ రవి శంకర్,ఎస్బి ఎడిసిపి నాగేంద్రుడు ఆదేశాల మేరకు గురువారం కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధి, ధర్మ నగర్లో గల ఓ ఇంట్లో గంజాయిని అక్రమంగా నిల్వ చేస్తున్నారనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఎసిపి త్రినాథ్ రావు ఆధ్వర్యంలో సిబ్బంది సదరు ప్రదేశంలో దాడి చేశారు. ఈ మేరకు ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి నుండి 26 కేజీల గంజాయి,మూడు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొన్నారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితులను కంచరపాలెం పోలీసులకు అప్పగించారు.

## భీముడు పాకలు గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



అడ్డతీగల,డిసెంబర్14, ప్రభాతవార్త

రంపచోడవరం నియోజకవర్గం అడ్డతీగల మండలం భీముడు పాకలు పంచాయతీలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని అడ్డతీగల ఎంపీడీవో బాపన్నదొర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు ,అరకు మాజీ ఎంపీ కొత్తపల్లి గీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిత్ భారత్ అనే బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వాటిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల స్థాయి అధికారులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల కోసం సమగ్రంగా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా ఉపాధ్యక్షురాలు బివి. భారతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో డ్రోన్ ద్వారా ఎరువులు మందులు పిచికారీ విధానాన్ని ప్రజలకు, రైతులకు భీముడు పాకలు గ్రామంలో చూపించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా ఉపాధ్యక్షురాలు బి.వి.భారతి, బిజెపి జిల్లా కార్యదర్శి ఈ.స్వప్న కుమారి, రంపచోడవరం నియోజకవర్గం జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ అధ్యక్షులు కర్ల రాజశేఖర్ రెడ్డి, భీముడు పాకలు పంచాయతీ సర్పంచ్ కోసూరి రామిరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ కె.ఉషారాణి, అడ్డతీగల మండలం జనసేన పార్టీ నాయకులు కుప్పాల జయరాం, రంపచోడవరం జనసేన పార్టీ మండల అధ్యక్షులు పాపోలు శ్రీనివాస్ రావు, రాజవొమ్మంగి జనసేన పార్టీ మండల అధ్యక్షులు బొడ్డిరెడ్డి త్రిమూర్తులు, బిజెపి నాయకులు బాతు శ్రావణ్ కుమార్, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## తెదేపాతోనే అభివృద్ధి...సంక్షేమం



గాజువాక, డిసెంబర్14,ప్రభాతవార్త

జీవీఎంసీ 60వ వార్డు ఇందిరా కాలనీ, శ్రీహరిపురం నందు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పి గణబాబు పాల్గొని మాట్లాడుతూ అనంతరం సూపర్ సిక్స్ పథకాల గురించి అక్కడ ఏర్పాటు చేసిన ప్రజా సభలో ప్రసంగించి మినీ మేనిఫెస్టో గురించి అవగాహన కల్పించారు. ఆయన చేతుల మీదుగా మహిళలకు భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లు పంపిణీ చేశారు. చంద్రబాబు నాయుడు వల్లే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. వార్డు తెదేపా అధ్యక్షులు మాతా శ్రీను, నాయకులు కోలాటి శంకర్, కుమార్, బుద్ధ త్రినాథ్ దేవేందర్, దాడి అలివేలు మంగ, సలీమా, కోట కృష్ణ, వార్డ్ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహాల్లో భద్రతను కల్పించాలి

హుకుంపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త



బాలికల వసతి గృహాల్లో ఎటువంటి అల్లర్లు లేకుండా కట్టుదిట్టమైన భద్రతను అధికారులు కల్పించాలని ఎంపిపి కూడా రాజుబాబు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ కళాశాల బాలికల వసతి గృహాల్లో గురువారం ఆయన స్థానిక అధికారులతో కలిసి సందర్శించారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఓ విద్యార్థిని గర్భం దాల్చిన విషయం తెలిసిందే ఈ విషయంపై స్థానిక వార్డెన్, విద్యార్థులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వసతి గుహాల్లో వార్డన్ సరిగ్గా అందుబాటులో ఉండటం లేదని, సమాచారం, వసతి గుహాల్లో పరిశు భ్రత లేకపో వడంతో ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గుహా ల్లో పరిసరాల పరిశుభ్రతతో పాటు, వసతి గుహాల్లో ఎవరికి ప్రవేశం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. వారానికి రెండు సార్లు వైద్యా సిబ్బందికి పిలిపించి విద్యార్థినులకు అన్ని రకాల ఆరోగ్య టెస్టులు చేయించాలని తెలిపారు. వసతి గృహాల్లో కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని అధికారులకు కోరారు. డిప్యుటి డీఈవో సోమేలి చెల్లయ్య, ఎంఈవో 2 ఈశ్వరరావు, కళాశాల వార్డెన్ కన్యకుమారి పాలోన్నారు.

## ఐటీడీఏ వర్కర్స్ సమస్యల పరిష్కారానికి ఒక్కరోజు విధులు బహిష్కరణ

అరకులోయ, డిసెంబరు 14, ప్రభాతవార్త



పాడేరు ఐటీడీఏ ఆధ్వర్యంలో పనిచేస్తున్న గిరిజన మ్యూజియం, పద్మాపురం గార్డెన్, కొత్తవలస ఫారం కార్మికులు గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలును పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఒక్కరోజు విధులు బహిష్కరణ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇదే సమస్యపై గతంలో జిల్లా ఉన్నతాధికారులకు తెలియపరచినప్పటికీ, స్పందించకపోవడంతో, తప్పని సరి పరిస్థితిలో ఈనెల 17న ఒకరోజు పాటు కార్మికులంతా, విధులు బహిష్కరించి నిరసన తెలియజేస్తున్నట్లు ఐటీడీఏ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు రాజు, సెక్రటరీ డొంబు గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. స్థానిక యూనిట్ మేనేజర్లకు సమాచారాన్ని అందించామన్నారు.

## సంక్షేమ పథకాల ద్వారా రూ.160కోట్ల లబ్ధి

### ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్, ఎమ్మెల్యే ధనలక్ష్మి -జనసందోహంలో పూల వర్షంలో వాహనయాత్ర



రాజవొమ్మంగి, డిసెంబర్ 14, ప్రభాతవార్త


అల్లూరి సీతారామరాజు జిల్లా, రాజవొమ్మంగి మండలంలో నాలుగేళ్ల పాలన అన్ని గ్రామాల ప్రజలకు రూ.160 కోట్ల సంక్షేమ పథకాలను నేరుగా వారి ఖాతాలో వేయడం జరిగిందని ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్ అన్నారు. గురువారం రాజవొమ్మంగి మండలం వట్టిగడ్డ గ్రామంలో వైయస్సార్ వాహనయాత్ర కార్యక్రమం నియోజకవర్గంలో మొట్టమొదటిగా ప్రారంభమైంది. భారీ గజమాలతో ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్ ను ప్రజలు, పార్టీ శ్రేణులు సత్కరించారు. రామాలయంలో పూజలను చేసారు. జాతీయ రహదారిలో ఇల్లు కోల్పోయిన వారికి పరిహారం సకాలంలో అందేలా చూస్తానని అనంత బాబు అన్నారు. ముంజవరం సప్టా కూలిపోయిందని, ఎర్రంపాడు రహదారి సమస్యను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకుని వచ్చారు. దూసరపాములో సర్పంచ్ చీడి. శివ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. దూసరపాము, శరభవరం, కింద్ర, లాగరాయి, లబ్బర్తి పంచాయితీ కేంద్రాల్లో వాహన యాత్ర పూల వర్షంలో సాగింది. అన్ని ప్రాంతాల్లో ప్రభుత్వం ద్వారా జరిగిన అభివృద్ధిని ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, ఎంపిపి గోము వెంకటలక్ష్మి, జిల్లా వైకాపా కార్యదర్శి దాట్ల వెంకటేష్ రాజు, వైస్ యంపిటిసి చప్పా సత్య చంద్రరాణి, జూర్రా రాజేశ్వరి, మండల కో ఆప్షన్ సభ్యుల అడపా కామేశ్వరరావు, మండల సచివాలయ కన్వీనర్ కొంగర మురళీకృష్ణ, యంపిటిసిలు సుంద్రు లోవలక్ష్మీ, కనిగిరి గంగదుర్గ, ఆవుగడ్డ నిర్మలాదేవి, సర్పంచులు ఆగూరి సుబ్బలక్ష్మి, చీడి శివ, బూసరి సత్యనారాయణ, మిరియాల గణి లక్ష్మి, మిరియాల సత్యవతి, సవిరాల చంద్రుడు, దాసరి నాగేశ్వరరావు, తొంటా ఆదినారాయణ, భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, అన్ని మండలాల పార్టీ, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంటుపల్లిలో అక్రమ సారాతో వ్యక్తి అరెస్టు

### 30 లీటర్ల నాటు సారా స్వాధీనం

పాయకరావుపేట,డిసెంబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని గుంటుపల్లి గ్రామ శివారు శివాలయం దగ్గరలో అక్రమ సారా విక్రయిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని 30 లీటర్ల అక్రమ సారాను స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్సై రమేష్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ రమేష్ తన పోలీసు సిబ్బందితో గురువారం నిర్వహించిన ఆకస్మిక దాడుల్లో అదే గ్రామానికి చెందిన గుతుర్తి సన్నాసి రావు ఎలియాస్ సురేష్ ను అదుపులోకి తీసుకుని అతని నుంచి 30 లీటర్ల అక్రమ సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు నిందితుడు సురేష్ పై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్సై రమేష్ తెలిపారు.



**తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 3000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా 49వ వార్డ్ యూత్ జనరల్ సెక్రటరీ సంగు వాసు మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి వారి ఫోటో జ్ఞాపకను బహుకరించారు.**

**(మాధవధార - ప్రభాతవార్త)**

## మూడో రోజు కొనసాగిన అంగన్వాడీ సమ్మె



రాజవొమ్మంగి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన నిర్వాదిక సమ్మె 3వ రోజు కొనసాగింది, రాజవొమ్మంగి ఆర్ అండ్ బి అతిథి గృహం ఎదురుగా అంగన్వాడీలు వందల సంఖ్యలో గురువారం సమ్మెలో, మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి రామరాజు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు టి.శ్రీను వారికి మద్దతు తెలిపారు. రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడిచిపెట్టి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని పేర్కొన్నారు. పని ఒత్తిడి తట్టుకోలేక అనేకమంది అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు సేవలు అందిస్తున్న వారు ఇబ్బందులకు గురవుతున్నారని,విధిలేని పరిస్థితుల్లోనే ఈ సమ్మెకు దిగాల్సి వచ్చిందని రామారావు స్పష్టం చేశారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అంగన్వాడీల పోరాటానికి తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. అంగన్వాడీ యూనియన్ మండల కార్యదర్శి కె వెంకటలక్ష్మి, నాయకులు చిన్ని కుమారి, రమణి,సుందరమ్మ, సత్యవతి, రాజేశ్వరి, మంగ, 101 కేంద్రాల అంగన్వాడీలు పాల్గొన్నారు.

## సుంకరమెట్టలో చిన్నారావు ఆధ్వర్యంలో వై నాట్ 175

### వైఎస్సార్సీపీ శ్రేణులు భారీ ర్యాలీ



అరకులోయ, డిసెంబర్ 14, ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని సుంకర మెట్ట పంచాయతీ కేంద్రంలో గురువారం వైసిపి నాయకుడు పాంగి చిన్నారావు ఆధ్వర్యంలో వై నాట్ 175 కార్యక్రమం, జై జగన్ అంటూ భారీ ర్యాలీ జరిగాయి. అనంతరం జరిగిన సమావేశంలో చిన్నారావు మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల కాలంలో బడుగు, బలహీన వర్గాలకు వైఎస్ జగన్ నాయకత్వంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గిరిజనులకు మేలు జరిగిందని చెప్పారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, భవిష్యత్తులో ప్రస్తుత పథకాల అమలు కావాలన్నా కొత్తవి రావాలన్నా తిరిగి జగనన్న ముఖ్యమంత్రి కావాలని అన్నారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికలలో వైసిపి పార్టీకి ఓటు వేసి ఘన విజయాన్ని అందివ్వాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. జగనన్న పాలనలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి సంక్షేమ రాజ్యం మరోసారి తీసుకురావాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. పింఛన్ల సొమ్ము పెంపు, జనవరి నుంచి రూ.3 వేలు ఇస్తారన్నారు. టీడీపీ కరుడుగట్టిన అభిమానులు సైతం ఈసారి వైఎస్సార్ సీపీకి ఓటువేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. మనమంతా వైఎస్సార్సీపీ సైనికులం, వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో 175 సీట్లు గెలిచేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. అరకు నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ జెండా మరోసారి ఎగిరేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనంతగిరి మండలం ఎంపిపి శెట్టి నీలవేణి మాట్లాడుతూ జగనన్న సుపరిపాలన, సంక్షేమ రాజ్యం మరోసారి రావాలంటే సీఎంగా వైఎస్ జగన్ రావాలన్నారు. గిరిజనుల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. అందుకే మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ని వైఎస్సార్సీపీనే గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు గొల్లోరి ప్రసాద్, పాడి కృష్ణమూర్తి, బోడన్న, దురియా సత్యనారాయణ, జాగరపు శ్రీను, ముంచంగిపుట్టు వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు వెచ్చంగి సుభాష్ చంద్ర, వెంకటరమణ, స్వాభి కొండ, ధర్మనాయుడు, పండొాయి అశోక్ కుమార్, మాజీ సర్పంచ్ లిగుడివాడ ప్రకాష్ రావు, బురిడి మనసయ్యరావు, బుచ్చన్న, నందుల స్వామి, నందేల సుబ్రయ్య, ధర్మనాయుడు, సాకేరి రాజారావు, తామల చిన్నయ్య, వంతాల అప్పన్న, సీతారాం, బురిడి డొంబు నాయుడు, కిల్లో విజయ్ కుమార్, సోములు, రమేష్, రాజు, బోయి మహాదేవ్, దొర పండు, వంతల గురు నాయుడు,రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్పిఎస్ పేట నియోజకవర్గ ఇంఛార్జి రాజుకు ఘన సన్మానం

పాయకరావుపేట డిసెంబర్ 14, ప్రభాతవార్త



హైదరాబాదులో జరిగిన మాదిగల విశ్వరూప మహాసభకు పాయకరావుపేట నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో ఎంఆర్పిఎస్ నాయ కులు, కార్యకర్తలు, సహా ఆ సామాజిక వర్గీ యులను తరలించిన ఎంఆర్పిఎస్ నియోజక వర్గ ఇంఛార్జి గంపల చినరాజును ఆ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు ఘనంగా సత్కరించారు. అనకాపల్లిలోని ఒక ప్రైవేట్ హోటల్లో జరిగిన ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో గంపల చినరాజుకు పుష్పగుచ్చం అందజేసే శాలువాలతో సత్కరించారు. భవిష్యత్తులో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బలోపేతానికి గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు కమిటీని వేయాలని డాక్టర్ మున్నంగి నాగరాజు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ గంపల చిన రాజుకు సూచించారు. చినరాజు మాట్లాడుతూ నియోజకవరగంలో గ్రామ స్థాయి నుంచి ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోనూ నూతన కమిటీలను నియమిస్తామని అన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టుమూరు మంగరాజు, కొల్లి చిన్నప్పారావు, జిల్లా ఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షుడు ఎలక మల్లి బాబు, యలమంచిలి నియోజకవర్గ ఇంఛార్జి కాకినాడ కనకేశ్వరావు, చెవ్వేటి అప్పారావు, చెవ్వేటి నాగరాజు, చెవ్వేటి సోమరాజు, ఏడిద సురేష్, రాజు, చెవ్వేటి కమల, చంటిరాజు తదితరులు పాల్గొన్నారు

## విశాఖ ఇండస్ ఆస్పత్రిలో అగ్నిప్రమాదం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ఇండస్ హాస్పటిల్ భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఆస్పత్రిలోని మొదటి అంతస్తు ఆపరేషన్ థియేటర్లో మంటలు చెలరేగాయి. ఆ తర్వాత మిగిలిన అంతస్తులకు దట్టమైన పొగలు పొగలు వ్యాపించాయి. మంటల్లో పలువురు రోగులు చిక్కుకున్నారు. కొందరు భయంతో పరుగులు తీస్తుంటే మరి కొంత మందిని ఆస్పత్రి సిబ్బంది సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. కొంత మంది రోగులను అంబులెన్స్లలో వివిధ ఆస్పత్రులకు తరలించారు. ఇండస్ ఆసుపత్రిలో భారీ అగ్ని ప్రమాదం కారణంగా పరిసరాల్లో దట్టంగా పొగ అలముకుంది. దట్టంగా కమ్ముకున్న పొగను బయటకు పంపించేందుకు ఆసుప్రతి సెక్యూరిటీ సిబ్బంది కిటికీ అద్దాలను పగుల గొట్టారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది. ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. వివరాల్లోకి వెళ్తే విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధి ఎమ్మార్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జగదాంబ కూడలిలో ఉన్న ఇండస్ ఆసుపత్రిలో గురువారం ఉదయం అకస్మాత్తుగా రెండో అంతస్తులో మంటలు చెలరేగాయి. తర్వాత భారీగా పొగలు వ్యాపించాయి. ఆపరేషన్ థియేటర్లో మొదట మంటలు చెలరేగాయి. క్షణాల్లో ఆస్పత్రి మొత్తం మంటల్లో చిక్కుకుంది. ఆపరేషన్ థియేటర్లలో ఉన్న నైట్రస్ ఆక్సైడ్ పేలుళ్లు జరగడంతో భవనం మొత్తం మంటలు వ్యాపించినట్టు తెలుస్తుంది. ఇదిలా ఉండగా డిజాస్టర్ మేనేజ్మెంట్, అగ్నిమాపక బృందాలు రంగంలోకి దిగి మంటలను అదుపులోకి తెచ్చారు. ఆస్పత్రిలోని సుమారు 40 మంది రోగులను అంబులెన్సులో వివిధ ఆస్పత్రులకు తరలించారు. పై అంతస్తుల్లోని అత్యవసర విభాగాల్లో ఉన్న రోగులను నిచ్చెనల సహాయంతో కిందికి తీసుకొచ్చారు. ఫైర్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది వేగంగా స్పందించడంతో ప్రాణ నష్టం తప్పింది. షాట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం సంభవించిందని రెవెన్యూ అధికారులు తెలిపారు. జీవీఎంసీ అధికారులు కూడా ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని గమనించారు. దీనిపై తగుచర్యలు తీసుకుంటామని జివిఎంసి అధికారులు స్పష్టం చేశారు. ఇండస్ ఆస్పత్రిలో మొత్తం 150 పడకలు ఉండగా 46మంది ఇన్ పేషెంట్లుగా ఉన్నారు. వీరిలో 16మంది ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. అగ్నిప్రమాదం సంభవించటంతో రోగులను మెడికవర్ ఆసుపత్రితో పాటు కెజిహెచ్, విజేత ఆసుపత్రుల కు తరలించారు. ఇదిలా ఉండగా రోగుల బంధువులు, పోలీసులు, స్థానిక ప్రజలు గుమిగూడటంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జాం ఏర్పడింది.

### స్వయంగా సహాయ చర్యలను పర్యవేక్షించిన సీపీ రవిశంకర్

ఇండస్ ఆసుపత్రిలో జరిగిన అగ్నిప్రమాదం ఘటనపై పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ ఘటన స్థలానికి చేరుకొని స్వయంగా సహాయ చర్యలను పర్యవేక్షించారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆస్పత్రి మొదటి అంతస్తులో ఈ ప్రమాదం జరిగినట్లు విశాఖ సీపీ రవిశంకర్ తెలిపారు. రోగులను వేరే ఆస్పత్రికి తరలించామని, పొగలు దట్టంగా వ్యాపించడంతో గందరగోళం ఏర్పడిందని చెప్పారు. ఎవరికీ గాయాలు అయినట్లు సమాచారం లేదన్నారు. 12 ఫైర్ ఇంజిన్లు మంటలను అదుపు చేసినట్లు సీపీ రవిశంకర్ వివరించారు.

### ఐదుగురు సభ్యులతో విచారణ కమిటీ...

ఇండస్ ఆసుపత్రిలో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై విచారణకు జిల్లా కలెక్టర్ మల్లికార్జున కమిటీని ఏర్పాటు చేశారు. ఆర్డీవో, డీఎంహెచ్, డీఎస్ఓ, డీసీహెచ్ఎస్, ఈస్ట్ ఏసీపీలతో కూడిన ఐదుగురు సభ్యుల కమిటీని నియమించారు. 24గం.ల్లో నివేదిక అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## రక్షణ చర్యలను పర్యవేక్షించిన సీపీ రవిశంకర్

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖ నగరంలో ఇండస్ హాస్పటిల్లో బుధవారం ఉదయం 11.20గం.కు అగ్ని ప్రమాదం సంభవించింది. తక్షణమే ప్రమాద ఘటన స్థలానికి ప్రాంతానికి పోలీస్ కమిషనర్ ఏ.రవి శంకర్ వెళ్లి స్వయంగా రక్షణ చర్యలను పర్యవేక్షించారు. ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం జరిగిందని తెలిసిన వెంటనే సీపీ వెంటనే ప్రమాదస్థలికి చేరుకొని దగ్గరుండి అన్ని శాఖలను అప్రమత్తం చేస్తూ, రద్దీ ప్రాంతంలో రక్షణ చర్యలకు ఎటువంటి ఆటంకాలకు తావు లేకుండా చర్యలు తీసుకున్నారు. ఎటువంటి ప్రాణ నష్టం జరుగకుండా ఆసుపత్రికి అన్ని వైపులా, బహుళ అంతస్తులలో జరుగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించారు. సహాయక చర్యలలో సీపీతో పాటుగా డీసీపీలు కే.శ్రీనివాసరావు, ఆనందరెడ్డి, ఫైర్ అధికారులు, పాల్గొన్నారు.

## తపాలా ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

నక్కపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త



నక్కపల్లి పోస్టల్ కార్యాలయం వద్ద గురువారం తపాలా ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. 8గం.ల పని, పెన్షన్ సహా అన్ని ప్రయోజనాలు కల్పించాలని, సీనియర్ జి.డి.ఎస్. ఉద్యోగులకు 12, 24, 36సం.ల సర్వీసుకు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేసి, ఆర్థిక ఉన్నతి కల్పించాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ 5 లక్షలకు పెంచాలని, గ్రాట్యుటీ 5 లక్షలకు పెంచాలని, టార్గెట్స్, మేళాల రూపంలో జి.డి.ఎస్. ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్ని రకాల వేధింపులను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు భద్రం, నారాయణరావు, రమేష్, కామేశ్వరి, భాను అను, శ్రావణి, దేవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలి పట్టణంలో ...

యలమంచిలి, డిశెంబర్ 14 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో తేదేపా జాతీయనాయకులు నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర హోరెత్తింది. లోకేష్ రాకతో ప్రధానరహదారి రోడ్లకు ఇరువైపులా జనం బారులు తీరారు. డప్పులు శబ్ధాలు గరగలు బాణాసంచా మ్రోతలతో యలమంచిలి పట్టణంలో సందడివాతావరణం కనిపించింది. అడుగడుగునా లోకేష్‌కు మహిళలు నీరాజనాలు పడుతూ సంఘీభావం తెలిపారు. పన్నులు చెల్లించలేక పెరిగిన ధరలతో బ్రతుకుబండి లాగలేకపోతున్నామని మహిళలు ఆవేదన చెందారు. మరో 3నెలల్లో చంద్రబాబు నేతృత్వంలో రాబోయే ప్రజాప్రభుత్వం పన్నులతో పాటు ధరలను అదుపుచేసి ఉపశమనం కలిగిస్థామని లోకేష్ మహిళలకు భరోసా ఇచ్చారు. పట్టణప్రాంత ప్రజలు లోకేష్‌ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఎనిమిది శివారు గ్రామపంచాయితీలను ప్రభుత్వం యలమంచిల మున్సిఫాలిటీలో విలీనం చేసిందని దీంతో ఉపాధిహామీ పథకం అమలుకాక ఇబ్బందులు పడుతున్నట్లు తెలియచేసారు. యానాద్రి కాలువ వచ్చినప్పుడల్లా ఇక్కడ ప్రాంతం ముంపుబారిన పడుతున్నట్లు తెలిపారు. రైల్వేగేటు ఎక్కువసేపు మూసివెయ్యడం వల్ల ఫ్లైవర్‌బ్రిడ్జి పూర్తికాకపోవడంతో పడుతున్న ఇబ్బందులను తెలియచేసారు. రోడ్లు మౌళికసదుపాయాలు సరిగ్గా లేవన్నారు. మున్సిఫాలిటీ అన్ని వార్డులలోనూ మంచినీటికొరత అధికంగా ఉందన్నారు. టిడ్కో ఇళ్ళకు గతపాలనలో ఉన్న లబ్ధిదారుల పేర్లు వైసిపి వచ్చాక తొలగించినట్లు తెలిపారు. నియోజకవర్గకేంద్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లేదన్నారు. టిడిపి అధికారంలోనికి వచ్చాక ఇక్కడ సమస్యలను పరిష్కరించాలని లోకేష్‌ను కోరారు. జగన్ ప్రభుత్వం పన్నులపేరుతో ప్రజలను అడ్డగోలుగా దోచుకోవడంపై ఉన్న శ్రద్ద స్థానిక సంస్థల అభివృద్దిపట్ల లేకపోయిందని లోకేష్ తెలిపారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు జల్‌జీవన్‌మిషన్ పథకం ద్వారా కేంద్రం ఇచ్చే నిదులను కూడా వాడుకోలేని దద్దమ్మ జగన్ అన్నారు. ముఖ్యమంత్రిని చేసిన ప్రజలకు కనీసం గ్రుక్కెడు నీళ్ళివ్వలేని అసమర్ధుడు జగన్‌గా తెలిపారు. టిడిపి,జనసేన అధికారంలోనికి వచ్చాక వాటర్‌గ్రిడ్ ఏర్పాటుచేసి పట్టణాలు పల్లెల్లో ఇంటింటికీ కుళాయిల ద్వారా మంచినీటి సౌకర్యం కలుగచేస్థామన్నారు. పట్టణాల్లో విలీనం అయిన గ్రామాలకు ఉపాధిపథకం అమలు అయ్యేవిధంగా కేంద్రంతో మాట్లాడతామని అన్నారు. టిడ్కో ఇళ్ళను పూర్తిచేసి గతంలో లబ్ధిదారులకే ఇళ్ళు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. యలమంచిలిలో ఫ్లైవర్‌బ్రిడ్జి పూర్తిచేసి పట్టణప్రజల ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిస్థామన్నారు. విద్యార్ధుల సంఖ్యను బట్టి పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలిస్థామని తెలిపారు. యలమంచిలి మున్సిపాలిటీ శివారు గ్రామం కొక్కిరాపల్లి గ్రామస్థులు లోకేష్ దృష్టికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందచేసారు. తమప్రాంతంలో 5గ్రామాలను మున్సిపాలిటీలో 2వార్డులుగా మార్చినట్లు తెలిపారు. మాప్రాంతంలో ప్రజలు ఎన్‌హెచ్-16 రోడ్డు దాటేందుకు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ సమస్యవల్ల 3కిలోమీటర్లు అదనంగా ప్రయాణం చేయాల్సివస్తున్నట్లు తెలిపారు. రోడ్డుప్రమాదాల్లో స్థానిక ప్రజలు నిత్యం ప్రాణాలు కోల్పోతున్నట్లు తెలిపారు. తమగ్రామం నుండి రెల్లికోలనీ, యాదవకోలనీలకు వెళ్ళేందుకు రోడ్డు సదుపాయం లేదన్నారు. కొక్కిరాపల్లి రైల్వేగేటు కాలనీప్రజలు 25ఏళ్ళుగా అక్కడే ఉంటున్నట్లు తెలిపారు. వారికి శాశ్వత ఇళ్ళపట్టాలు ఇప్పించాలని అడిగితే ఇవ్వకపోగా బెదిరించారన్నారు. ఇళ్ళపట్టాలిచ్చి ఇల్లులేని వారికి ఇళ్ళు నిర్మించి ఇవ్వాలన్నారు. కొక్కిరాపల్లి రైల్వేగేటుపై వంతెన పనులు త్వరగా పూర్తిచేసి ట్రాఫిక్ కష్టాలు తొలగించాలన్నారు. ఈవిషయంపై నారాలోకేష్ స్పందిస్తూ జగన్మోహన్‌రెడ్డి అవగాహనాలేమితో రాష్ట్రాన్ని అస్తవ్యస్థం చేసాడని, పంచాయితీలను మున్సిపాలిటీలలో కలిపి ప్రజలను వేదిస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ మౌళికసదుపాయాలు, మంచినీటి సమస్యలు ఏవీ పట్టించుకోవడంలేదన్నారు. తాము అధికార ంలోనికి వచ్చాక కొక్కిరాపల్లి గ్రామపరిధిలోగల సమస్యలను పరిష్కరిస్థామన్నారు. రోడ్లులేని ప్రాంతంలో రోడ్లు వేస్థామని, ట్రాఫిక్ సమస్యల లేకుండా చూస్థామన్నారు. రైల్వేగేటు కాలనీ ప్రజలకు ఇళ్ళపట్టాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కొక్కిరాపల్లి రైల్వేగేటు వంతెన పనులు త్వరితగతిన పూర్తిచేస్థామన్నారు. అనంతరం తుపాను ప్రభావం కారణంగా నీటిముంపుకు గురైన వరిపొలాల ప్రాంతాలను నారాలోకేష్ పరిశీలించారు. లోకేష్‌ను మధ్యాహ్నం భోజన విరామసమయంలో మాజీమంత్రి నారాయణ, చింతకాయలవిజయ్, ఎలమంచిలి టిడిపిపార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రగడనాగేశ్వరరావు, నియోజకవర్గజనసేన పార్టీ ఇంచార్జు విజయకుమార్ యలమంచిలి తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి సుందరపు విజయకుమార్,బండారు సత్యనారాయణ మూర్తి కలిసారు.

## ఏపీ నెం.1లో నిలుపుతాను...

పట్టభద్రులను నిరుద్యోగంలో 24శాతంతో మొదటి స్థానంలో నిలిపిన ఘనత మీకే దక్కుతుందని ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఫైర్ అయ్యారు. జాతీయ సరాసరినే 13.4శాతంగా ఉంటే జాతీయ సరాసరి కన్నా 11శాతం అధికంగా రాష్ట్రంలో ఉన్న గ్రాడ్యుయేట్స్‌ను నిరుద్యోగం లోకి నెట్టేశారు. జాతీయ సగటు కంటే నిరుద్యోగంలో 12 రాష్ట్రాలు పైన ఉంటే వాటిలోన్లో ఏపీనే అగ్రస్థానంలో నిలిపారు. గతంలో అన్నింటిలోనూ వెనుకబడిన బీహార్ కూడా ఏపీ కన్నా మెరుగ్గా ఉందంటే రాష్ట్రంలో మీ పాలన ఎంత దయనీయ స్థితిలో ఉందో అర్థం పడుతోంది.కేవలం మీ కక్షలు కార్పణ్యాలు పైన దృష్టి పెట్టి రాష్ట్రాన్ని అట్టడుగుకు నెట్టేశారు. చంద్రబాబునాయుడు మీద కక్ష సాధింపుల సీమెన్స్ లాంటి ప్రాజెక్టున్ని దూరం చేసి యువత జీవితాలతో ఆడుకున్నారు. మీలోక్వాల రాష్ట్రంలో ఉన్నత చదువులు చదివిన యువత ఉద్యోగాలు లేక పక్క రాష్ట్రాల కు వలస వెళ్ళాల్సిన పరిస్థితి తీసుకొచ్చారు .....తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రైవేటు పరిశ్రమల ఏర్పాటు వల్ల సుమారు 5 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించారు ఐటీ రంగం , టీసీఎస్ రంగంలో లక్షలాది మందికి ఉద్యోగాలు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబునాయుడు ది.....ప్రైవేటు రంగంలో ఉద్యోగాల కల్పనలో రాష్ట్రాన్ని ప్రతి ఏటా పెరుగుతూ ఉంటుంది. జగనన్న వచ్చాక పెరగడం కాదు కదా...ఉన్న పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరిమేశారు రాష్ట్రాన్ని ఒక నిరోద్యోగ కారు అన్ని రంగాలలో పాతాళంలోకి నెట్టేశారు. రాష్ట్రంలోని నిరుద్యోగులు అధైరపడొద్దని అవసరంలేదు 2024లో చంద్రబాబునాయుడు అనే బ్రాండ్‌తో మన రాష్ట్రానికి పూర్వ వైభవం రావడం తథ్యం....యువత ఓటు అనే ఆయుధంతో ఈ అరాచక ప్రభుత్వానికి చరమగీతం పాడి మన రాష్ట్ర భవిష్యత్తు కు బంగారు బాటలు వెయ్యాలి......

## బాక్సింగ్ పోటీలు విజేతలకు ఇచ్చే...

విశాఖపట్నం, డిసెంబర్ 14, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి నిర్వహిస్తున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఈనెల 19, 20, 21 తేదీలలో జరిగే ఆంధ్ర బాక్సింగ్ పోటీలు నిర్వ హిస్తున్న నేపధ్యంలో ఆంధ్రబాక్సింగ్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో బాక్సింగ్ పోటీలు విశాఖ వైఎంసిఏ బీచ్ రోడ్డు వద్ద జరుగనున్నాయి. ఈ బాక్సింగ్ పోటీల విజేతలకు ఇచ్చే ట్రోఫీని విశాఖ, విజయనగరం, అనకాపల్లి అల్లూరి సీతారామరాజు జిల్లాల ఇంచార్జి వైవి సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జీసిసి చైర్పర్సన్ శోభాస్వాతిరాణి, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, జెసిఎస్ పార్వతీపురం జిల్లా ఇన్చార్జి గణేష్, ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రటరీ ఎంఎస్ఎస్ శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ అప్పారావు, స్టేట్ కోచ్ వాసు, జాయింట్ సెక్రెటరీ సునీల్, రాజు పాల్గొన్నారు.

## విశాఖ విమానాశ్రయంలో సీఎం జగన్మోహన్‌రెడ్డికి..

మిగతా 11లో

పలికారు. ఎయిర్‌పోర్ట్ వద్ద ఉపముఖ్యమంత్రి, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడే, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ, నగర పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్, ఏయు వీసీ ప్రొఫెసర్ కె సమత, డిసిసిబి చైర్మన్ కోలా గురువులు, శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, టీటీడీ మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, ఆర్టీసీ వైస్ చైర్మన్ ... తదితరులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని విచ్చేశారు. అనంతరం విశాఖ విమానాశ్రయం నుంచి శ్రీకాకుళం జిల్లా ప్రారంభోత్సవ కార్యక్రమం ల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి ఉదయం 9.28గంటలకు ప్రత్యేక హెలికాప్టర్లో ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్లారు.

## ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే పాదయాత్ర ...

7వ పేజీ తరువాయి..

ఉదయం 7గంటలకు పాదయాత్ర ప్రారంభం అవుతుందని తెలిపారు. తూర్పు నియోజకవర్గం లో ఉన్న 14వార్డు లలో వార్డుకు నాలుగు రోజులు చొప్పున వార్డు పర్యటన పాదయాత్ర తో కొనసాగుతుందని ప్రతిరోజు ఉదయం ఏడు గంటలకు వార్డులో పాదయాత్ర మొదలయిన ఉదయం 11గంటలకు ముగుస్తుందని మరల సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 8గంటల వరకు కొనసాగుతుందని గడపగడపకు కు వెళ్లి రోడ్డు డ్రైనేజీ ఆలయాల అభివృద్ధి నిర్మాణం కొరకు మౌలిక వసతి సమస్యలు వంటి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహణ కొరకు స్థానికులను సత్వర పరిష్కారం కొరకు సంబంధిత అధికారులతో వెనువెంటనే పరిష్కార చర్యలు చేపడతామని పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి మౌలిక వసతి కల్పన ధ్యేయంగా పనిచేస్తున్నామని నియోజకవర్గంలో ఏ సమస్యలు ఉన్నా తెలిపిన ఎప్పటికప్పుడు సత్వర చర్యలు చేపడుతున్నామని ఈసందర్భంగా పేర్కొన్నారు. ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఏపీకు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వెళ్లి కూడా ప్రచార దిశగా చేస్తామని వెల్లడించారు. క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడం కొరకు ఏపీ ఈనెల 14న ప్రారంభించిన ఆడుదాం ఏపీ కార్యక్రమానికి ప్రతి క్రీడాకారుడు సమున్నూరిగా సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈనెల 21న ఏపీ ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా తూర్పు నియోజకవర్గంలో 14వ వార్డులలో పలువ్వర్పదల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ముఖ్యంగా మెగా రక్తదాన శిబిరాలు వృద్ధులకు వికలాంగులకు చీరలు పంపిణీ పండ్ల పంపిణీ అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించనున్నామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేడ్ల విజయ్‌చంద్ర తూర్పు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు తూర్పు నియోజకవర్గం వార్డుల కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు ఇన్చార్జిలు వివిధ అనుసంధాన సంఘ నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

## దేశంలో పెరుగుతున్న

7వ పేజీ తరువాయి..

ఇప్పటికే ప్రమాణస్వీకారం చేయగా, రాజస్థాన్ సీఎంగా భజన్‌లాల్ శర్మ శుక్రవారం ప్రమాణం చేస్తారు. ఈ సందర్భంగా 30 మంది సీఎంల (కేంద్రపాలి ప్రాంతాలైన ఢిల్లీ , పుద్దచ్చేరి సీఎంలతో కలిపి) ఏఏ దశాబ్దాల్లో పుట్టారో వివరాల్లోకి వెళ్తే. దేశంలో స్వాతం త్ర్యం రావడానికి ఒకటిరెండు ఏళ్ల ముందు పుట్టిన ప్రస్తుత సీఎంలు ఇద్దరే కనిపిస్తారు. పినరయి విజయన్ (కేరళ) 1945 లో, నవీన్ పట్నాయక్ (ఒడిశా) 1946లో జన్మించారు. సిద్ధరామయ్య (కర్ణాటక) స్వాతంత్ర్యం రావడానికి కొద్ది రోజులు ముందు 1947 ఆగస్టు 3న జన్మించారు. వీరితోపాటు 1940 దశకంలో పుట్టిన నాలుగో సీఎం ఇటీవల మిజోరంలో అధికారంలో వచ్చిన జడ్పీఎం పార్టీ నేత లాల్దుహోమా. ఆయన 1949 ఫిబ్రవరి 22న పుట్టారు. అంటే 70 ఏళ్ల దాటిన సీఎంలు దేశంలో ఈ నలుగురు మాత్రమే. స్వాతం త్ర్యం వచ్చి 76 సంవత్సరాలు దాటిన సమయంలో మనం కుణ్ణంగా పరిశీలిస్తే, భారతదేశంలో 60 ఏళ్ల లేదా 50 సంవత్సరాలు నిండకుండానే సీఎం పదవి చేపడతున్న నాయకుల సంఖ్య క్రమంగా పెరుగుతుందని అర్థమవుతుంది. 1980ల్లో పుట్టి యువ నాయకులు ఇంకా ఎవ్వరూ ఏ రాష్ట్రంలోనూ సీఎంగా ఎదగలేదు. తొలి ప్రధాని పండిట్ నెహ్రూ మరణించిన ఏడేళ్ల తర్వాత 1970ల్లో జన్మించిన నాయకులు 8 మంది ఇప్పుడు వివిధ రాష్ట్రాల సీఎంలుగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎంగాతన మొదటి పదవీకాలం దిగ్విజయంగా పూర్తిచేసుకుంటున్న వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరో ఏడుగురు సీఎంలు, పేమా ఖాండూ, ప్రమోద్ సావంత్, హేమంత్ సోరేన్, కాన్రాడ్ సంగ్మా, యోగి ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామీ, భగవంత్ సింగ్ మాన్ (వరుసుగా అరుణాచల్ ప్రదేశ్, గోవా, జార్ఖండ్ ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్ రాష్ట్రాల సీఎంలు) . 1940, 1950,1970 ల్లో పుట్టిన సీఎం సంఖ్యతో పోల్చితే 1960ల్లో జన్మించిన ప్రస్తుత సీఎంలు ఎక్కువ మంది ఉన్నారు. దేశ నిర్మాణం వేగం పుంజుకోవడం , 1960ల్లో పుట్టిన సీఎంలు ఇప్పుడు 11 మంది ఉన్నారు. కేంద్ర పాలిత ప్రాంతమైన ఢీల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ తోపాటు ఇలాంటి సీఎంలు , ఎనుముల రేవంత్ రెడ్డి, హిమంత బిశ్వశర్మ(ప్రమాణంచేయాలి), ప్రేంసింగ్ తమాంగ్, విష్ణుదేవ్ సాయ్ (వరుసగా తెలంగాణ, అస్సాం, గుజరాత్, హిమచల్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, రాజస్థాన్, సిక్కం, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల సీఎంలు). ఇక స్వాతంత్ర్యం వచ్చిన కొనసంవత్సరాలకు అంటే 1950ల్లో జన్మించిన నేతలుసీఎంలుగా ఏడుగురు ఉన్నారు. ఈ తరహా సీఎంల్లో వయస్సులో అందరీకన్నా పెద్ద కేంద్ర పాలితప్రాంతమైన పుదుచ్చేరి సీఎం ఎన్.రంగస్వామి (1950 ఆగస్టు4).ఇలా 1950ల్లో జన్మించిన మిగిలిన సీఎంలు, నెయిఫియా రియో, నితీష్ కుమార్ ,మనోహార్ లాల్ ఖట్టర్, ఎంకే స్టాలిన్, మాణిక్ సాహా, మమతా బెనర్జీ (వీరు వరుసగా నాగాలాండ్, బీహార్, హర్యానా, తమిళనాడు త్రిపుర, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు సీఎంలు).ఇక భవిష్యత్తులో 1980ల్లో జన్మించిన నాయకులు కొన్ని రాష్ట్రాల్లో నైనా సీఎం పదవి చేపట్టే రాజకీయ పరిస్థితులు దేశవ్యాప్తంగా కనిపిస్తున్నాయి. నవంబర్ చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగిన రాజస్థాన్ సీఎం పదవికి బీజేపీ యువ ఎంపీ మహంత్ బాలక్ నాథ్ పేరు కూడా మొదట పరిశీలనలో ఉంది. 1984లో జన్మించిన బాలక్ నాథ్ కిందట పార్లమెంట్ ఎన్నికల్లో అలవర్ స్థానం నుంచి బీజేపీ టిక్కెట్‌పై మొదటిసారీ ఎన్నికయ్యారు. చదువుకున్న యువకులు 30ఏళ్ల నిండకుండానే రాజకీయాల్లో ప్రవేశిస్తున్న కారణంగా రాష్ట్రాల సీఎంలు సగటు వయస్సు తగ్గుతోందని గణాంకాలు చెబుతున్నాయి.

## ఆడుదాం ఆంధ్రా-ఇది అందరి ఆట అంటూ పిలుపు

7వ పేజీ తరువాయి..

విజేతలుగా నిలిచిన వారికి ప్రధమ బహుమతి రూ. 20వేలు జిల్లా స్థాయిలో 35వేల రాష్ట్ర స్థాయి లో రూ. 2లక్షలుగా ద్వితీయ బహుమతిరూ. 20వేలు, రూ. 20వేలు రూ. 1 లక్ష రూపాయిలు తృతీయ బహుమతి రూ. 5వేలు రూ. 10 వేలు రూ. 50వేలుగా నిర్ణయించడం జరిగింది. అని, ఈ ఆడుదాం ఆంధ్రా యుఖ్య ఉద్దేశం గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొ ందించడంతో పాటు వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ప్రభుత్వం లక్ష్యం అని భీమిలి నియోజకవర్గం క్రీడలపై ఆసక్తి ఉన్న ప్రతీ ఒక్కరు పాల్గొనాలని కోరారు. అనంతరం ముత్తంశెట్టి నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోట్లలో నిలిచిపోయిన "జివిఎంసి" ఆదాయం

గోపాలపట్నం, డిసెంబరు 14, ప్రభాతవార్త

ప్రజల వద్ద నుంచి చెత్త పన్నును సైతం చిత్తశుద్ధితో ముక్కు పిండి వసూలు చేసే "జివిఎంసి" కోట్లాది రూపాయల వసూళ్ళపై ఉదాసీనంగా వ్యవహరిస్తుండడం విమర్శలకు తావిస్తోంది. జివిఎంసి పరిదిలో సుమారుగా వందకు పైగా భవన నిర్మాణాల అనుమతుల ధరఖాస్తులు పెండింగ్‌లో వుండిపోవడం తద్వారా 10 కోట్లకు పైగా ఆదాయం నిలిచిపోవడం చర్చనీయాంశంగా మారింది. మారిన రిజిస్ట్రేషన్ ప్రక్రియపై స్పష్టమైన అవగాహన లేకపోవడం, జివిఎంసి ఉన్నతాధికారులు ఉదాసీనంగా వ్యవహరించడమె ఈ పరిస్థితి కారణంగా తెలుస్తుంది. 30 అడుగుల వెడల్పుకు తక్కువగా రహదారిని ఆనుకుని వున్న స్థలాలలో భవన నిర్మాణ అనుమతుల మంజూరుకు గాను జివిఎంసి కొన్ని నిబంధనలను విధించింది. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా రహదారి విస్తీర్ణానికి గాను సంబంధిత స్థల యాజమానులు అవసరం మేరకు తమ సొంత స్థలంలో కొంత భాగాన్ని జివిఎంసికి గిఫ్ట్ డీడ్ చేయాలన్నది ప్రధాన నిబంధన. నిన్న మొన్నటి వరకు స్థల యాజమానులు ఒక్కరే రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్ళి గిఫ్ట్ డీడ్ చేసి సంబంధిత పత్రాన్ని జివిఎంసికి సమర్పిస్తే సరిపోయేది.

### మారిన ప్రక్రియ.....

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖలో 2.0 విధానం ప్రవేశ పెట్టిన విషయం విదితమె. ఈ విధానం ప్రకారం గిఫ్ట్‌డీడ్ చేయాలంటే సంబంధిత జివిఎంసి శాఖ నుంచి ప్రతినిధి నేరుగా రిజిస్ట్రార్ కార్యాలయానికి హాజరు కావాల్సివుంది. అప్పుడే రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన డాక్యుమెంట్లు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ అవుతాయి. దీనిపై జివిఎంసి అధికారులకు అవగాహన లేకపోవడం విచిత్రంగా వుంది. 2.0 విధానం ప్రవేశపెట్టి నెలరోజులకు పైగా అవుతున్నప్పటికి దీనిపై జివిఎంసి ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవడం విమర్శలకు తావిస్తోంది.

### నిలిచిపోయిన కోట్లాది రూపాయల ఆదాయం...

ఈ వ్యవహారంతో జివిఎంసికి రావాల్సిన కోట్లాది రూపాయల ఆదాయం నిలిచిపోయింది. జివిఎంసి పరిదిలో ఇప్పటికే దాదాపు వందకు పైగా భవన నిర్మాణ అనుమతుల ధరఖాస్తులు అపరిష్కృతంగా వుండిపోయాయి. దీని వల్ల జివిఎంసికి రావాల్సిన సుమారు 10 కోట్లకు పైగా రాబడి నిలిచిపోయినట్టుగా అంచనా. దీనిపై జివిఎంసి కమీషనరు ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని భవన నిర్మాణదారులు కోరుతున్నారు.

## కత్తి సాము(ఫెన్సింగ్) పోటీలలో కాంస్య పతకము

కశింకోట డిసెంబరు 14 ప్రభాతవార్త



కశింకోట డి.పి.ఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ నెల 10,11,12 తారీకులలో నంద్యాలలో జరిగిన 67వ ఎస్.జి.ఎఫ్ అండర్ 14వ బాల బాలికల కత్తి సాము పోటీలలో ఎం.శరత్,పి.జ్యోత్స్న కాంస్య పతకములు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఆర్.వి అప్పారావు తెలిపారు.వీరిని జిల్లా విద్యాధికారి ఎం.వెంకట అక్షమమ్మ,ఉప విద్యాధికారి పి.అప్పారావు,పాఠశాల విద్యా కమిటి చైర్మన్ మేరీ సుజాత,పి.డి.వి ప్రభాకర్,ఉపాధ్యయులు ఆచంట రవి,ప్రభాకర్,రామారావు,సుధారాణి, అప్పారావు, రంగలక్ష్మి అభినందనలు తెలిపారు.

## నృసింహావనంలో ట్రస్టుబోర్డు సభ్యులు సమావేశం .. పలు అంశాలపై ఆమోదం

సింహాచలం డిసెంబర్ 14 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరహాలక్ష్మినృసింహ స్వామివారి ధర్మకర్తల మండలి సమావేశం గురు వారం శ్రీకృష్ణాపురంలోని నృసింహావనంలో జరిగిం ది. చైర్మన్ పూసపాటి అశోక్‌గజపతిరాజు ఆధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈఓ ఎస్.శ్రీనివాసమూర్తి 27 అంశాలతో కూడిన అజెండాను సభ్యులు ముందుం చారు. ఈ అంశాలను ప్రస్తావన రాకుండానే సభ్యులు ఈజెండాలోని అంశాలను ప్రస్తావించడంతో చైర్మన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో చైర్మన్ సభ్యులు మధ్య వాదనలు జరిగాయి. ఈజెండాలోని అంశాలను చర్చించిన తరువాత మిగిలిన విషయాలు మాట్లాడుదాంటూ చైర్మన్ పదేపదే చెప్పడంతో ఎట్టకేలకు సభ్యులు అజెండాలోని అంశాలను చర్చకు అనుమతించారు. కోంతసేపటికి మళ్లి చర్చ పక్కదారి పట్టింది. ఈ నేపథ్యంలో చైర్మన్ సభ్యులనుద్ధేశించి కీలక వ్యాఖ్యాలు చేశారు. నా మీద నింద వేయడం కాదు రూల్స్ పాటించడంటూ అసహనం వ్యక్తం చేశారు. చెల్లింపులు చట్టప్రకారం జరగడం లేదన్న వాదనను సభ్యులు లేవనుత్తారు. సంస్కృతోన్నత పాఠశాల ఉపాధ్యాయులు భర్తి వెంటనే చేయాలని సభ్యులు కోరారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ఎయిడెడ్ స్కూల్స్ అంశాంపై తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తావించారు. సెల్‌ఫోన్ ,బ్యాగ్‌ల భద్రపరిచే కేంద్రం వద్ద నిబంధనలు విరుద్ధంగా అధిక ధరలు వసూలు చేస్తున్నారని సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. టెండర్ ని ఎందుకు రద్దు చేయడం లేదని సభ్యులు ప్రశ్నించారు. కాంట్రాక్టర్ పై వచ్చిన ఆరోపణం నేపథ్యంలో ఎప్పటికప్పుడు పరిశీలన చేసి అపరాధ రుసుమం విధిస్తున్నామని అధికారలు సమాధానం చెప్పారు. శ్రీదేవి కాంప్లెక్స్ లోని దుకాణం వేలం అంశం తీవ్ర చర్చకుదారితీసింది.తక్కువ ధర వచ్చిన దుకాణాలుకు మళ్లి వేలం నిర్వహించాలని కోంతమంది సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎనిమిది దుకాణాలకు ఎనిమిది వేలు మాత్రమే వచ్చిమని కనీసం 13వేలు రూపాయలు వచ్చేలా మళ్లీ వేలం వేయాలని డిమాండ్ చేశారు.ఈ అంశం పై సభ్యులు మధ్య భిన్నభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.సుమారు 6, దుకాణాలు మళ్లీ వేలం వేయ్యాలని డిమాండ్ చేశారు. అభ్యంతరాలు దుకాణాలును మినహాయించి మిగిలిన దుకాణాలను కమిషనర్ అనుమతికి పంపిద్దామని చైర్మన్ స్పష్టత నివ్వడంతో అందరూ ఆమోదం తెలిపారు.అదే విధంగా చెప్పులు స్టాండు ,కాఫీ దుకాణం వీటిని కూడా తిరిగి వేలం వేయ్యాలని సభ్యులు కోరారు. ఇంజనీరింగ్ విభాగ ంలో జరిగిన పనులపై ట్రస్టు బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు విజిలెన్స్ దర్యాప్తుకు ఆదేశించిన అంశాన్ని సమావేశంలో చర్చకు వచ్చింది. టోల్‌గేట్ బహిరంగ వేలంపై కోంత అభ్యంతరం వ్యక్తం చేయగా మెజారిటి సభ్యులు నిర్ణయం పై ఆధారపడి తదుపరి నిర్ణయం తీసుకుందామని అధికారలు సమాధానం ఇచ్చారు. దీంతో సభ్యులు ఆమోదం తెలిపారు.

## యువగళం ముగింపు.....ఎన్నికల శంఖారావాన్ని విజయవంతం చేయండి

### -మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



గాజువాక డిసెంబర్ 14, ప్రభాత వార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర గాజువాక నియోజకవర్గం పరిధి అగనంపూడి టోల్ ప్లాజా సమీపంలోని పైలాన్ వద్ద ముగిస్తుందని, ఈ చారిత్రాత్మకమైన కార్యక్రమాల్లో ప్రజలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కార్మికులు, నిర్వాసితులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, సైకో జగన్ నాయకత్వంలో ఉన్న అవినీతి ప్రభుత్వానికి కనువిప్పు కల్గించాలని గాజువాక మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం తేదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, నియోజకవర్గం పరిశీలికులు కిమిడి రాం మల్లిక్‌లు పిలుపు నిచ్చారు. గురువారం గాజువాక తెదేపా కార్యాలయంలో జరిగిన పార్టీ విస్తృత సమావేశంలో వారు మాట్లాడుతూ 18వ తేదీన లోకేష్ పాదయాత్ర ప్రారంభమై విశాఖ స్టీల్‌ప్లాంట్ కార్మికులకు, నిర్వాసితులకు సంఘీభావం తెలిపి తదనంతరం పైలాన్ వద్ద యువగళం పాదయాత్ర ముగిస్తుందని అన్నారు. 20వ తేదీన విజయనగరం జిల్లా భోగాపురం పోలిపల్లి గ్రామం వద్ద జరగబోవు ఎన్నికల శంఖారావం సభకు గాజువాక నియోజకవర్గం నుంచి సుమారు 10వేల మంది పాల్గొనాలని కోరారు. 18వ తేదీన యువగళం, 20వ తేదీన జరుగు ఎన్నికల శంఖారావాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి పుచ్చా విజయ్‌కుమార్, గాజువాక సమన్వయ కర్త ప్రసాదులు శ్రీనివాసరావు, కార్పొరేటర్లు బొండా జగన్, పల్లా శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు, నాయకులు మొల్లి ముత్యాల నాయుడు,పులి వెంకటరమణారెడ్డి, విళ్ళా రాంమోహన్‌కుమార్, కోగంటి లెనిన్ బాబు, అనంతలక్ష్మి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారు : ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక డిసెంబర్ 14, ప్రభాత వార్త



ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని, దీనిని ఓర్వలేని ప్రతిపక్షపార్టీలు వైకాపా పై బురద జల్లే కార్యక్రమాలను చేస్తున్నారని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. గురువారం నిర్వహించిన జీవీయంసీ 67వ వార్డులో జగనే ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో నాగిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలతో బడుగు బలహీన వార్గాల జీవన ప్రమాణం మెరుగైందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం వైకాపాతోనే సాధ్యం అని అన్నారు. అందుకే జగన్ ముఖ్యమంత్రిగా మళ్ళీ రావాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు. అనంతరం సంక్షేమ పథకాలతో కూడిన డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసియంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, నాయకులు గౌస్, మీరాబాయి, అన్నపూర్ణ, సాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్లు పరిష్కరించాలని ఆశాల 36 గంటల మహాధర్నా

చింతూరు డిశంబర్ 14 ప్రభాతవార్త



తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్లు 36 గంటల మహా ధర్నాకు గురువారం శ్రీకారం చుట్టారు.చింతూరు ఐటిడిఏ కార్యాలయం ముందు టెంట్లు ఏర్పాటు చేసుకోని నాలుగు మండలాల్లో ఉన్న ఆశా వర్కర్లు ధర్నాకు దిగారు .ఈ సందర్భంగా విఆర్‌పురం యంపిపి కారం లక్ష్మి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్నా ఆశా వర్కర్లు కనీసం వేతనం ఒక్క పైసాకూడా పెంచలేదని,తెలంగాణాలో కేసిఆర్ ప్రభుత్వానికి పట్టిన గతె పడుతుందని ఆమె అన్నారు.కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని,ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని,రూ॥10లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,రాజకీయ వేదింపులు ఆపాలని నాయకులు పూనెం సత్యనారాయణ డిమాండ్ చేశారు.ఆశాల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని చేపట్టిన ధర్నా కార్యక్రమానికి ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమములో నాయకులు సీసం సురేష్,యంపిటిసి వేక రాజ్‌కుమార్,పొడియం లక్ష్మణ్,కారం సుబ్బారావు,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు కాంగ్రెస్‌పార్టీ సంపూర్ణ మద్దత్తు



నక్కపల్లి, డిశెంబర్ 14 ప్రభాతవార్త

అంగన్వాడీలకు మద్దత్తుగా కాం గ్రెస్‌పార్టీ ఉంటుందని ఆపార్టీనాయకులు మేడేటిశంకర్ తెలియచేసారు. గురువారం ఈసంధర్భంగా శంకర్ మాట్లాడుతూ కేంద్రం ఇస్తున్న నిదులను ప్రక్కదారి పట్టిస్తున్న వైకాపా అంగన్వాడీ సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. వారికి ఇవ్వాల్సిన వేతనాలను చెల్లించడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఓసాధారణ ద్వాక్రా మహిళలను ఎమ్మెల్సీగా చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని అన్నారు. తర్వాత ఏపార్టీ అలాంటి మంచి పనులు చేయలేకపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వస్తే అంగన్వాడీ సమస్యలు పరిష్కరించడంతోపాటు అంగన్వాడీలనుంచే ఎమ్మెల్సీలను కూడా ఎంపికచేస్తుందన్నారు. అంగన్వాడీల పోరాటానికి కాంగ్రెస్‌పార్టీ సంపూర్ణ మద్దత్తు ఇస్తుందని మేడేటి శంకర్ ఈసంధర్భంగా తెలియచేసారు.

## అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి!!

### రాష్ట్రంలో ఉన్నటువంటి మినీసెంటర్లన్నీ తక్షణమే మెయిన్‌సెంటర్లగా మార్చాలి!!

నక్కపల్లి, డిశెంబర్ 14 ప్రభాతవార్త



అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని గ్రాట్యుటీ అమలు చేయాలని ఇతరసమస్యల పరిష్కారం చెయ్యాలని కోరుతూ చేస్తున్న నిరవదిక సమ్మె నేటికి మూడ వరోజుకు చేరింది. ఈసంధర్భంగా వీరు తెలియచేస్తూ గర్భవతులు బాలింతలు 0నుండి 6ఏళ్ళలోపు పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు మినీవర్కర్లు హెల్పర్లు అనేక సేవలు అందిస్తున్న కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు చెల్లించడం లేదన్నారు. నిరంతరం నిత్యావసరసరుకుల ధరలు పెరుగుతున్నా వేతనా లుమాత్రం పెరగడం లేదన్నారు. ఇస్తున్న చాలీచాలని జీతాలతో పస్తులు గడుపుతున్నట్లు తెలిపారు. అంగన్వాడీలకు తెలంగాణా కన్నా వేతనాలు అదనంగా పెంచాలని, తక్షణమే సుప్రీంకోర్టు తీర్పుప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటీని రాష్ట్రంలో అమలు చేయాలని, రాష్ట్రంలో ఉన్నటువంటి మినీసెంటర్లు అన్నీ తక్షణమే మెయిన్‌సెంటర్లగా మార్చాలని, మినీవర్కర్లకు ప్రమోషన్‌లు ఇవ్వాలని, రిటర్మెంటు బెనిఫిట్ 5లక్షలకు పెంచాలని, ఆఖరివేతనంలో 50శాతం ఫెంఛన్ ఇవ్వాలని, హెల్పర్లు ప్రమోషన్‌లో నిభంద నలను రూపొందించాలని, రాజకీయజోక్యం అరికట్టాలని, ప్రమోషన్ వయస్సు50ఏళ్ళకు పెంచాలని, సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీ కుటుంభంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, భీమాఅమలు చెయ్యా లని, ప్రభుత్వ ఉద్యోగులమాదిరిగా రిటైర్మెంటు వయస్సును 62ఏళ్ళకు పెంచాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం ఇవ్వాలన్న తదితర డిమాండ్లను అమలుచెయ్యాలన్న నిర్ణయాలను సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, అనుభంద అంగన్వాడీ యూనియన్‌లు నిర్ణయించినట్లు ఈసంధర్భంగా తెలియచేసారు.

## రానున్నది తెలుగుదేశం ప్రభుత్వం: బుద్దజ్యోతికిరణ్

పాడేరు,డిసెంబర్14,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం ఐటిడిపి పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బుధ్ధజ్యోతి కిరణ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీకి సంబందించిన కరపత్రాలను పట్టణంలో ఉన్న వ్యాపారులకు.ప్రజలకు పంపిణీ చేసారు.ఈ సందర్బంగా ఇన్‌చార్జి జ్యోతికిరణ్ మాట్లాడుతూ రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని చంద్రబాబునాయుడే ముఖ్యమంత్రి కానున్నారని ఆయన ఆధ్వర్యంలోనే ఆంధ్ర రాష్ట్రం అబివృద్ధి చెందనుందని జ్యోతికిరణ్ అన్నారు.చంద్రబాబు వస్తే ప్రతీ మహిళకు జిల్లా పరిధిలో మహిళలు బస్సు ప్రయాణం ఉచితమన్నారు.అలాగే ప్రతీ ఇంటికీ ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా టిడిపి ప్రభుత్వం ఇవ్వనుందన్నారు.ఈ కార్యక్రమంలో 278 బూత్‌కమిటీ అధ్యక్షులు కోటిబాబు,టిడిపి ట్రేడర్స్ యూనియన్ మండల సభ్యులు సున్నం లక్ష్మణరావు,పాడేరు వర్తక సంఘం సభ్యులు శ్రీశైలపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కన్నా బర్రెలక్క ఎంతో బెటర్

## -చుక్కలు చూపిస్తానన్న పవన్‌కు డిపాజిట్ కూడా రాలేదు : సిఎం జగన్



**శ్రీకాకుళం, డిసెంబర్ 14 ప్రభాతవార్త**
ఉద్దానంలో కిడ్నీ బాధితుల సమస్య ఒక్క రోజులో వచ్చింది కాదని, గత పాలకుల హయాంలోనూ ఈ సమస్య ఉందని పేదల ప్రాణాలంటే చంద్రబాబుకు లెక్కే లేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మండిపడ్డారు. కుప్పం నియోజకవర్గాన్ని కూడా పట్టించుకోని చంద్రబాబుకు ఉత్తరాంధ్ర మీద ఏం ప్రేమ ఉంటుందంటూ సిఎం దుయ్యబట్టారు. శ్రీకాకుళం జిల్లా పలాసలో రూ.85 కోట్ల వ్యయంతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ సెంటర్ 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను సిఎం జగన్ గురువారం ప్రారంభించారు. అలాగే రూ.700 కోట్ల వ్యయంతో నిర్మించిన వైఎస్సార్ సుజలధార ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా పలాస బహిరంగ సభలో సిఎం మాట్లాడుతూ ఎన్నికలు వచ్చే సరికి ఎత్తులు, పొత్తులు, చిత్తులు మీద చంద్రబాబు ఆధారపడతారు. తెలంగాణలో తన దత్తపుత్రుడిని పోటీలో పెట్టారు. నాన్ లోకల్ ప్యాకేజీ స్టార్, బాబు ఇంకో పార్ట్‌నర్. ఆంధ్రా పాలకులకు చుక్కలు చూపిస్తానని తెలంగాణలో డైలాగులు కొడతాడు. తెలంగాణలో ఆంధ్రా ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడిన దత్తపుత్రుడికి డిపాజిట్లు కూడా రాలేదు. ఉత్తరాంధ్రకు చంద్రబాబు, దత్తపుత్రుడు చేయని ద్రోహం లేదు. ఇండిపెండెంట్‌గా నిలబడిన చెల్లెమ్మ బర్రెలక్కకు వచ్చిన ఓట్లు కూడా దత్తపుత్రుడికి రాలేదు అని సీఎం ఎద్దేవా చేశారు. విశాఖను పరిపాలన రాజధాని చేస్తామంటే అడ్డుకుంటున్నారు. విశాఖకు సీఎం వచ్చి ఉంటానంటే చంద్రబాబు, అనుంగు శిష్యులు ఏడుస్తున్నారు. నాన్ లోకల్స్ పక్క రాష్ట్రంలో ఉండి మన రాష్ట్రంలో ఏం చేయాలో నిర్ణయిస్తామంటారు అంటూ సిఎం ధ్వజమెత్తారు. ఉద్దానం అంటే ఉదా ్యనవనం అని అర్థం. ఉద్దానం ప్రజలు బాధను పాదయాత్రలో చూశాను. ఇచ్చిన మాట ప్రకారం కిడ్నీ రీసెర్చ్ సెంటర్ తీసుకువచ్చాం. ఉద్దానం సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చాం. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చాం. దాదాపు రూ.85 కోట్లతో నిర్మాణాలు చేపట్టాం. సురక్షిత మంచినీటి కోసం రూ.700 కోట్లు ఖర్చు చేస్తున్నాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు కిడ్నీ రీసెర్చ్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా అత్యున్నత ప్రమాణాలతో వైద్య సేవలు అందిస్తున్నాం. కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేసే వ్యవస్థను కూడా అందుబాటులోకి తెస్తాం అని సిఎం పేర్కొన్నారు. కిడ్నీ వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు జిల్లాలోని ఏడు మండలాల్లో స్క్రీనింగ్ పరీక్షలు చేయిస్తున్నాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు అందిస్తున్నాం. విలేజ్ క్లీనిక్, ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు అండగా ఉన్నామని సిఎం అన్నారు. పేదవాడిని ఎలా ఆదుకోవాలి, పేదవాడికి ఎలా తోడుగా ఉండాలి, పేదరికం నుంచి ఎలా లాగాలి, ఎలా బతుకులు మార్చాలని అనే తాపత్రయం మీ బిడ్డకు మాత్రమే ఉంది. తేడా ఇది అని గమనించాలి.

# దేశ ఆర్థికాభివృద్ధి ఇంధనంపై ఆధారపడి ఉంటుంది

## - తెలుగు రాష్ట్రాల రైల్వే వ్యవస్థకు జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డులను ప్రదానం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 14 ప్రభాతవార్త** భారతదేశ ఆర్థికాభివృద్ధి ఇంధనంపై వడకంపై ఆధారపడి ఉంటుందని రాష్ట్రపతి ద్రైపది ముర్ము పేర్కొనానరు. జాతీయ ఇంధన శక్తి సంరక్షణ దినోత్సవం సందర్భంగా కేరళ ఇంధన వనరుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో గురువారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్, ఎఫిషియెన్సీ ఇన్నోవేషన్ అవార్డులను జాతీయ ఇంధన శక్తి సంరక్షణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ప్రధానం చేశారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వేకు 2023 సంవత్సరానికి గాను ఏడు జాతీయ ఇంధన సంరక్షణ అవార్డులను దక్కించుకోగా, గుంతకల్లు రైల్వే డివిజన్‌కు మూడు అవార్డులు లభించడం సిబ్బంది కృషి, నిబద్ధతతలకు నిదర్శనం. భారత




ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డులను ప్రధానం చేశారు. కేంద్ర విద్యుత్ నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖ మంత్రి ఆర్‌కె సింగ్, విద్యుత్, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి క్రిషన్ పాల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అవార్డులు 2023 సంవత్సరంలో ఇంధన పొదుపు కొరకు అవలంభించిన అత్యుత్తమ ఇంధన నిర్వహణ పద్ధతులకు ప్రకటించబడ్డాయి. దక్షిణ మధ్య రైల్వేకు ఈ ఏడాదికి గాను సాధించిన జాతీయ ఇంధన సంరక్షణ అవార్డుల వివరాలు ఇలా ఉన్నాయి. ప్రభుత్వ కార్యాలయాల వర్గంలో హైదరాబాద్ ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ (పిఆర్‌ఎస్) భవనం ప్రథమ బహుమతిని పొందింది. విజయవాడలోని రైల్వే వ్యాగన్ వర్క్‌షాప్ ప్రథమ బహుమతిని, జోనల్ రైల్వేల విభాగంలో దక్షిణ మధ్య రైల్వే జోన్‌ను ద్వితీయ బహుమతిని, ప్రభుత్వ కార్యాలయాల వర్గంలో లేఖ భవన్ (దక్షిణ మధ్య రైల్వే అకౌంట్స్ ఆఫీస్ భవనం) ద్వితీయ బహుమతిని పొందింది. ప్రభుత్వ కార్యాలయాల విభాగంలో గుంతకల్లు డీఆర్‌ఎం కార్యాలయంతోపాటు, గుంతకల్లు, రేణిగుంట రన్నింగ్ రూములకు మెరిట్ సర్టిఫికెట్ దక్కాయి. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌తోపాటు విజయవాడ డివిజన్‌కు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ పాటిల్ విజయవాడలోని వ్యాగన్ డిపోకుగాను మొదటి బహుమతిని అందుకోగా, దక్షిణ మ ధ్య రైల్వే ప్రిన్సిపాల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ శ్రీ పిడి.మిశ్రాతోపాటు సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరత్‌కుమార్ జైన్ హైదరాబాద్ పిఆర్‌ఎస్ బిల్డింగ్‌కు మొదటి బహుమతిని అందుకున్నారు.

దక్షిణ మధ్య రైల్వేలోని ఇతర సీనియర్ అధికారులు సంబంధిత ఇంధన సామర్థ్య యూనిట్లకుగాను అవార్డులు అందుకున్నారు. ఇంధన సంరక్షణ అందుబాటులో ఉన్న శక్తిని సమర్థవంతంగా వినియోగించుకోవడంలో ఆదర్శప్రాయమైన పనితీరును కనబరిచిన వివిధ పారిశ్రామిక యూనిట్లు /స్థాపనలు/సంస్థలు చేస్తున్న కృషిని గుర్తించేందుకు ప్రతి సంవత్సరం జాతీయ ఇంధన సంరక్షణ అవార్డులను ప్రకటిస్తున్నారు. ఇంధన సంరక్షణలో అగ్రగామిగా ఉన్న దక్షిణ మధ్య రైల్వే గత కొన్ని సంవత్సరాలుగా కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ నుంచి ఈ అవార్డులను వరుసగా కైవసం చేసుకుంటున్న విషయం విధితమే. వివిధ మంత్రిత్వ శాఖలు, పిఎస్‌యులు, కార్పోరేట్ రంగాల నుంచి గట్టి పోటీ ఉన్నప్పటికీ, అన్ని విభాగాలు, వర్క్‌షాప్‌లు, ఫీల్డ్ యూనిట్లులోని అన్ని విభాగాలు, ఎనర్జీ ఎఫిషియెన్సీ, పర్యవరణ పరిరక్షణ చొరవతో అవిశ్రాంత ప్రయత్నాల ద్వారా జోన్ ఈ అవార్డులను పొందగలిగింది. జోన్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ ఈ అవార్డులు అందుకున్నందుకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ సంతృప్తిని వ్యక్తం చేశారు.

## మిచౌంగ్ తుఫాన్ ముంపు ప్రాంతాలలో పర్యటించిన కేంద్ర బృందం

**గూడూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త :** వరద ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారులను రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని కేంద్ర బృందం పేర్కొన్నారు. గురువారం తిరుపతి జిల్లాలో మిచౌంగ్ తుఫాన్ నష్టప్రభావిత, ముంపు ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా మీనా హోండా అసిస్టెంట్ డైరెక్టర్, కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ రాకేష్ కుమార్, సూపరింటెండెంట్ ఇంజనీర్, రోడ్డు, రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ, ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ ప్రభావిత ప్రాంతాలలో తుఫాన్ మిగిల్చిన నష్టాలను అందించిన సహాయక చర్యలు పై పూర్తి స్థాయిలో వివరించారు. తిరుపతి జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ పెంచల కిషోర్, డివిజన్ పరిధిలో గూడూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కిరణ్ కుమార్, సూళ్లూరుపేట రెవన్యూ డివిజనల్ అధికారి చంద్రముని గూడూరు చేరుకున్న కేంద్ర బృందానికి స్థానిక ఎమ్మెల్యే వరప్రసాద్, జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ గూడూరు ఆర్డీవో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వరప్రసాద్ తుఫాన్ విపత్తును ప్రభావిత ప్రాంతాల అయిన గూడూరు మండలంలో పోటుపాలెం, చిల్లకూరు మండలంలోని పల్లమాల కొత్తపాలెం మధ్యలో రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని ఇప్పటికి స్కూల్‌కు వెళ్లి పిల్లలు వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని కమిటీ పరిశీలించడం జరిగింది. అదే విధంగా నియోజకవర్గంలో నిమ్మ, వేరుశనగ, అరటి తోటలు, వరి నారుముళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని వాటికి కూడా నష్టపరిహారం కేంద్ర గవర్నమెంట్ ఇవ్వాలని కమిటీకి తెలియజేసారు. పరిశీలించి మానవతా దృక్పథంతో ఆదుకోవాలన్నారు.



దుర్గమ్మ ప్రచార రథం ప్రారంభిస్తున్న ఇఓ చైర్మన్

# దుర్గమ్మ ప్రచార రథం ప్రారంభం

## - అమ్మవారికి బంగారు సత్తు, వెండి వీణ విరాళం

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 14, ప్రభాతువార్త' :** 10 రోజుల పాటు ఈనెల 15 నుండి 24 వరకు శ్రీ అమ్మవారి ధర్మ ప్రచారం నిర్వహించడానికి అనువుగా ప్రచార రథాన్ని ఇఓ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబులు గురువారం ప్రారంభించారు. 2023 మరియు హిందూ దర్మప్రచారం నిమిత్తం ఈ రథాన్ని శ్రీకాకుళం వరకు పంపుతారు. ఈనెల 15న కోరుకొండ, గోకవరం, అడ్డతీగల, 16న ఎబి కాలనీ, బుట్టావారి వీధి, పూదేడు, 18న కొత్తవలస, చాపల ఉప్పాడ, 19న తాళ్ళవలస, చీపురుపల్లి, శ్రీకాకుళం, అరసవిల్లి, 20న నరసన్నపేట, పోలాకీ, రాజారాంపురం, కొత్తరేవు, కొరివిపేట, గుల్లవానిపేట, ఉమ్మలాడ, పిన్నింటిపేట, సంతబొమ్మాళి, టెక్కలి, 21న పలాస, మిలియాపుట్టి, పర్లాకిమిడి, పాతపట్నం, హిరమండలం, శుభలై, కొత్తూరు, సీతంపేట, 22న పాలకొండ, ఆముదాల వలస, వీరఘట్టం, నాగూరు, 23న గిజబ, పార్వతీపురం, బొబ్బిలి, 24న గొల్లపల్లి, గజపతినగరం, విజయనగరం గ్రామాల్లో పర్యటించి హిందూ ధర్మ ప్రచారం జరుగుతుందని, ఈ విషయాన్ని ఆయా ప్రాంత ప్రజలు తెలుసుకుని కార్యక్రమంలో పాల్గొని దుర్గమ్మ కృపకు పాత్రులవ్వాలని ఇఓ, చైర్మన్లు పేర్కొన్నారు.

- దుర్గమ్మ ఆలయంలో నడకమార్గం, శానిటేషన్, టాయిలెట్లు, తదితరాలను ఇఓ కెఎస్ రామారావు పరిశీలించి అక్కడ చేయవలసిన సౌకర్యాలపై సిబ్బందికి ఆదేశాలిచ్చారు.
- దుర్గమ్మకు బంగారు సత్తు, వెండి వీణ విరాళం: గురువారం భక్తులు దుర్గమ్మకు బంగారు సత్తు, వెండి వీణలను విరాళంగా అందజేశారు. చెన్నైకి చెందిన కొనంగి చంద్రవేణుగోపాలరావు 10.2 గ్రాముల బంగారం డైమండ్స్‌తో పొదిగిన బంగారు సత్తును ఇఓ కెఎస్ రామారావు కు అందజేశారు. అలాగే బాపట్ల జిల్లా తిమ్మాయపాలెంకు చెందిన టి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు 693 గ్రాముల బరువైన వెండి వీణను ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శనం ప్రత్యేకంగా కలిగించిన తరువాత ప్రసాదం, మెమంటో, శేషవస్త్రాలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

## 21న ఎపి ఎన్నికలపై కీలక సమావేశం

### - వైఎస్సార్సీతో పాటు పలు పార్టీలనేతలు టచ్‌లోవున్నారు - ఎపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు

**విజయవాడ, డిసెంబర్ 14, ప్రభాతువార్త' :**
డిసెంబర్ 21న ఏపికి సంబంధించి అత్యంత కీలకమైన హైలెవల్ డెలిగేషన్ మీటింగ్ ఢిల్లీలో జరుగుతుందని ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అన్నారు. గురువారం విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో జరిగిన పార్టీ నేతల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఈ సమావేశంలో తాము తీసుకున్న నిర్ణయాలను డిసెంబర్ 22న ఢిల్లీ పెద్దల దృష్టికి తీస్కెళ్ళి వారి సలహాలు, సూచనలతో ఎన్నికలకు భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఒక చోట చెల్లని కాణీ మరో చోట ఎలా చెల్లుతుందని వైసిపి పార్టీపై గిడుగు ఎత్తి పొడుపులతో విరుచుకుపడ్డారు.
దళితపక్షపాతి అంటూనే రిజర్వ్‌డ్ నియోజక వర్గాల్లోనే మార్పులన్నీ వైసిపి చేస్తోందన్నారు. ప్రభుత్వ పనితీరుకు పథకాలు, ముఖ్యమంత్రి పనితీరు మాత్రమే కొలమానమని, దీన్ని బట్టి చూస్తే సిఎం కూడా మారాలన్నారు.
సిఎం ని మార్చ కుండా ఎన్ని మార్పులు చేసినా కొత్త సీసాలో పాతనీరు చందాన వుంటుందంటూ వైసిపిపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# నెల్లూరు జిల్లాలో పంటనష్టాన్ని పరిశీలించిన కేంద్ర బృందం

**నెల్లూరు అర్బన్,డిసెంబర్14,ప్రభాతవార్త** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను,ప్రజలను ఉదారంగా ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వానికి నివేదికను అందిస్తామని జాతీయ ప్రకృతి విపత్తులసంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేంద్ర రత్నూ పేర్కొన్నారు. జిల్లాలో తుఫాన్ నష్టాన్ని అంచనా వేసేందుకు గురువారం విచ్చేసిన కేంద్ర బృంద సభ్యులు రాజేంద్రరత్నూ, విక్రంసింగ్ కోవూరు, సర్వేపల్లి,నెల్లూరు నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సమాచార పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర బృంద సభ్యులు పరిశీలించారు.ఆయాశాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించి జరిగిన నష్టాలను కేంద్ర బృంద సభ్యులకు వివరించారు.ఈ సందర్భంగా జాతీయ ప్రకృతి విపత్తుల నిర్వహణ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేంద్ర రత్నూ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో అధికారులతో కలిసి పర్యటించామని,అధికారులు తాత్కాలికంగా చూపిన నష్టం వివరాలను పరిశీలించినట్లు చెప్పారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి సత్యవేణి,ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి,ఏపీ ఎంఐపి పీడీ శ్రీనివాసులు,విద్యుత్‌శాఖ ఎస్‌ఈ విజయన్,ఆర్అండ్‌బిఎస్ ఈ గంగాధర్,పలువురు జిల్లా స్థాయి అధికారులు,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



తుపాను నష్టానికి సంబంధించి ఫోటో గ్యాలరీని పరిశీలిస్తున్న కేంద్ర బృందం

### - కేంద్ర బృందానికి టిడిపి నాయకులు వినతిపత్రం

మిచౌంగ్ తుఫాను వరదలు కారణంగా మండలంలోని భారీ స్థాయిలో రైతులు నష్టపోయారని, బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని, కేంద్ర బృంద అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలించి అంచనాలు వేసి బాధితులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని టిడిపి మండల కన్వీనర్ మధు రెడ్డి వినతిపత్రం అందజేసారు. ఆయన వెంట టిడిపి నాయకులు కృష్ణమూర్తి, తిరుమూరు శ్రీనివాసుల రెడ్డి, తుమ్మమోహన్ నాయుడు, దయాకర్, అరుణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## 16న బిజెపి పార్లమెంట్ నియోజకవర్గ నేతల విస్తృత సమావేశం

### దిశా నిర్దేశం చేయనున్న బండి సంజయ్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఈనెల 16న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల నాయకులతో శనివారం ఉదయం 11 గంటలకు కరీంనగర్‌లోని ఈఎన్ గార్డెన్స్‌లో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిది లోని 5 జిల్లాల అధ్యక్షులు, ఆఫీస్ బేరర్స్‌తో పాటు 40 మండలాల పరిధిలోని మండలాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మొదలు జిల్లా, రాష్ట్ర స్థాయి ఆఫీస్ బేరర్లను ఈ సమావేశంలో పాల్గొననున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సరళిపై చర్చించడంతో పాటు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం ప్రణాళిక రూపొందించనున్నారు. బీజేపీకి ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో కార్యకర్తల్లో స్తబ్దత నెలకొన్న నేపథ్యంలో వారిని యాక్టివేట్ చేయడమే లక్ష్యంగా బండి సంజయ్ ఈ సమావేశం నిర్వహిస్తున్నారు. అదేవిధంగా పార్లమెంట్ సమావేశాల అనంతరం కరీంనగర్ పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాల వారీగా విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. తద్వారా గ్రామ, మండల స్థాయిలోని కార్యకర్తలందరిని ఎన్నికలకు సమాయత్తం చేసేలా బండి సంజయ్ ఈ సమావేశంలో దిశా నిర్దేశం చేయనున్నారు. అందులో భాగంగానే ఈ నెలఖరులో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని దాదాపు 20 వేల మంది బీజేపీ కార్యకర్తలతో కరీంనగర్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించేందుకు బండి సంజయ్ సిద్ధమవుతున్నారు. పోలింగ్ బూత్ అధ్యక్షుల నుండి పార్లమెంట్ పరిధిలోని ముఖ్య నేతలంతా ఈ సమావేశానికి ఆహ్వానించనున్నారు. అట్లాగే పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న కార్యకర్తలను గుర్తించి వారిని కూడా ఈ సమావేశానికి ఆహ్వానించనున్నారు. అందులో భాగంగా ఒక్కో మండలం నుండి కనీసం వంద మంది కార్యకర్తలను జాబితాను సిద్ధం చేసి వారిని ఆత్మీయ సమావేశానికి ఆహ్వానించనున్నారు. వేలాది మంది కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్నందున అందుకు తగిన వేదికను జిల్లా నేతలు పరిశీలిస్తున్నారు. కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశాల మైదానం ఈ సమావేశానికి తగిన వేదిక అవుతుందని పార్టీ నేతలు భావిస్తున్నారు. రెండు రోజుల్లో ఈ సమావేశ తేదిని, వేదికను ఖరారు చేయనున్నారు.

## కొమురం భీమ్ ఆసిఫాబాద్ జడ్‌పీ చైర్ పర్సన్‌గా కోనేరు కృష్ణారావు

### ఎస్‌టీ మహిళను ఎన్నుకోవాలని ఎన్నికల సంఘానికి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి

### లేకుంటే న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరిక

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌గా కోనేరు కృష్ణారావు బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటి వరకు జడ్‌పీ చైర్ పర్సన్‌గా కొనసాగిన కోవా లక్ష్మి మొన్న జరిగిన ఎన్నికల్లో ఆసిఫాబాద్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన నేపథ్యంలో జడ్‌పీ ఛైర్మన్ పదవికీ రాజీనామా చేశారు. దీంతో వైస్ ఛైర్మన్‌గా ఉన్న కోనేరు కృష్ణారావును చైర్ పర్సన్‌గా నియమించడంతో బాధ్యతలు స్వీకరించారు. అయితే ఆసిఫాబాద్ జడ్‌పీ ఛైర్మన్ పర్సన్‌గా ఎస్‌టీ మహిళలను ఎన్నుకోవాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఏజెన్సీ ఏరియాలో ఎస్టీ(మహిళ)కు రిజర్వు చేయబడ్డ స్థానంలో జనరల్ కేటగిరీకి చెందిన ప్రస్తుత జిల్లా పరిషత్ వైస్‌ఛైర్మన్ కోనేరు కృష్ణారావును తాత్కాలిక ఛైర్మన్‌గా ఎంపిక చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్(ట్విట్టర్) వేదికగా స్పందించారు. ఆదివాసీలకు దక్కిన రాజ్యాంగ హక్కులను ఆధిపత్య వర్గాలు తమ చేతుల్లోకి తీసుకునే ప్రయత్నం ప్రతిచోటా చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎటువంటి కాలయాపన చేయకుండా తక్షణమే ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పదవికి ఎన్నికలు నిర్వహించి మరో ఎస్టీ మహిళను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాజ్యాంగబద్ధంగా, చట్టప్రకారం ప్రభుత్వంపై న్యాయపోరాటానికి సిద్ధమవుతామని ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

# మహాలక్ష్మిపై అవాస్తవ ప్రచారాలు!

### రెవెన్యూ, గ్యాస్ ఏజెన్సీలవద్ద భారీగా పెరిగిన రద్దీ

### ఖరారు కాని నెలకు రూ.2,500, రూ.500కు గ్యాస్

### మార్గదర్శకాల కసరత్తే ప్రారంభం కాలేదంటున్న అధికారులు

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవరుస్తోంది. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేయడం ప్రారంభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీల్లో ఒకటైన మహాలక్ష్మి పథకం అమలుపై గందరగోళం నెలకొంది. రెవెన్యూ కార్యాలయాలు, ఈ సేవా సెంటర్లు, గ్యాస్ ఏజెన్సీల వద్ద భారీగా రద్దీ పెరిగింది. వివిధ సర్టిఫికెట్లు, ఈకెవైసీ కోసం రోజుల తరబడి కాపలకాస్తున్నారు. ఇక కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మేనిఫేస్టోలో పేర్కొన్నట్లుగా మహాలక్ష్మి పథకంలో భాగంగా తమకు నెలకు 2,500 రూపాయలు వస్తాయని మహిళలు ఆశగా ఎదురు చూస్తున్నారు. అయితే ఇదే సమయంలో ఈ పథకానికి 18 నుండి 55 ఏళ్ల లోపు మహిళలు అర్హులని ప్రచారం జరుగుతోంది. అలాగే ఈ పథకం నుండి లబ్ది పొందాలంటే తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలని, బ్యాంకు అకౌంట్ జిరాక్స్, పాస్ పోర్టు సైజు ఫొటో, కరెంట్ బిల్లు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు తప్పనిసరి అని గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. దీంతో చాలా మంది మహిళలు మీ సేవా, బ్యాంకులు, మండల రెవెన్యూ కార్యాలయాల వద్దకు పరుగులు తీస్తున్నారు. కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం ప్రభుత్వ కార్యాలకు క్యూ కడుతున్నారు. అయితే అదంతా తప్పడు ప్రచారమని ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. మహాలక్ష్మి పథకానికి సంబంధించిన విధి విధానాలు ఇంకా ఖరారు కాలేదని చెబుతున్నారు. త్వరలోనే మార్గదర్శకాలు వస్తాయని అంటున్నారు. మరోపక్క 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని కాంగ్రెస్ మరో పథకాన్ని ప్రకటించింది. దీంతో ఈ పథకానికి అర్హులు కావాలంటే ఈ కేవైసీ తప్పనిసరి అని, దీని నమోదుకు చివరి తేదీ ఈ నెలాఖరు అంటూ ప్రచారం జరుగతోంది. దీంతో గ్యాస్ ఏజెన్సీల ముందు జనం బారులు తీరుతున్నారు. దీంతో రోజుల తరబడి గ్యాస్ కంపెనీల ముందు కాళ్లరిగేలా తిరుగుతున్నారు. అయితే అటువంటిది ఏమీ లేదని ఈ అపోహలను నమ్మొద్దని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ కేవైసీ పేరుతో అపోహలు సృష్టించి, వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. కేవైసీ నమోదు ప్రతీ రెండేళ్లకు ఒకసారి జరిగే సాధరణ ప్రక్రియ అని, ఈ విషయాన్ని గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారులకు తెలపాలన్నారు. రూ.500 లకు గ్యాస్ సిలిండెరు సరఫరాపై ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదని, ఈ పథకానికి, కేవైసీ నమోదుకు ఎలాంటి సంబంధం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## జగిత్యాల వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో ఐటీ అధికారుల తనిఖీలు

### సుమారు 300 కోట్ల ట్యాక్స్ గోల్‌మాల్

### కార్యాలయంలో కొనసాగుతున్న తనిఖీలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. అవకతవకలు జరుగుతున్నాయని సమాచారం మేరకు హైదరాబాద్ కరీంనగర్ వాణిజ్య పన్నుల శాఖ విజిలెన్స్ అధికారులు జగిత్యాల వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం చేరుకొని తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తనిఖీలలో వ్యాపారులకు కొత్తగా ఇన్వాయిస్‌లు ఇచ్చే విషయంలో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఆడిటర్ తన అసిస్టెంట్లు నకిలీ ఇన్వాయిసులు వ్యాపారు లకు ఇస్తూ,మెయిల్,ఫోన్ నెంబర్లు మార్పు చేసి ఫేక్ బిల్లులు,రద్దయిన సొసైటీల పేరుతో ఫేక్ బిల్లుల ద్వారా విక్రయాలు అవకతవకలు జరిగినట్లు,డబ్బులు వసూలు చేసినట్లు అధికారులు గుర్తించినట్లు తెలిపారు.ఈ లావాదేవిలు సుమారు 280 నుండి 300 కోట్ల వరకు అవినీతి జరిగినట్లు అధికారులు గుర్తించారు.
అంతే కాకుండా జిల్లాలోని వ్యాపారుల వద్ద నుండి జిఎస్టీ లావాదేవిల విషయంలో డబ్బులు వసూలు చేయడం నకిలీ పత్రాలు సృష్టించడం వాణిజ్య పనుల శాఖలో డబ్బులు చెల్లించకపోవడం ఇది కొంతకాలం నుంచి నడుస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ తనిఖీల్లో వాణిజ్య పన్నుల శాఖ విజిలెన్స్ జాయింట్ కమీషనర్ రవికుమార్,వేణు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఐ లవ్ యూ నాన్న :ఉలిక్కి పడ్డ సభ

**హైదరాబాద్, డిసెంబర్ 14,ప్రభాతవార్త:** తెలంగాణశాసనసభలో కొత్తగా ఎంపికై శాసనసభ్యులచేత గురువారం కూడా ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈనెల 9న ప్రమాణస్వీకారానికి గైర్హజరైన వారిని ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ మళ్లీ పిలిచారు. శనివారం 100 మంది ఎమ్మెల్యేలు ప్రమాణం చేయగా 18మంది వివిధ కారణాల వల్ల గైర్హాజరైనారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు కూడా తొలరోజు ప్రమాణం చేయలేదు. ఈ రోజు మంత్రులతో పాటు శాసనమండలికి రాజీనామాచేసిన వారు కూడా ప్రమాణస్వీకారం చేశారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ప్రమాణం స్వీకారం చేస్తుండగా ఆయన కూతురు ఐలవ్యూనాన్నా అనడంతో సభఉలిక్కి పడింది.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### బిజెపి ఎమ్మెల్యే ఏలేటీ మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 14 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, హామీల అమలు జరిగే వరకు ప్రజల పక్షాన నిలబడతామని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీ సమావేశాలు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రగతిభవన్‌ను స్టడీసర్కిల్‌గా మారుస్తామని హామి ఇచ్చి మరిచారన్నారు. రైతు బంధులో కోత విధించడం సరికాదన్నారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ ప్రొటెం స్పీకర్ అక్బరుద్దిన్ ముందు ప్రమాణం చేయమని ముందే చెప్పామని, ఆ మాటకు కట్టుబడి ఉన్నామన్నారు.

## ఆరు గ్యారెంటీలకు నిధులు ఇటలీ నుంచి తెస్తారా?

### ఫ్లోర్ లీడర్ ఎవరనేది పార్టీ నిర్ణయిస్తుంది: సిఎం రేవంత్‌ను ప్రశ్నించిన రాజాసింగ్

**హైదరాబాద్, డిసెంబరు 14 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఎమ్మెల్యేలు ప్రమాణ చేసిన అనంతరం మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలుకు నిధులు ఎక్కడి నుంచి తెస్తారు? అంటూ సిఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇటలీ నుంచి తెస్తారా? లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నుంచి తెస్తారా? అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వంతో తమ యుద్ధం మొదలైందన్నారు. కాంగ్రెస్, మజ్లీస్ ఒక్కటేనని విమర్శించారు. అక్బరుద్దీన్ ఓవైసి ముందు తాము ఎట్టి పరిస్థితుల్లో ప్రమాణం చేసేది లేదని, ఆ మాటలకు కట్టబడి పూర్తిస్థాయి వచ్చిన తరువాత ప్రమాణం చేసినట్లు తెలిపారు. 15 నిమిషాలు ఆగితే హిందువులను చంపేస్తానని చెప్పి వ్యక్తి నాయకత్వంలో ప్రమాణం చేయమని చెప్పామన్నారు. బిజెపి నుంచి అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఎవరు అనేది పార్టీ నిర్ణయిస్తుందన్నారు. మంచి వ్యక్తికే బాధ్యత అప్పగిస్తుందన్నారు. ఫ్లోర్ లీడర్ ఎవరైనా ఎనిమిది మంది ఎమ్మెల్యేలం కలిసే పని చేస్తామని స్పష్టం చేశారు. తాను ప్రభుత్వాన్ని కూల గొడతానని అనలేదని, ఆ పార్టీ నేతలే అసంతృప్తితో ఉన్నారని వ్యాఖ్యానించారు. పార్టీ ఆదేశిస్తే ఎంపిగా పోటీ చేసేందుకు తాను సిద్దంగా ఉన్నానంటూ తన మనసులో మాటను బయటపెట్టారు.

## రక్తదాన శిబిరాన్నిప ప్రారంభించిన రామ్మూర్తినాయుడు

బొబ్బిలి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

రిటైర్డ్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో ఎస్.ఎస్.ఎస్ డిగ్రీ కళాశాలలో కర్రి సత్యనారాయణ, రామూర్తి ఆధ్వర్యంలో శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాసు విద్యా సంస్థల అధినేత వాసు మాస్టారు, ఎల్.జగన్నాథ, పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



కొత్తవలస, డిసెంబర్ 14 ప్రభాతవార్త

పట్టణంలో ఎస్ఎఫ్ఐ 31వ జిల్లా మహాసభ ఈ నెల 16,17 తేదీల్లో నెల్లిమర్లలో జరగనున్నాయి. వాటిని జయప్రదం చేసేందుకు స్థానిక స్థానికి హాస్టల్ వద్ద పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి హర్ష మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తూ వద్యార్థులు పక్షాన నిరంతరం సమస్యలపైన పోరాడుతుందని దీనిలో భాగంగానే ఈ నెల 16,17 తేదీల్లో జిల్లా మహాసభలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యరకమంలో ఎస్ఎఫ్ మండల కార్యదర్శి చైతన్య, నాయకులు తేజ, గణేష్, విక్రమ్, అరుణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో రోజురోజుకు పెరుగుతున్న చలి తీవ్రత

గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త



ఏజెన్సీ ప్రాంతంలో గత మూడు రోజులుగా రోజురోజుకు చలితీవ్రత పెరుగుతుంది. దీని ఫలితంగా ప్రజలు అనేక ఇక్కట్లు పడుతున్నారు. ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుంచి ప్రారంభమైన చలి ఉదయం 10 గంటల వరకు ప్రజలకు గజగజలాడి స్తుండటంతో ప్రజలు బయటకి రాలేని పరిస్థితి నెలకొంది. ప్రధానంగా ఈ చలికి వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎముకుల కొరికే చలి బారి నుంచి తప్పించుకునేందుకు గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు మంటలు వేసుకుంటన్నారు. చలి కారణంగా ఉద్యోగులు, విద్యార్థులు రైతులు వ్యాపారులు కార్మికులకు తమ విధులు నిర్వహించేందుకు ఆటంకంగా మారింది. ఒకేసారి చలి తీవ్రత పెరగడంతో ప్రజలు తట్టుకోలేని పరిస్థితి నెలకొంది.

## పాఠశాలల్లో ప్రకృతి వ్యవసాయం భావితరాలకు ఆరోగ్యదాయకం

గరుగుబిల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



తోటపల్లి జట్టుట్రస్టులో నిర్వహిస్తున్న బడి నుంచి పొలంబడి పాఠ్యాంశాల రూపకల్పన కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ ప్రకృతి వ్యవసాయం– వ్యాపార అవకాశాలు అనే అంశంపై పరిశోధన నిమిత్తం డిల ఈల నుంచి వచ్చిన పరిశోధకుడు అనూర్‌కుమార్ పాల్గొని పాఠ్యాంశాల్లో ప్రకృతి వ్యవసాయ పాఠాలు జోటించేందుకు రైతు సాధికార సంస్థ తరపున రాష్ట్రసీనియర్ కన్సల్టెంట్ డాక్టర డి. పారినాయుడు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. వ్యవసాయ రసానాలతో కలుషితం అవడంతో పాటు నిరాదరణకు గురవుతున్న ప్రస్తుత తరుణంలో పౌరులకు వ్యవసాయం పట్ల గౌరవం, బాద్యత కల్పించేందుకు ఈ పాఠ్యాంశాలు దోహదపడతాయనా్రు. ఈ క్యాక్రమంలో డీపీఎం షణ్ముఖరాజు, కన్సల్టెంట్ తుంబలి శివాజి, జట్టు ట్రస్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రహరాజ్, ట్రాన్సేటర్ పూజిత తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్ సబ్ డివిజన్ ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి

గరుగుబిల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



గరుగుబిల్లి మండల కేంద్రంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ సబ్‌డివిజన్ ఏర్పాటుకు రంగం సిద్దమైంది. గరుగుబిల్లిలో ఏర్పాటు చేయనున్న పిఆర్ ఇంజనీరింగ్ సబ్ డివిజన్‌లో కొమరాడ మండలంను కలుపుతూ సబ్ డివిజన్‌ను ఏర్పాటు చేశారు. కురుపాం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం సబ్ డివిజన్లో ఉన్న గరగుబిల్లి మండలానికి సంబందించి పనులు నిమిత్తం కురుపాం వెళ్ళేందుకు దూరమైనందువల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం మండల పరిషత్ అధ్యక్షుడు ఉరిటి రామారావు ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడుల మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి దృష్టికి తీసుకెళ్ళారు. ఈ మేరకు ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి ఇంజనీరింగ్ పనుల నిమిత్తం వెళ్ళేవారు ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో గరుగుబిల్లి మండలలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం సబ్‌డివిజన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ ఇంజనీరింగ్‌శాఖ ఉన్నతాధికారులకు ఇటీవల తెలియజేశారు. దీంతో సంబంధిత ఇంజనీరింగ్‌శాఖ ఉన్నతాధికారులు గరుగుబిల్లిలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ భాగం సబ్‌డివిజన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయాణ్ని ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి తెలియజేశారు. పిఆ.ర్ సబ్‌డివిజన్‌ను గరుగుబిల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి కృషి చేసిన నేపథ్యంలో ఎంపిపి రామారావు, జిల్లాపరిషత్ వైస్ చైర్మ్ బాపూజీనాయుడు, తదితర ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా త్వరలోనే ఇంజనీరింగ్ సబ్‌డివిజన్ కార్యాలయం ప్రారంభమవుతుందని ఎంపిపి రామారావు, జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడులు విలేకర్లకు తెలిపారు.



## అన్ని అంగన్వాడీలను వెంటనే తెరిపించాలి

విజయనగరం అర్బన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త

గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సచివాలయ సిబ్బందికి తాత్కాలికంగా బాధ్యతలు అప్పగించామని డిఆర్ఒ ఎస్.బి. అనిత పేర్కొన్నారు. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు కూడా బాధ్యతలు అప్పగించినట్లు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని ఆమె తెలిపారు. రాష్ట్రంలో అంగన్వాడీ కార్యకర్తలు, సమ్మెలోకి వెళ్ళి నందుకు అంగన్వాడీ ద్వారా పౌష్టికాహారం పొందుతున్న పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న ఆహారాన్ని అంతరాయం కలగకుండా చూసేందుకు వాటిని వెంటనే తెప్పించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు సిడిపిఒలు, జిల్లా అధికారులతో కలెక్టర గురువారం టెలీ కాన్పరెన్ స్ నిర్వహించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల తాళాలను సిడిపిఒ ఆధ్వర్యంలో గురువారం నాడే స్వాదీనం చేసుకోవాలన్నారు. గ్రామ, సచివాలయాల్లో పని చేసే సంక్షేమ కార్యదర్శులు మహిళ పోలీసులు, విఆర్ఒలు సచివాలయ బాధ్యతలను అప్పగించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నుంచి అంగన్వాడీ కేంద్రాలు ఉదయం 9గంటలకు తెరవాలని పిల్లలను ఆయా కేంద్రాలకు రప్పించాలన్నారు. వ్యవసాయ, విద్యుత్, పశుసంవర్ధకశాఖ ఎ.ఎన్.ఎం వంటి సిబ్బందికి బాధ్యతలు అప్పగించరాదన్నారు. గురువారం 11 గంటలలోగా ఏ అంగన్వాడీ బాధ్యతలు అప్పగించింది పేర్కొంటున్నట్లు ఆమె తెలిపారు. ఈ టెలికాన్పరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జడ్పీసీఇఒ రాజకుమార్, డిఆర్‌డిఎ ప్రాజెక్టు అధికారి కల్యాణ చక్రవర్తి పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంద్రా క్రీడా పోటీలు వాయిదా

విజయనగరం అర్బన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త

తుఫాన్ నష్టాలపై అంచనా వేసే కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో 15వ తేదీ నుంచి ప్రారంభం కావాల్సిన ఆడుదాం ఆంద్రా పోటీలు వాయిదా వేసినట్లు సెట్విజ్ సీఈఓ రామ్‌గోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమం మళ్ళీ ఎప్పుడు జరిగేది రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తుందని గ్రామస్థాయి నుంచి జరగాల్సిన పోటీలు నిలుపుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ విషయాన్ని అందరికీ తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు.

## విఆర్ఎలకు పే స్కేల్ అమలు చేయాలి



విజయనగరం అర్బన్ డిసెంబర్ 14 ప్రభాతార్త

విఆర్ఎలకు తెలంగాణ రాష్ట్రంలాగే పేస్కేల్ అమలు చేయాలని కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని నామినీలను రెగ్యులర్ విఆర్ఒలుగా గుర్తించాలని అర్హులకు నాలుగోతరగతి ఉద్యోగాలను ప్రమోషన్ ఇవ్వాలని టిఎ,డిఎ రద్దు ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని కోరుతూ గ్రామ రెవెన్యూ సహాయక సంఘం విజయనగరం మండల కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామికి వినతి అందజేసినట్లు యూనియన్ అధ్యక్షుడు కె.గురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే ఈ డిమాండ్ల సాధనకు ఆందోళన బాట పట్టాల్సి వస్తోందన్నారు. సన్యాసినాయుడు, అప్పారావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వైర్ తగిలి వ్యక్తి మృతి

పాచిపెంట, డిసెంబర్ 14 ప్రభాతవార్త

ప్రమాదవశాత్తూ పొలం పనుల్లో భాగంగా చీడపీడల నివారించేందుకు క్రిమిసంహారక మందు చల్లేందుకు వెళుతుండగా పొలంలో విద్యుత్ వైర్ కాలికి తగలడంతో విద్యుత్ షార్ట్‌సరూ ్యట్ అయి వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారం మండలంలో కొటికిపెంట, పంచాయతీ పరిధిలోగల కొత్తవలస గ్రామానికి చెంఇన గుడి రామకృష్ణ (50) బుధవారం పొలంలో మందు కొట్టేందుకు వెళ్ళాడు. ఈ క్రమంలో విద్యుత్ వైరు కాలికి తగిలి విద్యుత్ షాక్‌కు గురై ఘటనా స్థలంలో మృతి చెందాడు. మృతుడికి భార్య ఆదిలోఇ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ నారాయణరావు తెలిపారు.

## అంగన్వాడీ సిబ్బంది సమ్మెకు యుటిఎఫ్ సంఘీభావం



గరివిడి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

తమ సమస్యలు పరిష్కారం కోరుతూ అంగన్వాడీ సిబ్బంది గత మూడు రోజులుగా చేస్తున్న సమ్మెకు గరివిడి మండల యుటిఎఫ్ నాయకులు సంఘీభావం తెలిపారు. గురువారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.సత్యశ్రీనివాస్, డి.రాము, గరివిడి మండల నాయకులు సూరి శ్రీను, మీసాల రవికుమార్, గరివిడి తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో అంగన్వాడీ సిబ్బంది నిరసన శిబిరం వద్దకు చేరుకుని సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు. బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి చిన వెంకట అప్పలనాయుడు వ్యాఖ్యాలను వీరుతప్పుబట్టారు. బలిసి అంగన్వాడీ సిబ్బంది సమ్మెకు ఉపక్రమించారని వ్యాఖ్యనించడం బాధాకరమని పేర్కొన్నారు. వాఖ్యలు వెనుక్కి తీసుకోవాలని వారు కోరారు. అంగన్వాడీ సిబ్బంది న్యాయపరమైన కోర్కెలు తీర్చాలని వారు డిమాండ్ చేశారు. కాగా గరివిడి మండల తెలుగుదేశం నాయకులు పైల బలరాం, యజ్జిపురపు సత్యం, తూట శ్రీను, శీరపు శ్రీను తదితరులు నిరసన దీక్ష శిబిరంలో పాల్గొని అంగన్వాడీ కార్యకర్తలు సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు వరలక్ష్మి, సిటు నేత అంబళ్ళ గౌరునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మూడవ రోజు కొనసాగుతున్న అంగన్వాడీ దర్నా



పాచిపెంట, డిసెంబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రమైన పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఆవరణలో అంగన్వాడీ కార్యకర్తల మూడవ రోజు దర్నా కార్యక్రమం సిఐటియు ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నారు. దీర్ఘకాలికంగా అంగన్వాడీ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించి నందుకై అంగన్వాడీ కార్యకర్తలు రోడ్డెక్కారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని అంగన్వాడీ కార్యకర్త నాయకులు, సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు, టి.ప్రభావతిలు అన్నారు. చాలీచాలని జీతాలతో పోషిస్తున్నామని హామీలు ఇచ్చిన హామీలను తమకు రావాల్సిన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లింపు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని దీనికి నిరసనగా రాష్ట్ర సిఐటియు కమిటీ ఆదేశాల మేరకు ఈ దర్నా కార ్యక్రమం నిర్వహిస్తున్న తెలిపారు.

## రాయితీపై సూక్ష్మ సేద్యం పరికరాలు సద్వినియోగం చేసుకోవాలి

గుర్ల, డిసెంబర్ 14 ప్రభాతవార్త



వనరులు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో బిందు, తుంపర సేద్యం విధానాలను అమలు చేస్తున్నామని సన్న, చిన్నకారు రైతులు సద్వినియోగం చేసుకోవాలని మైక్రో ఇరిగేషన్ జిల్లా సంచాలకులు లక్ష్మీనారాయణ తెలిపారు. మండలంలోని పాలవలస గ్రామంలో రైతులకు అందించిన పైపులను గురువారం ఆయన పరిశీలించారు. సూక్ష్మ, సేద్యం విధానంలో భాగంగా రైతులకు 55 శాతం 90 శాతం రాయితీపై పైపులు అందిస్తామన్నారు. కావాల్సిన రైతులు రైతు భరోసా కేంద్రాల దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, అగ్రికల్చర్ అసిస్టెంట్ బి.సంగమేష్ తదితరులు ఉన్నారు.

## గృహ నిర్మాణంలో పార్వతీపురం మన్యం జిల్లా ఉత్తమ జిల్లా

పార్వతీపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త




పేదలందరికీ ఇళ్ల నిర్మాణంలో పార్వతీపురం మన్యం జిల్లా ఉత్తమ జిల్లాగా నిలిచింది. గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రదాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్పరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్పరెన్స్‌లో గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ గృహ నిర్మాణంపై వివరిస్తూ పార్వతీపురం మన్యం జిల్లా గృహ నిర్మాణంలో మొదటి నుంచి ఉత్తమ జిల్లాగా కొనసాగుతుందన్నారు. ప్రదానమంత్రి జనమాస్ పథకం కింద పివిటిజిలకు ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇళ్లు లేకుండా ఉన్న వారిని గుర్తించి ప్రతిపాదనలను డిసెంబర్ 15వ తేదీ నుంచి సమర్పించాలని ఆయన పేర్కొనా్రు. ఈ వీడియో కాన్పరెన్ స్‌లో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు గొంప వితరణ



వేపాడ, డిసెంబర్ 14 ప్రభాతవార్త

మంలంలోని దబ్బిరాజేపేట అగ్ని బాధితులకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ, మండల టీడీపీ అద్యక్షుడు గొంప వెంకటరావు ఆర్థిక సాయం అందించి వారి ఉదారతను చాటుకున్నారు. బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో కండిపల్లి దేముడు, అప్పలరాజుకు చెంఇన రెండు గేదెలు, ఒక పడ్డ లేక దూడకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే నాలుగు గడ్డి వాములు దగ్ధమయ్యాయి. ఆ మేరకు బాధితులను తక్షణమే ఆదుకోవాలని ఆశయంతో సకాలంలో టీడీపీ నేతలు స్పందించి సుమారు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు దేశం నేతలు తెలిపారు .ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బాధితులకు ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు గుమ్మడి భారతి, సేనాపతి గణేష్, గొర్లె నాగరాజు, చిరికి రమణ, మంచిన అప్పలసూరి, వై.సూర్యం, డి.ఆర్.పేట గ్రామ కమిటీ అద్యక్షుడు తాడి కృష్ణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగింది : ఎమ్మెల్యే



శృంగవరపుకోట, డిసెంబర్ 14 ప్రభాతవార్త

సీఎం జగన్ పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి మేలు జరిగిందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఎస్.కోట ఎరుకమ్మ పేరంటాలు కల్యాణ మండపంలో జగనన్న సంపూర్ణ భూ హక్కు పథకం కింద పేదలకు పట్టా పాసుపుస్తకాలు అడంగల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం పేదల భూములకు హక్కుల కల్పించడంలో అన్యాయం చేశారని అంతేకాకుండా ఆ పార్టీ నాయకులు పేదల భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం వైసిపి ప్రభుత్వంలో పేదల భూములకు సంపూర్ణ భూహక్కు కల్పించడతో పాటు శాశ్వతంగా పట్టాలు కూడా అందజేస్తున్నామని తెలిపారు. గురువారం రాష్ట్రంలో సీఎం జగన్ సుపరిపాలన అందించండంతో పాటు అన్ని వర్గాలు ప్రజలకు సమానంగా సంపూర్ణమైన సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. అలాగే సీఎం జగన్ అన్ని వర్గాల వారికి సమ న్యాయాన్ని అందిస్తూ దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ప్రగతి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. అనంతరం మంలంలోని బొడ్డవరలో ఎమెల్యే కడుబండి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. అలాగే గ్రామంలో ఏరాపటు చేసిన వైసిపి జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో డిసీసీబీ చైర్మన్ వేచలపు చినరామునాయుడు, రాష్ట్ర డైరెక్టర్ వాకాడ రాంబాబు, ఎ.ఎం.సి చైర్మన్ మూకల కస్తూరి, ఎస్.కోట కొత్తవలస, జామి, వేపాడ, లక్కవరపుకోట మండలాల ఎంపిపి, జడ్పీటీసీలు, వైస్ ఎంపిపిలు, వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు, తహశీల్దార్ సర్పంచ్, ఎంపిటిసిలు, జెసిఎస్ కన్వీనర్లు, వైసిపి నాయకులు కొట్టాం చంద్రరావు, ఎం.వెంకటరమణ, పలువురు కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు భూహక్కు దారులు పాల్గొన్నారు.

## చిన్న పిల్లలతో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి



పార్వతీపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త

చలికాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు వల్ల చిన్న పిల్లలు రోగాల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని అందువల్ల చిన్న పిల్లల ఆరోగ్య పంట్ల జాగ్రత్తగా ఉండాలని చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ వాసుదేవరావు అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు వచ్చి ఉన్నట్టుండి చల్లబడటం, తేలికపాటి వానలు కురవడంతో జలుబు, దగ్గు, జ్వరం, ఒంటి నొప్పులు వంటి లక్షణాలతో పిల్లలలో రోగాలు ప్రారంభమవుతాయని, మఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణులు, శ్వాస సంబంధిత వ్యాధిగ్రస్తులు శీతాకాలంలో వచ్చే సీజనల్స్‌తో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. శీతాకాలం వచ్చిందంటే చాలు సీజనల్ వ్యాధులు చుట్టుముడతాయి. పిల్లలే కాదు వయస్సుపైడిన వారు కూడా శీతాకాలంలో మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ఈ సీజన్లో గొంతునొప్పి, ఫ్లూ న్యూమోనియా, కడుపునొప్పి, తీవ్రమైన చెవి ఇన్ఫెక్షన్, చర్మ సమస్యలు, అస్తమా వంటి అనారోగ్య సమస్యలు తరుచుగా వస్తుంటాయి. అందువల్ల తల్లులు, పిల్లలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే వారికి పోషకాలు ఎక్కువగా ఉండే తీసుకోవాలన్నారు. వీలైనంత వరకు హైడ్రేటెడ్‌గా ఉండటం అవసరం, జ్వరం వస్తే అవసరమైన మందులు వేసుకోవాలని, వీటిలో పాటు అల్లం, వెల్లుల్లిని మీ ఆహారంలో చేర్చుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలన్నారు. అలాగే అధిక బరువును నియంత్రించుకోవాలన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## పాలకులుగా కాదు...సేవకులుగా ఉంటాం..!

### జనసేన నాయకురాలు లోకం మాధవి

విజయనగరం, డిసెంబర్ 14 ప్రభాతవార్త ప్రతినిధి




నెల్లిమర్ల ప్రాంతం అభివృద్ధిలో మమేకమవ్వాలనే ఆశ, ఆకాంక్షతోటే రాజకీయాల్లోకి వచ్చామని జనసేన నాయకులు లోకం మాధవి, లోకం ప్రసాద్ చెప్పారు. జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయాలు ఎంతో గొప్పవని, ఆయన స్ఫూర్తితోటే రాజకీయాల్లోకి వచ్చి ఆయన వెంట నడుస్తున్నామని పేర్కొన్నారు. గురువారం భోగాపురంలోని జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రైతును రాజుగా చూడాలనేది, మహిళలకు ఆర్థిక సాధికారిత చేకూర్చడంతో పాటు యువతకు బంగారు భవిష్యత్తు కల్పించడం తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కారణంగా గత మూడు దశాబ్దాలుగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. గత ఐదేళ్ళుగా రాష్ట్రం ఎంతో వెనుకబడిపోయిందని, వనరులున్నా అభివృద్ధి చెందలేదని, చెందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంత సేపూ ఏ అవకాశం ద్వారా ఎంత సొమ్ము చేసుకుందామనే ఆలోచనే తప్పించి మన ప్రాంతాన్ని అభివృద్ధి చేద్దామనే చిత్తశుద్ధి నాయకుల్లో కనిపించడం లేదని వాపోయారు. నాయకులు గమ్యం తెలియకుండా రాజకీయ ప్రస్థానం కొనసాగించడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. నెల్లిమర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంతో పాటు విజయనగరాన్ని ఒక మెట్రో నగరంగా చూడాలనేది, చెయ్యాలనేది తమ సంకల్పంలో ఒక భాగమన్నారు. సంపద సృష్టించడంతో పాటు ఆ సంపద ప్రజలకు చెందాలనేది తమ విజన్ అన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కలిసి అడుగులు వేస్తున్న వేళ తమ కల సాకారమవుతుందన్న ఆశాభావాన్ని ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. టీడీపీ–జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోపు ఒక ఐటీ పార్కును తీసుకురావడం, అనంతరం మరో ఐటీ పార్కును ఈ ప్రాంతానికి తీసుకురావడం తద్వారా యువతకు పది వేల ఉద్యోగాలు కల్పించడం తమ లక్ష్యమన్నారు. తాము రాజకీయాల్లో పాలకులుగా కాదని, సేవకులుగా ఉంటామని స్పష్టం చేశారు.

## వడ్డే పోలమాంబను దర్శించుకున్న సిరిసహస్ర



విజయనగరం అర్బన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త

విజయనగరం స్థానిక లంకాపట్నంలో నెలకొని ఉన్న వడ్డే పోలమాంబ అమ్మవారి ఉత్సవంలో జిల్లా పరిషత్ చైర్మన్ వైఎస్సార్ సిపి జిల్లా అధ్యక్షుడు కుమార్తె చిన్నశ్రీను సోల్జర్స్ సిరిసహస్ర ఉత్సవంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆమె ఉత్సవాల ఘటాలను ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని స్థానిక భక్తులతో కలిసి వడ్డే పోలమాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. స్థానిక లంకాపట్నం ప్రజలు సిరిసహస్ర మేళతాళాలతో పూలమాలలతో బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ప్రజలకు సకల శుభాలు, ఆయురోగ్యాలు కలగాలని వడ్డేపోలమాంబకు ప్రత్యేక పూజలు నిర్వహించారు స్థానిక మహిళలతో పాటు దళిత సంఘాల నాయకులు, తోటవాసు, సోము అప్పారావు, మజ్జి ప్రసాద్ పాల్గొన్నారు.

## యువగళం ముగింపును జయప్రధం చేయండి

బొబ్బిలి, డిసెంబర్14ప్రభాతవార్త



బోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో నిర్వహించనున్న యువగళం పాదయాత్ర ముగింపు సమావేశంను జయప్రదం చేయాలని మాజీ మంత్రి అమర్‌నాధ రెడ్డి కార్యకర్తలను నాయకులను కోరారు. బొబ్బిలి కోటలో మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మంనాయుడు అద్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ముఖ్యఅతిదిగా విచ్చేసిన పరిశీలకులు అమర్‌నాద్ రెడ్డి మాట్లాడుతూ యువగళవ పాదయాత్ర ముగింపు కార్యక్రమం విజయవంతం కావాలని ఆయన కోరారు. ఋనపసేఖరణ చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి కిమిడి నాగార్జున, అల్లాడ బాస్కరరావు, బొబ్బిలి పట్టణ, మండలపార్టీ నాయకులకు ఆయన దిశ నిర్దేశం చేసారు.


పబ్లిక్ నోటీసు

**ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటి లిమిటెడ్**

(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమసంస్థ యొక్క అనుబంధ సంస్థ)

రి. నెం ABC – CS/006/2015

HO : ABCCS, Endowments Commissionerate Campus, Gollapudi, Vijayawada-521225, Phone: 0866-6650307.

BO: ABCCS: # 8-25-9, Sainagar, Thotapalem, Vizianagaram-535002, Ph: 08922-228822.

ఈ ప్రకటనలోని వారి తాలుకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్థిపై సొసైటి నందు తనఖా పెట్టి సొసైటి నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్థి తనఖా పై సొసైటి వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిస్టర్ పోస్టు విత్ ఏక్ నాలెడ్జ్ మెంట్ ద్వారా మా బ్యాంకు కు తెలియ పరచవలసినదిగా కోరుచున్నాము.

| Sl.No | Applicant Name & Present Address | Description of the Mortgaged Property |
|---|---|---|
| 1 | Sri TATA SOMA SEKHAR RAO<br>Gl no : 69480<br>S/o LATE TATA THRINADHA MURTHY,<br>#18-4-12,PANEERU VARI STREET,<br>VIZIANAGARAM-535002<br>Ph No:9573336075/9440283011 | The property which is an extent of 2/3rd undivided and unspecified site of 83.33 Sq.yards out of 125 Sq.yards of house site along with RCC roofed First and Second Floor residential building, R.S.NO:135,136, Old Door No: 18-4-12 , Present Door No : 18-4-13, Asst No: 1093009045, Ward No:18, Situated at kaspa East Ward, Panneruvari Street, Vizianagaram, Vizianagaram District. Value: Rs. 76.30Lakhs. |
| VIZIANAGARAM<br>Date: 13.12.2023 | | Branch Manager<br>M V N MURTY<br>Cell: 9281029462/8555833588 |

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

చిన్నవీధి బ్రాంచ్, చిన్న వీధి, విజయనగరం.

ఫోన్ : 99789 01577

**ఋణగ్రహీత కొరకు నోటీసు**

(SARFAESI ACT, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (2) క్రింద)

**ఋణగ్రహీత : శ్రీ దుంగ సంతోష్ కుమార్, తండ్రి. జయరామ్,** ఫ్లాట్ నెం.401, కార్తికేయ హైట్స్, ఎస్‌పి ఆఫీస్ దగ్గర, విజయనగరం, ఆంధ్రప్రదేశ్–535002.

**విషయము : మా బ్యాంక్ ఆఫ్ బరోడా, చిన్న వీధి బ్రాంచ్, విజయనగరం నుండి మంజూరు చేయబడిన టెర్మ్ లోన్ (బ్యాంక్ హోమ్ లోన్ ఖాతా నెం.75680600001001, పరిధి : రూ.12,00,000/-**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్–3 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.05.12.2023** న మీకు తిరుగు రశీదులతో కూడిన **డిమాండ్ నోటీసు** మీచే పొందుపరచబడిన చిరునామాకు జారీచేయడమైనది. మీరు చిరునామాలో లేనందున తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు వచ్చినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.28.02.2023** నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్.పి.ఎ) పరిగణించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు బకాయి మొత్తము **రూ.2,54,588/– పై ప్లస్ జమకూడని వడ్డీ రూ.7,284.20 పై ప్లస్ వర్తించని వడ్డీ రూ.20,610.02** పై ప్లస్ **తేది.04.12.2023** నుండి వడ్డీతో పాటు చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలతో మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకము, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) ద్వారా బదిలీ చేయుట నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు**

విజయనగరం జిల్లా, విజయనగరం ఎస్ఆర్ఓ, విజయనగరం 1 బిట్, తోటపాలెం ఏరియా, నాయుడు కాలనీ, ప్లాట్ నెం.33 మరియు 36, డోర్ నెం.8–31–42 లేన్, సర్వే నెం.89/14 భాగం ప్రకారం 782 చ॥గ॥లు విస్తీర్ణంలోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న 37.23 చ॥గ॥లులోని ఆనంద్ రెసిడెన్సీ, గ్రౌండ్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం.జి–1 అన్ని హక్కులు, ఉపకరణాలు, ఇక్కడ లేదా క్రింద లేదా పైన ఉపరితలంతో కలదు. **హద్దులు : ఉత్తరం** : రోడ్డు, **దక్షిణం** : ఫ్లాట్ నెం.37 భాగం, **తూర్పు** : ఫ్లాట్ నెం.34, 35 మరియు 39 భాగం, **పడమర** : కరణం వాసుదేవ రావు మరియు ఇతరులకు చెందిన మిగిలిన స్థలం.

**తేది : 14.12.2023**
**ప్రదేశం : విజయనగరం**

**సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
**బ్యాంక్ ఆఫ్ బరోడా**

emptyy file:Layout 1 1/1/02 6:49 AM Page 1



# సలార్ సీజ్ ఫైర్ నుంచి సూరీడే.. రిలీజ్

పాన్ఇండియా స్టార్ హీరో ప్రభాస్ టైటిల్ పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ యాక్షన్‌థ్రిల్లర్‌సలార్ పార్ట్1 సీజ్‌ఫైర్.. ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..రీసెంట్‌గా విడుదలైన సలార్ పార్ట్1 సీజ్‌ఫైర్ ట్రైలర్ సోషల్‌మీడియాను షేక్ చేస్తూ సరికొత్త రికార్డులను క్రియే ట్ చేసింది. దీంతో సినిమాపై అంచనాలు భారీగా ఏర్పడ్డాయి.. ఇపుడు దీన్ని మరో మెట్టు పెంచేలా ఈచిత్రం నుంచి సూరీడే.. అనే లిరికల్ సాంగ్‌ను తాజాగా విడుదల చేశారు. లిరిక్స్ హృదయాన్ని హత్తుకు నేలా చేశాయి.. ఒకే ఆత్మ అనేలా ఉండే ఇద్దరు స్నేహి తులు గురించి ఈ పాట చెప్పింది., రవి బస్రూర్ సంగీ తం అందించారు.. మంచి ఎమోషనల్‌కంటెంట్‌గా ఉంటుం దని తెలుస్తోంది.. సెన్సార్ పూర్తిచేసుకని ఎ సర్టిఫికెట్ అందుకుంది . డిసెంబర్ 22న హోంబలే సంస్థ ఇపుడు ఆడియెన్స్‌కు అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని ఇచ్చేందుకు రెడీగా ఉంది. పృథ్వీరాజ్ సుకుమా రన్, శ్రుతిహాసన్, జగపతిబాబు కన్పించనున్నారు.



# 'టెనెంట్' ట్రైలర్ రిలీజ్

పొలిమేర 2 వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత సత్యం రాజేష్ హీరోగా చేస్తున్న చిత్రం టెనెంట్... మేఘా చౌదరి హీరోయిన్. వై.యుగంధర్ దర్శకత్వంలో రూపొందుతోంది.. ఈచిత్రంలో ఎస్తేర్ ఓ ముఖ్యపాత్రలో కన్పించనుంది.. మహాతేజ క్రియేషన్స్ పతాకంపై మోగుల్ల చంద్రశేఖర్‌రెడ్డి నిర్మిస్తున్నారు.. ఈచిత్రం ట్రైలర్ విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు.. ప్రముఖ నిరానమత సాహు గారపాటి, దర్శకుడు శివనిర్వాణ, హీరో సుడిగాలి సుధీర్ ట్రైలర్‌ను



విడుదల చేశారు.. శివ నిర్వాణ మాట్లాడుతూ, ఇండస్ట్రీలో నిజాయితీని నమ్ముకుని కష్టపడి పనిచేస్తే సక్సెస్ తప్పకుండా వస్తుందన్నారు.. అందుకు నిదర్శనం సత్యం రాజేష్, సుడిగాలి సుధీరే అని అన్నారు. ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. హీరో సత్యం రాజేష్ మాట్లాడుతూ, కథ, దర్శకుడు కథను చెప్పిన విధానం ఎంతోనచ్చిందన్నారు.అన్ని ఎమోషన్స్ ఉన్నాయన్నారు. ఆ ఎమోషన్ అందరికీ కనెక్ట్ అవుతుందన్నారు. నిర్మాత సినిమాను ఎక్కడా కాంప్రమైజ్‌కాకుండా నిర్మించారని తెలిపారు. అందరూ చూసి ఎంజాయ్ చేసేలా ఉంటుందన్నారు. దర్శకుడు ఎంతోప్రతిభతో తెరకెక్కించారని అన్నారు.అందరూ సొంత సినిమాగా భావించి సపోర్ట్‌చేశారన్నారు.




# 'డంకీ' ఫస్ట్‌షో.. చూసేందుకు పూనేకు అభిమానులు...

షారూక్ ఖాన్ తాజా చిత్రం డంకీ... కోసం అభిమానులు ఎంతో వెయిట్ చేస్తున్నారు. సినిమా అనౌన్స్‌మెంట్ రోజు నుంచి సినిమాపై అంచనాలు భారీగా ఏర్పడ్డాయి.. డంకీ డ్రాప్ అంటూ సినిమా పాటలు , ట్రైలర్, వీడియోతో రోజురోజుకీ ఈ అంచనాలు ఒక్కోమెట్టు పెరుగుతూ వచ్చాయి. వివిధ దేశాల్లో షారూక్ అభిమానులు తన అభిమానాన్ని చాటుకుంటూ వస్తున్నారు. ఈక్రమంలో కొందరు అభిమానులు విదేశాల నుంచి ఇండియాకు డంకీ సినిమా ఫస్ట్‌డే ఫస్ట్‌షోను ఎస్‌ఆర్‌కె పూనే టీమ్‌తో కలిసిచూడటానికి రావటం విశేషం..డంకీ సినిమా కోసం అభిమానులు ఎంత ఆత్రతగా వెయిట్ చేస్తున్నారో అర్థమవుతోంది.. ఇలాంటి అభిమానులు అందర ఒకచోటకు చేరి కథను ఆస్వాదించానికి డండీ రూపంలో చక్కటి అవకాశం ఏర్పడింది. ఎస్‌ఆర్‌కె పూనే టీమ్‌తో కలిసి 100 మంది ఫారిన్‌ఫ్యాన్స్ ఇండియా వచ్చి డంకీ ఫస్ట్‌డే ఫస్ట్‌షోను చూడబోతున్నారని మేకర్స్ తెలిపారు.



# గ్యాంగ్‌స్టర్ ఫిల్మ్‌గా 'రాక్షస రాజా'

పవర్‌హౌస్ యాక్టర్‌రానా, క్రియేటివ్ డైరెక్టర్ తేజ కాంబినేషన్‌లోవచ్చిన నేనే రాజునేనే మంత్రి ..బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత రాక్షస రాజా తో మరోసారి ప్రేక్షకులను అలరించటానికి సిద్ధంగాఉన్నారు.. గ్రిప్పింగ్ కథనం, పవర్‌ఫుల్ పెర్ఫామెనన్సలతో గొప్ప ప్రశంసలు పొందిన ఈ పవర్‌ఫుల్ కాంబో రీయూనియన్ కోసం అభిమానులు వెయిట్ చేస్తున్నారు. క్రిటిక్స్ ఆసక్తిగా ఎదురుచూశారు. వారి అంచనాలకు తగ్గట్టుగా ఈచిత్రం క్రైమ్ వరల్డ్‌ని ఎక్స్‌ప్లోర్ చేస్తూ ఇంటెన్స్



ఎమోషన్స్, ఫ్యామిలీ డ్రామా అద్భుతమైన సమ్మేళనం ఉండబోతోందని యూనిట్ ప్రామిస్ చేసింది.. రానా పుట్టినరోజు సందర్భంగా ఈ టైటిల్‌ను పవర్‌ఫుల్ పోస్టర్ ద్వారా అనౌన్స్‌చేశారు. ఇందులో రానా తన భుజంపై భారీ తుపాకీని పట్టుకుని మరోభుజంపై బుల్లెట్లతో కన్పించారు.. విభూది తిలకం ధరించి నోటిలో సిగార్‌తో వైల్డ్‌గాకన్పించారాయన. ఈచిత్రం తెలుగు సినిమా పరిశ్రమలో కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేయటానికి సిద్ధంగాఉందని తెలిపారు. త్వరలోమరిన్ని వివరాలను వెల్లడించనున్నారు.

# అడివి శేష్ యాక్షన్ డ్రామా ఫస్ట్ క్యారెక్టర్ పోస్టర్

అడివి శేష్, శ్రుతిహాసన్ మెగాపాన్ ఇండియా యాక్షన్ డ్రామా నుంచిమేకర్స్ గురువారం సెన్సేషనల్ ఫస్ట్‌ఇమేజ్‌ను విడుదల చేశారు.. ఈసినిమా టైటిల్ అడివి శేష్ గ్లిప్పింగ్ క్యారెక్టర్ రివీల్ పోస్టర్‌తో డిసెంబర్18న విడుదల కానుంది... ఫస్ట్‌ఇమేజ్‌లో తీక్షణమైన చూపులతో, ముఖాన్ని బ్లాక్ స్కార్ఫ్‌తో కప్పుకుని చాలా ఇంటెన్స్‌లుక్‌లో అడివి శేష్ కన్పించారు. ఆయన కుడి చెవిలో బంగారుపోగులు, అతని నుదిటిని కప్పిఉన్న లాంగ్ లాక్స్ లుక్‌కు స్టైల్, స్వాగ్‌ని జోడించాయి. ఈచిత్రంలో హీరోయిన్ శ్రుతిహాసన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో అడివి శేష్‌ఫస్ట్‌లుక్ చిత్రాన్ని పోస్ట్ చేశారు.. అడివి శేష్ 2022 లో చేసిన మేజర్ ఉన్నికృష్ణన్ బయోపిక్ మేజర్ బ్లాక్‌బస్టర్ విజయంతో దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నారు.. ఇపుడు చేస్తున్న మెగా ప్రాజెక్టు అడివి శేష్‌కు రెండో స్ట్రయిట్ హిందీ మూవీ కానుంది.. హిందీ, తెలుగు భాషల్లో చిత్రీకరిస్తున్నారు. ప్రతి భాష సంస్కృతిని బట్టి దీన్ని విభిన్నంగా ట్రీట్ చేస్తున్నామని తెలిపారు. మరిన్ని వివరాలు త్వరలో జేస్తామన్నారు.



# సాయితేజ్‌కు గోల్డెన్ ఇయర్...

మెగా సుప్రీమ్‌హీరో సాయితేజ్,సంయుక్త మీనన్ హీరోహీరోయిన్లుగా వచ్చిన సినిమా విరూపాక్ష...కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహించారు. ఈసినిమా సాయితేజ్ కెరీర్ మొదటి 100 కోట్లు కలెక్ట్‌చేసిన సినిమాగా బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది.. ముఖ్యపాత్రలు పోషించిన రాజీవ్ కనకాల, సోనియాసింగ్, రవికృష్ణతోపాటు అజనీష్ లోకనాథ్ అందించిన మ్యూజిక్ ప్రత్యేక ఆకర్షణగా నిలచింది. 2023లోరిలీజ్‌అయి బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిం ది.. థియేటర్‌లో రిలీజ్ అయి బ్లాక్‌బస్టర్‌గా నిలిచి నెట్‌ఫ్లిక్స్‌లో దుమ్మురేపింది.



# తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి దృష్టికి 'మా-ఎపి' ప్రతిపాదనలు

తెలంగాణ ప్రభుత్వ నూతన సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ తరపున కొన్ని ప్రతిపాదనలు పంపినట్లు 'మా-ఎపి' వ్యవస్థాపకుడు,దర్శకుడు దిలీజ్ రాజా తెలిపారు.. నూతనంగా తెలంగాణ ప్రభుత్వంలో సినిమాటో గ్రఫీ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారికి అభినందనలు అని పేర్కొన్నారు. తెలంగాణలో సినిమాలు నిర్మిస్తున్న నిర్మాణ సంస్థలు కోటి రూపాయల సబ్సిడీని ప్రకటించాలని ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. తెలుగుసినిమాలు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో విడుదల అవుతున్న నేపథ్యలో జీఎస్టీ మినహాయింపు కూడ నిర్మాతలకు వర్తించేలా తెలంగాణ కొత్త ప్రభు త్వం జీవోను జారీ చేయాలని విజ్ఞప్తిచేశారు..



తెలంగాణలో అధికారికంగా ఉన్న 485 సినిమా హాల్స్‌లో ఆంధ్రాలోని 1097 థియేటర్లలో చిన్న సినిమాలను కూడ ప్రతినెలలో ఒక వారం రోజులు విధిగా ప్రదర్శించాలనే నిబంధనను పరిశీలించాల్సిందిగా కోరినట్టు తెలిపారు.. సినిమా నిర్మాణ వ్యయం భారీగా పెరిగిన నేపథ్యంలో నిర్మాతల వెసులుబాటు కోసం ఆంధ్ర, తెలంగాణ నిర్మాణ సంస్థలు కోటిరూపాయల సబ్సిడీని ప్రకటించేలా సినిమాటోగ్రఫీశాఖ మంత్రితో కలిసి తెలంగాణ నూతన సిఎం రేవంత్‌రెడ్డితో చర్చలుజరుపుతామని దిలీజ్‌రాజా పేర్కొన్నారు. వినోదం అందిరికీ అవసరం కావటంతో తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు సినిమాల నిర్మాణాలకు తగిన రాయితీలు అందజేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తంచేశారు.




## హారర్ మూవీ అంటే భయపడ్డా..

ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉంది: ఖుషీ రవి

శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన చిత్రం పిండం... ఈసినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి నిర్మించారు.. అవసరాల శ్రీనివాస్, ఈశ్వరీరావు నటించారు.. ఈనెల 15న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో హీరోయిన్ ఖుషీరవి మీడియాతో మాట్లాడారు.

**పిండం ..ప్రయాణం ఎలా మొదలైంది?**

మొదట నేను కథ విన్నపుడు మేరీ అనే ఆ తల్లిపాత్ర చేయటం కరెక్టేనా అన్పించింది.. ఇది నా మొదటి తెలుగు సినిమా.. అయితే ప్రయో గాలు చేటం ఇష్టం... ఛాలెంజింగ్‌గా తీసుకుని ఈసినిమా చేశాను. మేరీగా నన్ను ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకంఉంది.. అలాగే తెలుగులో రుద్ర అనే మరో సినిమాచేస్తు న్నాను.. అందులో నేను ట్రాన్స్‌జెండర్ పాత్ర పోషిస్తున్నాను.. ఇలా చాలెంజింగ్ పాత్రలు చేయటాన్ని నేను ఎక్కువ ఇష్టపడతాను. పాత్రకి ప్రాధాన్యత ఉంటే కమర్షియల్ సినిమాలు కూడ చేస్తాను.



**హారర్ జానర్ చిత్రాలపై మీ అభిప్రాయం?**

దియా దర్శకుడు అశోక్ గారిని నేను గురువుగా భావిస్తాను.. ఆయన నాకు విభిన్న జానర్లలో చిత్రాలుచేయాలని చెప్పారు.. నేను దాన్ని నమ్మి విభిన్న జానర్ సినిమాలుచేస్తున్నాను... ఒకే తరహా చిత్రాలు చేసినా ప్రేక్షకులకు బోర్ కొడుతుంది.. హారర్ సినిమా అంటే మొదట కాస్త భయపడ్డాను.. కానీ చిత్రీకరణ సమయంలో ఎలాంటి భయం లేకుండా నటించాను..

**మీ పాత్ర కోసం ఏమైనా హోంవర్క్ చేశారా?**

నేను మనుషులను ఎక్కువగా గమనిస్తూఉంటా.. ఒక పాత్రలో నటించటం కంటే, సహజంగా ఆపాత్రలా ప్రవర్తించటానికి ప్రయత్నిస్తా.

**శ్రీరామ్, ఇతర నటీనటులతో కలిసి పనిచేయటం ఎలా ఉంది?**

శ్రీరామ్‌గారితో కలిసి నటించటం ఎంతో సంతోషంగా ఉంది.. ఆయన నటించిన చిత్రాలు చూశాను.ఆయన పెద్ద నటుడు కదా ఎలా ఉంటారో అనుకున్నాను.కానీ ఆయన సెట్‌లో అందరితో ఎంతో సరదాగాఉంటారు. నేను శ్రీరామ్ గారి నుంచిఎంతో నేర్చుకున్నాను..

# 'తికమకతాండ' ముచ్చట్లు

ఊరందరికీ మతిమరుపు అనే కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకులముందుకు వస్తున్న చిత్రం 'తికమకతాండ'.. ఆఊరికి ఒక అమ్మవారు ఉండటం, అమ్మవారి విగ్రహం మాయం అవటం తిరిగి ఊరువారు ఆ విగ్రహాన్ని పట్టుకున్నారా? లేదా? అనేది కథాంశం.. ఈమూవీనుంచి ఇప్పటి వరకు వచ్చిన ఫస్ట్‌లుక్, టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింద.. నిర్మాత తిరుపతి శ్రీనివాస్ మాట్లాడుతూ, ట్విన్స్ రామ్ హరి హీరోలుగా కొత్త ప్రయోగంతో ఈసినిమాను తెరకెక్కించటం జరిగిందన్నారు.మతిమరుపుతోఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయో అందిరికీ తెలిసిందే అని, ఒక కొత్త కాన్సెప్ట్‌ను తీసుకున్నామన్నారు. కామెడీగా ఉంటూనే ఎమోషనల్ కంటెంట్ ఉన్న సినిమా అన్నారు.యాని, రేఖ నిరోషా ఈసినిమాలో హీరోయిన్లుగా పరిచయం అవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు వెంకట్ తనను నమ్మి అవకాశం ఇచ్చిన నిర్మాత తిరుపతి శ్రీనివాస్‌గారికి ధన్యవాదాలు అన్నారు. మా సినిమాను ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు.



## రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికి హెలీపాడ్ వద్ద ఘన స్వాగతం

శ్రీకాకుళం, డిసెంబర్ 14 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. గురువారం జిల్లా పర్యటనకు గురువారం ఉదయం 10.30 గంటలకు విచ్చేసిన ఆయనకు మకరాంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన హెలీపాడ్ వద్ద ఆయనకు రాష్ట్రమంత్రులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని, జిల్లా పరిషత్ అధ్యక్షులు పిరియా విజయ, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటి కృష్ణబాబు, ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, శాసన మండలి సభ్యులు నర్తు రామారావు వరుదు కళ్యాణి, మాజీ ఉపముఖ్యమంత్రి, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ శాసనసభ్యులు రెడ్డి శాంతి, టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్‌కమార్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి :ఎంపీడీఓ వై.వి.రమణ

వీరఘట్టం, డిసెంబర్ 14 ప్రభాతవార్త



సమాజంలో అందరూ సమానమే మీరు దివ్యాంగులు కాదు సకలాంగులు అని ఎంపీడీఓ వై.వి.రమణ అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ఎం.ఆర్.సి భవనం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి సేవాభావం అలవర్చుకోవాలని, వికలాంగులకు సైతం చట్టపరంగా ఎన్నో రక్షణ చట్టాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ అనాధలు, వికలాంగులకు తమ సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరిలో ఆత్మవిశ్వాసం మెలగాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాలు గల బధిర విద్యార్థులకు ప్రభుత్వం అందించే నాలుగు ట్యాబ్‌లను అందజేశారు. అలాగే పాలకొండకు చెందిన ఎల్‌ఐసి ఏజెంట్ పొట్నూరు దుర్గారావు మనవడు రఘువీర జన్మదినాన్ని పురస్కరించుకుని 30 మంది వికలాంగుల విద్యార్థులకు హాట్‌బాక్స్‌లు అందజేశారు. అలాగే కేక్‌ను కట్ చేసి మిఠాయిలు కూడా పంపిణీ చేశారు. మండల విద్యాశాఖ అధికారులు డి.గౌరునాయుడు, ఆర్.ఆనందరావుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.నారాయణరావు, వి.అన్నాజీరావు, ఉపాధ్యాయులు రాంబాబు, ఈశ్వరి, ఎంఆర్‌సి సిబ్బంది, సిఆర్‌ఎంటిఎస్‌లు విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ను పొదుపుగా వాడండి

### 14 నుంచి 20 వరకు పొదుపు వారోత్సవాలు : విద్యుత్ శాఖ ఈఈ గోపాలకృష్ణ

వీరఘట్టం, డిసెంబర్ 14 ప్రభాతవార్త



ప్రతి ఇంటిలోనూ విద్యుత్‌ను పొదుపుగా వాడాలని కోరుతూ ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఈఈ టి.గోపాలకృష్ణ తెలిపారు. ఆయన గురువారం స్థానిక విద్యుత్‌శాఖ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. విద్యుత్ పొదుపులో భాగంగా మమిళలకు, మహిళా సంఘాలకు, విద్యార్థులకు, అన్ని వర్గాల ప్రజలకు వివిధ రకాలుగా అవగాహన పర్చనున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్‌ను పొదుపుగా వాడితే ఆదాయం కూడా మెరుగుపడుతుందని ఆయన అన్నారు. ఇందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. అలాగే విద్యుత్ మీటర్లు ఉన న్న ప్రతి ఒక్క వినియోగదారులు ఆధార్‌ని అనుసంధానం చేసుకోవాలని ఆయన కోరారు. ఈయనతో పాటు విద్యుత్ శాఖ ఎఈ డి.బాలాజీ, సబ్ జేఈ ఆర్.మురళి, తదితరులు ఉన్నారు.

## తురకపేటలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం

ఆమదాలవలస, డిసెంబర్ 14 ప్రభాతవార్త



సరుబుజ్జిలి మండలం చిన్నకాగితాపల్లి గ్రామంలో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టి వారి ఆధ్వర్యంలో కళాజాతి కళాకారుల ద్వారా ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం జరిగింది. సైబర్ మోసాల కోసం టోల్‌ఫ్రీ నెంబరు 1930, పిఎంజెజెవై, పిఎంఎస్‌బివై ఇన్సురెన్స్‌ల కోసం బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ టోల్‌ఫ్రీ నెంబర్ 14448 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.సచివాలయ సిబ్బంది, మహిళా పోలీస్ భాగ్యలక్ష్మి, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ లత, సిసి రాజ్యలక్ష్మి, సిఎఫ్ ఎన్ రమణమ్మ పాల్గొన్నారు. కళాజాతి బృందం కె.శంకరరావు, కె.సత్యన్నారాయణ, ఎం.లక్ష్మి, సిబ్బంది, సిఎఫ్‌ఎల్ సిబ్బంది సిహెచ్.వెంకటేష్ (చిన్నా), రామారావు నిర్వహించారు.



## రేపు సంతబొమ్మాళి మండల సమావేశం

సంతబొమ్మాళి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈ నెల 16 శనివారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ప్రేమలీల ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి మేరుగు రాజేశ్వరి అధ్యక్షతన ఉదయం 10 గంటలకు జరగనున్న ఈ సమావేశానికి గౌరవ సభ్యులు అంతా సమావేశానికి హాజరు కావాలని ఎంపీడీఓ కోరారు. అలాగే మండల స్థాయి అధికారులంతా పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని ఆమె సూచించారు.

## పరామర్శ

పాతపట్నం, డిసెంబర్ 14 ప్రభాతవార్త



పాతపట్నం మండలం గంగువాడ గ్రామంలో వైసీపీ నాయకులు అగ్గాల చెన్నకేశవరావుని సలాన. అలాగే వైసీపీ నాయకులు శిష్టు బాబూరావు, టీడీపీ నాయకులు అగ్గాల రామారావులను కలిసిన పాతపట్నం నియోజకవర్గం సీనియర్ నాయకులు సలాన మోహనరావు. ఆయనతో పాటు జనసైనికులు అందవరపు నవీన్, పల్లి జీవరత్నం తదితరులున్నారు.

## బస్సుయాత్రను తాము బహిష్కరించడానికి ఆమె వైఖరి కారణం

### బస్సుయాత్రను బాయ్‌కట్ చేసిన సీనియర్స్

పాతపట్నం, డిసెంబర్ 14 ప్రభాతవార్త



ఎమ్మెల్యేపై వ్యతిరేకత మరోసారి స్పష్టం అయిందని పాతపట్నం నియోజకవర్గానికి చెందిన పలువురు ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, వైసీపీ ముఖ్య నేతలు, సర్పంచ్, ఎంపీటీసీ, మాజీ ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. పాతపట్నంలో పాత్రికేయ సమావేశంలో వారు మాట్లాడుతూ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి వైఖరికి వ్యతిరేకంగా పలువురు ప్రజాప్రతినిధులు నిరసన వ్యక్తం చేస్తున్నామని వెల్లడించారు. ముఖ్యమంత్రి జగన్ మీద నమ్మకం, పార్టీ మీద అభిమానం మాకందరికీ ఉన్నప్పటికీ రెడ్డి శాంతి వైఖరి నచ్చక బస్సుయాత్రకు దూరంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఇలాంటి బలమైన వ్యతిరేకత కలిగిన ఎమ్మెల్యేకి సర్వేల ఆధారంగా మరోసారి టిక్కెట్ రాదన్న ధీమా వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితిలో పాతపట్నం అభ్యర్థి మార్చాలన్నదే తమందరితో పాటు నియోజకవర్గంలో మెజార్టీ వర్గానికి చెందిన అభిమతం అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికేతర అభ్యర్థికి ఈసారి ఏ పార్టీ పాతపట్నంలో అవకాశం ఇవ్వరని, అదే విధంగా తమ నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా స్థానిక అభ్యర్థికి బరిలో దింపితే హ్యాట్రిక్ విజయం సాధించి ముఖ్యమంత్రి జగన్‌కు బహుమతి ఇస్తామని వైసీపీ సీనియర్ నేతలు, ప్రజాప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## కిడ్నీ వ్యాధిగ్రస్తునికి ఆర్థికసాయం

కంచిలి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటనలో భాగంగా గురువారం పలాసలో ముఖ్యమంత్రి సమావేశంలో పలువురు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఆర్థికసాయం అందిస్తామని తెలిపారు. కంచిలి మండలం పెద్దశ్రీరాంపురం గ్రామానికి చెందిన మద్రిపాటి తులసీదాస్, లండపుట్టుగ గ్రామానికి చెందిన జర దొళాయి నిరుపేద కావడంతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ తమకు చాలడం లేదని చెప్పడంతో వారికి మందుల ఖర్చులు కూడా భరిస్తామని చెప్పారు. అలాగే జర దొళాయి కుమారుడు ఆరు నెలల క్రితం పిడుగుపాటుకు గురై మరణించినందునట్లు ముఖ్యమంత్రికి చెప్పడంతో వెంటనే ఆ కుటుంబానికి ఆర్థికసాయం చేయాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠ్కర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

## మద్రివీధిలో రేషన్ బియ్యం పంపిణీ




వీరఘట్టం, డిసెంబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రం వీరఘట్టంలో గత రెండు నెలలుగా రేషన్ బియ్యం అందక నానా అగచాట్లు పడుతున్న తొమ్మిదో నెంబర్ డిపో పరిధిలోని మద్రి వీధికి చెందిన 40 కుటుంబాల ప్రజలు ఇబ్బందులను 'ఇంతకీ మా రేషన్ బియ్యం ఎక్కడ?' అన్న శీర్షికతో వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. పట్టణ తెలుగుదేశం నాయకులు బల్ల బాబు ఆధ్వర్యంలో నిరసన తెలియ జేయడంతో తహశీల్దార్ చందక సత్యన్నారాయణ దీనిపై ప్రత్యేక దృష్టి సారించారు. తక్షణమే వీరందరికీ రేషన్ బియ్యాన్ని అందించాలని వీఆర్ఓ సురేష్‌కుమార్‌ను ఆదేశించారు. ఈ ఆదేశాలతో గురువారం ఆ వీధికి రెవెన్యూ సిబ్బంది చేరుకుని వారందరికీ రేషన్ బియ్యాన్ని అందించారు. వార్త పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

## సిఎం సభా ప్రాంగణంలో వామపక్షాల నిరసన

కాశీబుగ్గ, డిసెంబర్ 14 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లాని కరువు జిల్లాగా ప్రకటించాలని, జీడి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని, వంశధార కాలువను ఆధునీకరించి ఇచ్ఛాపురం వరకు పొడిగించాలని వామపక్షాల నాయకులు సిఎం సభా ప్రాంగణంలో ప్లకార్డుల ప్రదర్శన చేయడం జరిగింది. వంశధార, బహుద, మహేంద్రతనయ నదులను ఇచ్ఛాపురం వరకు తీసుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. వంశధార ఆధునీకరణ చేస్తే రెండు లక్షల ఎకరాల వరకు నీరు అందుతుందని తద్వారా శ్రీకాకుళం జిల్లాలో వలసలను నివారించవచ్చని వారు తెలిపారు. ఉద్దానం ఏజెన్సీ ప్రాంతంలో జీడిపంట జీవనాధారంగా రైతాంగం జీవిస్తున్నారని, జీడి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, 80 కేజీల బస్తాకు 16వేల రూపాయల గిట్టుబాటు ధర కల్పించాలని, ప్రభుత్వమే ఆర్‌బికెల ద్వారా కొనాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు చాపర వెంకటరమణ, సిపిఎం జిల్లా నాయకులు కోనారి మోహనరావు, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా నాయకులు మద్దిల రామారావు, సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి చాపర వేణుగోపాల్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోరు వాసు, కొన్న శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దుబ్బ భాస్కరరావు, దుబ్బ భానుమతి, రైతు సంఘం జిల్లా నాయకులు తమ్మినేని భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు నాలుగు రోడ్ల కూడలిలో అంగన్వాడీల ఆందోళన

కొత్తూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త



అంగన్వాడీల సమస్యల పట్ల ప్రభుత్వానికి సాను కూలత లేకపోవడంతో నిరవధిక సమ్మెలో ఆగ్రహించిన అంగన్వాడీలు గురువారం తమ ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేశారు. ఈ మేరకు వారంతా స్థానిక నాలుగురోడ్ల కూడలిలో మానవ హారంగా ఏర్పడి రాస్తారోకో చేశారు. అంగన్వాడీల రాస్తారోకో కారణంగా సుమారు అరగంట కాలం నాలుగు రోడ్ల కూడలిలో రాకపోకలు నిలిచిపోయాయి. అంగన్వాడీల సమస్యలు పట్ల ప్రభుత్వం మొండి వైఖరి అవలంభించడం ఎంత మాత్రం సమంజసం కాదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ ప్రభుత్వ తీరు పట్ల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇది వరకు 6 సంవత్సరాల వయస్సులోపు పిల్లలకు రోజు ఇచ్చే పౌష్టికాహారం నిలిచిపోయిందని, అయినా రాష్ట్ర ప్రభుత్వానికి చీక కుట్టినట్లయినా లేదని ఆయన ఎద్దేవా చేశారు. బిల్లులు బకాయిలు చెల్లించకపోవడం వలన కేంద్రాలు నిర్వహణ భారంగా మారిందని తద్వారా అంగన్వాడీ కార్యకర్తలు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో మండలానికి చెందిన అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, వ్యవసాయ, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ రిసెర్చ్ సెంటర్ దేశానికే ఆదర్శం కావాలి

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

కాశీబుగ్గ, డిసెంబర్ 14 ప్రభాతవార్త



పలాసలో నిర్మించిన వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ సెంటర్, 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు దేశానికే ఆదర్శం కావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. మకరాంపురం గ్రామంలోరూ.700 కోట్లతో నిర్మించిన డాక్టర్ వైఎసాసర్ సుజలధార తాగునీటి ప్రాజెక్టును మోటార్ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుతో పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల పరిధిలోని ఏడు మండలాల్లో 807 గ్రామాల్లోని 6.78 లక్షల జనాభాకు సురక్షిత మంచినీరు అందించనున్నట్లు సిఎం జగన్ తెలిపారు. అనంతరం పలాసలో 85 కోట్లతో నిర్మించిన వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ సెంటర్, 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఉద్దానం అంటే ఉద్యానవనమని, అటువంటి ప్రాంతంలో ప్రజలకు కిడ్నీ మహమ్మారి కాటు వేయడంతో అనేక కుటుంబాలు అల్లకల్లోలానికి గురౌతున్నాయని అన్నారు. ఉద్దానం ప్రజల సమస్యలను తాను పాదయాత్రలో చూసానని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం కిడ్నీ వ్యాధులకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకున్నామన్నారు. అత్యున్నత ప్రమాణాలు, ఆధునిక సౌకర్యాలతో పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్ పని చేస్తుందని తెలిపారు. మొత్తం 375 మంది వైద్య సిబ్బంది ఈ ఆసుపత్రిలో సేవలు అందించేందుకు అందుబాటులో ఉన్నారని అన్నారు. రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ సిఎం జగన్ వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఒక గొప్ప కల సాకారం అయ్యిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సుజలధార ప్రాజెక్టు, కిడ్నీ అసుపత్రులను నెలకొల్పి ఉద్దాన ప్రాంత సమస్యను తొలగించారని అలాగే నాటో పాటు ఎవరైనా సరే గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇవ్వాలని కోరారు.రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజుతో పాటు స్పీకర్ తమ్మినేని సీతారాం, ఆరోగ్యశాఖామంత్రి విడదల రజని, రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాసు, హెల్త్ సెక్రటరీ కృష్ణబాబు, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పోరేషన్ చైర్మన్లు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## తన కార్యకలాపాలు విస్తరించిన ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ

అరసవిల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ హెచ్‌ఎఫ్‌లలో ఒకటైన ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ (ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌ఎసి) తన విస్తరణ ప్రణాళికల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరంలోని కొత్తశాఖను ప్రారంభించింది. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐసిఐసిఐహెచ్‌ఎఫ్‌ఎసి) యొక్క 9వ శాఖ. మొత్తం మీద కంపెనీకి దేశ వ్యాప్తంగా 200కు పైగా శాఖలు వున్నాయి. కంపెనీ స్థానిక కమ్యూనిటీకి విస్తృతశ్రేణి గృహ రుణాలు, గృహ అభివృద్ధి రుణాలు, కార్యాలయ ప్రాంగణం కోసం రుణాలు, గృహ ఈక్విటీ రుణాలు మరియు లోన్ ఎగైనెస్ట్ ప్రాపర్టీ రుణాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీ విస్తరణ ప్రణాళికలపై ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌ఎసి యొక్క ఎండి మరియు సీఈఓ అనిరుద్ కమానీ మాట్లాడుతూ మా విస్తరణ వ్యూహంలో భాగంగా మేము ఉత్సాహ పూరితమైన హౌసింగ్ మార్కెట్‌ను కలిగి ఉన్న రాష్ట్రాలపై దృష్టి పెడుతున్నాము. నివాసితులు తమ కలల గృహాల కోసం విశ్వసనీయ ఫైనాన్సింగ్ పరిష్కారాలను చురుకుగా వెతుకుతున్నారు. పెరుగుతున్న నెట్‌వర్క్ మరియు విస్తరణ, తమ కలల గృహాలను సొంతం చేసుకోవాలనుకునే కస్టమర్లకు సేవ చేస్తుందని ఆశాభావంతో ఉన్నామని అన్నారు.

## గ్రామీణ డాక్ సేవక్ తపాలా ఉద్యోగుల సమ్మె

ఇచ్ఛాపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త



స్థానిక సబ్‌పోస్టాఫీసు వద్ద డిమాండ్ల పరిష్కారం కోరుతూ గ్రామీణ డాక్ సేవక్ తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా జిడిఎస్ ఉద్యోగులకు సివిల్ సర్వేంట్ హోదా కల్పించాలని, పెన్షన్ సదుపాయం కల్పించాలని, టార్గెట్లు, మేళాల పేరుతో వేధింపులు ఆపాలని, ఉద్యోగులకు వైద్యసదుపాయం కల్పించాలని కోరారు. కమలేష్ చంద్ర సిఫార్సులు అమలు చేయాలని పోస్టల్ పేమెంట్ బ్యాంక్‌లోకి తీసుకోవాలని, గ్రాడ్యూటీ 5లక్షలకు, గ్రూపు ఇన్సురెన్స్ 5 లక్షలకు పెంచాలని, సీనియర్ ఉద్యోగులకు అదనపు ఇంక్రిమెంట్ ఇవ్వాలని 20 గంటల పని కల్పించాలని డిమాండ్ చేశారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయాలి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఏపీ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలని స్థానిక బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఐఎఎల్ యూనిట్ సంయుక్తంగా నిరసన తెలియజేశాయి. ప్లకార్డులతో పాతబస్టాండ్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజుపాత్రో, అధ్యక్షులు ఆర్.దేవరాజు, కార్యదర్శి ఎన్.సి.సాహు, ఎస్.ఎల్.నారాయణ, రమణయ్య, దక్కత కృష్ణమూర్తి, గిన్ని సీతయ్య, రంగారావు, భగవాన్‌దాస్, ప్రహల్లాద్, సామంత్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీకి 160 స్థానాలు ఖాయం

కోటబొమ్మాళి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



రానున్న శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి 160 ఎమ్మెల్యే స్థానాలు ఖాయమని టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయంలో టెక్కలి నియోజకవర్గం కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు. 5 కోట్ల మంది ప్రజలకు జగన్మోహన్‌రెడ్డికి మధ్య పోటీ జరుగుతుందన్నారు. వైసీపీ వెంటిలేటర్ మీద ఉన్న పార్టీ అన్నారు. దళితులపై దాడి, తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. కొత్త పరిశ్రమలు రాక నిరుద్యోగులు పెరిగిపోయారని అన్నారు. కనీసం స్వయం ఉపాధి కూడా లేదన్నారు. కార్పోరేషన్‌లలో ఒక్క రూపాయి కూడా లేదన్నారు. కిడ్నీ రోగులకు పది వేల రూపాయలు చొప్పున పింఛను ఇస్తామని జిల్లాలో కేవలం 700మందికి మాత్రమే పింఛను ఇచ్చి మిగతా వారికి మోసం చేశారన్నారు. స్వర్గీయ ఎర్రన్నాయుడు ఉద్దానం ప్రాంతానికి తాగునీటి ప్రాజెక్టు తీసుకు వచ్చారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. టీడీపీ హయాంలో జిల్లాలో ఆరు డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాకే జీవనాడి లాంటి వంశధార ప్రాజెక్టు 87 శాతం టీడీపీ హయాంలో పూర్తి అయ్యిందన్నారు. ఈ ప్రభుత్వంలో ఏడు శాతం మాత్రమే పనులు పూర్తయ్యాని అన్నారు. రాష్ట్రంలో 403 కరువు మండలాలు ఉండగా కేవలం వంద మండలాలే కరువు మండలాలుగా ప్రకటించి శ్రీకాకుళం జిల్లాకు ఒక మండలం కూడా ప్రకటించక రైతులు అన్యాయానికి గురయ్యారన్నారు. టెక్కలిని ముఖ్యంగా టెక్కలి నియోజకవర్గం నాయకత్వం వహిస్తున్న వారి గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం వల్ల పేరు నమోదు అనుకున్న లక్ష్యానికి ఈ నెల 31లోగా పూర్తి చేయాలని ఆయన కోరారు. పేర్ల నమోదులో రాష్ట్రంలో 7వ స్థానం, ఉత్తరాంధ్రలో 1వ స్థానంలో టెక్కలి నియోజకవర్గం ఉందన్నారు. అందుకు ఆయన నాయకులకు, కార్యకర్తలకు అభినందించారు. వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో 35 శాతం మాత్రమే అమలు చేశారన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు చెల్లని కాసులాంటివారన్నారు. జగన్ పులివెందులలో బిసిలకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ టీడీపీ నాయకులు ఎల్.ఎల్. నాయుడు, చౌదరి నారాయణమూర్తి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, కోటబొమ్మాళి, టెక్కలి, సంతబొమ్మాళి, నందిగాం మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, బగాది శేషు, జీరు భీమారావు, పినకాన అజయ్‌కుమార్‌తో పాటు చల్ల సింహాచలం, వెలమల రాము, క్లస్టర్ యూనిట్ మరియు బూత్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నవారిలో ఉన్నారు.

### టీడీపీలో పలువురు చేరిక...

స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయంలో నందిగాంమండలం పి.వి.పురం, కల్లాడ గ్రామాలకు చెందిన పలువురు అచ్చెన్నాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. వీరిలో రెయ్యి సీతారాం, జలమూరు జగ్గారావు, రెయ్యి లోకేష్, కుమ్మరి ఉపేంద్ర, మంచాల మాధవరావు, రెయ్యి తాతారావు, కల్లాడ పంచాయతీ నుంచి పద్మభూషణ, జనార్ధన శర్మ, అలాగే కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామానికి చెందిన బోకర మోహనరావులకు తెలుగుదేశం పార్టీ కండువ కప్పి పార్టీలోకి సాదరంగా అచ్చెన్నాయడు ఆహ్వానించారు.

## అచ్చెన్నాయుడును కలిసిన కురుడు టీడీపీ నాయకులు

కోటబొమ్మాళి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడును మండలంలోని కురుడు పంచాయతీకి చెందిన పలువురు టీడీపీ నాయకులు ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పంచాయతీకి చెందిన పలు విషయాలతో పాటు బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం గూర్చి చర్చించారు. వీరిలో నాళ్ల ఆదినారాయణ (చిన్ని) టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి

కోటబొమ్మాళి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు ప్రజలు వినియోగించుకోవాలని ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ జెఇ జి.హరిప్రసాద్ కోరారు. వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని తిలారు, ఎత్తురాళ్లపాడు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ప్రధానమంత్రి జనయోజన ఆరోగ్య కార్డులు, 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు లబ్ధిదారులకు అందజేశారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మెట్ట తిరుమలరావు, ఎస్.శ్రీకృష్ణ దేవరాయులు, సచివాలయ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు.

## మా బాధలు గాథలు వినండి..ధర్నాలో అంగన్వాడీ టీచర్ల ఆవేదన

బూర్జ, డిసెంబర్ 14 ప్రభాతవార్త



అనేక సమస్యలతో సతమతమవుతున్న మా బాధలు, గాథలు వినాలని అంగన్వాడీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రమైన బూర్జలో అంగన్వాడీ కార్యకర్తలు అందరూ కలిసి ఎప్పటి నుంచో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం గూర్చి ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొన్ని దశాబ్దాల కాలం నుంచి పని చేస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారని వారు వాపోయారు. వెట్టి చాకిరి చేస్తూ జీవనం సాగిస్తున్నామని కనీస వేతనం కూడా చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ కరువవుతుందని వారు గగ్గోలు పెట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సత్యన్నారాయణ, రాజు, బూర్జ, సరుబుజ్జిలి మండలం అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## షిరిడీలో అలరించిన చిన్నారుల నృత్యాలు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త



ప్రసిద్ధ బాబా పుణ్యక్షేత్రం షిరిడీలో వెంకటేశ్వర డాన్స్ అకాడమీ చిన్నారుల నాట్య ప్రదర్శన అలరించింది. డాన్స్‌మాస్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులూ ధ్వర్యంలో కళాకారులు నృత్య ప్రదర్శన ఇచ్చారు. శృతి పట్నాయక్, కావ్య, పూజ, జయలక్ష్మి, అంకిత, లక్ష్మి, ప్రీతి, దీక్షిత, స్రవంతి, మధు నృత్య ప్రదర్శన ఇచ్చారు. అకాడమీ అధ్యక్షులు చిన్నా గురుస్వామి చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

15-12Pg10exH:Layout 1 1/1/02 5:55 AM Page 1



# ఇంగ్లండ్ మహిళల జట్టుపై భారత్ ఆధిపత్యం

## తొలిరోజు ఏడు వికెట్ల నష్టానికి 410 పరుగులు



**ముంబయి:** మహిళల టెస్టుక్రికెట్‌లో భారత అమ్మాయిలు అదరగొడుతున్నారు. మహిళల టెస్టు క్రికెట్ చరిత్రలో రెండో జట్టుగా భారత అమ్మాయిల జట్టు నిలిచింది. ఇంగ్లండ్‌పై తొలిరోజే 410/7 పరుగులుచేసింది. తొలిరోజు జరిగిన మ్యాచ్‌లో నలుగురు బానయటర్లు అర్థసెంచరీలు సాధించి శెహభాష్ అనిపించారు. దీనితో భారత్ 400 పరుగుల మార్క్‌ను దాటేసింది. ఓపెనింగ్‌లో కొంత ఇబ్బందులు పడినా ఇతర బ్యాటర్లు పుంజుకుని మరీ దూకుడుగా ఆడారు. మహిళల టెస్ట్ క్రికెట్‌లో ఒకేరోజు 400కిపైగా పరుగులుసాధించడం ఇది రెండోసారి మాత్రమే. అంతకుముందు 1935లో కివీస్‌పై ఇంగ్లండ్ 431/4 స్కోరుచేసింది. ఇంగ్లండ్ వందో టెస్ట్‌మానయచ్‌లో తొలిరోజు భారత్ ఆధిపత్యం చూపించింది. తొలిరోజు ఆటముగిసేసమయానికి టీమిండియా ఏడు వికెట్లనష్టానికి 410 పరుగులుచేసింది. క్రీజ్‌లో దీప్తిశర్మ 60, పూజావస్త్రాకర్ నలుగు పరుగులతో ఉన్నారు. ఓపెనర్లలో స్మృతి మంధాన 17పరుగులుచేసి దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించింది. షెఫాలి వర్మ 19 పరుగులుచేసి క్రీజులో సర్దుకుంది. అయితే ఇంగ్లండ్ బౌలర్లు స్వల్ప వ్యవధిలోనే ఓపెనర్లను పెవిలియన్‌కు చేర్చారు. ఆ తర్వాత వచ్చిన అరంగేట్ర బానయటర్ శుభా సతీష్ 69 పరుగులుచేసింది.జెమీమా రోడ్రిగ్స్ 68 పరుగులతో కలిసి మూడో వికెట్‌కు 115 పరుగులుజోడించింది. శుభతోపాటు జెమీమా కూడా కొద్ది వ్యవధిలోనే ఔట్ అయ్యారు. టాప్‌ఆర్డర్‌లో ఇదనదరు బానయటర్లు రాణించడంతో 38 ఓవర్లకు భారత్ 190/4 స్కోరును సాధించింది.జెమీమా శుభ ఇద్దరూ ఔట్ కావడంతో ఇన్నింగ్స్‌ను పునర్మించే బాద్యతను కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ చేపట్టింది. 49 పరుగులుచేసింది. యస్తికాభాటియా 66పరుగులతో ఐదో వికెట్‌కు 116 పరుగులుజోడించారు. ఈ నరకమంలో హర్మన్ అనవసరమైన పరుగులకోసంయత్నించి రనౌట్ అయింది.ఇకలోయర్ ఆర్డర్‌లో దీప్తిశర్మ 60 పరుగులుచేసి అర్థసెంచరీ పూరినతచేసింది. ఆమెకు స్నేహ్‌రాణా 30 పరుగులు చేసి అండగా నిలిచింది. ఇంగ్లండ్ బౌలర్లలో లారెన్ బెల్ రెండు, కేట్‌నరకాస్, చార్లెట్‌డీన్, సోఫీ ఎక్లెస్టోన్‌లు తలో వికెట్‌తీసారు.



## కెరీర్ చివరి టెస్ట్‌మ్యాచ్‌లో వార్నర్ టాప్ రికార్డ్

**పెర్త్:** మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లోభాగంగా పెర్త్ వేదికగా పాకిస్థాన్ జట్టుతో జరిగిన తొలి టెస్ట్‌లో ఆతిథ్య ఆసీస్ జట్టు పైచేయి సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆసీస్ డేవిడ్ వార్నర్ 26వ టెస్ట్ శతకంతో విజృంభించింది. 211 బంతుల్లో 164 పరుగులుచేసి వార్నర్ రికార్డు సృష్టించాడు. వీటిలో 16 ఫోర్లు, నాలుగు సిక్స్‌లు కూడా ఉన్నాయి. తొలిరోజు ఆటముగిసే సమయానికి 85 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 346 పరుగులుచేసింది. వార్నర్‌శతకానికి ఉస్మాన్ క్వాజా 41, స్టీవ్‌స్మిత్ 31, ట్రావిస్ హెడ్ 40పరుగులతో ఓమోస్తరు ఇన్నింగ్స్ తోడయ్యాయి. ఆసీస్ తొలిరోజే భారీ స్కోరుచేసింది. ఆటముగిసే సమయానికి మిచెల్ మార్ష్ 15, అలెక్స్ కానయరీ 14 క్రీజ్‌లో ఉన్నారు. పాక్ బౌలర్లలో అమీర్‌జమాల్ రెండువికెట్లు, షాహీన్ అఫ్రిది, ఖుర్రమ్ షెహజాద్, ఫహీఫ్ అష్రాఫ్‌లు తలో వికెట్‌తీసారు. తన కెరీర్ చివరిదశలో డేవిడ్ వార్నర్ శతకంతో రికార్డు సృష్టించాడు. డబుల్ సెంచరీదిశగా వెళ్లిన వార్నర్ ఇమామ్ ఉల్‌హక్‌కు క్యాచ్ ఇచ్చి 164 పరుగులవద్ద ఔట్ అయ్యాడు. అయితే అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలుచేసిన క్రికెటర్‌గా మొదటిస్థానంలో నిలిచాడు. డేవిడ్ వార్నర్ 49, సచిన్ టెండూల్కర్ 45, క్రిస్‌గేల్ 42, సనత్‌జయసూర్య41, మాథ్యూ హేడెన్ 40, రోహిత్‌శర్మ 40 సెంచరీలుచేసారు. ఇక ఆసీస్ తరపున టెస్టుల్లో అత్యధిక పరుగులుచేసిన ఆటగాళ్ల జాబితాలో రికీపాంటింగ్ 13,378, అలెన్‌బోర్డర్ 11174, స్టీవ్‌వా 10,927, స్టీవ్‌స్మిత్ 9351, డేవిడ్ వార్నర్ 8651, మైఖెల్ క్లార్క్ 8643 పరుగులుచేసిన రికార్డు ఉంది.



## రాహుల్‌కంటే వందరెట్లు బాధపడ్డా.. మామ సునీల్‌శెట్టి

**ముంబయి:** ఫామ్‌కోల్పోయి ఇబ్బందులపడుతూ విమర్శలెదురయినపుడు రాహుల్‌కంటే తానే ఎక్కువ బాధపడ్డానని, రాహుల్‌కంటే వందరెట్లు ఎక్కువ బాధపడినట్లు కెఎల్‌రాహుల్ మామ బాలివుడ్ నటుడు సునీల్‌శెట్టి పేరొనకన్నారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన అల్లుడితో ఉన్న అనుబంధం గురించి సునీల్‌శెట్టి పంచుకున్నారు. మా మధ్య మంచి సాన్నిహిత్యం ఉంది. ఆతడిపై ట్రోలింగ్ నన్ను చాలా బాధించింది. ఆసమయంలో రాహుల్, అతియాకంటే 100 రెట్లు ఎక్కువ బాధపడ్డానని తల్లితండ్రులుగా పిల్లలు అనుభవించే బాధకంటే మనం ఎక్కువ అనుభవిస్తాం కదా. అయితేఆ నెగిటివిటీకి స్పందించవద్దని అల్లుడు చెప్పాడు. వాటికి తన బ్యాటే సమాధానం చెపుతుందని అన్నాడు. అన్నట్లుగానే బ్యాట్‌తోనే విమర్శలకు చెక్‌పెట్టాడని సునీల్‌శెట్టి అల్లుడు రాహుల్‌పై ప్రశంసలు కురిపించాడు. రాహుల్ ఆట అంటే తనకు ఎంతో ఇష్టమని ఆతడి ఆటను తాను అమితంగా ఆరాధిస్తానని,సునీల్ అన్నాడు. రాహుల్‌కు అతిపెదనద చీర్ లీడర్‌ని నేనేనని, ఆతడి ఆటను చూడటానికిఎంతగానోప్రేమిసానతనని ఆతడు నాకు అల్లుడే కావొచ్చు. కానీ నేను మాత్రం ఆతడికి అభిమానినే అని సునీల్‌శెట్టి అన్నాడు.

## శ్రీలంక క్రికెట్ కన్సల్టెంట్‌గా సనత్ జయసూర్య

**కొలంబో:** శ్రీలంక క్రికెట్‌బోర్డు ఆదేశ దిగ్గజ ఆటగాడు సనత్‌జయసూర్యకు కీలక బాధ్యతలు అప్పగించింది. ఎస్ఎల్‌సీ జయసూర్యను ఒక సంవత్సరం పాటు పూర్తిస్థాయి క్రికెట్ కన్సల్టెంట్‌గా నియమించింది. జయసూర్య ఎంపిక తక్షణమే అమలుకువస్తుందని లంక బోర్డు ప్రకటించింది. 54 ఏళ్ల జయసూర్య 1991-2011 మధ్యలో లంక క్రికెట్ జట్టుకు ఎన్నో విజయాలు అందించాడు. 1996 ప్రపంచకప్ తర్వాత జయసూర్య కెరీర్ ఒకరేంజ్‌లో సాగింది. జయసూర్య సహచరుడు కలువితరణతో కలిసి ప్రపంచ క్రికెట్‌కు విధ్వంసకర బ్యాటింగ్‌నుపరిచయం చేసాడు. కాగా వన్డే వరల్డ్‌కప్ 2023లో పేలవ ప్రదర్శన అనంతరం లంక క్రికెట్ వివిధ కారణాలచేత వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. ఈజట్టుపై ఐసిసి తాత్కాలిక నిషేధం కూడా విధించింది. తాజాగా ఆదేశ క్రీడా వ్యవహారాలమంత్రి హారీన్ ఫెర్నాండో ఐదుగురు సభునయలతో కూడిన కొత్త సెలక్షన్ కమిటీని నియమించారు. ఈ కమిటీకి మాజీ కెప్టెన్ ఉపుల్ తరంగఛైర్మన్‌గా ఎంపికకాగా అజంతా మెండిస్ ఇండికా డిసారమ్, తరంగ పరణవితన, దిల్రువాన్ పెరీరాలు సభ్యులుగా ఉన్నారు.

## అండర్-19 యువక్రికెటర్లకు కెటిఆర్ బెస్ట్ విషెస్



**హైదరాబాద్:** దక్షిణాఫ్రికా వేదికగా వచ్చే జనవరి 19నుంచి ప్రారంభం అవుతున్న అండర్-19 క్రికెట్‌జట్టుకు ఇద్దరు తెలంగాణ యువకులు ఎంపిక కావడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. సిరిసిల్ల నియోజకవర్గానికి చెందిన అరవెల్లి అవనీశ్ ట్రైసిరీస్‌కు ఎంపికయ్యాడు. అలాగే హైదరాబాద్‌కు చెందిన అభిషేక్‌సైతం ఈ ప్రపంచకప్ జట్టులో సభ్యుడిగా ఎంపికయ్యాడు. వీరిద్దరినీ అభినందిస్తూ మాజీ మంత్రి కెటిఆర్ ట్వీట్‌చేసారు. పోత్గల్‌గ్రామస్తుడు అరవెల్లి అవినాశ్ అండర్19 జట్టుకు ఎంపికయ్యాడు. నానియోజకవర్గ పరిదిలోని యువకుడు మరింత రాణించాలని కోరుతున్నా అని సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టుచేసారు. హైదరాబాద్ యువకుడు మురుగన్ అశ్విన్‌కు కూడా కెటిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఇద్దరు తెలుగు యువకులు అండర్19 ప్రపంచకప్ జట్టుకుఎంపికవడం ఎంతో గర్వకారణమని వారిని అభినందించారు.





## హాల్‌ఆఫ్ ఫేమ్‌లో ఇద్దరు టెన్నిస్ లెజెండ్‌లు

**న్యూఢిల్లీ:** టెన్నిస్‌కు సంబంధించి ప్రతిష్టాత్మకమైన హాల్‌ఆఫ్ ఫేమ్ జాబితాలోకి ఇదనదరు భారత దిగ్గజాలుప్రవేశించారు. భారత టెన్నిస్‌కు విశ్వవ్యాప్తంగా గుర్తింపుతెచ్చిన లియాండర్‌పేస్, విజయ్ అమృత్‌రాజ్ టెన్నిస్‌క్రీడకు సంబంధించి అత్యున్నత గౌరవాన్ని దక్కించుకున్నారు. ఆసియానుంచి హాల్‌ఆఫ్ ఫేమ్‌కు ఎంపికైన తొలి పురుష టెన్నిస్‌క్రీడాకారులుగా పేస్, అమృత్‌రాజ్‌లు నిలిచారు. వీరితోపాటే ప్రముఖ పాత్రికేయుడు రచయిత రిచర్డ్ ఎవాన్స్ కూడా టెన్నిస్‌లో అత్యున్నత గౌరవం పొందాడు. ఈజాబితాలో ప్రాతినిధ్యం పొందిన 28వ దేశంగా భారత్ రికార్డులకెకినకంది. 50 ఏళ్ల లియాండర్‌పేస్ పురుషుల డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో మాజీ నంబర్‌వన్‌గా చెలామణి అయ్యాడు. 90వ దశకంలో పేస్ కెరీర్ పీక్స్‌లో ఉంది. పేస్‌తన కెరీర్‌లో డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో 18 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు సాధించాడు. పేస్ 1996 ఒలింపిక్స్‌లో పురుషుల సింగిల్స్ విభాగంలో కాంస్యపతకం కూడా సాధించాడు. ఓవరాల్‌గా పేస్ 1990-2020 మధ్యలో 54 డబుల్స్ టైటిళ్లు సాధించాడు. విజయ్ అమృత్‌రాజ్‌పరంగాచూస్తే 709 ఏళ్ల భారత టెన్నిస్ లెజెండ్ 70,80 దశకాల్లో భారత్‌కు విశ్వవ్యాప్త గుర్తింపు తెచ్చాడు. కెరీర్‌లో ఓవరాల్‌గా 15 టైటిళ్లు సాధించిన అమృత్‌రాజ్ తర్వాత టెన్నిస్‌ప్రమోటర్, వ్యాఖానయతగా కూడా మంచి గుర్తింపు సాధించాడు.

# వాణిజ్యం

## ఫోర్బ్స్ బిలియనీర్స్ జాబితాలో లలిత్ ఖైతాన్

**ముంబై, డిసెంబర్ 14:** ఫోర్బ్స్ తాజా జాబితాలో కొత్తగా బిలియనీర్ 80 యేళ్ల వ్యాపారవేత్త లలిత్ ఖైతాన్ ప్రస్తుతం వార్తల్లో నిలిచారు. మద్యం విక్రయాల విషయంలో ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో భారత్ ఒకటిగా నిలిచింది. దీంతో రాడికో ఖైతాన్ కంపెనీ చైర్మన్ 80 యేళ్ల వయస్సులో దేశంలోని సరికొత్త బిలియనీర్‌గా మారారు. కంపెనీ ఆదాయం రూ.3,168 కోట్లుగా నిలిచింది. రాడికో ఖైతాన్ 8పిఎం విస్కీ, ఓల్డ్ అడ్మిరల్ బ్రాందీ, మ్యాజిక్ మూమెంట్స్ వోడ్కా, హిమాలయ పర్వత ప్రాంతాల్లో డిస్టిల్ చేయ బడిన రాంపూర్ సింగిల్ మాల్ట్ ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందాయి. వాస్తవానికి పెరుగుతున్న అమ్మకాలు, హ్యాపీనెస్ ఇన్ ఎ బాటిల్ జిన్‌తో సహా కొత్త ఉత్పత్తుల పరిచయం ఫలితంగా ఈ యేడాది కంపెనీ షేర్లు దాదాపు 50శాతం కంటే ఎక్కువ లాభపడ్డాయి. కంపెనీలో దాదాపు 40శాతం వాటా కలిగి ఉన్న లలిత్ ఖైతాన్ నికర విలువ ఒక బిలియన్ డాలర్లకు చేరుకుంది. దీంతో ఆయన సరికొత్త బిలియనీర్‌గా జాబితాలో అడుగుపెట్టారు. కోల్‌కత్తాకు చెందిన లలిత్ ఖైతాన్ అజ్మీర్‌లోని మాయో కాలేజ్, కోల్‌కతాలోని సెయింట్ జేవియర్స్ కాలేజీలో విద్యను అభ్యసించారు. అతను 1972-73లో రాడికో ఖైతాన్‌ను స్వాధీనం చేసుకున్నాడు. ఇది



చాలా బాధ్యతలతో కూడిన సంస్థ దానిని కొత్త శిఖరాలకు నడిపించింది. అతను తన నిర్వహణ శైలితో నైతిక, పారదర్శ కమైన కంపెనీ సంస్కృతిని పెంపొందించుకుంటూ కార్పొరేట్ గవర్నెన్స్ అత్యున్నత ప్రమాణాలను అవలంభించారు. రాడికో ఖైతార్ బాట్లింగ్ ప్లాంట్‌గా ప్రారంభమైంది. అయితే 1997లో లలిత్ కుమారుడు అభిషేక్ కంపెనీలో చేరిన తర్వాత బ్రాండెడ్ పానీయాల ఉత్పత్తిని ప్రారంభించాలని నిర్ణయించుకునే ముందు పెద్ద మొత్తంలో మద్యం ఉత్పత్తి చేసింది.

## ఆల్‌టైమ్ గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీ

### రూ.4లక్షల కోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద

**ముంబై, డిసెంబరు 14:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు ఆల్‌టైమ్ గరిష్టానికి చేరాయి. నిఫ్టీ తొలిసారి 21,100 మార్కును అందుకుంది. వడ్డీరేట్లపై అమెరికా ఫెడరల్ రిజర్వ్ నిర్ణయం వెలువడటం సూచీల పరుగుకు కారణమైంది. ద్రవ్యోల్బణం కట్టడికి ఇన్నాళ్లు కీలక రేట్లు పెంచుతూ వచ్చిన ఫెడ్, తాజాగా రేట్లలో ఎలాంటి మార్పులూ చేయలేదు. పైగా 2024లో రేట్ల తగ్గింపు ఉంటుందని ప్రకటించింది.



గురువారం ఉదయం ఓపెన్ అయిన ఆసియా-పసిఫిక్ మార్కెట్లతో పాటు దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాలతో ట్రేడింగ్‌ను ఆరంభించాయి. చివరికి సెన్సెక్స్ 929.60 పాయింట్లు పెరిగి 70,514.20 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 256.35 పాయింట్ల లాభంతో 21,182.70 పాయింట్ల వద్ద నిలిచింది. ఇన్వెస్టర్ల సంపద రూ.4లక్షల కోట్లు పెరిగి రూ.355 లక్షల కోట్లకు చేరింది. డాలరుతో మారకంలో రూపాయివిలువ రూ.83.33గా ఉంది. టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు ప్రధానంగా రాణించాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, నెస్లేఇండియా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, మారుతి సుజుకి, టైటాన్ వంటి షేర్లు స్వల్పంగా నష్టపోయాయి. ద్రవ్యోల్బణం కట్టడికి రేట్లు పెంచుతూ వచ్చిన అమెరికా ఫెడరల్ రిజర్వ్ తాజాగా తన కీలక రేట్లలో ఎలాంటి మార్పూ చేయలేదు. రెండు రోజుల పాటు జరిగిన ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ (ఎఫ్ఓఎంసి) సమావేశ నిర్ణయాన్ని భారత కాలమానం ప్రకారం, బుధవారం అర్థరాత్రి దాటాక వెలురించింది. ద్రవ్యోల్బణం ఇంకా 2శాతం లక్ష్యం కంటే ఎగువనే ఉన్నందున కఠిన వైఖరిని కొనసాగిస్తూ, విధాన రేట్లను ప్రస్తుత 5.25-5.50 శాతం శ్రేణిలోనే ఉంచుతున్నట్లు పేర్కొంది.

## టెస్లాకు షాకిచ్చిన భారత్

**వాషింగ్టన్, డిసెంబురు 14:** అమెరికా విద్యుత్ కార్ల తయారీ సంస్థ టెస్లాకు భారత ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఎలాన్ మస్క్‌కు చెందిన ఈ కంపెనీ కార్ల దిగుమతిపై సుంకం రాయితీలు, స్థానిక విలువ జోడింపు మినహాయింపుల ప్రతిపాదనలేవీ పరిగణించడం లేదని స్పష్టం చేసింది. భారత ప్రభుత్వం నుంచి టెస్లా పలు రాయితీలు, మినహాయింపులు ఆశిస్తున్న విషయం విదితమే. భారీ బ్యాటరీలు, సెమీకండక్టర్లు, అయస్కాంత భాగాలపై స్థానిక విలువ జోడింపు నుంచి టెస్లా, ఇతర బహుళజాతి కారు కంపెనీలను మినహాయించే ప్రతిపాదన ఏదైనా ఉందా అంటూ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి సోమ్ ప్రకాష్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. అటువంటి ప్రతిపాదన ఏదీ లేదని స్పష్టం చేశారు. అలాగే ఎలక్ట్రిక్ వాహనాల దిగుమతిపై విధించే సుంకంపై రాయితీ కూడా ఏమీ ఉండదని తెలిపారు. భారత ప్రభుత్వం రూ.25,938 కోట్ల బడ్జెట్ వ్యయంతో ఆటోమొబైల్, ఆటో కాంపోనెంట్ పరిశ్రమలకు ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకపథకాన్ని ప్రకటించిందని పేర్కొన్న ఆయన ఎలక్ట్రిక్‌వాహనాలు, వాటి విడి భాగాలతో సహా రేపటితరం ఆటోమోటివ్‌టెక్నాలజీస్ ఉత్పత్తుల్లో దేశీయ తయారీని పెంచడమే లక్ష్యంగా ఆర్థిక ప్రోత్సాహకాలను అందిస్తున్నట్లు వివరించారు.



## 'వొడాఫోన్ టేకోవర్ చేసే ఆలోచన లేదు'


**ముంబై, డిసెంబరు 14:** నగదు కొరతతో సతమతమవుతున్న వోడాఫోన్ ఐడియాను టేకోవర్ చేసే ఎలాంటి ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో లేదని కేంద్రం స్పష్టం చేసింది. వొడాఫోనన ఐడియాను టేకోవర్ చేసే ప్రణాళిక ప్రభుత్వానికి ఉందా అన్న ప్రశ్నకు లోక్‌సభలో కమ్యూనికేషన్ల శాఖ సహాయమంత్రి దేవుసిన్హ్ చౌహాన్ లిఖితపూర్వక సమాధానం ఇస్తూ తమ శాఖ వద్ద అలాంటి ఏ ప్రతిపాదన లేదని తెలిపారు. అయితే కంపెనీని ఆర్థికంగా ఆదుకునేందుకు మాత్రమే ఆ వాటాను తీసుకున్నామనీ స్పష్టం చేశారు. ప్రస్తుతం వొడాఫోన్ ఐడియాలో కేంద్ర ప్రభుత్వానికి 33.1 శాతం వాటా ఉంది. ఆ కంపెనీ టెలికం శాఖకు చెల్లించాల్సిన ఎజిఆర్ బకాయిలను ఈయేడాది ఫిబ్రవరిలో ఈక్విటీ షేర్లుగా మార్చుకుంది. దీంతో ప్రభుత్వానికి ఆ వాటా సమకూరింది. ఇప్పుడు కంపెనీలో అతిపెద్ద వాటాదారు కేంద్ర ప్రభుత్వమే. భాగస్వామ్య సంస్థ బ్రిటన్‌కు చెందిన వొడాఫోన్‌కు 32.3 శాతం, ఆదిత్యా బిర్లా గ్రూప్‌నకు 18.1 శాతం రెండింటికీ కలిపి 50.4శాతం వాటా ఉంది. మిగిలిన వాటా రిటైల్ ఇన్వెస్టర్ల వద్ద ఉంది. వొడాఫోన్ చెల్లించాల్సిన మరో రూ.40వేల కోట్లకు నాలుగేళ్లపాటు మారటోరియం ఉంది. అయితే ఈ మొత్తాన్ని 2026 నుంచి కంపెనీ చెల్లించాల్సి ఉంటుంది. ఆ బకాయిల్ని ప్రభుత్వం ఈక్విటీగా మార్చుకుని వాటాను 70 శాతానికి పెంచుకుంటుందన్న అంచనాలున్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలోని భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్)పై అడిగిన ప్రశ్నకు చౌహాన్ స్పందిస్తూ, ప్రభుత్వ ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా 4జి సేవలను ప్రారంభించడానికి దేశీయంగా అభివృద్ధి చేసిన 1,00,000 సైట్‌ల కోసం కొనుగోలు ప్రణాళికలు చేసిందని తెలిపారు.

## అనిల్ అంబానీ రియల్ ఎస్టేట్ ఆస్తులు అమ్మకం

**ముంబై, డిసెంబరు 14:** భారత టెలికం రంగంలో అనిల్ అంబానీకి చెందిన ఆర్‌కామ్ దశాబ్దాల కిందట పెద్ద మార్పును తీసుకొచ్చిన విషయం విదితమే. కాల్ ధరలు ఆకాశానికి తాకిన వేళ ప్రజలకు తొలుత సెల్యులార్ సేవలు తక్కువరేటుకు ఇది తీసుకు రావడంతో కీలక పాత్ర పోషించింది. అయితే నష్టాలతో దివాలా తీసిన కంపెనీకి చెందిన కొన్ని రియల్ ఎస్టేట్ ఆస్తులను విక్రయించేందుకు ముంబై ఎన్‌సిఎల్‌టి ట్రిబ్యునల్ తాజాగా అనుమతినిఇచ్చింది. ట్రిబ్యునల్ సిఐఆర్‌పి రెగ్యులేషన్ 29 ప్రకారం కార్పొరేట్ రుణగ్రహీత ఆస్తుల విక్రయాన్ని నిర్వహించడానికి దరఖాస్తుదారుకు తన ఆమోదాన్ని వెల్లడించింది. తాజా ఉత్తర్వుల ప్రకారం కంపెనీకి చెందిన కొన్ని జమ కాని ఆస్తులను విక్రయించడానికి ఎన్‌సిఎల్‌టి నుంచి టెలికం సంస్థ అనుమతి కోరిన తరుణంలో తీర్పు వెలువడింది. అమ్మకం కోసం గుర్తించబడిన ఆస్తుల్లో భూమి, భవనంతో కూడిన ఆర్‌కామ్ చెన్నై హెడ్ ఆఫీస్ ఉంది. చెన్నైలోని అంబత్తూరులో సుమారు 3.44 ఎకరాల విస్తీర్ణంలో ల్యాండ్ పార్శిల్, పుణెలో 871.1 చదరపు మీటర్ల ల్యాండ్ పార్శిల్, భువనేశ్వర్ ఆఫీస్ స్పేస్, క్యాంపియన్ ప్రాపర్టీస్ షేర్లతో పాటు రిలయన్స్ రియల్టీ షేర్లలో పెట్టుబడులు సైతం విక్రయించబడుతున్నాయి. కొంతకాలంగా రిలయన్స్ కమ్యూనికేషన్స్ షేర్ల ట్రేడింగ్ రూ.2.49 వద్ద ముగిసింది. బిఎస్ఇలో ట్రేడింగ్ రిస్ట్రిక్టెడ్ అనే సందేశం కనిపిస్తోంది. అంటే ప్రస్తుతం షేర్ల ట్రేడింగ్ నిలిచిపోయిందని చెప్పుకోవాలి. 2007లో ఆర్‌కామ్ షేర్లు రూ.785 వద్ద ట్రేడవుతుండేవి. ఆ తర్వాత కంపెనీ పతనంలో ఆర్‌కామ్ స్టాక్ ధర 99శాతానికిపైగా పతనమైన విషయం విదితమే. వాస్తవానికి 2016లో ముఖేష్ అంబానీ రిలయన్స్ జియో ప్రారంభించిన తర్వాత అనిల్ అంబానీ సంస్థ పరిస్థితి దిగజారింది.

## ఎయిరిండియాలో కొత్త డ్రెస్ కోడ్!

**ముంబై, డిసెంబరు 14:** ప్రభుత్వం నుంచి టాటాలచేతికి వచ్చిన అనంతరం ఎయిరిండియాలో వివిధ మార్పులు జరిగాయి. లోగో, డిజైన్ దగ్గరి నుంచి విమానాల రంగు వరకు అన్నింటిలో టాటా కంపెనీ వైవిధ్యం చూపిస్తోంది. తాజాగా స్టాఫ్ డ్రెస్ కోడ్‌లోనూ పలు మార్పులకు శ్రీకారం చుట్టింది. తన పైలట్లు మరియు సిబ్బంది కోసం కొత్త యూనిఫాంలను ఎయిరిండియా తాజాగా విడుదల చేసింది. 1932లో సంస్థలను స్థాపించినప్పటి నుంచి 6 దశాబ్దాల కాలంలో సిబ్బంది డ్రెస్ కోడ్ మార్చడం ఇదే మొదటి సారి కావడం విశేషం. ఈ యేడాది చివరి నాటికి కొత్త యూనిఫాంలో స్టాఫ్ సందడి చేయనున్నట్లు తెలుస్తోంది. 'ఎయిరిండియా గొప్ప చరిత్ర, ఉజ్వల భవిష్యత్తుకు ఇది వాగ్దానం' అని ఎయిర్‌లైన్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. 10వేల మందికిపైగా విమాన స్టాఫ్, గ్రౌండ్ మరియు భద్రతా సిబ్బందికి ఎరుపు, వంకాయ, బంగారు రంగులలో కొత్త యూనిఫామ్‌లను సిద్ధం చేయాలని ఎయిరిండియా నిర్ణయించింది. దీనిని రూపొందించడానికి ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రాను ఎంపిక చేసింది.



'విశ్వసనీయ, శక్తివంతమైన కొత్త భారతదేశానికి ఇది ప్రాతినిధ్యం వహిస్తుంది' అని తెలిపింది. ఎయిరిండియా అధికారిక ఖాతా ద్వారా ఎక్స్‌లో పోస్ట్ చేసిన విడియోలో సిబ్బంది తాజా యూనిఫాంలు ధరించి కనిపించారు. 'మా కొత్త పైలట్ అండ్ క్యాబిన్ క్రూ యూనిఫామ్‌లను పరిచయం చేస్తున్నాం. ఈ యూనిఫాంలు భారతదేశపు ప్రముఖ డిజైనర్ మనీషన మల్హోత్రా ద్వారా మూడు అత్యుత్తమ రంగుల్లో రూపొందిస్తున్నాం' అని అందులో పేర్కొంది.

## 8 నెలల గరిష్టానికి ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశంలో తాజాగా టోకు ధరల ద్రవ్యోల్బణం వివరాలు విడుదలయ్యాయి. ఈక్రమంలో నవంబర్‌లో ధరలు పెరగడం కొంత ఆందోళనలు కలిగిస్తోంది. వాస్తవానికి నవంబరులో హోల్‌సేల్ ద్రవ్యోల్బణం పెరిగి 0.26 శాతంగా నమోదైంది. ఈ క్రమంలో ఏడు నెలల తర్వాత తొలిసారిగా పాజిటివ్‌గా మారింది. ద్రవ్యోల్బణం ఎనిమిది నెలల్లో అత్యంత వేగంగా నవంబర్‌లో 0.26 శాతానికి చేరుకోవడానికి ఆహార వస్తువులు, ఖనిజాలు, యంత్రాలు, పరికరాలు, కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్స్ అండ్ ఆప్టికల్ ఉత్పత్తులు, మోటారు వాహనాలతో పాటు ఇతర పరికరాల, కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్స్ అండ్ ఆప్టికల్ ఉత్పత్తులు, మోటారు వాహనాల తో పాటు ఇతర పరికరాల ధరల పెరుగుదల కారణంగా వెల్లడైంది.




అక్టోబర్‌లో టోకు ద్రవ్యోల్బణం మైనస్ 0.52శాతంగా, సెప్టెంబరులో మైనస్ 0.26 శాతంగా ఉంది. అక్టోబర్ 2023 తో పోలిస్తే నవంబరు 2023లో డబ్ల్యుపిఐ ఇండెక్స్‌లో నెలవారీ మార్పు 0.53శాతంగా ఉందని వాణిజ్య అండ్ పరిశ్రమల మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఆహార సూచి ఆధారిత డబ్ల్యుపిఐ అక్టోబర్‌లో 1.07 శాతం నుంచి నవంబర్‌లో 4.6శాతానికి పెరిగింది. ప్రైమరీ ఆర్టికల్స్ గ్రూప్ నుంచి ఫుడ్ ఆర్టికల్స్, మ్యానుఫాక్చర్డ్ ప్రొడక్ట్స్ గ్రూప్ నుంచి 'ఫుడ్ ప్రొడక్ట్'తో కూడిన ఫుడ్ ఇండెక్స్ అక్టోబర్‌లో 179.6 నుంచి నవంబర్‌లో 183.1కి పెరిగింది. ఇందులో తృణధాన్యాలు, వరి, గోధుమలు, పప్పులు, కూరగాయలు, బంగాళదుంపలు, ఉల్లిపాయలు, పండ్లు, పాలు, గుడ్లు, మాంసం, చేపలు వంటి ఉత్పత్తులు ఉంటాయి. ఆహార ద్రవ్యోల్బణం అక్టోబర్‌లో 2.53 శాతం నుంచి నవంబర్‌లో 8.18 శాతానికి పెరిగింది. ఇంధనం అండ్ పవర్ ఇండెక్స్ అక్టోబర్‌లో 154.1 నుంచి నవంబర్‌లో 0.78 శాతం పెరిగి 155.3కి చేరుకుంది. అయితే విద్యుత్ ధరలు 9.93శాతం పెరగ్గా, మినరల్ ఆయిల్స్ 1.99శాతం తగ్గాయి. తయారీ ఉత్పత్తుల సూచి అక్టోబర్‌లో 140.3 నుంచి నవంబర్‌లో 0.07శాతం పెరిగి 140.40కి చేరుకుంది. ఇదే క్రమంలో ప్రాథమిక లోహాలు, ఎలక్ట్రికల్ పరికరాలు, వస్త్రాలు, ఇతర నాన్-మెటాలిక్ ఖనిజ ఉత్పత్తుల ధరలు తగ్గుముఖం పట్టాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.